సమావేశము - VIII
నాల్గవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 3

వెల : రూ. 42.00
8 ఫిబ్రవరి, 2023
బుధవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
2.	సంతాప ప్రతిపాదనలు (సభాపతి స్థానం నుండి)	...	01
3.	ప్రభుత్వ బిల్లు	...	02
4.	వాయిదా ప్రతిపాదనలు	...	02
5.	2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)	...	03
	(i) 2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ		
	(ii) 2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై జరిగిన సాధారణ చర్చకు ఆర్థిక, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి ప్రత్యుత్తరం		

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం: మూడవ రోజు)

బుధవారం, ఫిబ్రవరి 08, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

సభా సమక్షంలో ఉంచే పత్రం

మిస్టర్ స్పీకర్ :- అందరికీ నమస్కారములు. Please resume your seats. Good Morning everybody. There is one announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that Cut Motions to the Demands for Grants for the Budget 2023-24 will be received up to 2.00 P.M. today i.e., the 8th February, 2023.

All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

I. PAPERS LAID:

1. "A Copy of **the 101st Annual Report & Accounts of the Singareni Collieries Company Limited for the Year, 2021-22,** as required under Section 394 of the Companies Act, 2013."

2. "A Copy in each of **the 1st, 2nd and 3rd Annual Reports of the Telangana State Police Housing Corporation Limited for the Years, 2012-2016, 2016-17 and 2017-2018 respectively,** as required under Section 395(1)(b) of the Companies Act, 2013, along with reasons for delay."

సంతాప ప్రతిపాదనలు

1. కరీంనగర్ జిల్లా, కరీంనగర్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ వెలిచాల జగపతిరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ వెలిచాల జగపతిరావు గారు 1992 నుండి 1998 జగిత్యాల, 1989 నుండి 1994 వరకు కరీంనగర్ శాసనసభ నియోజకవర్గాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. 1978 నుండి 1984 వరకు తెలంగాణ పట్టభద్ర స్థానం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్‌కు ప్రాతినిధ్యం వహించారు. వీరు కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు ఛైర్మన్‌గా కొంతకాలం ఉన్నారు. మార్కెట్ ఛైర్మన్‌గా రైతుల పంటలకు మద్ధతు ధర కోసం, మార్కెటింగ్ సదుపాయం కోసం పాటుపడ్డారు. వీరు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి ఉద్యమకాలంలో క్రియాశీల పాత్ర పోషించారు. మలి దశ ఉద్యమకాలంలో నీటి వాటా విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పుస్తకాలు రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లోనూ, రాష్ట్ర స్థాయిలోనూ తనదైన ముద్రవేశారు. వీరు తమ నియోజకవర్గ

అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2022 అక్టోబర్ 19న మరణించారు. వయస్సు 87 సంవత్సరాలు.

2. హన్మకొండ జిల్లా, హన్మకొండ శాసనసభ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డిగారు 2001వ సంవత్సరంలో శ్రీ కె.చంద్రశేఖరరావుగారి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2004 నుండి 2009 వరకు హన్మకొండ శాసనసభ నియోజకవర్గానికి టిఆర్ఎస్ పార్టీ తరపున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. రాజకీయనేతగానే కాకుండా గాయకుడిగా, కవిగా, రచయితగా గుర్తింపు పొందారు. వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తొలి ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. కచ్ ఐక్యత, గోవా ఉద్యమాల్లో అరెస్టు అయి కొన్ని రోజులు జైలు జీవితం గడిపారు. 1997 నుంచి వివిధ వేదికల ద్వారా తెలంగాణ సమస్యలు, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటాలు చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2022 నవంబర్ 13వ తేదీన మరణించారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు.

3. నల్లగొండ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యురాలు శ్రీమతి గడ్డం రుద్రమదేవిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీమతి గడ్డం రుద్రమదేవిగారు 1985 నుంచి 1989 వరకు నల్లగొండ శాసనసభ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. రుద్రమదేవిగారు అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు నెలకొల్పారు. వీరు గార్డెనింగ్, పేదవారికి సహాయం చేయడం మరియు పుస్తక పఠనం పట్ల ఎంతో ఆసక్తిగలవారు. వీరు నల్లగొండ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా, నల్లగొండ మార్కెట్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2022 డిసెంబర్ 13వ తేదీన మరణించారు. వీరి వయస్సు 65 సంవత్సరాలు.

శ్రీయుతులు వెలిచాల జగపతిరావు, మందాడి సత్యనారాయణరెడ్డి మరియు శ్రీమతి గడ్డం రుద్రమదేవిగార్ల ఆత్మలకు శాంతి చేకూరేందుకు రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా విజ్ఞప్తి.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

ప్రభుత్వ బిల్లు

MR. SPEAKER :- I request Sri Singireddy Niranjan Reddy, Minister for Agriculture, Co-operation and Marketing to move the Motion for leave to introduce the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023.

SRI SINGIREDDY NIRANJAN REDDY:- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Professor Jayashankar Telangana State Agricultural University (Amendment) Bill, 2023".

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్ :- 1. శ్రీ భట్టివిక్రమార్క మల్లు గారు మరియు ఇతరులు ... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ ఖాళీలను భర్తీ చేయడానికి సంబంధించి ఆందోళన చేస్తున్న ఆచార్యులు, విద్యార్థులు, MRPS అధ్యక్షులు మరియు ఇతరుల అక్రమ నిర్బంధం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2. శ్రీ ఎమ్.రఘునందన్ రావు గారు ..... తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల III ఫేజ్ ఉచిత విద్యుత్తు సరఫరా గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)

Now, General Discussion on Annual Financial Statement (Budget) for the Year 2023-24. Jannab Akbaruddin Owaisi saab..

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta): Hon'ble Speaker Sir, I take the opportunity to speak on State Budget for the financial year 2023-24. I congratulate the Finance Minister Jan ab Sri Harish Rao Sir for presenting the next year's Budget with the record outlay of Rs.2.9 lakh crores. I also compliment him for making the marathon Budget speech for over 100 minutes. Sir, I would like to say that this Budget speech is significant for many reasons. As I had stated during the discussion on the Motion of Thanks for the Governor's Address, the Central Government had been giving a raw deal to Telangana State in the matter of release of state's share in the central taxes devolution and Grants in Aid for various schemes beside turning a deaf ear to the State's plea for special funds for state's specific schemes and projects. Telangana has achieved a lot of progress both in developmental activities and welfare activities during the last 8 and half years of its eventful existence as a separate state. The State's progress would have been more spectacular if the Central Government had lent a helping hand with liberal financial assistance.

10.10 10.20 ఉ. I must say that the Finance Minister saheb has tried to do justice to his task of Budget making by presenting the next year's Budget, keeping in view the constraints imposed by the Central Government by way of less devolution and Grants in Aid as well as restrictions on borrowings by Telangana Government. If the Central Government has been a bit liberal to the Telangana State Budget for the year 2023-24, then it would have crossed Rs.3.00 lakh crores mark. Sir, unlike the Governor's Address which had no reference of the Central Government's step motherly treatment towards Telangana, Sri Harish Rao saheb has talked elaborately on the issue of hurdles created by the Central Government to the development of Telangana State. Sir, during the current year, the State Budget estimated the borrowings to be Rs.53,970.00 crores but the Central Government unilaterally imposed a cut of Rs.15,033.00 crores and reduced the State borrowings limit to Rs.38,937.00 crores, though, Telangana borrowings have been well within the limits of FRBM Act.

Sir, I would like to point out that the FRBM Act applies equally to the Central Government and the State Governments. However, BJP has been selectively targeting the non BJP ruling states by resorting to unilateral restrictions and their borrowing limit under FRBM Act. The Central Government borrowings are equivalent to fiscal deficit of 6.7% of GDP in the Financial Year 2021-22, 6.4% in the Financial Year 2022-23 and 5.9% in the next Financial Year. The comparative figures for the Telangana State's Financial deficit is 4.06% of GSDP in Financial Year 2021-22, 3.21 in the current year and 3.5% in the next Financial Year. If we see the borrowings of the State Government and the Central Government, Telangana State is far less but still, the Central Government is restricting and stopping the Telangana State from borrowing. Hon'ble Speaker Sir, I was going through the Union Budget for the Year 2023-24 and I was really surprised when I was doing the calculations. The total per day borrowings of the Government of India is Rs.4,895.38 crores and the Government of India is paying interest of Rs.2,958.82 crores per day and still they talk about Telangana Government's borrowings. I would say it is really surprising.

I would like to come on record and say that they are stopping the progress and the development of the Telangana State by not giving the due share of the Telangana State. We have ended up in losing. The reason why I am mentioning this is, I was the one in this House who was against GST. Earlier, we had lot of taxes that used to come to State but after GST was introduced, the complete tax is going to the Central Government. Going further ahead, the Finance Minister has also lamented that the Central Government has broken the tradition of implementing in toto the recommendations of the

Finance Commission. By not accepting these recommendations, the Central Government denied Telangana's due Share in Finance Commission's grants also. Sir, I would like to point out here that the State's share in devolution of central taxes fixed by the 15th Finance Commission is quite low and this itself is the cause of gross injustice to Telangana. When the united Andhra Pradesh was reorganized with the formation of Telangana State, the undivided state share in central devolution has been in proportion to its population. Now, Telangana's share in central devolution of union taxes and duties is only 2.102% compared to the residuary Andhra Pradesh share of 4.047%. This is very important point.

Under the Andhra Pradesh Reorganization Act, the assets and liabilities of the State and state public undertakings are to be divided in the ratio of 58 and 42. That is 58% to Andhra Pradesh and 42% to Telangana. This is very clearly mentioned in the Andhra Pradesh Reorganization Act. In 2021-22, Telangana got central devolution of Rs.17,496.00 crores against the Andhra Pradesh's share of Rs. 33,376.00 crores. Sir, in the year 2022-23, Telangana State received Rs.19,668.00 crores against Andhra Pradesh's figure of Rs.38,177.00 crores. In the next Financial Year i.e., 2023-24, Telangana is to be provided Rs.21,471.00 crores as central devolution against Andhra Pradesh's share of Rs.41,338.00 crores. Sir, this is my observation and I do all my research before saying anything but at the same time, through you I would request the Government to correct if I am wrong. As per the figure which I have just read out, Telangana is getting only 50% of what Andhra Pradesh is receiving under central devolution. It is not in the ratio of 42 : 58 as stipulated under the Andhra Pradesh Reorganization Act. Moreover, Andhra Pradesh is getting post devolution revenue deficit grants from the Central Government. I would like to ask those people who are championing for Government of India and who are trying to divide the Telangana people by their provocative speeches and divisional politics, instead of doing such politics, why don't you go and fight for the injustice which is being done to the State of Telangana? This would be the real service, if you fight and get back the funds which are the rightful funds of the State of Telangana, rather than dividing the people and rather than mixing venom in the minds, hearts and thoughts of the people. Sir, in other words, Telangana is getting only one-third share and Andhra Pradesh is receiving two thirds of the share of central devolution compared to what undivided Andhra Pradesh was getting as its share. This is the typical example of the grave financial injustice done to Telangana by the Central Government.

Sir, the 16th Finance Commission is being constituted by the Central Government now to recommend on the devolution of Central taxes and duties over a 5 years period. I would request the Finance Minister saheb to make an honest assessment on State revenues so that the State can seek grants to fill the revenue deficit. This is an important point Sir. We need to have an honest assessment Sir. This is why I am requesting the Finance Minister saheb. We need an honest assessment of the State revenues so that the State can seek grants to fulfill the revenue deficit. Sir, despite the poor track record of Central Government in providing Central Tax devolution and grant-in-aid to Telangana, the State Finance Minister exudes optimism and projects ambitious figures about devolution of taxes and Central grants-in-aid. The shortfall in actual devolution of central taxes and grants-in-aid compared to the budget estimate is the main cause of the revenue deficit Sir. That is the main cause of revenue deficit of the State. It is also the main cause for the shortfall in actual expenditure of the State Government compared to budget estimate year after year. If I am wrong, I am be corrected in this Sir. For instance the Finance Minister saheb has projected the central grants-in-aid to be Rs.41,259.00 crores in next Financial year i.e., 2023-24. In the current year budget estimate the Central grants-in-aid ws Rs. 41,002.00 crores, but the revised estimate is Rs.30,250.00 crores. Hon'ble Speaker Sir, it is to be noted that in the financial year 2021-22 the budget estimate of Central grants-in-aid was Rs.38,669.00 crores and the revised estimate was Rs.28,669.00 crores, but the actual state grant-in-aid received by the State was only

Rs.8,619.00 crores. That is only 22% of budget estimate Sir. This is how the shortfall occurs in the actual expenditure compared to the budget estimate and revised estimate of the State Revenues and Expenditure and this is how the revenue surplus in the budget estimate and revised estimate actually turns out to be revenue deficit in the account. This is what it is.

Hon'ble Speaker Sir, the Telangana Government has also been making higher projections about the Central grants for various central and centrally sponsored schemes. However, the Central Government has been reducing the outflow of funds of the State through Central schemes and Centrally sponsored schemes by scrapping some of these schemes, entrusting some schemes solely to the State and changing the pattern of Central and State share for remaining Central schemes. Telangana like other States, has no choice but to restrict the expenditure on the Central schemes to the quantum of assistance to get from the Central Government. NREGA and Backward Areas Development Programme are the examples of reduced central assistance. So, as I have been repeatedly pointing out while speaking on the State Budget every year over the last 9 years, the State finance woes are mainly on account of Central Government's tight fiscal policy towards the Telangana. A.P has been doing better in terms of State finances on account of higher quantum of Central Tax Devolution.

Central Grant-in-Aid Revenue deficit grant and assistance for Central schemes:

Hon'ble Speaker Sir, a matter of concern is the increasing debt burden of the State. As per the Telangana Budget in Brief document, the State Public debt has risen from Rs. 2.44 lakh crores in March 2021 to Rs. 2.38 lakh crores in March 2022. By the end of current Financial Year the public debt is set to increase to Rs.3.23 lakh crores and this will rise to Rs.3.57 lakh crores by March 2024. It is true that capital expenditure of Telangana State has gone up substantially, and to finance this spending the State has to resort to borrowings partly because of shortfall in Central Tax Devolution and grant-in-aid. The per capita debt in current financial year will reach Rs.77,160/-. So, every resident of Telangana with estimated population of 4.18 crore carries this debt burden. Sir, there are many other issues regarding the State Finance which can be highlighted during the debate on the Appropriation Bill on Sunday Sir. I would like to congratulate the Finance Minister Saheb for the spectacular economic growth the State has achieved despite economic recession, Corona pandemic and the hurdles created by the Central Government. I do not want to repeat the figures cited by the Finance Minister Saheb on the annual GSDP growth rate and per capita income during the last 8 financial years from 2014-15 to 2021-22. It is a matter of pride that the State GSDP growth is higher than the National GDP growth and the State per capita income is also higher than the National Per capita Income ever since the formation of Telangana State. For this I congratulate the Government. The State has witnessed enormous growth in Agriculture Sector with the paddy production increasing three fold from 68 lakh tons to 2 crore tons between 2014-15 and 2021-22. This has been possible thanks to the expansion of State irrigated area on account of commissioning of Kaleshwaram and other irrigation projects as well as implementation of schemes for farmers such as 24X7 free power, Rythu Bandhu, Rythu Bima, Farm Loan Waiver, renovation of minor irrigation tanks and procurement of agricultural produce by the State. Telangana is the only State providing uninterrupted power supply to all sectors as the power generation capacity in the State has been augmented from 7,778 megawatt in 2014-15 to 18,453 megawatt now. The per capita power consumption in Telangana at 2,126 units in 2021 was higher than the national average of 1,255 units. Sir, there are many schemes and initiatives of the Telangana Government which includes Mission Bhagiratha, Aasara Pension, Kalyana Lakshmi Pathakam, Shaadi Mubarak, Aarogya Lakshmi, Telangana ku Haritha Haram, Residential Schools for Minorities and Backward Classes, overseas scholarships, Mana Ooru Mana Basti/Mana Badi, Dialysis Centers, New Super Specialty Hospitals, New Medical Colleges, KCR Kit, Palle Pragathi, Pattana Pragathi, SRDP, T-hub, TS-iPass etc.

10.30 ఉ. Moreover several schemes have been implemented for the welfare of Dalits,

Adivasis, Minorities and Backward Classes communities. One of the key objects of Government of Telangana is to create job opportunities for lakhs of youth in the state including educated unemployed and other jobless youth. While new opportunities are emerging in rural and urban areas, thanks to the various schemes and initiatives of the Government and the rapid growth of the private sector, Telangana youth look forward to the Government and semi Government jobs. Sir, before proceeding further ahead, I would like to bring across few points about the Minorities Welfare budget. I will not go into the details of the Minorities Welfare budget now. I will go into those details when I would be participating in the demands.

Sir, I thank the Finance Minister for releasing the funds for various schemes under the Minorities Welfare department. The Minorities Welfare budget releases have gone and touched Rs.1,724.69 crores. I thank the Minister but at the same time, I request the Hon'ble Finance Minister to kindly release the 4th quarter budget from the Government under Scholarships and other schemes.

چوتھے کوارٹر کا جو اقلیتی بجٹ جاری کرنا ہے، اس کو جاری کرنے کی میں آپ سے درخواست کروں گا۔

Sir, under the Shadi Mubarak Scheme, during this year, 30,006 beneficiaries have applied and the last year's carried forward pending applications are 33,122. The total is 63,128 applications. I request the Hon'ble Finance Minister saheb to kindly clear all the approved Shadi Mubarak applications (last year's as well as this year's). Minorities Welfare Department has released an amount of Rs. 275.00 crores and also an additional budget of Rs.150.00 crores totaling to Rs.425.00 crores. During this financial year, 27,634 beneficiaries have been benefited as on today and balance 35,494 are awaiting for funds. Kindly release this additional budget of Rs. 150.00 crore under the Shadi Mubarak Scheme. If that budget is released all the pending applications will be cleared. Sir, through you I request the Government to kindly release Rs.150.00 crores and if Rs.150.00 crores are released, I am sure all the pending applications sanctioned can be cleared. Under the scholarships and Maintenance of Tuition Fee, (MTF), as on today 13,78,752 students are benefited since the formation of the State and Rs.455.50 crore were spent under the Scheme. I thank the Government for this. Out of allocation of budget of Rs.60.00 crore for this year for Minorities Welfare Department, Rs.45.00 crores were released and till now Rs.19.59 crores have been incurred as expenditure and an amount of Rs.17.75 crores is pending at Finance Department under Maintenance of Tuition Fee.

At the same time Hon'ble Speaker Sir, the Government of India

حکومت ہند کی جانب سے سارے ہندوستان میں مولانا آزاد کے نام سے اقلیتوں کو ایک پری میٹرک اسکالرشپ دی جاتی تھی۔ اس اسکالرشپ کو ختم کردیا گیا۔ تو میں ریاستی حکومت سے کہنا چاہوں گا کہ آپ اتنا کر رہے ہیں، حکومت ہند اسکالرشپ ختم کرتی ہے تو اگر آپ ریاست میں پری میٹرک اسکالرشپ کا آغاز کریں گے تو اس سے اقلیتی طلبہ کو بہت فائدہ ہوگا۔ میں آپ کے ذریعہ حکومت سے اس کی درخواست کروں گا۔

Under Reimbursement of Tuition Fee (RTF), an amount of Rs. 67.68 crores is pending in the Finance Department. I request that this amount may also be released.

About the C.M. Overseas Scholarship Scheme, I thank the Finance Minister for releasing the funds to a tune of Rs.36.00 crores with which we were able to clear old dues. But Sir, there are other students who had completed their courses but their fees were not released. I request to release all the dues up to 2022 Spring and Fall seasons and for that Rs.152.00 crores is required.

اگر آپ 152 کروڑ روپے جاری کردیں گے تو 2022 اسپرنگ اور فال سیزنس کے سارے کے سارے طلبہ کے فیس clear ہو جائیں گے۔ میں یہ ضرور کہوں گا کہ تلنگانہ ہندوستان کی واحد ریاست ہے جہاں پر ایس سی، ایس ٹی، بی سی اور اقلیتی طلبہ کو اوورسیز اسکالرشپ دی جاری ہے۔ میں حکومت کا شکریہ ادا کروں گا کہ مجلس اتحاد المسلمین کی نمائندگی پر اس کا آغاز ہوا۔ یہ اسکیم اچھی ہے۔ اس میں تھوڑے بہت تو بھی releases کر دیجئے تا کہ طلبہ کو کچھ فائدہ ہو سکے۔ میں تلنگانہ وقف بورڈ کے بارے میں بھی کہوں گا کہ 3rd quarter bills are pending.

Every month Rs.5.00 crores is required for releasing the honorarium for Imams and Muazzins.

میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ گورنر کے خطبہ پر مباحث کے دوران جب میں نے ائمہ و موذنین کے مشاہرہ کے تعلق سے بات کی تھی تو حکومت نے ان کے مشاہرہ کو فوراً جاری کیا۔ اس کے لئے میں منسٹر صاحب اور حکومت کا شکریہ ادا کرتا ہوں۔ میں اس کے ساتھ ہی ساتھ یہ بھی ضرور کہوں گا کہ۔۔۔

An amount of Rs. 54.90 crores have been released towards Hon'ble Chief Minister's assurance.

About Anees-ul-Ghurba,

میں کہنا چاہتا ہوں کہ انیس الغرباء کی عمارت کی تعمیر جاری ہے، وہ عمارت اچھی بن رہی ہے۔ مجلس کی نمائندگی پر اس کے لئے زمین دی گئی اور مجلس کی نمائندگی پر منظوری بھی دی گئی۔ وہ عمارت تیار ہو رہی ہے۔ میں امید کرتا ہوں کہ جلد از جلد اس عمارت کی تعمیر مکمل ہو جائے گی۔ میں سی ایم صاحب کا اور بی آر ایس حکومت کا شکریہ ادا کرتا ہوں کہ ہماری نمائندگی پر اسلامک سنٹر کے لئے بھی گنڈی پیٹ کے پاس دس ایکڑ زمین الاٹ کی گئی۔ وہ زمین بہت ہی قیمتی زمین ہے۔ اگر ہم اس زمین کی قیمت ہی دیکھیں تو وہ پچاس کروڑ سے زائد کی زمین ہے۔ میں اس کے لئے شکریہ ادا کروں گا اور امید کروں گا کہ جلد سے جلد اس اسلامک سنٹر کی تعمیر کا بھی آغاز ہوگا۔ میں حکومت کا شکریہ ادا کروں گا اور سی ایم صاحب سے درخواست کروں گا کہ آپ پرانے شہر کا دورہ کیجئے۔ مجلس کی نمائندگی پر جامعہ نظامیہ میں کروڑوں روپے کے خرچ سے ایک خوبصورت آڈیٹوریم مکمل ہو چکا ہے۔

About the Mecca Masjid, still Mecca Masjid restoration works are pending. I request the Government to kindly look into it and see that the works are taken up immediately.

اسی طرح شاہی مسجد باغ عام کے جتنے بھی ملازمین ہیں، ان کے regularization کے لئے ہم مسلسل نمائندگی کر رہے ہیں، لیکن وہ کام نہیں ہوا ہے۔ تو میں امید کرتا ہوں کہ آپ اس کام کو بھی دیکھیں گے۔ اسی طرح کرسچن بھون کے لئے بھی ایک ایکڑ خالی زمین دی گئی ہے۔ میں کرسچن کمیونٹی کی جانب سے اس کے لئے حکومت کا شکریہ ادا کرتا ہوں۔

Sir, Bank Linked Subsidy loan is another important issue. As of now, more than 2 lakh applications have been received. During the last 5 years, under bankable schemes, neither any applications were called for nor any loan was released. Now, Government has called for applications for which Hon'ble Finance Minister has released the funds. I would like to state that if all the applications are to be cleared, large quantum of funds would be required. I request the Hon'ble Finance Minister to release at least Rs.200.00 crores so that we may be in a position to clear more than 30,000 applications for this loaning scheme. Similarly, the scheme for distribution of taxis and skill training programme for the minorities have also been kept on hold.

10.40 ఉ. Sir, earlier also, I had made a request to the Government to kindly have a collaboration between the Minorities Finance Corporation, NAC and NIFT. We can have a collaboration with NAC (National Academy of Construction). They have skill developmental programmes. One of their centres is there in old city.

میرے حلقہ چندرائن گٹہ میں NAC کا ایک سنٹر ہے۔

Minorities Finance Corporation can take over that Centre, run the classes and train the unemployed youth of old city so that jobs can be given to them.

میں بار بار کہہ رہا ہوں کہ اس میں کوئی financial burden نہیں ہے۔ ہم اقلیتی مالیاتی کارپوریشن کے ذریعہ طلبہ کو ٹریننگ دے سکتے ہیں۔ اسنٹڈی سرکلس کے بارے میں بھی ہم نے گزارش کی تھی۔

Going further ahead, I do not want to go much further. Lastly I had requested and said about the irregularities happening in Waqf Board.

صاحب! ہمارے بولنے کے بعد سی ایم صاحب نے وقف بورڈ کے ریکارڈ روم کو سیل کر دیا تھا۔ آج تک بھی وہ ریکارڈ روم بند ہے۔ جب بھی ضرورت پڑتی ہے تو کلکٹریٹ حیدرآباد سے ایک آدمی آتے ہیں، اس کو کھولتے ہیں اور درکار کاغذ نکالتے ہیں۔ اس کی وجہ سے کافی تکلیف ہو رہی ہے۔

Sir, all the documents are getting digitalised.

لیکن وقف بورڈ کے اس ریکارڈ روم کے بند ہونے کی وجہ سے وقف ریکارڈس کا digitilization بھی نہیں کیا جا سکتا۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ اس ریکارڈ روم کو کھلوا دیجئے اور اس کی پوری auditing اور numbering کروائیے۔ کھولنے کے بعد اس میں کون کونسے کاغذات ہیں معلوم ہوگا، ورنہ وہ لوگ کہیں گے کہ ریکارڈ روم بند تھا، اس لئے کاغذات غائب ہو گئے۔ تو میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ آپ اس پر بھی غور کریں۔

پرانے شہر کی ترقی کے بارے میں میں کہوں گا کہ جی ایچ ایم سی علاقہ میں۔۔۔

Hon'ble Speaker Sir, I thank you very much. On the assurance given by you, Hon'ble Minister for Municipal Administration, Mr.K.T.Rama Rao saheb had called a meeting yesterday. We had an elaborate discussion of six hours. I would like to come on record and say that it was a very fruitful meeting.

وہ ایک کامیاب میٹنگ ہوئی۔ میں پرانے شہر کی عوام سے کہنا چاہتا ہوں کہ حکومت کی جانب سے اتنی منظوریاں ملی ہیں اور اتنی باتوں کو قبول کیا گیا ہے کہ ان شاءاللہ آنے والے کل میں نئے شہر اور پرانے شہر میں کوئی فرق نہیں رہے گا۔ پرانا شہر بھی آگے بڑھ کر جائے گا۔ میں کے ٹی آر صاحب اور کے سی آر صاحب کا شکریہ ادا کرتا ہوں۔ وہ میٹنگ چھ گھنٹے تک چلی ہے۔ میں آپ کے ذریعہ پھر سے حکومت سے درخواست کروں گا کہ آپ پرانے شہر میں میٹرو ریل جلد سے جلد شروع کیجئے۔ کل کی میٹنگ میں اس کا تیقن دیا گیا۔ میں پھر سے کہوں گا کہ کل کی میٹنگ میں ہم نے ذکر کیا تذکرہ کیا اور بحث بھی کی کہ پرانے شہر کا ایک بہت بڑا مسئلہ ہے اور وہ ہے Notarized Documents کا۔ محترم سی ایم صاحب نے ہاؤز میں اعلان کیا کہ۔۔۔

all the notarised documents will be treated as registered documents. Meetings are going on.

بات چیت ہو رہی ہے اور راستہ نکالا جا رہا ہے۔

Sir, under G.O. No. 58 and 59,

بہت سے کیس pending ہیں اور درخواستیں زیادہ ہیں۔ تو میں آپ سے درخواست کروں گا کہ آپ جی او نمبر 58 اور 59 کو review کرکے اس مسئلہ کو ختم کریں۔

Hon'ble Speaker Sir, through you, I would like to make a request once again. I come from old city.

پرانے شہر میں صرف مسلمان نہیں ہیں، پرانے شہر میں ہندو، سکھ اور عیسائی بھی رہتے ہیں۔ ہمارے ہندو بھائیوں کا ایک بڑا مسئلہ ہے جس کی ہم مسلسل نمائندگی کر رہے ہیں۔ وہ لال دروازہ کی مندر کا مسئلہ ہے۔ سی ایم صاحب نے تین کروڑ روپئے کی منظوری دی تھی۔ میں نے اس تعلق سے سرینواس یادو صاحب سے بھی بات کی ہے۔

سرینواس یادو صاحب نے کہا کہ ہم بیٹھ کر برابر اس کو کریں گے۔ وہاں کے ہیڈ پجاری وغیرہ نے مجھ سے مل کر پھر سے کہا کہ اکبر صاحب اعدہ کیا گیا تھا، منظوری دی گئی ہے، میٹنگس ہوئی ہیں لیکن ابھی وہ کام ہونا باقی ہے۔ برائے مہربانی اس کو speed up کرکے جلدی کروا دیجئے۔ اسی طرح مندروں میں کلیانہ منڈپم کے لئے بھی منظوری دی گئی تھی، وہ کام بھی pending ہے، ذرا اس کو بھی اگر آپ speed up کریں گے تو ہمارے ہندو بھائیوں کے ذہن میں بھی یہ بات آئے گی کہ یہ حکومت اور مجلس اتحادالمسلمین سب کو ساتھ لے کر چلتے ہیں۔ میں پرانے شہر کے ہندو بھائیوں سے بھی کہنا چاہتا ہوں کہ ایم آئی ایم ہر ایک کی نمائندگی کرتی ہے۔ ہمارا دل اور ہمارے دروازے سب کے لئے کھلے ہیں۔ جس طرح سے مسلمان ہمارے پاس آکر اپنے مسائل کو پیش کر سکتا ہے، ہمارا ہندو بھائی بھی آکر پیش کرتا ہے تو ہم ان کے لئے بھی لڑیں گے، ان کے حق کی لڑائی بھی لڑیں گے اور پرانے شہر کو ترقی دیتے ہوئے ہندو، مسلم، سکھ اور عیسائی سب کو ہم آگے لے کر جائیں گے۔ میں پھر سے وزیر فینانس سے درخواست کروں گا کہ آپ برائے مہربانی عثمانیہ دواخانہ کی تعمیر کر دیجئے۔ ریاست میں اتنے دواخانے اور اتنے میڈیکل کالجس آ رہے ہیں، یہ بہت بڑی بات ہے۔ میں جانتا ہوں کہ ایک میڈیکل کالج بنانا اور اس کو چلانا کتنا مشکل ہوتا ہے۔ آپ نے بہت بڑا چیلنج لیا ہے۔ ہم ہماری جانب سے آپ کا پورا support کریں گے اور آپ کے اس مشن میں کامیابی کے لئے ہم تعاون بھی کریں گے اور دعا بھی کریں گے۔ آپ عثمانیہ دواخانہ کی تعمیر کو لے لیجئے۔ اس کے ساتھ ہی ساتھ چار مینار کا دواخانہ ہے جو یونانی میڈیسن کا دواخانہ ہے۔ میں اس تعلق سے بھی درخواست کروں گا کہ آپ اس پر بھی غور کریں۔ میں وزیر فینانس سے کہوں گا کہ حکومت ہند کی جانب سے اقلیتی اقامتی اسکولس کے لئے فنڈس دئے جا رہے ہیں۔ ریاست کا ایک حصہ ہوتا ہے۔

Kindly release the State's share so that the ongoing projects of construction of residential schools for minorities are not halted or delayed. It is very important.

میں حکومت کو مبارکباد دوں گا کہ حکومت بہت ہی کامیابی کے ساتھ اقامتی اسکولس چلا رہی ہے۔ وہ اسکولس کامیاب ہو کر جونیر کالجس میں تبدیل ہوئے اور پھر یہ جونیر کالجس اب ڈگری کالجس میں تبدیل ہو رہے ہیں۔ میں اس کے لئے شکریہ ادا کروں گا۔ اس کے ساتھ ہی ساتھ میں کہوں گا کہ اسکول ایجوکیشن اور ٹکنیکل ایجوکیشن پر بھی تھوڑی توجہ دینے کی ضرورت ہے۔ اسی طرح یونیورسٹیز میں بھی کئی جائیدادیں خالی ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت اس پر بھی ضرور غور کرے گی۔ آخر میں۔۔۔

I must also point out that not all the eligible jobless youth in the State have been provided with jobs in the private or Government sectors. There are lakhs of educated and other jobless youth who are eagerly waiting for the unemployment dole of Rs.3,016/- per month promised by the TRS, now BRS at the time of 2018 Assembly Polls Sir. However, the Finance

Minister saheb has disappointed the State youth and I don't find any reference about this in the budgetary allocation for the schemes in the 2023-24 budget speech.

صاحب! آپ سب کو دے رہے ہیں۔ اس تعلق سے بھی میں آپ سے ہمدردانہ غور کرنے کی اپیل کرتا ہوں کیونکہ بے روزگار نوجوان بہت ہیں۔ میں اس کے ساتھ ہی ساتھ...

I would request the Finance Minister saheb to clarify when this scheme would be initiated and started Sir.

ہم نے جتنے بھی مسائل اٹھائے ہیں، اس تعلق سے میں امید کرتا ہوں کہ حکومت سنجیدگی کے ساتھ ہمارے اٹھائے ہوئے مسائل پر غور کرے گی۔ اسپیکر صاحب! آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ بہت بہت شکریہ۔

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి(మెదక్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు బడ్జెట్‌పై ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసం జరిగిన సందర్భంలో ఏ విధంగా ఉండే, 2014 తరువాత గౌరవ కేసీఆర్‌గారి పాలనలో ప్రగతి కొత్త పుంతలు తొక్కుతూ, ప్రగతి పథంలో మన రాష్ట్రం ఏ విధంగా ముందుకు నడుస్తున్నదో నేను ఈ సభ ముందు ఉంచదలచుకున్నాను.

1945వ సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం జరిగినప్పుడు అమెరికా జపాన్ దేశం పై అణుబాంబు ప్రయోగించినప్పుడు ఎంతటి విధ్వంసం జరిగిందో, బ్రిటిష్ పరాయి పాలనలో రెండు వందల సంవత్సరాలు మగ్గిపోయినప్పుడు భారతదేశంలో ఎంతటి విధ్వంసం జరిగిందో, పరాయి పాలనలో అరవై సంవత్సరాలు మగ్గిపోయిన తెలంగాణ రాష్ట్రంలో అంతే స్థాయిలో, ఒక ప్రణాళికాబద్ధంగా విధ్వంసం జరిగింది. మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం కావచ్చు, తెలంగాణ సాంస్కృతిక విధ్వంసం కావచ్చు, సాగునీటి వ్యవస్థలో నిర్లక్ష్యం కావచ్చు, ఉద్యోగాల కల్పనలో పక్షపాతం కావచ్చు ఇలా అన్ని రంగాలలో, అన్ని రకాలుగా విధ్వంసం జరిగింది. గౌరవ కేసీఆర్‌గారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చేపట్టి, 14 సంవత్సరాలు పోరాటం చేసి, ప్రజలందరి మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది అధ్యక్షా. ఆ సాధన జరిగే కంటే ముందు తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉన్నాయో నేను మీకు చెప్పదలచుకున్నాను అధ్యక్షా.

ఒకనాడు కోటి రతనాల వీణగా ఉన్న తెలంగాణ తరువాత విధ్వంసం జరిగిన సందర్భంలో ఏ విధంగా మారిందంటే .. కరువుకాటకాల ఖానా, వలసవాదుల తాన నాటి నా తెలంగాణ అధ్యక్షా. దగాపడిన జాణ, తీగ తెగిన వీణ నాటి నా తెలంగాణ. ఆ విధంగా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొన్నాము. అప్పటి పరిస్థితులు ఏ విధంగా ఉండేవంటే భూమిని నమ్ముకున్న రైతు కళ్లలో నీటి సుడులు తప్ప ఎక్కడా పచ్చని మడులు లేకుండె అధ్యక్షా. అన్ని వర్గాల గుండెల్లో ఆవేదన తప్ప, ఆలంబన లేకుండె. ఎక్కడ చూసినా కరవు తప్ప, ప్రభుత్వ ఆదెరువు లేకుండె. తుమ్మలు మొలిచిన కాలువలు తప్ప సాగే నీట సవ్వడి లేకుండె. కాలుతున్న కాష్టాల వెలుగు తప్ప, కరెంటు జిలుగులు లేకుండె. తలాపున గోదావరి పారేది తప్ప, ఇక్కడ ఆగకపోతుండేది అధ్యక్షా.

10.50 ఉ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ గారి నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారు అకుంఠిత దీక్షతో, దార్శనికతతో, స్వ జనాత్మకంగా తెలంగాణ పునర్నిర్మాణానికి పూనుకొని, దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆకాంక్షిస్తూ, తెలంగాణ సమాజంలో ప్రతి వర్గం స్వయం సమృద్ధి పొందాలనే ఉద్దేశ్యంతో ముందుకు అడుగులు వేయడం జరిగింది. ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అనేక ప్రణాళికఫలాలను మనం అందుకోవడం జరుగుతోంది. నాడు దశాబ్దాల పాటు వివక్షకు గురైన దగాపడ్డ నా తెలంగాణ నేడు ముఖచిత్రమే మారిపోయింది. కొత్త జవసత్వాలు పుంజుకొని ఉరకలేస్తున్నది. నేడు తెలంగాణ ఎట్లా ఉందో మీకు వివరించదలచుకున్నాను.

కోటి ఎకరాల మాగాణం నా తెలంగాణ
దేశానికే ధాన్య బోషాణం నా తెలంగాణ

రైతన్నకు రైతుబంధు ఆలంబన నా తెలంగాణ
బడుగు, బలహీన వర్గాలకు ఆదరణ నా తెలంగాణ
కళ్యాణ లక్ష్మీలకు కాళ్లపారాణి నా తెలంగాణ
ఆడబిడ్డలకు అమ్మఒడి ఆవరణం నా తెలంగాణ
పసి పిల్లలకు బాలామృతం వితరణ నా తెలంగాణ
సబ్బండ వర్గాలకు స్వావలంబన నా తెలంగాణ
పెద్ద మనుషులకు పెన్షన్లు నజరాన నా తెలంగాణ
రెప్పపాటు కరెంటు పోని కార్ఖాన నా తెలంగాణ
ప్రగతిశీల రాష్ట్రాలకు ఉదాహరణ నా తెలంగాణ
భారతావని యవనికపై ఉత్తమ ఆవిష్కరణ నా తెలంగాణ
అత్యుత్తమ ఆవిష్కరణ నా తెలంగాణ

మరి ఈ స్థాయి ఊరికే రాలేదు కదా అధ్యక్షా! తెలంగాణ ఇంత ప్రగతిని సాధించిందంటే దాని వెనుక గౌరవ కేసీఆర్ గారు అహర్నిశలు పడ్డ కష్టం ఎంతో ఉంది. ఎన్నో అడ్డంకులు, సవాళ్లను, ఒత్తిళ్లను ఎదుర్కొని ఒక క్రమశిక్షణతో, అంకుఠిత దీక్షతో ప్రజలకు మంచి పాలన అందించాలి, పేద ప్రజలను, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఏ విధంగా పని చేశారంటే,

కొమ్మ రెమ్మలేని పక్షి గూడు అల్లుకున్నట్లు
ఇటుక ఇటుక పేర్చి ఇల్లు కట్టినట్లు
పూస పూస గుచ్చి హారం పేర్చినట్లు
అక్షరం అక్షరం ఏరి స్వరం కూర్చినట్లు
తెలంగాణ పునర్నిర్మాణం చేపట్టిన కేసీఆర్ దేవర్షి అయ్యారు
మహాత్ముడి నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ మహర్షి అయ్యాడు
రాజకీయ పరిణతి కనబరిచి కేసీఆర్ ఆదర్శి అయ్యాడు

ఈ విధంగా ఎనిమిదిన్నర సంవత్సరాలలో పరిపాలనను అందించి, ప్రజల మన్ననలను పొంది ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మన గౌరవ కేసీఆర్‌కి దక్కుతుంది. ఒకప్పుడు ఇబ్బందికర ఆర్థిక పరిస్థితులు 2014 సంవత్సరం కంటే ముందు ఉండేవి. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేది. అప్పటి రాష్ట్ర జీఎస్‌డిపి వార్షిక వృద్ధి రేటు 12 శాతం మాత్రమే. ఇది జాతీయ వృద్ధి రేటు 13.4 శాతం కంటే తక్కువ. కేసీఆర్ గారు ఆర్థిక క్రమశిక్షణతో పటిష్టమైన కార్యాచరణను చేపట్టి జీఎస్‌డిపిని క్రమేణా పెంచుతూ రావడం జరిగింది. 2019-2020 వరకు రాష్ట్ర వార్షిక జీఎస్‌డిపి వృద్ధిరేటు క్రమంగా 13.2 శాతానికి పెరిగింది. ఇదే సమయంలో దేశ జీఎస్‌డిపి వృద్ధిరేటు 10.2 శాతానికి తగ్గింది. కరోన సంక్షోభం వల్ల ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైన సందర్భంలో కూడా తెలంగాణ మాత్రం ఆర్థిక మాంద్యాన్ని, కరోన లాంటి కష్టాలను దాటుకొని జీఎస్‌డిపి వృద్ధిరేటుని సాధించిందంటే గౌరవ కేసీఆర్ గారు క్రమశిక్షణతో పాటించిన ఆర్థిక స్థితిగతులే అధ్యక్షా!

రాష్ట్రం సాధించిన అభివృద్ధికి మరో కొలమానం తలసరి ఆదాయం. 2013-2014 సంవత్సరంలో రూ.1,12,162/-లు ఉంటే 2022-2023 నాటికి రూ.3,17,115/-లు ఉండవచ్చనే అంచనాకు వచ్చామంటే ఎంత తలసరి ఆదాయాన్ని పెంచుకుందో తెలంగాణ రాష్ట్రం ఒకసారి ఆలోచించాలి అధ్యక్షా. ఇది జాతీయ సగటైనా రూ.1,70,620/-ల కంటే 86 శాతం ఎక్కువగా ఉంది. జాతీయ తలసరి ఆదాయం కన్నా తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,46,490/-లు ఎక్కువగా ఉన్నది. ఇది రాష్ట్రం సాధించిన అపూర్వమైన ప్రగతికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించింది. ఏ విధంగానూ ఆర్థిక సాయం చేయలేదు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో కావచ్చు, తెలంగాణలో జరుగుతున్న పథకాలలో కావచ్చు, తెలంగాణలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ఎక్కడా కూడా కేంద్ర ప్రభుత్వ సహకారం లేకపోయినా గాని ఎఫ్ఆర్‌బిఎం పరిధికి లోబడే రుణాలు సమీకరించినప్పటికీ కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మనకున్న ఆర్థిక సామర్థ్యం రుణ పరిమితి రూ.58,970 కోట్లు. కాని ఆ రుణ పరిమితిని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం రూ.15,033 కోట్లను కోత పెట్టింది. ఈ కేంద్ర

ప్రభుత్వ తీరును ఎన్ని సందర్భాలలో కూడా వారి మీద ఒత్తిడి తెచ్చినప్పటికీ, ఇప్పటి వరకు రాష్ట్రఅభివృద్ధి వైపు గాని, రాష్ట్రంలో ఉన్న పథకాల వైపు గాని, రాష్ట్ర రిక్వెస్ట్‌ని గాని లెక్కచేయని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ, వివక్ష చూపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇబ్బంది పెడుతూ ఈ రకంగా కోతలు పెడుతోంది.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 94(1), 94 (2) అంటే, పన్నుల రాయితీలో గాని, అలాగే రావలసిన నిధుల విషయంలో గాని మిషన్ భగీరథకు, మిషన్ కాకతీయకు నిధులు ఇవ్వమని నీతి ఆయోగ్ సిఫారసు చేసినా, 15వ ఆర్థిక సంఘం చెప్పినా నిధులు మాత్రం రాలేదు. అలాంటి వివక్ష కొనసాగుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో కేంద్రం ఇబ్బంది పెట్టినా, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక పోయినా రాష్ట్రస్థితిగతులను మెరుగుపరుచుకుంటూ కరోన లాంటి కష్టకాలాన్ని ఎదుర్కొని, ఆర్థిక మాంద్యాన్ని దాటుకొని గౌరవ కేసీఆర్ గారు ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలు పరిపాలన కొనసాగిస్తూనే, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను దేశ స్థాయిలో స్థాపించాలనే అవసరముందనే ఉద్దేశ్యంతో, ఏదైతే రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టారో అదే విధానంతో దేశ పునర్నిర్మాణానికి బీజం వేయడం జరిగింది. దీర్ఘకాలిక భవిష్యత్తు ప్రణాళికల ఫలాలు తక్కువ కాలంలో అందవు అధ్యక్షా. వాటి ఫలాలను తప్పకుండా కొన్ని సంవత్సరాల్లోనే శాశ్వతంగా అందేటట్లు కొనసాగుతది.

మనం ఒక విషయాన్ని గమనించాల్సిన అవసరముంది. తెలంగాణ రాష్ట్రసాధనలో 2001లో గౌరవ కేసీఆర్ గారు మొదలుపెట్టినప్పుడు ఏ విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలి, సాధించిన తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలనే ఒక ఆలోచనతో శ్రీకారం చుట్టడం జరిగింది. ఒక బీజం వేయడం జరిగింది. అది ఎలాగ ఉందంటే, మనం వెదురు గింజ నాటి రోజూ నీళ్లు పోస్తుంటే, అది ఒక రోజుకో, ఒక వారానికో, ఒక నెలకో, ఒక సంవత్సరానికో మొలకెత్తదు అధ్యక్షా, మూడు సంవత్సరాల తర్వాత మొలక వస్తుంది. మరి ఈ మూడు సంవత్సరాలు ఆ గింజ, ఆ విత్తనం ఏమి చేస్తుందంటే, అది భూమి పైన ఎంత ఎత్తుకు సత్తా చాటుకునే విధంగా ఎదగాలనుకుంటుందో అంత లోతుకు తన వేళ్లను విస్తరింపజేస్తుంది. అది దాని గొప్పతనం. మరి కేసీఆర్ గారి ప్రణాళిక వెనుక, వారి అంకుఠిత దీక్ష ఆ బీజం నాటిన నాటి నుండి వేళ్లతో భూమిలోకి పాతుకు పోయి ప్రజల మన్ననలు పొంది పైకి ఎత్తుకు ఎదిగే విధంగా విస్తరించిపోయి ఉన్నది కాబట్టి ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బంది పెట్టినా ఆ సవాళ్లను ఎదుర్కొని అభివృద్ధికి నిలువుటద్దంలాగా మన కేసీఆర్ గారు ఉన్నంత వరకు ఎవ్వరూ కూడా ఏమి చేయలేరని దీని ద్వారా చెప్పవచ్చు.

నా వాయిస్ సరిగా లేదు కాబట్టి కొద్దిగా టైం ఇవ్వండి అధ్యక్షా, నేను తొందరలోనే ముగిస్తాను. ఈ వలసవాదుల పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయాన్ని మన గౌరవ కేసీఆర్ గారు వచ్చిన తర్వాత ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. వడ్డ చినుకుని ఒడిసి పట్టుకొని చెరువుల్లో నింపుకునే విధంగా మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గోదావరి జలాలతో రైతుల కాళ్లను కడుగుతానని చెప్పిన గౌరవ కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా, అలాగే మిషన్ కాకతీయ ద్వారా పంటలు పండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ విధంగా పంటలు పండే విధంగా, రైతుల కష్టాలు తీర్చే విధంగా కేసీఆర్ గారు ఇలాంటి పథకాలు తీసుకురావడం జరిగింది. ఆ విధంగా రైతు ఆర్థికంగా ఎదిగేటట్లు, పంటలు సస్యశ్యామలంగా ఉంటేటట్లు చేయడం జరుగుతోంది. వ్యవసాయానికి సంబంధించి, సాగు విస్తీర్ణం 215.37 శాతం పెంచుకోగలిగాం. 2 కోట్ల 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా మనం సాధించుకోగలుగుతున్నాం. ఈ విధంగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతోంది. దేశానికి అన్నం అందించే అన్నపూర్ణగా మారింది మన తెలంగాణ రాష్ట్రం. అలాంటి పంటలను రైతులు పండించే విధంగా అన్ని చర్యలు మన ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోంది.

11.00 ఉ. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులాంటివి, చెక్‌డ్యాములు కట్టడం వల్ల రైతులకు సాగు నీటి వ్యవస్థను మెరుగుపరచుకోగలిగాము. ముఖ్యంగా మా మెదక్ గురించి చెప్పాలంటే గత ప్రభుత్వాలు మంజీరా నదిని ఒక బ్లాక్ ఏరియాగా ప్రకటించాయి. మా కేసీఆర్ గారు వచ్చిన తరువాత మంజీరా నదిపై 14 చెక్‌డ్యామ్‌లు కట్టి అక్కడ రైతులందరు పంటలు పండించే విధంగా FN కెనాలుకు MN కెనాలు ద్వారా రెండు పంటలకు నీళ్లు అందిస్తుంది. అంతేకాకుండా గతంలో సింగూరు నది నుండి హైదరాబాదుకు త్రాగు నీళ్లు అందించేది, కాని ఇప్పుడు గోదావరి నీళ్లను హైదరాబాద్ నగరానికి తరలించి సింగూరు నీళ్లను మెదక్‌కు జిల్లా వాసులకు తరలించి మంచినీటి వ్యవస్థకు, వ్యవసాయానికి అందే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల, చెక్‌డ్యాములు కట్టడం వల్ల ఆ జిల్లా అంతా మంచి పంటలు పండి సస్యశ్యామలంగా మారింది.

అంతేగాక రైతులు పెట్టుబడి కోసం అప్పులపాలు కావద్దని, "రైతుబంధు" అనే పథకం తీసుకురావడం వల్ల రైతులు పంటలు పండించుకొని, వారి కళ్లలో ఆనందాన్ని నింపింది అని చెప్పవచ్చు. ఈ "రైతుబంధు" పథకం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. గత ప్రభుత్వాలు 60 సంవత్సరములు పరిపాలనా చేసినా ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి ఆలోచన చేయలేదు. రైతులకు పెట్టుబడిగా ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు పంటలకు గాను, రూ.10వేలను ప్రతీ రైతు ఖాతాలో జమ చేస్తున్నందుకు వారికి రైతుపట్ల ఉన్న మక్కువకు, మన ముఖ్యమంత్రి గారికి మనందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. "రైతు బంధు" కార్యక్రమం ద్వారా రైతులు సంతోషంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రగతిలో రాష్ట్ర GSDP లో కూడా వారు భాగస్వాములు అవుతున్నందుకు గర్వంగా ఉంది.

అదే విధంగా "మిషన్ భగీరథ" పథకం. మా ఆడ బిడ్డలు గతంలో 60 సంవత్సరాల పాలనలో, గూడేల వారు గానీ, ఆదివాసీలు గానీ బిందె మీద బిందె పెట్టుకొని ఆమడ దూరం నుంచి నీళ్లు మోసుకెళ్లడం, సైకిళ్ల మీద నీళ్లు తెచ్చుకోవడం, బోరింగులు కొట్టి కొట్టి కడుపులో పేగులు బయటపడుతున్నట్లుగా నొప్పి పెట్టి ఆడబిడ్డలందరూ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఆ అసహనాన్ని ఏవిధంగా వ్యక్తపరచాలో అర్థంకాక, శాసనసభ్యులుగా ఉన్న మా వద్దకు వచ్చి బిందెలు అడ్డం పెట్టి బోర్లు వేయమని ఆవేదన వెళ్లకక్కేవారు. ఇలాంటి స్థితిగతులను చూసి గౌరవ కేసీఆర్‌గారు కనీస అవసరం, మౌలిక వసతైన మంచి నీళ్లను అందించకపోతే మన రాష్ట్రం ప్రగతి సాధించడం కష్టం అని మన తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ఇంటింటికి మంచి నీళ్లు ఇస్తానని, చెప్పి ఒక వేల ఇవ్వకపోతే ఎన్నికలలో ఓటు అడగను అని, ఆ సవాలును ఎదుర్కొని ఇంటింటికి మంచి నీళ్లు ఇచ్చిన ఘనత గౌరవ కేసీఆర్ గారిది. నేను ముఖ్యమంత్రి గారిని కోరుకునేది ఏంటంటే దేశం లెవల్‌లో కూడా మా ఆడబిడ్డల ఆత్మ గౌరవం కాపాడాలంటే ప్రతి ఇంటికి మంచి నీళ్లు రావలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం మిషన్‌భగీరథ కార్యక్రమాన్ని కాపీ కొట్టింది కాని నిధులు మాత్రం లేవు. ""హర్ ఘర్‌కో జల్" అని పథకం తెచ్చింది, కాని ఇప్పటివరకు ఆలు లేదు చూలు లేదు పేరు మాత్రం పెట్టుకుంది. ఇలాంటి కేంద్ర ప్రభుత్వం ఆడ బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడుతుందంటే హాస్యాస్పదంగా ఉంది. దేశంలో కూడా "మిషన్ భగీరథ" లాంటి కార్యక్రమాలు వ్యాప్తి చేయాలంటే గౌరవ కేసీఆర్ గారి వల్లనే అవుతుంది. కాబట్టి బిఆర్‌యస్ పార్టీగా గౌరవముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఆడబిడ్డలం హర్షిస్తూ కేసిఆర్ గారిని ముందుకు సాగనంపుతున్నాము అని తెలియజేస్తున్నాను.

విద్యుత్తు రంగం - ఏ రాష్ట్రమైనా, ఏ దేశమైనా అభి వృద్ధిపథంలో నడవాలంటే, ఆ డెవలప్‌మెంట్ కావాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి. ఏరోజైనా సరే గింజ ఇంటికి రావాలంటే కరెంట్ సవాళ్లను ఎదుర్కోకుండా ఇంటికి గింజ రాకపోతుండే. గౌరవ కేసిఆర్ గారు కరెంటును మెరుగుపరచడాన్ని ఒక సవాలుగా స్వీకరించి దానిని ఈరోజు

సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేసుకోగలిగాము. తెలంగాణ ఆవిర్భావం నాటికి మన రాష్ట్రంలో స్థాపిత విద్యుత్తు సామర్థ్యం 7778 మెగావాట్లు మాత్రమే. కాని ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారి కృషి, ఆలోచన,పట్టుదల కారణంగా 18453 మెగావాట్లకు చేరుకుంది. విద్యుత్తు సరఫరా, పంపిణీ వ్యవస్థను మెరుగుపరచుకోవడం వల్ల , విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేసుకోవడం కోసం రూ.38000 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్రం ఏర్పడేనాటికి 74 మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ఉండేది. దానిని ప్రస్తుతం 5741 మెగా వాట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం జరుగుతోంది. ప్రతిపక్షపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కరెంటు అడిగితే ఇబ్బందికి గురి చేశారు. కనీసం 6 గంటలు కూడా కరెంటు ఇవ్వలేకపోయారు. కానీ వారు ఇప్పుడు సాంకేతిక లోపంతో కరెంటు రాకపోతే కూడా కరెంటు ఇవ్వడం లేదని మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయానికి సంబంధించి సరిపడే కరెంటు మాత్రం ఖచ్చితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మాప్రభుత్వం చేపట్టిన మరో ముఖ్యమైన పథకం "దళితబంధు". అణగారిన దళిత జాతి సమగ్ర అభ్యుదయం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధమహించి ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకం ఇది. ప్రతి దళిత కుటుంబానికి ఆర్థికస్వావలంబన చేకూర్చాలని, వారిని కూడా ఆదుకోవాలనే ఉద్దేశంతో వారు చేసుకునే వ్యాపారం కోసం, వారు కోరుకునే స్వావలంబన కోసం నేరుగా దళితులకు రూ.10లక్షలను వారి అకౌంట్లలో వేయడం జరుగుతుంది. దళిత బంధుకు రూ.17,700 కోట్లను బడ్జెట్లో ప్రతిపాదించినందుకు నేను గౌరవ ఆర్థిక మంత్రిగారికి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా దళితులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ క్రింద ప్రతి విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున అందించడం వల్ల 953 మందికి లబ్ధి చేకూరింది .వారి తరఫున కూడా నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గిరిజన సంక్షేమం – గిరిజనుల తరఫున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు గిరిజనుల సంఖ్య తక్కువగా ఉండేది. తెలంగాణ ఏర్పడిన తరువాత గిరిజనులు ఒక దగ్గర చేరడం వల్ల గిరిజనుల సంఖ్య పెరిగిన సందర్భంలో వారికి ఆ రేషియో పరంగా రిజర్వేషన్ కల్పిస్తామనే మాట నిలబెట్టుకున్న ఘనత మన గౌరవ కేసీఆర్ గారిది. ఈ జనాభా ప్రాతిపదికగా విద్య, ఉద్యోగం విషయంలో వారికి 10శాతం రిజర్వేషన్ కల్పించడం, తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చడం, నాతండా నాపాలనా అనే విధంగా వారికి హక్కులు ఇవ్వడం, రోడ్ల కోసం నిధులు మంజూరు చేయడం, 183 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు, ఆదివాసీ బంజార భవనాలు, ఇలాంటి చర్యలు చేపట్టడం జరిగింది .

అంతేగాక కొమురంభీమ్ జయంతి, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, జరుపుకోవడం, సమ్మక్క–సారక్కల జాతర ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతోంది. గతంలో సమ్మక్క–సారక్కల జాతరకు ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించేది కాదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండేది. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత సమ్మక్క సారక్కల జాతరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఈ మధ్య జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మక్క సారక్కలను దర్శించుకుని మేము ఘనంగా చేస్తామని చెపుతున్నారు. ఇది చాలా హాస్యాస్పదం. గతంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఉన్నప్పుడు ఒక అమ్మవారి జాతర గాని, పండుగనో, ఒక సంస్కృతినో, సాంప్రదాయాన్ని గౌరవించని వారు, బతుకమ్మ పండుగను అధికారికంగా జరుపని వారు, రంజాను పండుగను, క్రిస్మస్‌ను అధికారికంగా జరుపని వారు, సమ్మక్క సారక్కల జాతరకావచ్చు, ఏడుపాయల జాతర కావచ్చు, జాతరను జాతర లాగా చూడకుండా, బోనాలను బోనాల పండుగగా చూడకుండా, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విధ్వంసం చేసే కార్యక్రమాలలో వారు భాగం పంచుకొని

ఇప్పుడు కొత్త మాటలు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. గతంలో వారి ప్రభుత్వపాలనలో తెలంగాణ చాలా నష్టపోయిందని వారు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

11.10 ఉ. అధ్యక్షా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని విధ్వంసం చేసే కార్యక్రమంలో వాళ్లు (కాంగ్రెస్ సభ్యులు) పాలుపంచుకొని ఈ రోజు మాటలు మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని విమర్శించేవరకు వస్తున్నారు కాబట్టి గతంలో వాళ్లే (కాంగ్రెస్ సభ్యులు) అలాంటి పాలకుల వలనే తెలంగాణ నష్టానికి లోనైందని గుర్తు చేస్తూ అదేవిధంగా కెసిఆర్‌గారు మిషన్ కాకతీయ అనే ఒక మంచి పథకం తీసుకువచ్చి చెరువులు నింపే ప్రక్రియ మొదలుపెట్టడం ద్వారా చేపల పెంపకం కూడా పెరిగింది. ఒకప్పుడు మత్స్య సంపద అంటే వేరే రాష్ట్రాన్ని చూపెట్టుకునే వాళ్లం, చేపలను ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకునే వాళ్లం, కానీ ఈ రోజు "Blue Revolution" ద్వారా మత్స్యసంపదను పెంచుకొని చేపలను మనమే ఎగుమతి చేసే స్థాయికి రావడం జరిగింది. 2021–22లో 3.9 లక్షల టన్నుల మత్స్య సంపదను మనం సాధించుకోగలిగాము. ఇది దాదాపు 5,860 కోట్లకు సమానం, అంత సంపదను మనం మత్స్యకారులకు అందిచగలిగాము. ఇది తెలంగాణ ప్రభుత్వం సృష్టించిన "Blue Revolution".

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇది ఎంతమంచి పథకం అంటే ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే అక్కడ బాధ, ఇబ్బందులు ఉంటాయి. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మేనమామలా ఆడబిడ్డ పెళ్లి కోసం సాయం చేస్తున్నారు. నిజంగా మేనమామలకు కూడా వాళ్ల కష్టాలు వాళ్లకే ఉన్నాయి, వాళ్లు సాయం చేస్తున్నారో లేదో గానీ ముఖ్యమంత్రిగారు మేనమామలా అమ్మాయి పెళ్లి కోసం రూ.1,00,116 సహాయం చేస్తున్నారు. ఇది భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 12,00,469 మంది ఆడపిల్లలకు పెళ్లి ఖర్చులకింద రూ. 10,416 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాము. మరొకమంచి విషయం ఏమంటే 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు మాత్రమే పెళ్లిళ్లు చేస్తున్నారు, కాబట్టి బాల్య వివాహాలు కూడా జరగడంలేదు. దీని వల్ల ఒక మంచి సామాజిక బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకున్నట్లు అయింది.

మహిళామణులకు ఆసరా పెన్షన్ల పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం, మిషన్ భగీరథ మంచి నీళ్ల పథకం, ఆరోగ్య లక్ష్మి పథకాల ద్వారా ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారిని కాపాడుకుంటుంది మన తెలంగాణ ప్రభుత్వం. మానవ సంపద అన్నిటికంటే విలువైనది. ఆరోగ్యవంతమైన మానవ సంపదను కాపాడుకోవాలంటే బిడ్డ పుట్టకముందే వారి యొక్క భవిష్యత్తును, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన పథకమే ఆరోగ్య లక్ష్మి పథకం. ఈ పథకానికి నీతి ఆయోగ్ కూడా ప్రశంసలు అందించడం జరిగింది. వందశాతం అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నాము, అదే విధంగా పసి పిల్లలకు బాలామృతం అందిస్తున్నాము. తల్లులు మంచి ఆహారాన్ని తీసుకోవాలన్న ఉద్దేశంతో కెసిఆర్ కిట్ ద్వారా ఆడపిల్ల పుడితే రూ.13,000, మగపిల్లాడు పుడితే రూ.12,000లతో పిల్లలకు ఆట వస్తువులతోపాటు పసిబిడ్డలకు, తల్లికి కావాల్సిన వస్తువులను ఉంచి ఇస్తున్నది, ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవ ఆరోగ్య శాఖామంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. మెదక్‌లో ఎంసీహెచ్‌ఆసుపత్రి కొత్తగా నిర్మించబడింది. 2014 కంటే ముందు ఎంసీహెచ్ ఆసుపత్రిలో కేవలం నూరు, నూటాపది ప్రసూతులు మాత్రమే జరిగేవి, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా నిర్మించుకున్న ఆసుపత్రిలో ఒక్క నెలలోనే 405 ప్రసూతులు నమోదయ్యాయి. డాక్టర్లను కూడా అభినందిస్తున్నాను. మెదక్ ఆసుపత్రిలో 24 గంటల్లోనే 25 ప్రసూతులు జరిగాయంటే ఇది ఆరోగ్య పరంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న మంచి చర్యలకు నిదర్శనమని చెప్పుకోవచ్చు.

అంగన్‌వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు కూడా రెమ్యునరేషన్ పెంచడం జరిగింది. మహిళా భద్రతే ధ్యేయంగా

పని చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ ప్రభుత్వం షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఎక్కడా ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

మైనారిటీ సంక్షేమం 2014 నుంచి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తర్వాత 2023 వరకు రూ. 8,581 కోట్లను మైనారిటీ వెల్ఫేర్ కోసం కేటాయించడం జరిగింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.1,286 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్రంలో 203 మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని అప్‌గ్రేడ్ కూడా చేయడం జరిగింది. 2023లో మైనారిటీ సంక్షేమం కోసం రూ. 2,200 కోట్లు కేటాయించడం అభినందనీయం.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా భావించే ముఖ్యమంత్రిగారు "హరితహారం" కార్యక్రమం తీసుకోవడం జరిగింది. "Forest Survey of India" వాళ్లు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం గ్రీన్ కవర్ 7.7శాతం పెరిగిందని చెప్పవచ్చు. రాబోయే భవిష్యత్ తరాలకు ఆకుపచ్చని తెలంగాణను అందించాలని ముఖ్యమంత్రిగారి ఆలోచన, దానికి అనుగుణంగానే "హరితహారం" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రీన్ కవర్‌ను పెంచుకోవడం జరిగింది. అంటే గ్రీన్ కవర్ దాదాపు 5.13 లక్షల ఎకరాలకు సమానం. "ఇందులేడు అందుగలడని సందేహం వలదు, ప్రగతి ఎందెందు వెతికి చూసినా అందందే గలదు ఈ తెలంగాణ రాష్ట్రంలో" కెసిఆర్‌గారి ఆలోచనతో దాన్ని సాధించగలిగాము.

విద్యావంతులు సమాజాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారు. విద్యా వికాసాన్ని సాధించిన సమాజాలు ముందంజలో ఉంటాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. గతంలో 293 అరకొర వసతులతో గురుకుల పాఠశాలల్లో లక్షా ముప్పై ఒక్కవేల మంది మాత్రమే చదువుకునేవారు. మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తర్వాత 1,002 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా 5,59,000 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశాన్ని కల్పించి, వారికి చక్కటి భోజనాన్ని అందించి, ఆంగ్లమాధ్యమంలో విద్యను అందిస్తూ వారికి చక్కటి అవకాశాన్ని కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదములు. ఈ విద్యా రంగానికి కూడా రూ. 3,400 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినందుకు మంత్రిగారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

"మన ఊరు-మన బడి" పథకం బృహత్తరమైన కార్యక్రమం. ప్రభుత్వ పాఠశాలలను, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దే విధంగా అన్ని వసతులను కల్పిస్తూ "మన ఊరు-మన బడి" కార్యక్రమానికి నిధులు కేటాయించడం జరిగింది, పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి రెండున మేమందరం కూడా వెళ్లి "మనఊరు-మన బడి" ద్వారా నిర్మించుకున్న పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. త్వరలోనే ఆ పాఠశాలలలో బాలబాలికలకు వసతులు కల్పించే విధంగా తయారుకాబోతున్నాయి.

హెల్త్ పరంగా చూసుకున్నట్లైతే మాతృమరణాలను, శిశు మరణాలను తగ్గించగలిగాము. కంటి వెలుగు అద్భుతమైన కార్యక్రమం, ప్రతి గ్రామంలో నేత్ర శిబిరాలను ఏర్పాటు చేసి 18 ఏళ్ల వయసు నుంచి ముసలి వాళ్ల వరకు కూడా అందరికీ ఈ కార్యక్రమంలో సేవలు అందించారు. గతంలో కంటే ఇప్పుడు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ రోజు అసెంబ్లీలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని మీ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. వందల రోజులలోనే చాలామందికి కంటి పరీక్షలు నిర్వహించి, వారికి కళ్ల అద్దాలు అందించే ప్రక్రియ మొదలు పెట్టాము. ఇది తప్పకుండా గిన్నీస్ బుక్ రికార్డులల్లో ఎక్కుతుందనడానికి ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలంగాణ వ్యాప్తంగా జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ.. నిజంగా కేంద్రప్రభుత్వం సిగ్గుపడాలి. కేంద్రం దేశమంతా మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తది కానీ తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపెడుతోంది. తెలంగాణ రాష్ట్రం అంటేనే చిన్నచూపు. గౌరవ కెసిఆర్‌గారు కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించి

రాష్ట్ర ప్రజలకోసం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడమనేది తెలంగాణ ప్రజలు గర్వించదగిన విషయం. మా జిల్లా మెదక్‌కు కూడా మెడికల్ కాలేజీ మంజూరు చేసి గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి చేతుల మీద ప్రారంభింపజేయాలని గౌరవ మంత్రిగారిని, ముఖ్యమంత్రిని కోరుకుంటున్నాను.

గతంలో పల్లెల్లో నివసించాలంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఉండేవి. పట్టణంలో నివసించేవాళ్లు గ్రామాలకు వచ్చేవారు కాదు. పల్లెల్లో ఏముంటుంది, ఏముండదనే పట్టణ ప్రాంతాల ప్రజల వివరణ ఉండేది. కానీ ఈ రోజు కరెంట్ తోపాటుగా, హరితహారం, రోడ్లు, చెరువులలో నిండా నీళ్లు ఉన్నాయి. చెరువులను చూస్తుంటే చిన్నప్పుడు పిల్లలు ఈత కొట్టే ఆటలు గుర్తొస్తున్నాయి. పల్లె ప్రగతి ద్వారా నిధులను కేటాయించిన ముఖ్యమంత్రిగారు ఆ పల్లెలను బాగుచేసే క్రమంలో చెత్త సేకరించడం, డంప్ యార్డులు, స్మశానవాటికలు నిర్మించడం, పల్లె ప్రకృతి వనాలను నిర్మించడం పల్లెలను చూస్తుంటే ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. "పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి" ద్వారా మనకు ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ నిధులు కేటాయించడంలో, తెలంగాణ పల్లెలను ప్రశంసించడంలో ముందుండదు కేంద్ర ప్రభుత్వం.

11.20 ఉ. ఈ పల్లె ప్రగతి కార్యక్రమం దేశంలోనే పేరెన్నిక గన్న "పల్లె ప్రగతి"గా చెప్పుకోవచ్చు. దీని ద్వారా మన రాష్ట్రంలోని ఎన్నో పల్లెలను అవార్డుల కోసం ఎంపిక చేసింది కేంద్ర ప్రభుత్వమే కానీ ప్రశంసించడానికి మాత్రం ముందుకు రాదు, నిధులు కేటాయించడానికి కూడా ముందుండదు. కేంద్ర ప్రభుత్వం కేవలం అవార్డులు ఇవ్వడం వరకే పరిమితమైంది.

మన రాష్ట్రంలో ఐ.టి రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా వ్యాప్తి చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. అదే విధంగా ఆధునిక పరిజ్ఞానాన్ని అందుకోవడం కోసం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చి వారిని ఉద్యోగాలకు సిద్ధం చేసేందుకే తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ అనే కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో 21వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి రావడం చాలా గర్వించదగిన విషయం. టి-హబ్, వి-హబ్, టి-వర్క్స్ మరియు రీడ్ వంటి సంస్థల ద్వారా సేవలను అందించడం జరుగుతున్నది. అదే విధంగా ఈ మధ్యనే టి-హబ్ IIగా విస్తరించుకుని కేసీఆర్ గారి చేతుల మీదుగా ఇనాగ్యురేషన్ చేసుకోవడం చాలా ఆనందదాయకం, గౌరవ ఐ.టి శాఖామాత్యుల వారు ఇన్ని పెట్టుబడులను మన రాష్ట్రానికి తెచ్చినందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉద్యోగ నియామకాలకు సంబంధించి గౌరవ కేసీఆర్ గారు తెలంగాణ ట్యాగ్‌లైన్ నీళ్లు, నిధులు, నియామకాలు, ఈ నియామకాల విషయంలో కూడా గతంలోనే 1 లక్షా 43వేల ఉద్యోగాలనిచ్చి ఆ తదనంతరం 2022లో మొన్న జరిగిన ఉద్యోగాల విషయంలో కూడా 80వేల పోస్టులను భర్తీ చేస్తామని చెప్పడం చాలా ఆనందదాయకం, వాటి కోసం కూడా అడుగులు ముందుకు వేస్తున్నారు. ముఖ్యంగా ఉద్యోగాల నియామకంలో లోకల్ క్యాడర్ కోసం కృషిచేయడం జరిగింది. గతంలో రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371(డి) ప్రకారం 60:40, 70:30 రేషియోను అమలు చేసేవారు. కానీ ఈ ప్రభుత్వం ఆ రేషియోను మార్చి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులు సాధించడం జరిగింది. 33 జిల్లాలు, 7 జోన్లు, 2 మల్టీ జోన్‌లుగా విభజించి అటెండర్ నుంచి ఆర్డీఓ వరకు కూడా 95 శాతం లోకల్ వాళ్లకే ఉద్యోగాలు కేటాయిస్తామని చెప్పడం ఆనందదాయకం. లోకల్‌గా ఉండే అందరికీ ఇది ఉపయోగపడే విధంగా ఈ ఉత్తర్వులున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆర్ అండ్ బి శాఖ ద్వారా వంతెనలతోబాటు ఎన్నో రోడ్లను వేసుకోవడం జరిగింది. ఇప్పుడు కొత్తగా సంతోషించదగిన విషయమేమిటంటే రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా కొత్త కలెక్టరేట్లు, భవనాలు మాత్రమే

నిర్మించుకోవడం కాకుండా ఈసారి కొత్తగా హౌసింగును కూడా పొందుపర్చడం జరిగింది. ఆర్ అండ్ బి హౌసింగ్ స్కీమును కొత్తగా చేపడుతున్నందున తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నట్లుగా ఇళ్లు లేని పేదవారికి గౌరవ కేసీఆర్ గారు ఇచ్చే సొంత స్థలం ఉండి ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్న పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన గౌరవ కేసీఆర్ గారు హామీని నిలబెట్టుకుంటూ ఈ శాఖకు 2వేల500 కోట్ల రూపాయలు ప్రతిపాదించడం ఆనందదాయకమే కాకుండా ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్లను ఇచ్చుకునే అవకాశం దీని ద్వారా ఉన్నందున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అయితే, సాధించిన దానికి సంతృప్తి చెంది అక్కడే ఆగిపోవడం కార్యశూరుల లక్షణం కాదని భావించి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందడుగు వేయడమే మన ముఖ్యమంత్రి గారి నైజం. ప్రతిసారి రాష్ట్రబిజెపి నాయకులు కావచ్చు, కేంద్ర ప్రభుత్వంలోని నాయకులు కావచ్చు దేశభక్తి గురించి ఎక్కువ గొప్పలు చెప్పుకుంటుంటారు. స్వామి వివేకానంద గారు ఒకసందర్భంలో చెప్పినట్లుగా దేశభక్తి అంటే కేవలం దేశాన్ని ప్రేమించడమే కాదు, దేశంలోని ప్రతి మూలను ప్రేమించడం, దేశంలోని ప్రతి పౌరుడిని ప్రేమించడం, దేశంలోని ప్రతి పౌరునికి స్వావలంబన కల్పించడమే దేశభక్తి. కానీ బిజెపి నాయకులకు మాత్రం దేశభక్తి అంటే వేరే మీనింగ్. పేట్రియాటిజానికి పేటెంట్ హక్కులు తీసుకున్నట్లుగా మాట్లాడతారు, దేశభక్తి అంటే వారిదేనని వారు జబ్బలు కొట్టుకుంటారు. కానీ ఈ శాసనసభా వేదిక ద్వారా వాళ్లను నేనొక ప్రజాప్రతినిధిగా బిజెపి నాయకత్వాన్ని, వాళ్లు చెప్పుకునే విధానానికి నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఉత్తర, దక్షిణ భారతదేశాలను రెండుగా చూడడమే దేశభక్తా? బిజెపి పాలిత రాష్ట్రాలను మాత్రమే సరిచేసి మిగతా రాష్ట్రాలను ఉరివేయడం దేశభక్తా? ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వాలను కూలదోయాలనుకోవడం దేశభక్తా, విభజన హామీలను నెరవేర్చకుండా తొండిజేసుడు దేశభక్తా, మాకు కావలసిన నిధులు ఇవ్వకుండా తొండిజేసుడు, మొండిచేయి చూపుడు దేశభక్తా? తెలంగాణ రాష్ట్రం లాంటి రాష్ట్రాలకు నిధులు ఇవ్వడానికి వారికి చిత్తశుద్ధి లేదు, చెత్త శుద్ధి ఉన్నది. బిజెపి సభ్యులు మేం చెబుతున్నది వినరు, ఫెడరల్ స్ఫూర్తికే విఘాతం కలిగించేవాళ్లు వారేం వింటారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉన్నదని చెబితేనే వారికి కనబడటం లేదు, అందుకే సభాపతిగారు "కంటి వెలుగు" కార్యక్రమాన్ని ఈ శాసనసభా ప్రాంగణంలో కూడా ఏర్పాటు చేయించారు కాబట్టి అక్కడ ఈ బిజెపి పార్టీ నాయకులు కంటి పరీక్షలు చేయించుకుంటే వారికి తెలంగాణ అభివృద్ధి మొత్తం కనబడుతుంది.

ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తూ, పక్కనే ఉన్న దాయాది దేశాలేమో ఉగ్ర కుట్రలతో మిగతా దేశాల మీద కుట్రలు చేస్తుంటే మన దేశంలో ఉన్న బిజెపి నాయకులు, కేంద్ర పాలకుల సమగ్ర కుట్రలతోనే శక్తివంతంగా ఎదుగుతున్న ఈ రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టే విధంగా డబుల్ ఇంజన్ సర్కార్ అనే మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తూ, ఈ సమగ్ర కుట్రలతో ప్రభుత్వాలను కూలదోసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ డబుల్ ఇంజన్ సర్కార్ గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు బాగా చెప్పుకుంటున్నారు, దానిని బ్లాక్‌మెయిల్‌గా వాడుకుంటున్నారు. రాజ్యాంగపరంగా ఏర్పడ్డ సమాఖ్యకే ఇది విఘాతం కల్గిస్తున్నందున కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఈ సభ ద్వారా వారిని కోరుతున్నాను. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుంది కాబట్టి డబుల్ ఇంజన్ సర్కార్‌ను పదే పదే ప్రజల ముందుంచి వారిని ఇబ్బంది పెడుతూ పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నారు. డబుల్ ఇంజన్, చైనా మంజన్ జానా్తా సై, కేసీఆర్ గారి ఇంజనే హైపవర్ ఎలక్ట్రికల్ ఇంజన్, దానిని తట్టుకోవడం ఎవరివల్లా కాదు. అది ముందుకు పోవడమే ఉంటుంది తప్ప ఆగిపోవడమనేది ఉండదు. కాబట్టి కేసీఆర్ గారి ఇంజనే తెలంగాణ రాష్ట్రంలో నడుస్తుంది తప్ప ఏ డబుల్ ఇంజన్‌లు ఇక్కడ పనిచేయవనేది బిజెపి నాయకులు తెలుసుకోవాల్సిన అవసరమున్నది.

ఈ బడ్జెట్ కేటాయింపులు చూస్తుంటే గౌరవ కేసీఆర్ గారి దార్శనికతకు, సృజనాత్మకతకు అద్దం పట్టే విధంగా, వారి ఆలోచనలకు అనుగుణంగా అధికారుల సహాయం, సహకారాలతో గౌరవ మంత్రిగారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, దాంట్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం వ్యయం 2 లక్షల 90వేల 396 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించడం హర్షణీయం. దీనిని మనస్ఫూర్తిగా, ప్రజారంజకంగా ప్రజలకు అందించిన బడ్జెట్, ప్రజలకు అనుకూలమైన బడ్జెట్, ప్రజలను మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా, ప్రజలను ఆశీర్వదించే విధంగా ఉన్న ఈ బడ్జెట్‌ను ఆమోదం కోసం సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనను మేమందరం హర్షాతిరేకాలతో అభినందిస్తూ గౌరవ కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంత మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఇందులో నాకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

MR.SPEAKER:- Mallu Bhatti Vikramarka Garu

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర):- అధ్యక్షా, 2023-24 బడ్జెట్‌పైన మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. అట్లాగే ఈ యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంటును రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు గారు ప్రవేశపెట్టినందుకు వారికి కూడా అభినందనలు. ఎందుకంటే ఈ బడ్జెట్ చాలా భారీగా ఉంది. హరీష్‌రావు గారు ఎంత పొడవుగా ఉన్నారో ఈ బడ్జెట్ కూడా అంతే పొడవుగా ఉన్నందుకు చాలా సంతోషం. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల తరువాత, అంటే దాదాపు ఒక దశాబ్దం కాలం తరువాత ప్రవేశపెట్టుకున్నటువంటి బడ్జెట్.

11.30 ఉ. 2014-15లో ఒక లక్ష కోట్లతో మొదలైన ఈ బడ్జెట్ ఈరోజు రూ.2,90,396కోట్లు అంటే రమారమి మూడు లక్షల కోట్ల బడ్జెట్. సహజంగా ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రజానీకం అంతా మాకు ఏదో మేలు జరుగుతుందని ఆశిస్తుంటారు, ఆశపడతారు, రావాలని కోరుకుంటారు కూడా. ఈ బడ్జెట్‌ను పూర్తిగా ఆసాంతం చదివిన తరువాత బడ్జెట్ లెక్కలేమో చాలా పెద్దగా ఉన్నాయి. కానీ, ఈ రాష్ట్ర ప్రజలు ఆశించిన మేరకు వారికి వచ్చేటువంటి మేలులుబాటు ఇందులో కనబడుతున్నట్లు నాకు ఎక్కడ కనిపించడం లేదు. అసలు ఈ అంకెలే చాలా పెద్ద అనుమానాస్పదంగా ఉన్నాయి. అందుకే మీద్వారా సభకి, ముఖ్యంగా ఆర్థిక మంత్రివర్యులకు, ఈ రాష్ట్ర ప్రజలకు కొన్ని విషయాలు స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

రెవెన్యూ రిసీట్స్‌ని రూ.2,16,566కోట్లుగా చూపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి పన్నుల వాటా రూ.21,420కోట్లు, రాష్ట్ర పన్నుల వాటా రూ.1,31,028కోట్లు, నాన్ ట్యాక్స్ రూ.22,888కోట్లు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూ.41,259కోట్లు, అప్పులు రూ.46,307కోట్లు ఉన్నాయి. వీటిలో నాకు ఎక్కడా వాస్తవాలు కనపడడం లేదు. ఇంత భారీ బడ్జెట్‌కి వారు వేసుకున్న అంచనాల్లో నాకు ఎక్కడా వాస్తవాలు కనపడడం లేదు.

ఎందుకంటే, రెవెన్యూ రిసీట్స్ 2021-22 ఆర్థిక సంవత్సరంలో ట్యాక్స్ రెవెన్యూ రూ.91,271కోట్లుగా చూపించారు. 2023-24కు వచ్చేసరికి రూ.1,31,028కోట్లుగా చూపిస్తున్నారు. అంటే దాదాపు రూ.40,000కోట్లు ఎక్కువగా చూపిస్తున్నారు. ఈ ట్యాక్స్ రెవెన్యూ ఎక్కడ రూ.40,000కోట్లు పెరుగుతుందని అంచనా వేస్తున్నారో తెలియడం లేదు. అదనంగా కొత్తగా ఏమైనా పన్నులు వేశారా? లేకపోతే వేయబోతున్నారా? అదనంగా వేయకుండా, వేద్దామనే ఆలోచనా లేకుండా నలభై వేల కోట్లు ఇందులో చూపించడం అని అంటే, ఇది కొంత ఆశ్చర్యంగా కనిపించేటువంటి అంశంగా నేను చూస్తున్నాను.

అట్లాగే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ని రూ.41,000కోట్లుగా చూపిస్తున్నారు. గతంలో కూడా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మన రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత సంవత్సరం వరకు కూడా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ దాదాపు రూ.8,000కోట్ల నుండి రూ.10,000కోట్లు దాటడం లేదు. ప్రతి సంవత్సరం గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ మేము ఆశిస్తున్నాం గానీ, కేంద్రం నుండి ఏమీ రావడం లేదని చెబుతూనే ఉన్నారు. ఇది వారికి తెలిసిందే అయినా దీనిని రూ.41,259కోట్లుగా చూపించారు. అంటే ఈ రెండింటిలోనే దాదాపు రూ.70,000కోట్లు అంచనాకు అందడం లేదు. నలభై వేల కోట్లలో అదనంగా చూపించిన ట్యాక్స్ రెవెన్యూ గానీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో చూపించిన రూ.41,000కోట్లలో రూ.10,000కోట్లు వస్తే ఇంకా రూ.30,000కోట్లు మైనస్‌గానే ఉంటుంది. అంటే అదనంగా చూపించిన రూ.40,000కోట్లు మరియు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లో ఎక్స్‌ట్రా చూపించిన రూ.30,000కోట్లు. ఎక్కడా అంచనాలకు అందడం లేదు. అక్కడి నుండి రావనేటువంటి స్పష్టమైనటువంటి అంశం కూడా. అయినా కూడా ప్రభుత్వానికి తెలిసి కూడా ఇంత పెద్ద ఎత్తున కలిపి మేము మూడు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతామన్నాం. కాబట్టి, మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్ర ప్రజలు ఆశించిన, ఆకాంక్షిస్తున్నటువంటి పథకాలన్నీ మేము అమలు చేస్తున్నామని చెప్పుకోవడానికి పనికివచ్చే బడ్జెట్‌గానే ఉంది. కానీ, వాస్తవంగా అమలు చేసేటువంటిది ఎక్కడా కనిపించడం లేదు. ప్రజలకు ఇచ్చే ఆశలను కానీ, మీరు చెప్పే అంశాలను అమలు చేయడానికి ఎక్కడా ఆస్కారం లేకుండా ఉంది.

అధ్యక్షా, ఒకసారి ఆలోచన చేయండి. మన రాష్ట్రం ఆషామాషీగా వచ్చిన రాష్ట్రం కాదు. ఈ రాష్ట్రం ఏర్పడటానికి మిగతా రాష్ట్రాల్లాగా రొటీన్‌గా ఏర్పడినటువంటి రాష్ట్రం కాదు. కొన్ని దశాబ్దాలు పోరాటం చేసి, ఈ పోరాటాలన్నీ కూడా అనేక రకాలైన ఆశలు, ఆకాంక్షలతో చేసినటువంటి పోరాటాలు. 1940 దశకంలో ప్రారంభించిన సాయుధ పోరాటంతో, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏర్పడినటువంటి నక్సల్బరి ఉద్యమం గానీ, 1969లో వచ్చినటువంటి తొలిదశ తెలంగాణ ఉద్యమం గానీ, ఆ తరువాత వచ్చిన మలిదశ ఉద్యమం గానీ ఇటువంటి ఉద్యమాలన్నీ కూడా రాష్ట్రంలో దాదాపు 80 నుండి 90 శాతంగా ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం చేసిన పోరాటాలే. వాళ్ల అస్తిత్వం కోసం, ఆశల కోసం, ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటాలే. వారు పోరాడినా, మేము ఆలోచన చేసినా మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ గారు ఆలోచన చేసి యుపిఏ ఛైర్ పర్సన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా, ఈ బడుగు, బలహీన వర్గాల ఆశలు, ఆకాంక్షలు, సన్న, చిన్నకారు రైతుల కోర్కెలు తీరాలని ఇచ్చినటువంటి రాష్ట్రం. ఈ మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో వాళ్ల ఆశలు, ఆకాంక్షలు ఎక్కడా తీరుతున్నట్లుగా కనపడడం లేదు. దాని గురించి నేను లోతుగా చెప్పదలచుకున్నాను.

దీంతోపాటు ఇంకో పెద్ద ప్రమాదం కూడా ఉంది. నాకు తెలిసి దాదాపు ఐదు లక్షల కోట్ల అప్పులు కనబడుతున్నాయి. 2023-24 సంవత్సరానికి గానూ, రాష్ట్రం అప్పులు రూ.3,57,059కోట్లు. ఇప్పటివరకు ఈ రాష్ట్రం పూచీకత్తుగా కార్పొరేషన్‌ల పేరుమీద తెచ్చిన అప్పు రూ.1,29,243కోట్లు. ఈ సంవత్సరం ఎఫ్ఆర్‌బిఎం కింద కేంద్ర ప్రభుత్వం అప్పులు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు. కాబట్టి, ఇప్పటివరకు ఉన్నటువంటి అప్పులు, గ్యారంటీలు అన్నీ కలిపితే రూ.4,86,302కోట్లు. అంటే, దాదాపు రూ.5,00,000కోట్లు ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. ఈ అప్పులు ఎవరు కట్టాలి? తలసరి ఆదాయం ఈ రాష్ట్ర ప్రజలందరి సామాన్యులపైన కూడా ఉంది. తలసరి ఆదాయం బాగా పెరిగిందని ప్రభుత్వం చెబుతుంది. తలసరి ఆదాయం ఎవరికి పెరిగింది? 2014-15లో రూ.1,40,830/- ఉన్న తలసరి ఆదాయాన్ని ఈరోజు రూ.3,17,115/-లు పెంచామని చాలా గొప్పగా

చెబుతున్నారు, చాలా సంతోషం. కానీ, తలసరి ఆదాయాన్ని ఏ రకంగా లెక్క కడుతున్నారు. రాష్ట్రం వచ్చిన నాటి నుండి ఈనాటి వరకు పెరిగినటువంటి ఆస్తులు చూస్తే, ఒక రీసెర్చ్ అసోసియేషన్ ఇచ్చినటువంటి రిపోర్ట్ చూస్తే. ఈ రాష్ట్రంలో వెల్త్ పెరిగింది చాలా కొద్దిమందికి మాత్రమే. ఉదాహరణకి దివి మురళీ అండ్ ఫ్యామిలీ రూ.56,200కోట్లు, బండి పార్థసారథిరెడ్డి గారిది రూ.39,200కోట్లు, యం. సత్యనారాయణ రెడ్డి అండ్ ఫ్యామిలీ రూ.16,000కోట్లు, జి. అమరేందర్ రెడ్డి అండ్ ఫ్యామిలీ రూ.15,000కోట్లు. రామేశ్వర రావు జూపల్లి అండ్ ఫ్యామిలీ రూ.13,300కోట్లు, పిచ్చిరెడ్డి అండ్ ఫ్యామిలీ రూ.12,600కోట్లు, జి.వి. కృష్ణారెడ్డి రూ.12,100కోట్లు. కె.సతీష్ రెడ్డి రూ.11,300కోట్లు, వెంకటేశ్వర్లు జాస్తి అండ్ ఫ్యామిలీ రూ.9,000కోట్లు, మహిమా దాట్ల అండ్ ఫ్యామిలీ రూ.8,700కోట్లు.. ఇలా ఇంకా చాలామంది ఆదాయాలు ఇలానే పెరిగాయి. ఇక్కడ నేను ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. మన రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడుతున్నాను. వీటిని నేను తప్పు పట్టడం లేదు. కానీ, తలసరి ఆదాయం రాష్ట్రంలో ఉండేటువంటి నాలుగు కోట్ల మంది ప్రజానీకంలో కొద్దిమందికి విపరీతంగా పెరిగిపోయి వేల కోట్లకు వెళ్లిపోయారు. కొద్దిమందికి అసలు ఇళ్ల స్థలాలు కూడా లేవు.

11.40 ఉ. నేను ఎందుకు ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకు రాదలచుకున్నానంటే, ఈ రాష్ట్రం ఏర్పడినటువంటి ఉద్దేశాలు చాలా ఉన్నతంగా ఉన్నాయి. భూమి లేని వాడికి భూమిని పంచాలని, ఇళ్ల స్థలాలు లేనటువంటి వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇల్లు లేనటువంటి వారికి ఇళ్ళు ఇవ్వాలని, అణగదొక్కబడుతూ బానిసల్లా బ్రతుకుతున్న ప్రజానీకానికి ఆత్మగౌరవంతో తలెత్తుకుని బ్రతకడం కోసం తెలంగాణను ఇచ్చాము. ఇచ్చిన తెలంగాణలో వారందరూ ఆత్మగౌరవంతో బ్రతికేట్టుగా చూడాలి. అధ్యక్షా, తలసరి ఆదాయం పెరిగింది, సంతోషమే., కానీ అది అందరికీ పెరగాలి కదా! నేను చదివిన లిస్టుతోపాటూ ఇంకా కొన్ని వందల మందికి ఆదాయం విపరీతంగా పెరిగింది. గత మార్చి,ఏప్రిల్ నెలల్లో నేను కొన్ని గ్రామాల్లో పాదయాత్ర చేశాను. అప్పుడు మిట్ట మధ్యాహ్నం ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో నడుస్తావుంటే నాతోపాటూ వేలమంది నడుస్తావున్నారు. అందులో సడన్‌గా ఒక మహిళ ముందుకు ఉరికొచ్చి గట్టిగా నా చేయి పట్టుకుని ఆపింది. ఏంటమ్మా అని నేను అడిగితే, ఆమె మాట్లాడలేక ఒక్కనిమిషం గట్టిగా చేయిపట్టుకుని, కళ్ళల్లో నీళ్ళు తెచ్చుకుని, ఉబికిపోతున్నటువంటి కన్నీళ్లతో అన్నా!మాకు ఇళ్ళ స్థలాలు ఇప్పించరా మీరు? ఒక్క ఇల్లు ఇప్పించరా? ఇప్పించండి అన్నది. సరే తల్లీ, తప్పనిసరిగా ఇప్పించే ప్రయత్నం చేస్తాను అన్నాను. నేను, నా కుటుంబం, మా అత్త, మామ కుటుంబం, వాళ్ళ నాన్న, అత్త కుటుంబం మూడు కుటుంబాలు ఒక గదిలోనే బ్రతుకుతున్నాము, మూడు కుటుంబాల వాళ్లం ఒకే గదిలో కాపురం చేస్తున్నాము, ఒక్కసారి ఆలోచన చేసి ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు ఇప్పించండి, ప్రభుత్వంతో మాట్లాడండి అన్నారు. ఈ విషయాన్ని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. నేను చదివిన లిస్టులో ఒకాయనకి దాదాపు రెండు కోట్ల చదరపు గజాలు ఉందట. నాతోమాట్లాడిన మహిళ పేరు ప్రియాంక. ఆమెకి మాత్రం ఉండడానికి జానెడు జాగా లేదు. కాబట్టి వాళ్ళని, ఈమెని కలిపి సరాసరి ఆదాయం ఇంత పెరిగిందని లెక్కలు చెపుతుంటే, ఇది గొప్పగా ఉండదు అధ్యక్షా. మిగతా ప్రజలందరి గురించి కూడా ఆలోచన చేసి వాళ్ళందరిని కలుపుకొని, వాళ్ళని మనం ఏ స్థాయికి తీసుకువెళుతున్నామో ఆలోచన చేసి ఉన్నతంగా వారిని ముందుకు తీసుకునిపోవాలి.

పాలకులు ఎప్పుడూ కూడా విశాల హృదయంతో ఉండాలి. తను పాలించే ప్రజలని ముందుకు తీసుకుని పోవాలనేటువంటి ఆలోచన చేయాలి. ఇది రాష్ట్ర పరిస్థితి. అదానీగారి గురించి చెప్పండి అన్నారు., చెపుతాను. అధ్యక్షా, కేంద్రప్రభుత్వం కూడా, రెండు ప్రభుత్వాలూ అట్లాగే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం కూడా రూ.45 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఒకటికాదు రెండు కాదు రూ.45 లక్షల కోట్లు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టినటువంటి ఆ బడ్జెట్‌లో రూ.15 లక్షల కోట్ల అప్పు. దాంట్లో ఏమన్నా బీద ప్రజలకు కానీ

లేదా మనరాష్ట్రానికి కానీ ఉపయోగపడేది ఉందా? అరే, దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న తెలంగాణ రాష్ట్రం అనేక పోరాటాలు చేసుకుని కొత్తగా ఏర్పడింది, రాష్ట్ర విభజనలో ఈ రాష్ట్రానికి కొన్ని హక్కులు పొందుపరిచాము, రూ.45 లక్షల కోట్లలో కొద్దిగా వారికోసం ఏదైనా కేటాయించారా అంటే గుండు సున్నా తప్ప ఈ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు వాళ్లు. విభజన చట్టం ద్వారా ఈ రాష్ట్రానికి వచ్చిన హక్కులు– కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, గతంలో మంజూరు అయిన ఐ.టి.ఐ.ఆర్ ప్రాజెక్టు., కొత్తగా మీరేమన్నా చేసినవి ఉన్నాయా? ఇవి కాకుండా రాష్ట్రప్రభుత్వం అదనంగా ఏమి అడిగిందో నాకు తెలియదు కానీ ఈ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే కార్యకలాపాలు ఏమైనా చేసారా అంటే ఏమీ చేయలేదు అధ్యక్షా. ఏమీ లేదు. లేకపోగా మాట్లాడితే కేసులు, అడిగితే కేసులు, ప్రశ్నిస్తే కేసులు. అధ్యక్షా, ఇ.డి., ఐ.టి., సి.బి.ఐ., ఏది పడితే అది వస్తుంది, ప్రభుత్వాలు ప్రభుత్వాలనే కూల్చేస్తున్నాయి. మనుషులను మనుషులే లోపల వేస్తారు, అసలు ప్రజాస్వామ్యమే లేదు., ఈ దేశంలో నియంతృత్వ పాలన నడుస్తుందనే భ్రమలు, పరిస్థితులు కల్పించేటువంటి ఈ ప్రధాని నాయకత్వం చూస్తావుంటే భయమవుతుంది అధ్యక్షా. భయభ్రాంతులకు గురవుతున్నాం. మా నాయకుడు రాహుల్‌గాంధీగారు దేశవ్యాప్తంగా అనేక సందర్భాలలో అనేక సభలలో చెప్పారు. ఈ దేశం రెండుగా విభజింపబడి, విద్వేషాలు రెచ్చగొట్టి, మతోన్మాద శక్తులను రెచ్చగొట్టి, రక్తపాతం సృష్టించి, దేశాన్ని విభజించి, విచ్ఛిన్నం చేస్తున్నారు. ఇది కాదు మనం కోరుకున్న స్వతంత్ర భారతదేశం. దీనికోసం కాదు ఆనాటి కాంగ్రెస్ నాయకత్వంలో వారి ప్రాణాలు త్యాగం చేసి తెచ్చింది, భారత రాజ్యాంగం చెప్పింది ఇది కాదని ఆయన స్పష్టంగా చెపుతూ వచ్చారు. రెండు దేశాలు ఏర్పడతావున్నాయి. ఉన్నవాళ్ళు ఉన్నవాళ్లలానే మారిపోతున్నారు. లేనివాళ్ళు ఇంకా లేని వాళ్ళలా మారిపోతున్నారు. స్వతంత్ర భారతదేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల్లో సమానమైన అవకాశాలు కల్పించి ఒక ఉన్నతమైనటువంటి ఏక జాతిగా నిర్మించాలనే ఆలోచనతో భారత రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించామని చెప్పారు. అడ్డగోలుగా వాళ్ళు పాలన చేస్తావుంటే.. ప్రజల్లోకి వచ్చి భారత్ జోడో యాత్ర అని కన్యాకుమారి నుంచి కాశ్మీరు దాకా నడక సాగిస్తే, ఎక్కడ చూసినా పేదవాళ్ళు, కూలీలు, రైతులు, యువత, యువకులు అందరూ చెప్పింది ఒకటే మాట. అయ్యా! ఈ దేశం దోపిడీకి గురవుతావుంది, కాపాడండి. నరేంద్రమోడీ, అమిత్‌షా ఇద్దరూ కలిసి అదానీ గారికి దోచిపెడుతున్నారు, ఈ దేశ సంపదని కాపాడండని అడిగితే, నేను నడిచేది కూడా దానికోసమే తప్పనిసరిగా న్యాయం చేస్తానని వారు నడుస్తావుంటే ఈ బిజెపికి సంబంధించిన నాయకత్వం అపహాస్యం చేసింది. కానీ ఈరోజు ఏమి జరిగింది? ఈ ప్రపంచమే ఆశ్చర్యపోయేట్టుగా హిండెన్‌బర్గ్ అనే అమెరికన్ కంపెనీ మొత్తం వాస్తవాలన్నీ బయటపెట్టింది. పూర్తిగా బయటపెట్టింది అధ్యక్షా. ఒక అదానీ ఎంటర్ ప్రైజెస్ అనే కంపెనీ, అనేక కంపెనీలను పెట్టి ఆ దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా మోసం చేస్తూ దేశ సంపదనంతా కూడా లూటీ చేస్తుందని ఆ అమెరికన్ కంపెనీ చెపితే, ఒకాయన బయటకు వచ్చి దేశం మీద దాడది, అదానీ మీద కాదు అంటాడు. అయ్యా నేనడుగుతూ ఉన్నాను, అదానీ చేసిన తప్పిదాలను బయటపెడితే అది దేశం మీద దాడి అంటే ఎట్లా? భారతదేశం అంటే అదానీనా? అదానీనే ఇండియా, ఇండియానే అదానీయా? ఇండియా అంటే అదానీ ఒక్కడే కాదు. ఇండియా అంటే నరేంద్రమోడీ, అమిత్‌షా, అంబానీలు మాత్రమే కాదు. భారతదేశం అంటే కోట్లాదిమంది పేద ప్రజానీకంతో పాటూ రైతాంగ సోదరులతోపాటూ, వారి రక్తాన్ని చెమటగా మార్చి, ఉత్పత్తిని పెంచి, ఈ దేశ సంపదని పోగేస్తున్నటువంటి కోట్లాదిమంది ప్రజానీకం శ్రమ దోపిడీ చేస్తున్నారు. మీరు అదానీని కాపాడటం కోసం ఆయన చేసిన తప్పిదాలను బయటపెడితే ఈదేశం మీద దాడి అని మాట్లాడతావున్నారు. నేను ఎక్కడో పాతరోజుల్లో చదివాను. ప్రపంచ బాధంతా శ్రీ శ్రీ బాధట, కృష్ణశాస్త్రిగారి బాధంతా

ప్రపంచ బాధట. అదానీగారి బాధే ప్రపంచ బాధంట, అయ్యా నేనడుగుతావున్నాను. .

ఈ తెలంగాణా రాష్ట్రం కూడా భారతదేశంలో ఒక అంతర్భాగం, తెలంగాణకు సంబంధించిన అనేకమంది ఎస్.బి.ఐలో పెట్టుబడి పెట్టారు, డబ్బులు దాచుకున్నారు, ఎల్.ఐ.సిలో దాచుకున్నారు, లక్షల కోట్లు మాయమైపోతున్నాయి. చట్టపరంగా చర్య తీసుకోవాలని రాహుల్‌గాంధీగారు పార్లమెంటులో చెప్పారు. చర్యలు తీసుకోండని చెపితే ఇంకా మీనమేషాలు లెక్కపెడుతున్నారు. దేశం దోపిడీకి గురవుతావుంది, క్రోనీ క్యాపిటలిస్టులకి ఆస్తులన్నీ కట్టబెడుతున్నారు. దీనిపై ఆలోచన చేయండి అధ్యక్షా. మనం దేశం గురించి కలలు కన్నాము, ఈ రాష్ట్రం గురించి కలలు కన్నాము, రాష్ట్ర సంపదని పెంచి మనందరం బాగా బ్రతకాలని కోరుకున్నాను. కానీ మన సంపదంతా ఏదో ఒక్కళ్ళిద్దరు క్రోనీ క్యాపిటలిస్టులకు దోచి పెడతా వుంటే, ఆ దోచిపెట్టిన సొమ్ముతో ప్రజాస్వామ్యాన్ని కట్టడి చేయడం కోసం ప్రయత్నం చేస్తావుంటే చూస్తూ ఊరుకుంటే అది బాధ్యత కలిగిన పౌరుడిగా కానేకాదని నేను భావిస్తున్నాను. రాజకీయాలకతీతంగా అందరూ కలిసి మాట్లాడి ఈ దేశాన్ని రక్షించుకోవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. ఆనాడు దేశంలో ఎయిర్‌పోర్టులు, సీ పోర్టులు, రోడ్లు వేసింది, సైన్స్ అండ్ టెక్నాలజీని తీసుకువచ్చింది, కరెంటు తెచ్చింది, ఆసుపత్రులు పెట్టింది, విద్యా సంస్థలు పెట్టింది, యు.జి.సిని, ప్లానింగ్ కమిషన్‌ని అన్నిటినీ తీసుకువచ్చింది కాంగ్రెసు పార్టీనే. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని బలమైన పునాదులపైన నిలబెట్టడానికి అద్భుతమైనటువంటి భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అందించారు. జవహర్‌లాల్ నెహ్రూగారు మిశ్రమ ఆర్థిక విధానాలని ఈ దేశంలో అనేక సంస్థలు, వ్యవస్థలు, పరిశ్రమలు పెట్టి, బ్రతకడానికి కావలసిన ఉద్యోగ వ్యవస్థలతోపాటూ ఆస్తులు సృష్టిస్తే ఏం చేస్తున్నారు వీళ్ళు? వచ్చిన దగ్గర నుంచి ఈ సంస్థలను ఆస్తులను అమ్ముతూనే ఉన్నారు.

11.50 ఉ. అధ్యక్షా ఈ దేశాన్ని పాలించమని ప్రజలు వారికి అధికారం ఇచ్చారు కాని, ఈ దేశం ఆస్తుల్ని, వ్యవస్థల్ని అమ్మమని కాదు. రాహుల్ గాంధీగారు పార్లమెంటులో చాలా స్పష్టంగా, చక్కగా చెప్పారు. ఎయిర్ పోర్టుల గురించి టెండర్లు పిలిస్తే, ఆ టెండర్లకి సంబంధించి ఒక కండిషన్ పెట్టారు. అనుభవం లేనటువంటి సంస్థలకు ఎవరికి కూడా ఎయిర్‌పోర్టుల నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం ఉండొద్దని ఒక నిర్ణయం ఉంటే, కేవలం అదానీగారికి ఎయిర్ పోర్టులను కట్టబెట్టడం కోసం ఆ కండిషన్‌ని ఎత్తివేశారు. ఏ సంస్థకైనా అనుభవం ఉన్నప్పటికీ కూడా, రెండింటికి మించి ఇవ్వకూడదని ఉన్నప్పటికీ, వారికి అనుభవం లేకపోయినా, రెండింటికి మించి ఇవ్వకూడదని నిబంధన ఉన్నా, ఆరు ఎయిర్‌పోర్టులని వారికి కట్టబెట్టడమే కాకుండా, ఈ తెలంగాణకు సంబంధించిన ఒక పారిశ్రామికవేత్త ఏర్పాటుచేసుకున్న నవీముంబై ఎయిర్‌పోర్టుని కూడా, సంస్థలని, వ్యవస్థలని భయపెట్టి దాన్ని కూడా లాక్కున్నారు. ఎటుపోతా ఉంది ఈ దేశం?

అధ్యక్షా, ఇంతటితో ఆగడం లేదు. సర్వీస్ సెక్టార్ పోయింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పోయింది. సింగరేణికి సంబంధించిన కోల్‌బ్లాక్స్ పోయినాయి. ఇక మిగిలింది వ్యవసాయం. ఆ వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ అగ్రికల్చర్ తీసుకువచ్చి, దాన్ని కూడా అమ్మాలని చేసే ఒక ప్రయత్నం జరుగుతున్నది. అది కూడా పోతే ఈ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం కూడా ప్రజాస్వామ్యవాదుల చేతుల్లో కాని, భారత రాజ్యాంగం చేతుల్లో కాని ఉండదు అధ్యక్షా. కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఈ దేశంలో ఉన్నటువంటి కోట్లాదిమంది ప్రజల భవిష్యత్తుని వాళ్ల చేతుల్లో పెట్టి, వాళ్ల దయాదాక్షిణ్యాల మీద బతికేటటువంటి పరిస్థితి తీసుకువస్తున్నారు. బెస్ట్ ఎగ్జాంపుల్ నేను చెబుతున్నాను అధ్యక్షా, inflation is nothing but without legislation is inflation. Inflation without Legislation is inflation. రాష్ట్రాలుగాని, దేశాలుగాని చట్టాలు చేయకుండా, పన్నులు వేయకుండా, ఉత్పత్తి చేసుకున్న దాని పైన, వేసుకున్న లాభంతో పాటు, ప్రభుత్వాలు వేసే పన్నులతోపాటు, middle men

artificial scarcity create చేసి, తాను అదనంగా డబ్బులు వసూలు చేసి, అవ్వేమ్మటటువంటి పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు, ధరలు ఆకాశాన్నంటుతాయి. ఇన్ఫ్లేషన్ పెరుగుతుంది. చివరికి ఆ ఇన్ఫ్లేషన్ని ఎవరూ కంట్రోల్ చేయలేనటువటి పరిస్థితి వస్తుంది.

ఈరోజు ఈ రాష్ట్రంలో కూడా ఇన్ఫ్లేషన్ అత్యధిక స్థాయిలో ఉంది. దేశంలో కూడా ఉంది. ఎందుకు ఉంది అనంటే అధ్యక్షా, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం Essential Commodities Act అనేటటువంటి ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. దేశంలోని నిత్యావసర సరుకుల ధరల్ని కంట్రోల్ చేస్తూ, నియంత్రణ చేసేటటువంటి ఆ చట్టాన్ని భారతీయ జనతా పార్టీ ఈ మధ్యకాలంలో తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలతోపాటు దానిని కూడా ఎత్తేయడం వలన ఈ దేశంలో ఉన్న కార్పొరేట్ సంస్థలు, వ్యవస్థలు నీ ఇష్టం వచ్చింది కొనుక్కో, నీకు కావలసిన చోటికి రవాణా చేసుకో, నీకు కావలసిన గోడౌన్స్లో దాచుకో, కృత్రిమ కొరత సృష్టించు, తరువాత అవి దొరకనప్పుడు బయటకు తీసుకువచ్చి, అమ్ముకో. ఏ కంట్రోల్ లేదు అధ్యక్షా. No regulation. అందుకే ఇవ్వాళ ఇన్ఫ్లేషన్ పెరుగుతా ఉంది. Essential Commodities Actని ఆనాటి భారత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చింది. ఇవ్వాళ దానిని ఎత్తేశారు. అందుకే ఇన్ఫ్లేషన్ పెరుగుతున్నది. ఇది వాస్తవం. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతున్న ఈ సమయంలో మనందరం కూడా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ దేశంలో జరుగుతున్నటువంటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రతి పౌరుడు కూడా రాజకీయ పార్టీలకతీతంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావలసిన అవసరం ఉంది. మతం మత్తు మందులాంటిది అధ్యక్షా. ఆ రోజుల్లో సోక్రటీస్ అనే మహానుభావుడు ఇదే చెప్పాడు. జ్ఞానంతో ఆలోచించి పాలన చేయండని చెప్పాడు. లాజికల్గా పరిపాలనను అందించండి, ప్రజా సంక్షేమం గురించి పాలన చేయండని చెప్పిన పాపానికి ఆయనను విషమిచ్చి చంపారు. అంత భయంకరమైన పరిస్థితి. దయచేసి ఆలోచన చేయండి. నాగరికత పెరిగి కొన్ని దశాబ్దాలు, శతాబ్దాలు అయితున్నటువంటి ఈ సందర్భంలో కూడా మనం ఇంకా ఆ దిశలో అడుగు వేయడం అనేది అత్యంత ప్రమాదకరం అధ్యక్షా.

మన రాష్ట్రం కూడా అట్లాగే ఉంది. పోరాటం చేసి, మనం తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం గురించి ఏ మేరకు ఆలోచన చేస్తున్నామంటే, అది కూడా పెద్దగా ఏమి కనబడడం లేదు. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే, తెలంగాణ ప్రాంత ప్రజలం. మనందరికీ తెలిసిందే. Telangana Tenancy and Agriculture Lands Act 1950, ఈ చట్టాన్ని మనం ఎందుకు తెచ్చుకున్నామంటే దున్నేవాడిదే భూమి అనే నినాదంతో జరిగిన పోరాటం గురించి మీకు కూడా తెలుసు. మనం 75వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్నాము. భారతదేశానికి, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తేదీలు డిఫరెంట్గా ఉన్నటువంటి సందర్భంలో, ఈ సంవత్సరం మనం ప్రత్యేకంగా జరుపుకుంటున్నాం. ఆ నాడు జరిగినటువంటి పోరాటాలు, మలి దశ ఉద్యమం, నక్సల్బరీ ఉద్యమాలు ఇవన్నీ కూడా భూమి కోసం జరిగినటువంటి పోరాటాలే. భూమి లేని నిరుపేద ప్రజల కోసం ఆలోచన చేయవలసిన అవసరం మనం తెచ్చుకున్న రాష్ట్రంలో ఉంది అని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదు అధ్యక్షా. ఇల్లు లేనటువంటి వాడికి ఇల్లు ఇవ్వాలి, స్థలం లేని ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలి, అత్యంత నిరుపేదల గురించి ఆలోచన చేసి, భూ పంపిణీ జరగాలి. ఆ యాక్ట్గాని, ఆ తరువాత వచ్చిన భూ సవరణలు గాని వీటన్నిటి గురించి కూడా ఇందులో పొందుపరచి ఉండవలసింది.

ఇవ్వాళ అది జరగలేదు. ధరణిలో ఆ కాస్తు కాలం అనేది లేకుండా చేయడం వలన అత్యంత ప్రమాదకరంగా మారి, ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఒక్కసారి ఆలోచన చేయండి. మనం న్యాయం చేయాలిగాని, మనం భూ పంపిణీ చేయాలిగాని, పంపిణీ చేసిన భూమిని వెనక్కు లాక్కుంటే ఎట్లా అధ్యక్షా? హైదరాబాద్ నగరం చుట్టూ వేలాది ఎకరాలు దళిత,

గిరిజనులకు భూ పంపిణీ చేస్తే, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఆ భూములను వెనక్కు లాక్కుని HMDA పేరు మీద ప్లాట్లు చేసి, అమ్మడం చాలా బాధాకరం. ఆ భూములు పేదవాళ్లకి మనం ఇవ్వలేదు. అనాదిగా ఇచ్చారు. వాళ్ల భూములు వాళ్లకే ఉండాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో దాదాపు ఏడు నుండి ఎనిమిది వేల ఎకరాలు ఎస్సైన్ చేసిన పేద, దళిత భూముల్ని వెనక్కు లాక్కుంటున్నారు. ఇది సరైంది కాదు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో కూడా ఇటువంటి పరిస్థితులు జరుగుతున్నాయి. ఇది జరక్కుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది అధ్యక్షా.

12.00 మ. దయచేసి మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక నుంచైనా ఈ రాష్ట్రంలో అస్సైన్ చేసిన ఏ ఒక్క ఎకరానికి కూడా పేదవాడి నుంచి వెనక్కి లాక్కోకుండా వారికి న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సమస్యలను ఎత్తి చూపడమే కాదు వాటి పరిష్కారాన్ని కూడా మనందరం ఆలోచించాలి. నేనేదో కేవలం సమస్యలను మాత్రమే ఎత్తి చూపి వదిలేస్తున్నానని అనుకుంటే పొరపాటు అధ్యక్షా.

గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు అక్కడ ఉండే సమస్యలను చాలా సందర్భాలలో చూస్తూ ఉంటాం. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. అనేక మంది ఎంబిఏ, బీటెక్ చేసినటువంటి వారు ఉద్యోగాలు రాక గ్రామీణ ప్రాంతాలలో పెళ్లిళ్లలో సప్లయర్స్‌గా పని చేస్తున్నారు. అటువంటి వారి కోసం ఆలోచన చేయండి. ఈ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కల్పన కోసం. స్వయం ఉపాధి పథకాల పేరుపైన బడ్జెట్ రూ.300లక్షల పైన పెట్టుకున్నప్పుడు వారికి ఉద్యోగాలనైనా కల్పించాలి లేకపోతే స్వయం ఉపాధి అవకాశాలైన కల్పించాలి. ఈ రాష్ట్రంలో సగభాగమైన మహిళల కోసం గతంలో ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. అవి రావడం లేదు. చాలా మంది ఎంతో ఇబ్బంది పడుతున్నారు. విఆర్ఏకు సంబంధించిన పే స్కేల్ గురించి చెబుతామన్నారు. ఇంతవరకు ఆ పే స్కేల్ గురించి మాట్లాడలేదు.

గ్రామీణ ప్రాంతాలలో మద్యం సమస్య అత్యంత భయంకరంగా మారింది. బెల్ట్‌షాపులు పెట్టి జనాన్ని విపరీతంగా పీడిస్తున్నారు. దాని గురించి కూడా ఆలోచన చేయండి. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న పేదలకు గాని, హైదరాబాద్ నగరంలో ఉన్న వాళ్లకు గాని ఇళ్ల స్థలాల రేట్లు అందుబాటులో లేనటువంటి పరిస్థితి ఉన్నది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన హౌసింగ్ బోర్డు లాంటి పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులోకి వచ్చే విధంగా హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టండి. మొత్తం ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్స్ కట్టండి. అవి కట్టడం వల్ల చాలా మందికి మనం ఇళ్లు ఇచ్చిన వారమవుతాం. నగరంలో నివసిస్తున్న పేదలకు, చదువుకున్న విద్యార్థులకు, మేధావులకు వాళ్లందరి గురించి ఆలోచన చేసి ఈ కార్యక్రమాలు చేయాలి. యూనివర్శిటీలలో మాస్టర్స్ చేస్తున్న, పిహెచ్‌డి చేస్తున్న, ఎంఫిల్ చేస్తున్న పేద విద్యార్థులు మనకున్నటువంటి అద్భుతమైన మానవ వనరులు వాళ్లు. ఆర్థికంగా వారు వెనుకబడి ఉండొచ్చు కాని మేధస్సు పరంగా ఈ దేశానికి అద్భుతంగా ఉపయోగపడే మానవ వనరులు. వారు చదువుకోవడానికి వెసులుబాటు కలిగే విధంగా రూ.3000/-లు మెస్ బిల్లు వస్తే, ప్రభుత్వం రూ.1500/-లు ఇస్తోంది. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకున్నప్పుడు అధ్యక్షా, మేధస్సు, సంపద ఇచ్చే వాళ్లకి మెస్ బిల్లుకి సరిపోయే రూ.3000/-లు ఇవ్వలేమా? అడ్మిషన్ సమయంలో రూ.10,000/-లు వారి దగ్గరి నుంచి డిపాజిట్‌గా వసూలు చేస్తే పేదలు ఎక్కడి నుంచి తీసుకొస్తారు, ఒకసారి ఆలోచన చేయాలని ఆర్థిక మంత్రి గారిని నేను కోరుతున్నాను.

అలాగే పేదలకు అవసరమైన ఆరోగ్యశ్రీని ఆనాడు మేము పేదల కోసం కాంగ్రెస్ హయాంలో పెట్టాం. ఇవ్వాళ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏ కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా గౌరవించడం లేదు. పెద్ద ఎత్తున బయటికి పంపిస్తున్నారు. అసలు ఆరోగ్యశ్రీ డెస్క్‌లనే ఎత్తేస్తున్నారు. మన ఆర్థిక మంత్రి గారే వైద్య శాఖ మంత్రి గారు కూడా, వారిని నేను కోరుతున్నాను. ఆసుపత్రులను నిర్మించడంతోపాటు ఆ

ఆసుపత్రులలో అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయండి. అందులో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యానికి అయ్యే బిల్లులపైన మీరు నియంత్రణ చేయండి. మిమ్మల్ని, మీ ప్రిన్సిపల్ సెక్రటరీని కరోన వచ్చినప్పుడు కోరాం. కాని ఎక్కడా నియంత్రణ జరగడం లేదు. కార్పొరేట్ ఆసుపత్రికి పేదవాడు పోతే చాలు లక్షలకు లక్షలు గుంజుతున్నారు. వాడు భూమి అమ్ముకోవడమో లేదా ఇల్లు అమ్ముకోవడమో జరుగుతోంది. ఉదాహరణగా చెబుతున్నాను, మొన్ననే అపోలో హాస్పిటల్‌లో పద్మావతి అనే ఒక పేషెంట్‌కి దవడ క్యాన్సర్ వచ్చి అడ్మిట్ చేస్తే, డాక్టర్ ఫీజు రూ.3,15,000/–లు, ఆసుపత్రి బిల్లు రూ.6,50,000/–లు. వారు అత్యంత పేద వాళ్లు అధ్యక్షా. 9 లక్షల రూపాయల బిల్లు వేస్తే ఎక్కడి నుంచి తీసుకొచ్చి కడతారు? రెగ్యులేషనే లేదే? అడిగేవాడే లేడే? దయచేసి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నగరంలో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్ అన్నీ కూడా ఫీజుల పైన నియంత్రణ చేయండి, బయట బోర్డులు పెట్టించండి. ఎంతవుతుందో దాని మీద దాటితే వారిపైన చర్యలు తీసుకోండి. ఈ కార్పొరేట్ హాస్పిటల్స్‌కి సోషల్ రెస్పాన్సిబిలిటీ కూడా ఉండాలి. ఆ విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేసే స్కావెంజర్స్ అత్యంత పేదవాళ్లు, మనవాళ్లు ఈ రాష్ట్రం కోసం పోరాటం చేశారు. వాళ్లకి జీతాలిచ్చే విషయంలో ఆలోచన చేయండి. ఆ స్కావెంజర్స్‌కి జీతాలు లేక కొన్ని వేల మంది ఈరోజు రోడ్డున పడ్డారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. వాళ్లందరినీ కూడా రెగ్యులరైజ్ చేయండి, పేస్కేల్ ఇవ్వండి, ఉద్యోగాలు కల్పించండి. నగరంలో చదువుకుంటున్న విద్యార్థులు విద్య, వైద్యం రెండింటి మీద కూడా మనం పెద్ద ఎత్తున దృష్టి సారించాలని నేను కోరుతున్నాను. నిధులు కేటాయించడమే కాదు, రెగ్యులరైజ్ కూడా చేయాలని నేను కోరుతున్నాను. నగరంలో ఉన్న చైతన్య, నారాయణ పాఠశాలల్లో ప్లేస్కూల్ ఉండదు, ప్లే గ్రౌండ్ ఉండదు, ప్రభుత్వం పెట్టిన ఏ నిబంధనలు ఉండవు. లక్షలకు లక్షలు ఫీజులు మాత్రం వసూలు చేస్తారు. ఈ పోటీ ప్రపంచంలో .....

(మధ్యలో గౌరవ సభ్యులు శ్రీ కె.పి. వివేకానంద్ గారు మాట్లాడటానికి ప్రయత్నించారు)

వివేకానందా, ఇవి సామాజిక సమస్యలు, దయచేసి కూర్చోండి, ప్లీజ్. అధ్యక్షా, నారాయణ, చైతన్య పాఠశాలల్లో లక్షలకు లక్షలు వసూలు చేస్తేనే బాగుంటుందనే ఆలోచన వీరికి ఉందా? అది అవునని చెప్పమనండి, నాకేమి అభ్యంతరం లేదు. కంట్రోల్ చేయండి, రెగ్యులేటరి బాడీ పెట్టండి. విద్యా వ్యవస్థకు సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీతో చెప్పి నిబంధనలు పాటించని వారిపైన కఠినమైన చర్యలు తీసుకోండి. ఇదే నేను కోరేది.

అలాగే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అధ్యక్షా. ఈ రాష్ట్రజనాభాలో ఉత్పత్తికి సంబంధించి పెద్ద ఎత్తున అనేక రకాలుగా వాళ్లే కారకులవుతున్నారు. ఇవ్వాళ రూ.3.00లక్షల కోట్లు బడ్జెట్ పెట్టుకుంటే దాంట్లో మనం కేటాయించింది కేవలం రూ.6,229 కోట్లు మాత్రమే. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ప్రభుత్వాన్ని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది న్యాయం కాదు, సహేతుకం అంతకంటే కాదు. ఉత్పత్తిని పెంచి పోషించి, తీసుకొచ్చి మన జిడిపికి మూల కారకులవుతున్న బలహీన వర్గాల సంక్షేమానికికేటాయించింది కేవలం రూ.6,229కోట్లు. అవి సరిపోవు. అలాగే దాదాపు 964 రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నాకు తెలిసి 70 శాతం రెసిడెన్షియల్ స్కూల్స్‌కి బిల్డింగ్స్ లేవు. ఒకటే తరగతి గదిలో అక్కడే తినడం, అక్కడే పడుకోవడం, అక్కడే పాఠాలుంటాయి. రూ.3.00 లక్షల కోట్ల బడ్జెట్ ఉంది అధ్యక్షా, సబ్‌ప్లాన్ బడ్జెట్స్ ఉన్నాయి. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ కాని, గిరిజన వెల్ఫేర్ గాని వాటి పైన ప్రభుత్వం దృష్టి సారించి కొత్త భవనాలు నిర్మించాలని నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నేను సూచనలు చేస్తున్నాను. మీద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి

రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి సజెషన్ చేయదలచుకున్నాను. కచ్చితంగా ఈ రాష్ట్రానికి సంబంధించి మేధస్సును తయారు చేసే మానవ వనరుల continuity of education కోసం. ఎస్సీ వెల్ఫేర్‌లో గాని, ట్రైబల్ వెల్ఫేర్‌లో గాని, మైనారిటీ వెల్ఫేర్‌లోగాని ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత టెక్నికల్ ఎడ్యుకేషన్ కన్టెన్యుటి ఉండేట్లుగా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌నే మీరు ఇంజనీర్ కళాశాలలుగా, ఐఐఐటీలుగా, పాలిటెక్నిక్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ముందుకు తీసుకొని పోతే మనం చెప్పిచ్చిన ఈ చదువుకి ఉపయోగముంటుంది. ఆ దిశలో ఆలోచన చేయమని నేను చెబుతున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాలో గిరిజనులు పెద్ద ఎత్తున ఉంటారు. ప్లెయిన్ ఏరియాలలో ఉన్న వాల్మీకి లాంటి కులానికి సంబంధించిన వాళ్లు కూడా గిరిజనులే. కాకపోతే వాళ్లు ప్లెయిన్ ఏరియాలలో ఉన్నారు కాబట్టి ట్రైబల్/ ఎస్టీలో పెట్టకుండా బీసీలలో ఉండటం వల్ల వాళ్లకు రావలసిన హక్కులన్నీ కోల్పోతున్నారు. ఈ శాసనసభ గతంలో దీని గురించి తీర్మానం కూడా చేసిందని అనుకుంటున్నాను, If I am right. తీర్మానం చేయడంతోపాటు ఇక్కడ ఒక కమిషన్ కూడా వేశారు. ఆ కమిషన్ రిపోర్టుతోపాటు చీఫ్ సెక్రటరీ గారు ఒక నోట్‌ని కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ విభాగానికి రాసి పంపిస్తే తప్పనిసరిగా న్యాయం జరుగుతుంది. అది చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

12.10 మ. మనం రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నదీ జలాలు పెద్ద ఎత్తున వాడుకోవాలని. కృష్ణా నది జలాలకు సంబంధించి రాష్ట్రం ఏర్పడిన తరువాత మీరు తీసుకున్న ప్రాజెక్టు పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టు. అది మా హయాంలో సర్వేకు అనుమతిచ్చి ముందుకు తీసుకు పోతున్న తరుణంలో మీ ప్రభుత్వం వచ్చి టేకప్ చేసింది. ఈ మధ్య పేపర్‌లో చదివాను, కేంద్ర ప్రభుత్వం వాటర్ మేనేజ్‌మెంట్ అన్నీ కూడా మాకు హ్యాండోవర్ చేయమని ఒక కమిటీని వేశారు. ఇచ్చారు. ఒక గెజిట్ కూడా ఇచ్చి పంపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. కృష్ణా నదిపై మనకు ఉన్న హక్కు ఏంటి ? ఉమ్మడి రాష్ట్రంలో మనకు కేటాయించిన నదీ జలాలల్లో తెలంగాణకు దాదాపు 9 సంవత్సరాలుగా ఎంత కేటాయించారనేది లెక్క లేదు. ఇంతవరకు తెలియలేదు. లెక్క తేలకున్నా మిన్నకుండా ఉన్నామంటే ఇది రాష్ట్రానికి చాలా ప్రమాదకరం అని తెలియజేస్తున్నాను. మన హక్కులను వాళ్లు కంట్రోలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. మీరు మొదలు పెట్టిన ప్రాజెక్టులకు ఎన్నింటికి DPR లు ఉన్నాయని నేను అడుగుతున్నాను. ఎన్నింటికి DPR లు సబ్మిట్ చేశారు, పర్మిషన్‌లు ఎన్ని వచ్చాయి, ఎన్ని పర్మిషన్‌లు రావడం లేదు, ఎన్ని TMC ల వాటర్ క్లియర్ చేశారు అనే అంశాల మీద కూడా ఈ సభకు, ఈ రాష్ట్ర ప్రజలకు, తెలియజేయాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. వాటాదారులందరికీ తెలియాలి.

ఇంకొక అత్యంత ప్రమాదకరమైన విషయం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్.. నేను ఖమ్మం జిల్లా నుంచి వచ్చాను, నాది మధిర నియోజక వర్గం. నా నియోజకవర్గం లో ఉన్న 5 మండలాలు ముదికొండ, చింతకాని, గుంతకల్,మధిర,బోనకల్, ఎర్రిపాలెం, అన్నీ కూడా NSP లెఫ్ట్ కెనాల్ మీదనే ఆధారపడి బతుకుతున్న మండలాలు. వ్యవసాయం తప్ప వేరే వ్యాపకమే లేని మండలాలు అధ్యక్షా. మా జిల్లాలో పాలేరు నియోజకవర్గం, మధిర నియోజకవర్గం, వైరా నియోజకవర్గం, సత్తుపల్లి నియోజకవర్గం ఈ లెఫ్ట్ కెనాల్ మీద ఆధారపడి బతుకుతున్నాయి. గతకొన్ని సంవత్సరాలుగా చూస్తున్నాము, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద సంగమేశ్వరంలో దాదాపు పర్‌డే పాతవి కొత్తవి కలుపుకొని 10TMC డైవర్ట్ చేసే విధంగా ఒక ప్రాజెక్టు కడుతున్నారు. నిజంగా అదే జరిగితే శ్రీశైలంకు నీళ్లు రావు, శ్రీశైలంకే నీళ్లు రాకపోతే అసలు సాగర్‌కు నీళ్లు రావు. సాగర్ ఎండి పోతే తెలంగాణకు చెందిన లెఫ్ట్ కెనాల్ కు నీళ్లు రావు, ఆ నీళ్లు రాకపోతే అత్యంత ఎడారిగా మారే ప్రాంతం మా జిల్లాలోని నా నియోజకవర్గం, సత్తుపల్లి, వైరా, పాలేరు నియోజకవర్గాలు. అందుకని మీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొత్త

ప్రాజెక్టులు ఇవ్వపోయినా పర్వాలేదు కానీ ఉన్న ప్రాజెక్టులు కాపాడండని కోరుతున్నాను. లేకపోతే చాలా ప్రమాదంలో పడతాము.దయచేసి జోన్1,జోన్ 2,లో ఉన్న లక్షల ఎకరాలు ఎడారిగా మారకుండా చూడాలని మీద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఉండి ఉంటే ఈ సమస్య అర్థమై ఉండేది. ఆర్థిక మంత్రి గతంలో ఇరిగేషన్ మంత్రిగా చేశారు కాబట్టి దీనిని వారి దృష్టికి తీసుకొని వెళ్లి ఖమ్మం జిల్లాను కాపాడవలసిందిగా వారిని కోరుతున్నాను. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అనేక సార్లు... .

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారు I requested you several times to conclude.....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా నేను బడ్జెట్ నుండి బయటికి పోవడం లేదు, రాష్ట్ర ప్రజల అంశాల నుండి బయటికి పోవడం లేదు. నేను ఒక మాట చెబుతాను మీరు ఏం అనుకోకపోతే ఫ్రెంచ్ ఫిలాసఫర్ వాల్టేర్ గారు ఒక మాట అన్నారు 'ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా తమరి ద్వారా భట్టి గారికి విజ్ఞప్తి . మాకు ఏం అభ్యంతరం లేదు వారు చెప్పే విషయాలన్నీ కూడా ఇంకా డిమాండ్స్ ఉన్నాయి, పద్దుల మీద మాట్లాడొచ్చు ఇపుడు time constraint గా ఉంది, ఇంకా వేరే పక్షాలు కూడా మాట్లాడాలి. మినిస్టరు గారు సమాధానాలు ఇవ్వాలి. దయచేసి ఈరోజు దీని మీద మాట్లాడమనండి ఇంకా ఏమైనా ఉంటే డిమాండ్స్ మీద మాట్లాడొచ్చు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- గౌరవ మంత్రి గారికి మీ ద్వారా ఒక మాట చెప్పాలనుకుంటున్నాను అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ .. మేం ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులం, మా గొంతు నొక్కితే ఈ రాష్ట్రానికే నష్టం. మేం చెప్పడం ఈరాష్ట్రానికి , ప్రజలకు ఉపయోగం. ప్రజాస్వామ్యంలో ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ గురించి ఒక మహానుభావుడు వాల్టేరు గారు ఒక మాట చెప్పారు ముఖ్యంగా మంత్రిగారికి చెబుతున్నాను "I disapprove of what you say but I will defend to the death your right to say." మీరు నాతో ఏకీభవించకపోవచ్చు, కానీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన పెద్దలు అవతలి వాళ్లు చెప్పేదంతా కూడా ఏకీభవించకపోయినా చెప్పే హక్కు కాపాడడం కోసం నేను ప్రాణం ఉన్నంతవరకు పోరాటం చేస్తానని చెప్పిన మహానుభావుడి స్ఫూర్తితో వచ్చింది మన భారత రాజ్యాంగం. కాబట్టి దయచేసి మీరు నన్ను చెప్పనివ్వాలి.

కాళేశ్వరం ప్రాజెక్టు చాలా పెద్దది. దీనికి సంబంధించి ఎంత ఖర్చు పెట్టారు, మూడో TMCకి సంబంధించి టెండర్స్ పిలిచారని చెబుతున్నారు. ప్రాజెక్టు కట్టినప్పటి నుండి మేడిగడ్డ నుండి ఎత్తి పోసిన TMCలు ఎన్ని, దీనికైన ఖర్చు, మెయిన్‌టెనెన్స్, కరెంటు బిల్లు ఎంత ఈ సభ ద్వారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయానికి సంబంధించి రైతుబంధు, రుణమాఫీకి సంబంధించి నిధులు అతి తక్కువగా కేటాయించారు. లక్ష రూపాయల రుణమాఫీకి సంబంధించి కనీసం దాదాపు రూ. 20 వేల కోట్లు కేటాయించాలి. కాని ఈ ప్రభుత్వం కేటాయించలేదు కాబట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఈ రాష్ట్రంలో ఈము బర్డ్స్‌ని పెంచి పెద్ద ఎత్తున నష్ట పోయారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ నష్టాన్ని రాష్ట్రం సగం భరించింది. మన రాష్ట్రంలో కూడా ప్రతిపాదనలు వచ్చాయి, అనేక సంవత్సరాలు రిప్రజెంట్ చేస్తూనే ఉన్నారు కాని ఇంకా ఏం నిర్ణయం తీసుకోలేదు కాబట్టి మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈము బర్డ్స్ ప్రాజెక్టులో నష్ట పోయిన వారికి సగం మీరు భరిస్తూ వారికి అప్పుల నుండి విముక్తి కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా మరొక అత్యంత ప్రధానమైన అంశం – దయచేసి మంత్రి గారు ఈ విషయాన్ని నోట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అనేక సంవత్సరాలుగా SC,ST,BCలు చేపలు పట్టుకుంటూ బతుకుతున్నారు. గతంలో సంక్షేమ శాఖా మంత్రిగారి దృష్టికి కూడా

తీసుకువచ్చాను. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవో ద్వారా అందులో వచ్చిన కులాలు అన్ని ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నాయి, ఇక్కడ వ్యాపకంలో ఉన్న కులాలు ఇందులో లేవు కాబట్టి SC,ST, BC లను, అదేవిధంగా ఎవరైతే పేదరికంలో ఉండి గ్రామాలలో చెరువుల మీద ఆధారపడి బతుకుతున్నారో వారిని సభ్యులుగా చేర్చే క్రమంలో భాగస్వాములను చేయాలని కోరుతున్నాను. గతంలో జరిగింది. మన రాష్ట్రం వచ్చిన తరువాత స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తూ వాళ్లకు ఎవరికీ సభ్యత్వం ఇవ్వకుండా చేస్తోంది కాబట్టి దాని పైన దృష్టి సారించాలని మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారు, we have given sufficient time to you. మీ మీద గౌరవంతో.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- చివరగా చెప్పేది ఏంటంటే ప్రజల ఇబ్బందుల్లో, కష్టాలలో ఉన్నప్పుడు దానిని ఆధారంగా చేసుకొని బతికే కార్పోరేట్ సంస్థలను కట్టడి చేయాలి. అలా చేయకపోతే అంతిమంగా సమాజానికి చాలా ప్రమాదం, disaster capitalism అంటారు. మనమందరం ఆదాయం కోల్పోతే కొద్ది మందికి ఆదాయం ఎలా పెరుగుతుంది? ప్రజలందరూ కరోనా వచ్చి ఆదాయం నష్ట పోయారు కొద్ది మందికి మాత్రం వందల వేల సంఖ్యలో ఆదాయం పెరుగుతుంది, అటువంటి పరిస్థితి లేకుండా చేయండి. పేదలు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్స్‌కు పోతే, అడ్డగోలుగా బిల్లులు వేసి కోట్లు, కోట్లు సంపాదించాలని చూసేవాళ్లను కూడా disaster capitalists అనే అంటారు. వాళ్లను కట్టడి చేయాలని కోరుతున్నాను.

అంతిమంగా నేను చెప్పేది ఏంటంటే, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వాస్తవాలకు ఎక్కడా దగ్గరగా లేదు. ఒకవేల మీరు రూ.3 లక్షల కోట్లు వాస్తవాలకు సంబంధించి అది నిజం అని భావిస్తే 70, 80 శాతం ఉన్న ప్రజానీకానికి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయించి చేయండి. కేటాయిస్తున్నట్లుగా పుస్తకాలలో చూపిస్తున్నారు కానీ ఎక్కడా ఇంప్లిమెంట్ చేయడం లేదు. దయచేసి రాష్ట్ర ప్రజలను భ్రమలలో ఉంచకుండా వాస్తవానికి తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పునాదులు వేయమని ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాల లెక్కలలో మరొకసారి పరిశీలన చేసుకొని ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పైన, మిగతా స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూస్ పైన అంచనాలను ఒకసారి సరిచూసుకొని, ఈ బడ్జెట్ వాస్తవ ప్రపంచంలోకి రావాలని కోరుతూ, ప్రజలను అంతిమంగా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దృష్టిగా వారి బడ్జెట్, వారి పాలన తెలంగాణలో జరిగిన అన్ని పోరాటాల లక్ష్యాలను అమలు చేసే విధంగా ఉండాలని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఆ లక్ష్యాలకు అనుగుణంగా ఈ బడ్జెట్ గాని, ఈ పాలన గాని లేదని చెప్పడానికి నాకు ఎటువంటి సందేహం లేదని చెబుతూ సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాధాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

12.20 మ. **మిస్టర్ స్పీకర్** :- గౌరవ సభ్యులు ఈటల రాజేందర్‌గారు.

శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్) :- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. బడ్జెట్ కంటే ముందు ఒక రెండు సమస్యలు ఉన్నాయి. ఇవాళ పొద్దున్నే మేము ఇంటి దగ్గరనుంచి టిఫిన్ పట్టుకొని వచ్చాము. ఎక్కడ కూర్చొని తినాలని అనుకుంటుంటే భట్టిగారు మా రూములో తిందామని తీసుకెళ్లారు. తమరికి చాలాసార్లు విజ్ఞప్తి చేశాము. ఇది నన్ను అవమానించడం కాదు. శాసనసభ్యులను అవమానించడమే. మేము ఇంటి నుంచి అర్ధగంట ముందు వచ్చినా ఇక్కడ కూర్చోవడానికి, తినడానికి ఒక రూము కూడా లేదు.

మిస్టర్ స్పీకర్ :- మినిస్టర్‌గారూ..

శ్రీ టి.హరీష్‌రావు :- గౌరవ సభ్యులు చాలా అనుభవజ్ఞులు, గతంలో కూడా వారికి చాలా అనుభవం ఉంది. ఈ శాసనసభ వ్యవహారాలకు సంబంధించి ఏదైనా మాట్లాడాలి అనుకుంటే స్పీకర్‌గారి చాంబర్‌లోకి వెళ్లి విజ్ఞప్తి చేయాల్సి ఉంటుంది. రెండవది మన శాసనసభలో ఒక నిబంధన

పెట్టుకున్నాము. ఏ పక్షానికైనా ఐదుగురు సభ్యులపైన ఉంటే వారికి శాసనసభలో office accommodation ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఆ సాంప్రదాయానికి అనుగుణంగానే మీరు నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ఏదైనా కావాలంటే కూడా, he can personally come and request you Sir. బడ్జెట్ మీద చర్చ జరుగుతున్నప్పుడు వారు బడ్జెట్ పరిమితికి లోబడి మాట్లాడాలి, ముందే వారి సభ్యుల సంఖ్య తక్కువ, వారికి ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బడ్జెట్ మీద వారి యొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అన్నీ నిబంధనలకు లోబడి మాత్రమే కాకుండా కన్వెన్షన్స్‌కు లోబడి కూడా ఉంటాయి. వారు కూడా నాతోపాటుగా శాసనసభ్యులుగా చేశారు. లోక్‌సత్తా పార్టీ నుండి ఒకే ఒక్క శాసన సభ్యుడిగా ఉన్న జయప్రకాష్‌నారాయణగారికి ఒక రూము ఇచ్చాము. సిపిఐ పార్టీ నుండి ఒక సభ్యుడు ఉన్నా రూము ఇచ్చాము. మమ్మల్ని అవమానపరచినట్లు కాదు. మాకు natural call వస్తుంది, బయట ఎక్కడికి పోతాము?ఇంత అన్యాయమా?

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, ఇది బడ్జెట్ మీద ప్రసంగం. వారికి ఏదైనా సౌకర్యాలు కావాలనుకుంటే తమరికి విజ్ఞప్తి చేయమనండి, తమరు ఏ నిర్ణయం తీసుకున్నా మాకు ఏ అభ్యంతరం లేదు. దాని కోసం argument ఎందుకు? వారిని తమరికి represent చేసుకోమనండి. రూల్స్ ఎట్లా ఉన్నాయి, సాంప్రదాయాలు ఎట్లా ఉన్నాయి, తమరు పరిశీలించి నిర్ణయం తీసుకోండి. దాని కోసం వారు argument చేయడం మంచి పద్ధతికాదు. గౌరవ సభ్యులు చాలా సీనియర్, వారు సౌకర్యాల కోసం argument చేయడమేమిటో నాకు అర్థం కావడంలేదు. ఇవాళ బడ్జెట్ మీద argument చేయండి, బడ్జెట్ మీద ప్రసంగించండి. ప్రజల కోసం మంచి సలహాలు సూచనలు ఇవ్వండి, ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి. సమయాన్ని దీనికి వినియోగించండి, మీ సౌకర్యాల కోసం సభా సమయాన్ని వినియోగించుకోవడం మంచిది కాదు. Natural call వస్తే మేము పోమా, అసెంబ్లీలో natural call కు సౌకర్యంలేదా, ఏం అన్యాయం? దాని కోసం సమయం వృధా చేయడం మంచిది కాదు. Let him go on record. బడ్జెట్‌పై మాట్లాడండి సలహాలు, సూచనలు ఇవ్వండి, రిప్లై ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, తమరిని ఒక అర డజన్ సార్లు కలిశాము. ఏం చెప్పాము. గతంలో ఉన్న ప్రాక్టీస్‌ని అమలు చేయమని చెప్పాము. దీనికి మీరు కాదు అన్నారు. ఒక రూము ఇవ్వమని అడిగాము, శాసన సభ్యులుగా మేము ఏదైనా సమస్య వస్తే కూర్చొని మాట్లాడుకోవడానికి ఒక రూము ఇవ్వరా? మేము శాసన సభ్యులం కాదా?

మిస్టర్ స్పీకర్ :- రాజేందర్ గారూ.. ఇప్పటికే ఇద్దరు మంత్రులు రిక్వెస్ట్ చేశారు. I request you to come and meet me. నన్ను వచ్చి ఛాంబర్‌లో కలవండి, మాట్లాడుకుందాము కానీ, మంత్రిగారు అన్నట్లుగా మీకు ఇచ్చే సమయాన్ని సద్వినియోగ పరుచుకోండి, మీరు సీనియర్ శాసనసభ్యులు, మంత్రిగా కూడా చేశారు. అన్ని రకాలుగా అనుభవం ఉంది. ఇక్కడ కూడా సభ్యుల సంఖ్యను బట్టే సమయం ఇవ్వడం జరుగుతుంది. 105 మందికి అంతే సమయం, ఇద్దరికి అంతే సమయం ఇవ్వడానికి రాదు. అది కూడా తమరికి తెలుసు, ఇక్కడ ఉన్నప్పుడు తమరు కూడా ఆ పద్ధతిని పాటించిన వాళ్లే. ఉన్న మీ ఇద్దరి సభ్యులకు సమయం కుదించి ఇవ్వాల్సి వస్తుంది. ఆ కుదింపు సమయంలోనే మీరు మాట్లాడే విషయాలను మాట్లాడండి. ఇద్దరున్నారని గంటా, రెండు గంటలు ఇవ్వలేము కదా.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ఇరవై సంవత్సరాల తర్వాత తప్పకుండా నేర్చుకుంటా, సభా సాంప్రదాయాలు, సభ పద్ధతులు నేర్చుకుంటాము. దానిని తప్పు పట్టడంలేదు.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేందర్ గారు సీనియర్ సభ్యులు, సభా

సాంప్రదాయం అనేది సభాపతి చేతిలో ఉండేటటువంటి అంశం. తాను మాట్లాడింది బయటకు పోవాలనే ఉద్దేశంతోనే on record మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇరవై సంవత్సరాల తర్వాత నేర్చుకునేది ఏమీ ఉండదు. సభ రూల్స్ అనేవి ఈ రోజు కాదు ఈ అసెంబ్లీ ఏర్పడిననాటి నుండి ఉన్నాయి. అవి సభాపతిగారి ఆధ్వర్యంలో ఉండేటటువంటి రూల్స్. ఒకర్ని మాట్లాడనివ్వడానికి, ఒకర్ని కూర్చోపెట్టాలి, ఒకరికి రూము ఇవ్వాలని మా రూల్స్ కావు. దయచేసి వారు పరిగణనలోకి తీసుకోవాలి. ఏదైనా సమస్యలు ఉంటే మీ దగ్గరికి వచ్చి చెప్పుకుంటే బాగుటుంది కానీ, ఇట్లా సభా సమయంలో వారికి ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఏమన్నా అంటే మా నోరు నొక్కేస్తున్నారు, మమ్మల్ని మాట్లాడనివ్వడం లేదనే భావన చెప్పేటటువంటి ప్రయత్నం చేయడానికి మాట్లాడుతున్నారు. ఏదైనా ఉంటే దయచేసి మీ దగ్గరికి వచ్చి మాట్లాడమనండి, మీ దగ్గరికి వస్తే రానివ్వలేదు అనే అంశం ఏదైనా ఉంటే సభలో చెపితే అర్థం వుంది. కాబట్టి, దయచేసి మీరు సీనియర్ శాసనసభ్యులు, మీకు అనుభవాలు ఉన్నాయి. సభ నియమాలు ఎట్లా ఉంటాయనేది సభాపతిగారి ఆధ్వర్యంలో ఉంటాయి. కాబట్టి దయచేసి ఆ నియమాలను పాటించాలి, కానీ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం ఇస్తే, మీరు ఈ అంశాలు మాట్లాడితే, మేము వేరే అంశాలపై మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దయచేసి వారు మీ దగ్గరికి వచ్చి సమస్యను పరిష్కారం చేసుకొనే విధంగా మాట్లాడాలి కానీ మీరు ఒకవైపు చెబుతుంటే.. వారు అదే మాట్లాడుతున్నారు. వారి ఉద్దేశం ఏమిటంటే ఈ విషయాలు బయటకు వెళ్లాలని చూస్తున్నారు. వాళ్లకు ఇచ్చిన సమయాన్ని దయచేసి సద్వినియోగం చేసుకోవాలి. ఇక్కడ సంఖ్యాపరంగా అవకాశాలు వస్తాయి, మనకు తెలియనిది కాదు. మాట్లాడడానికి అయినా, అవసరాలకు అయినా సంఖ్యా పరంగానే అవకాశాలు వస్తాయి. ఆ రూల్స్ మనము ఫ్రేమ్ చేసినవి కాదు, మీకు కూడా తెలుసు. కాబట్టి ఏమున్నా సభాపతిగారి దృష్టికి, ఆఫీసుకు వెళ్లి మాట్లాడుకుంటే బాగుంటుంది. అది మాట్లాడతారు, మళ్లీ మరొకటి మాట్లాడతారు.. ఇలానే కంటిన్యూ అయితే.. మేమందరం కూడా మాట్లాడవలసిన పరిస్థితి వస్తుంది.

MR.SPEAKER :- Rajender garu, I am once again requesting you to please stick on to the subject.

శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్) :- అధ్యక్షా, 2014 నుంచి 2022-23 వరకు ఏ బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టినావెూ వాటిలో 70, 80 శాతం కంటే ఎక్కువ రియలైజేషన్ కాలేదు. నేను ఒక ఐదేళ్ల బడ్జెట్ ప్రవేశ పెట్టాను. అదంతా లెక్కలు, పత్రాలు ఉన్నాయి. ఈసారి కూడా అదే అంచనాలు, అదే తప్పిదాలు చేస్తున్నారన్న విషయాన్ని గౌరవ ఆర్థిక మంత్రిగారి దృష్టితీసుకు వెళ్తున్నాను. మొట్టమొదటగా రాష్ట్రం, కేంద్రం కొన్ని చట్టాలు, కొన్ని పద్ధతులు ఉంటాయి. కానీ తెలిసి కూడా కావాలని చెప్పి విమర్శించేటటువంటి పద్ధతి ఏదైతే ఉందో అది ఎప్పుడూ మంచిది కాదు. ఇవాళ వారు రాష్ట్రం లెవల్‌లో ఉన్నారు, రేపు బిఆర్ఎస్ పార్టీ దేశం లెవెల్‌లో పోవచ్చు, వారు దేశాన్ని పరిపాలిస్తుండవచ్చు, కానీ బాధ్యత కలిగిన శాసనసభ్యులుగా, మంత్రులుగా తప్పకుండా ఉన్న విషయాన్ని చెప్పేటటువంటి ప్రయత్నం చేయాలి. రెండవది -13th ఫైనాన్స్ కమిషన్‌లో ట్యాక్స్ డెవల్యూషన్‌లో 2.95 శాతం మనకు ఉండె, 14th ఫైనాన్స్ కమిషన్‌లో ట్యాక్స్ డెవల్యూషన్‌లో 2.47 శాతం ఉండె, ఇవాళ 15th ఫైనాన్స్ కమిషన్ వచ్చిన తర్వాత 2.12 శాతం అని చెప్పి గవర్నర్‌గారి ప్రసంగం మీద మాట్లాడుతూ కేంద్రం వివక్షతతో, కక్షకట్టి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ట్యాక్స్ డెవల్యూషన్ రాకుండ చేసిందని చెప్పడం నిజంగా అత్యంత బాధకరమైంది. ఇది కేంద్ర ప్రభుత్వం Involve అయి చేస్తుందా.. ఫైనాన్స్ కమిషన్ అన్ని రాష్ట్రాలతో సంప్రదించి, వాళ్లకు సంబంధించిన పారామీటర్స్, పారామీటర్స్ చదవాలంటే చాలా ఉన్నాయి. ఆ లోతుల్లోకి నేను పోను. పాపులేషన్, డెమోగ్రఫీ, ఫిస్కల్ కెపాసిటీ, ఇన్‌కమ్ డిస్టెన్స్, ఫిస్కల్ డిసిప్లిన్, మనకు వచ్చే ట్యాక్స్, ఫారెస్ట్ కవరేజీ అనేక రకాల పారామీటర్స్ మీద ఆధారపడి ట్యాక్సేషన్ ఫిక్స్ చేస్తుంది తప్ప ఊరకనే కేంద్రప్రభుత్వం

ఇన్వాల్వ్ అయి చేస్తుందని చెప్పడం పద్ధతి కాదు. అట్లాంటి మాట మళ్లీ మాట్లాడకూడదని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పదే పదే భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి డబ్బులు రాకుండా చేస్తుందనే మాట తప్పని మాత్రమే నేను చెప్పదలచుకున్నాను. రెండవది నేను తెలంగాణకు మంచి జరగాలని, డబ్బులు రావాలని కోరుకున్న వ్యక్తిని, నేను తెలంగాణకు వ్యతిరేకంగా ఉంటానా?

12.30 మ. తెలంగాణ రాష్ట్రసాధనలో నా పార్టిసిపేషన్ కూడా ఉన్నదనేది అందరికీ తెలుసు. 2021–22కు సంబంధించి ఆర్థిక శాఖ మంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ల్యాండ్ సేల్ కింద 16వేల కోట్ల రూపాయలు చూపించారు. అది కూడా స్పెషల్ అసిస్టెన్స్ కింద చూపించారు. అసలు స్పెషల్ అసిస్టెన్స్ అంటే ఏంటో నాకు తెలియదు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ముందుగా ప్రవేశపెడుతుంది. రాష్ట్రాలు దానిని చూసి రూపకల్పన చేసుకోవాలని కేంద్రం ముందుగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత బడ్జెట్‌లో మనకు ఏం వస్తాయని తెలిసిన తరువాత వారు స్పెషల్ అసిస్టెన్స్ కింద 25వేల105 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. 16వేల కోట్ల రూపాయలలో భూములు అమ్మడం ద్వారా వస్తే 2వేలు, 3వేల కోట్ల రూపాయలు రావచ్చు గాని ఎక్కడా 16వేల కోట్ల రూపాయలు రాలేదు. దీనివల్ల వెల్ఫేర్‌కు దెబ్బ పడుతున్న మాట వాస్తవం కాదా అనేది ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

2022-23లో కూడా అలాగే కేటాయింపులు చేయడం జరిగింది. దాంట్లో కూడా ల్యాండ్ సేల్ కింద 15వేల 500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మళ్లీ స్పెషల్ అసిస్టెన్స్ కింద 25 వేల 555 కోట్ల రూపాయలు కేటాయిస్తే ఒక్క పైసా రాలేదు.

2023-24కు సంబంధించి ఈసారి స్పెసిఫిక్‌గా బడ్జెట్‌ను పెట్టారు. "మిషన్ భగీరథ" పథకానికి 19వేల205 కోట్ల రూపాయలు, "మిషన్ కాకతీయ" పథకానికి 5వేల కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు 17వేలా 828 కోట్ల రూపాయలు, ల్యాండ్ సేల్‌కు మళ్లీ 13వేల కోట్ల రూపాయలు, అర్బన్ డెవలప్‌మెంటుకు 5వేల కోట్ల రూపాయలు, జిఎస్‌టి కాంపెన్‌సేషన్‌కు 1237 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆర్థిక శాఖ మంత్రిగారు అపారమైన అనుభవం ఉన్నవారు, గంటల తరబడి సమాధానం చెప్పగలిగే సత్తా ఉన్నవారు కాబట్టి అడుగుతున్నాను. 2021–22, 2022–23కు సంబంధించి ఎక్కడా ఒక్క పైసా రాకపోయినా దాదాపు 55వేల కోట్ల రూపాయలలో ఒక పైసా రాదు కాబట్టి 2 లక్షలా 90వేల కోట్ల రూపాయలలో 55వేల కోట్ల రూపాయలు రాకపోతే మళ్లీ మన బడ్జెట్ 2 లక్షల35వేల కోట్ల రూపాయలే ఉంటే అన్ని పద్దుల కింద కేటాయించుకున్న డబ్బులు బొటాబొటిగా దేనికి కట్‌చేసే ఆస్కారమున్నదని అడుగుతున్నాను.

బడ్జెట్‌ను జీతభత్యాలలో కట్‌చేసే ఆస్కారం లేదు, పెన్షన్స్‌లో కట్‌చేసే ఆస్కారం లేదు, కళ్యాణలక్ష్మికి కట్‌చేసే ఆస్కారం లేదు, రైతు బంధు పథకానికి కట్‌చేసే ఆస్కారం లేదు, స్కాలర్‌షిప్పులు కట్‌చేసే ఆస్కారం లేదు, కొన్ని ఫిక్స్‌డు ఎక్స్‌పెండీచర్‌లు ఉంటాయి కాబట్టి ఎక్కడా అవి కట్‌చేసే ఆస్కారం లేనందున మళ్లీ నాయీ బ్రాహ్మణులకు కేటాయించిన బడ్జెటో, రజకులకు కేటాయించిన బడ్జెటో, బి.సి వెల్ఫేర్‌కు కేటాయించిన బడ్జెటో లేదంటే ఇతర విశ్వకర్మలకు కేటాయించిన బడ్జెటో, ఫెడరేషన్‌లకు కేటాయించిన బడ్జెటో కట్ చేయడానికి ఆస్కారం ఉంది వేరే చోట కట్ చేయడానికి ఆస్కారం లేదు. గడచిన మూడు సంవత్సరాలుగా వరుస పెట్టి గమనిస్తున్నదేమంటే రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 11 ఫెడరేషన్‌లున్నాయి, ఈ పదమూడింటికి సంబంధించి డబ్బులు కేటాయించడం జరిగింది తప్ప ఒక్కనాడు కూడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదనే మాట వాస్తవమా కాదా? అదే పద్ధతిలో మళ్లీ ఆ కులాలను అట్రాక్ట్ చేసుకోవడం కోసం, ఆ కులాలకు అన్యాయం చేయడం కోసం మళ్లీ అదే పద్ధతిలో

కేటాయింపులు చేయడం సమంజసంగా ఉంటుందా అని అడుగుతున్నాను.

జిఎస్‌టి కాంపెన్‌సేషన్‌కు సంబంధించి 14శాతం మనకు కలెక్షన్స్ వస్తే జిఎస్‌టి కాంపెన్‌జేషన్‌కు అట్రాక్ట్ కాదు. మన రాష్ట్రానికి 14శాతం కంటే ఎక్కువ ట్యాక్స్ వస్తున్నదని చెప్పిన తరువాత మళ్లీ దాన్ని బట్టి కూడా ఇవ్వాళ మీరు కేంద్ర ప్రభుత్వం మీద నెపం పెట్టే ప్రయత్నం దయచేసి చేయకండి. మన పద్ధతి, మన సిస్టం ప్రకారం చేసే ప్రయత్నం చేయాలి తప్ప ఇతరుల మీద నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయకండి. ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, మీ చేతగాని తనాన్ని, మీరు చేయని పద్ధతిని ఇతరుల మీద నెట్టేసి కాలం గడుపుకునే ప్రయత్నం ఎల్లవేళలా ఇది చెల్లదని మాత్రమే చెప్పదల్చుకున్నాను.

బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి 2021-22లో 2 లక్షలా 21వెయ్యి 687 కోట్ల రూపాయలను కేటాయించుకుంటే ఖర్చు చేసిన మొత్తం డబ్బు మాత్రం 1 లక్షా 75 వేల కోట్ల రూపాయలు. అంటే దాదాపు 45, 50వేల కోట్ల రూపాయలు రాని మాట వాస్తవం. దానివల్ల ఏం జరుగుతుందో కూడా మీకు తెలుసు.

అప్పుల విషయంలో కూడా ఈ ప్రభుత్వం చెబుతున్నదేమంటే వంద లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అప్పు చేసింది, కేంద్రానికి ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం లేదా కేవలం రాష్ట్రానికి మాత్రమే ఈ చట్టం ఉంటుందా అని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాడు మనకున్న అప్పు 77వేల 333 కోట్ల రూపాయలు. నేను కేవలం ఎఫ్ఆర్‌బిఎమ్ రుణాల గురించి మాత్రమే చెబుతున్నాను. 2021-22 నాటికే మన ఎఫ్ఆర్‌బిఎమ్ రుణాలు 3లక్షల 25వేలా 709 కోట్ల రూపాయలు. ఈ ఎఫ్ఆర్‌బిఎమ్ అనేది దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకటే చట్టం ఉంటుంది. కరోనా మహమ్మారి సమయంలో మాత్రమే ఆర్థికంగా కుంగిపోవద్దని, సంక్షేమం ఆగిపోవద్దని, రాష్ట్రాలు ఇబ్బంది పడకూడదని, 4శాతం, 5శాతం ఎలా చేశారు తప్ప ఏ రాష్ట్రానికి కూడా చట్టాన్ని ఉల్లంఘించి ఇచ్చే ఆస్కారముండదు. నాకు తెలిసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైననాడు మన జిఎస్‌డిపిలో మన అప్పు కేవలం 15 శాతం మాత్రమే. నాకు తెలిసి గ్యారంటీ రుణాలు కూడా 1 లక్షా 5వేల కోట్ల రూపాయలను కలుపుకుంటే గ్యారంటీ రుణాలలో "మిషన్ భగీరథ"కు ఒక్క రూపాయి వసూలు చేసేది లేదు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి వసూలు చేసేది ఉండదు, ఎక్కడ గ్యారంటీలు ఇచ్చినా కేవలం సివిల్ సప్లైస్ తప్ప మిగతా అన్నింటికి ప్రభుత్వమే తిరిగి చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. 5లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన తరువాత ఏ రాష్ట్రం కూడా జిఎస్‌డిపిలో 25శాతం కంటే రుణాలు ఎక్కువ తీసుకోవడానికి ఆస్కారం లేదు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాడు 15శాతంగా ఉన్న ఈ రుణం ఇప్పుడు 38శాతానికి పెరిగింది, గ్యారంటీ రుణాలతో కలుపుకుంటే 38శాతం జిఎస్‌డిపిలో అప్పు చేసి కూడా కేంద్రం అప్పులు చెయ్యనివ్వడం లేదు, curtail చేస్తున్నారు, మనను ఆపుతున్నారు, అడ్డుకుంటున్నారని చెబుతున్నారు కానీ ఇటువంటి పద్ధతి ఎక్కడా ఉండదు. నాకు తెలిసి కేంద్ర ప్రభుత్వంతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు సంవత్సరాల నుంచి సఖ్యత లేకపోవచ్చు, అంతకంటే ముందు ఇదే కేంద్ర ప్రభుత్వంతో అనేక రకాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సఖ్యత ఉండేది, గతంలో పెద్ద నోట్ల రద్దుకు మన రాష్ట్రం నుంచి సపోర్టు చేయడం జరిగింది. మన రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ విమర్శ చేసినప్పుడు కూడా అలా విమర్శించొద్దని చెప్పాము. కేంద్రానికి అనేక రకాలుగా గతంలో సపోర్టు చేసిన వారు కాబట్టి ఇప్పుడేదో కేంద్రం అడ్డుపుల్ల వేస్తున్నదనే కాన్సెప్ట్ తప్పు అని మాత్రమే తమరి ద్వారా చెప్పదల్చుకున్నాను.

12.40 మ. అధ్యక్షా, పెథరేషన్స్ గురించి చెప్పింది నేను గౌరవ ఆర్థిక శాఖ మాత్యుల గారికి పంపిస్తాను. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. 2023-24 బడ్జెట్‌లో వడ్డెరకు రూ.300కోట్లు, బలిజకు రూ.300కోట్లు, బోయవారికి రూ.250కోట్లు, మేదర కులానికి రూ.300కోట్లు, విశ్వ

బ్రాహ్మణులకు రూ.300కోట్లు, కుమ్మర వారికి రూ. 300 కోట్లు, ట్యాడీ టాపర్స్‌కు రూ.300 కోట్లు, సగర వారికి రూ.200 కోట్లు, రజకులకు రూ.60 కోట్లు, ఎన్‌బిసికి రూ.50 కోట్లు, బిసిలకు రూ.300 కోట్లు ఈ ఫిగర్స్ నేను ఎందుకు చెబుతున్నానంటే, 2021–22లో కూడా సేమ్ ఇవే ఫిగర్స్ చెప్పారు. అదే సేమ్ అమౌంట్ 2022–23లో పెట్టారు. కానీ, ఒక్క సింగిల్ పైసా కూడా విడుదల చేయలేదు. కేవలం సెలూన్ల కోసం, లాండ్రీల కోసం పెట్టిన నిధులు, ఆ రెండు కమ్యూనిటీస్‌కి ఎలక్ట్రిసిటీ కింద చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి, రూ.35కోట్లు ఒకదానికి, రూ.50కోట్లు మరోదానికి విడుదల చేశారు తప్ప, ఎక్కడ కూడా ఈ అణగారిన వర్గాల జాతులకి, నోరులేని వారికి, పేదరికంలో మగ్గే వారికి అలాగే రేపు రూ.50కోట్లు పెడుతారేమో అని సంతోషపడే వారికి ఐదు పైసల బిళ్ల కూడా ఇంతకుముందు ఇవ్వలేదు. మళ్లీ రేపు గనుక ఈ రూ.55వేలకోట్లు గనుక గాటా పడితే ఈ కులాలకు ఏమి జరుగుతుందో దయచేసి గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ట్యాక్స్ డెవల్యూషన్ అండ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.1,90,000కోట్లు ఇచ్చింది, మేము కట్టింది రూ.4,25,000కోట్లు అని పదే, పదే ప్రభుత్వం చెబుతోంది. ఈ దేశంలోని రాష్ట్రాల్లో, ఒక రాష్ట్రంలో ఆదాయం ఎక్కువ ఉండవచ్చు మరో రాష్ట్రంలో తక్కువ ఉండవచ్చు. 2.5శాతంగా ఉన్న జనాభా 4.5శాతం జిడిపికి కంట్రిబ్యూట్ చేస్తున్నామన్న గౌరవం ఉండవచ్చు. అధ్యక్షా, కేవలం వారు గ్రాంట్ ఇన్ ఎయిడ్, ట్యాక్స్ డెవల్యూషన్ కలిపి మాత్రమే చెప్పింది రూ.1,90,000కోట్లు. కానీ, ఫుడ్ సబ్సిడీలో, ఎంఎస్‌పి ఆపరేషన్‌లో కేంద్ర ప్రభుత్వం మనది మూడు శాతం జనాభా అనుకుంటే, మన వాటా కింద ఖర్చు పెట్టిన నిధులు ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రూ.95,000కోట్లు. కేవలం రూ.41,000కోట్లు – బియ్యం మీద ఖర్చుపెట్టారు. ఎమ్ఎస్‌పి ఆపరేషన్ కింద కందులు కొన్నా నష్టాన్ని భరిస్తారు, పత్తి కొనే కార్యక్రమం ఉంటుంది. వడ్లు కొనే కార్యక్రమం ఉంటుంది, వడ్లల్లో నష్టం వచ్చే కార్యక్రమం ఉంటుంది. వాటి కింద రూ.95,000 కోట్లు ఖర్చు పెట్టారు. అలాగే జాతీయ రహదారుల్లో మొత్తం టోల్ ట్యాక్సే వసూలు చేస్తున్నారని చెప్పారు. అధ్యక్షా, అన్నీ కూడా టోల్ ట్యాక్స్ వసూలు చేసే రోడ్లు ఉండవు, కొన్ని టోల్ ట్యాక్స్ లేనటువంటి రోడ్లు కూడా ఉంటాయి. ఒక లక్ష కోట్ల పై చిలుకు జాతీయ రహదారుల కొరకు కేటాయించి రూ.20,000 కోట్లు ఇప్పటికే విడుదల చేశారు. అదేవిధంగా మనదగ్గర రామంతాపూర్ ఉన్నది, ఉప్పల్ ఉంది. హైదరాబాద్‌లో కట్టేటువంటి ఫ్లై ఓవర్స్ గానీ, అండర్‌పాస్‌లను గానీ కేంద్రం ఇస్తుంది. రైతులకు ఇచ్చేటువంటి రూ.6,000/–ల్లో భాగంగా ఇప్పటికే రూ.7,500 కోట్లు ఇచ్చారు. ఫెర్టిలైజర్ సబ్సిడీ కింద రూ.25,000 కోట్లు వచ్చాయి. మన దగ్గర కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలవి కావచ్చు, ఫెర్టిలైజర్ సబ్సిడీ కావచ్చు, పిఎం కిసాన్ యోజన కావచ్చు, అదేవిధంగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కావచ్చు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు చెబుతున్న లెక్కలన్నీ కూడా కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రసంగంలో చెప్పాల్సిన లెక్కలు అవి. ఈ దేశంలో అన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఏవైతే పొందుతున్నాయో వాటి లెక్కలు చెబుతున్నారు. అదనంగా మన రాష్ట్రానికి వచ్చింది ఏమీ లేదు. పార్లమెంట్‌లో చెప్పాల్సిన వివరాలన్నీ ఇక్కడ చెప్పి సమయం వృథా చేస్తున్నారు. ఇప్పటికే ఇరవై ఐదు, ముప్పై నిమిషాలు అయిపోయింది.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, మొట్టమొదటగా నేను తెలంగాణ బిడ్డను, తరువాత భారతమాత బిడ్డను. అధ్యక్షా, రూ.4,25,000కోట్లు ట్యాక్స్ రూపంలో కడితే మాకు ఇచ్చింది రూ.1,90,000కోట్లు అని ప్రభుత్వం చెబుతోంది. కానీ, రూ.1,90,000కోట్లు కాదు, రూ.5,00,000కోట్లు వివిధ రంగాల్లో రావడం జరిగింది. అధ్యక్షా, దళిత బంధు కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు జమ్మికుంటకు వచ్చి

బ్రహ్మాండంగా ప్రారంభించారు. ఇది దళిత కుటుంబానికి రూ.10లక్షలు ఇచ్చే పథకం. అందులో మా అభ్యంతరాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యమంత్రి గారి ప్రసంగం ఎప్పుడైనా వినండి, అవసరమైతే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు కూడా ఇస్తాం అని చెప్పడం జరిగింది, నేను దాని జోలికి పోను. కానీ, ప్రభుత్వ పథకాలు ఎప్పుడైనా పేదవారిని ఆదుకోవడానికే ఉంటాయి గానీ, ఉన్న వారి కొరకు ఉండవు. అందుకనే తెల్ల రేషన్ కార్డు, పింక్ కార్డులు ఎందుకు ఉంటాయంటే గందుకే ఉంటాయి.

2021-22లో ఈ పథకం ప్రారంభించి ఒక్క హుజురాబాద్‌లో ఇస్తే బదనాం అవుతామని చెప్పి అక్కడక్కడా గాదరి కిషోర్ గారి నియోజకవర్గంలో, భట్టి విక్రమార్క గారి నియోజకవర్గంలో కొన్ని మండలాల్లో ఇచ్చారు. మొత్తం కలిపితే దళితబంధు పథకం కింద ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు రూ.4,441కోట్లు. ముఖ్యమంత్రి గారి మాటల్లో చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఈ దళితబంధు పథకం సంపూర్ణంగా అమలు కావాలంటే రెండు లక్షల కోట్లు కావాలని చెప్పడం జరిగింది. అందుకనే 2022-23లో రూ.17,700కోట్లు కేటాయించారు. ఇప్పుడు 2023-24లో పెట్టిన నిధులు ఎన్ని అంటే, మళ్లీ రూ.17,000కోట్లు. 2022-23లో కేటాయించినటువంటి రూ.17,700కోట్లల్లో ప్రభుత్వం విధివిధానాలు ఏమైనా ఖరారు చేశారా? అందులో ఏమైనా నిధులు ఖర్చు చేశారా? అని గౌరవ ఆర్థిక మంత్రివర్యులు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. పోయిన సంవత్సరం ముఖ్యమంత్రి గారు ఇంతసీరియస్‌గా తీసుకున్న పథకానికే ఐదు పైసల బిళ్ల ఖర్చు పెట్టకపోతే రేపు 2023-24లో కూడా ఖర్చు పెడతారనే నమ్మకం ఏముందని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- పూర్తి చేయండి, ఇప్పటికే 25 నిమిషాలు అయిపోయింది.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, దళితబంధు పథకాన్ని ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లకు వర్తింపజేస్తామని మా ముఖ్యమంత్రి గారు ఎక్కడా చెప్పలేదు. ముఖ్యమంత్రి గారు అనని మాటలను ఈ అసెంబ్లీ వేదికగా మాట్లాడుతూ, సభను తప్పుదోవ పట్టించేటువంటి ఆ వ్యాఖ్యల్ని సభా రికార్డుల నుండి తొలగించాలని నేను తమరిని కోరుతున్నాను. ఇటువంటి అబద్ధాలు చెప్పవద్దని తమరి ద్వారా సభ్యుడిని కూడా కోరుతున్నాను. అధ్యక్షా, నేను ఒక దళిత బిడ్డగా చెబుతున్నాను. అణగారిన వర్గాల కోసం ఒక కుటుంబానికి రూ.10,00,000/- దళిత బిడ్డలకు ఇవ్వడమనేది ప్రపంచంలోనే ఇదొక మొట్టమొదటి కార్యక్రమం. రూ.17,000కోట్లు కేటాయించారని వారు లెక్కలు చెబుతున్నారు. మా ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. దళితబంధు కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ఈ కార్యక్రమాన్ని నిరవధికంగా నడిపిస్తామని చెప్పారు. ప్రతి బడ్జెట్‌లో కొన్ని నిధులు కేటాయించుకొని మంచి ప్రారంభంతో ప్రారంభించుకొని పూర్తి చేస్తామని చెప్పారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో saturation modeలో ఇచ్చారు. అదేకాకుండా చింతకాని మండలం కానీ, గాదరి కిషోర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో గానీ, హనుమంత్ షిండే గారి నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలంలో గానీ 'అదేవిధంగా గువ్వల బాలరాజు గారి నియోజకవర్గంలోని' చారుకొండ మండలంలో గానీ శాచురేషన్ మోడ్‌లోనే ఇవ్వడం జరిగింది. రాష్ట్రప్రభుత్వంగా ఇంతమంచి కార్యక్రమాన్ని మేము తీసుకున్నాం. వారికి దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం నుండి దళితబంధుకు నిధులు ఇప్పించాలని, దేశవ్యాప్తంగా దళితబంధు కార్యక్రమాన్ని అమలు చేయించాలని తమరిద్వారా సదరు సభ్యుడిని డిమాండ్ చేస్తున్నాను. బిజెపి పరిపాలిస్తున్నటువంటి రాష్ట్రాల్లో దళితులను పిట్టల్ని కాల్చినట్లుగా కాల్చి చంపుతున్నారు. పెళ్లిళ్ళు చేసుకొని ఊరేగింపు తీసుకుంటున్న పెళ్లి కొడుకులను కాల్చి చంపుతున్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో చెట్లకు కట్టేసి కొట్టి చంపుతున్నారు. కర్ణాటకలో దళితులమీద ఎట్లా దాడులు జరుగుతున్నాయో చూస్తున్నాము. వాళ్లు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో దళితుల మీద దాడులు జరుగుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారి

నాయకత్వంలో ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇస్తున్నాం. ఈ పథకాన్ని హర్షించాల్సింది పోయి కోడిగుడ్డులో బొక్కలు వెతికేటువంటి ప్రయత్నం చేయవద్దని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, దళితబంధు పథకాన్ని అమలు చేయడానికి రూ.2,00,000కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు ఖర్చు చేసిన నిధులు రూ.4,441కోట్లు. ఎన్ని సంవత్సరాల్లో ఈ దళితబంధు అమలు చేస్తారు? హుజూరాబాద్‌లో సంపూర్ణంగా అమలు చేశామని ప్రభుత్వం చెబుతుంది. ఇప్పటికీ ఇంకా మూడువేల కుటుంబాలకు దళితబంధు పథకం అందలేదు. పది లక్షల రూపాయల్లో కూడా కొంతమంది మొదటి వాయిదాగా కొన్ని నిధులు అందజేశారు, రెండవ వాయిదా ఇంకా రాలేదు. అవి ఎప్పటిలోగా అందజేస్తారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

12.50 మ. **మిస్టర్ స్పీకర్** :- రాజేందర్‌గారూ, మీరు తొందరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, నేను వాళ్ళనేమీ అభ్యంతరం పెట్టడంలేదు కదా, నేనొక్కటే అడుగుతున్నాను రెండు లక్షల కోట్ల రూపాయల దళితబంధు అమలు కావడానికి ఇప్పటివరకు ఖర్చు పెట్టింది రూ. 4,441 కోట్లు, ఈ మొత్తం కోట్లతో దళితబంధును ఎన్ని సంవత్సరాలలో అమలుచేస్తారు ఇది నెం.1., నెం.2- మీరన్నారు హుజూరాబాద్‌లో సంపూర్ణంగా ఈ పథకాన్ని అమలుచేశామని, కానీ ఇప్పటికీ ఇంకా 3000 కుటుంబాలకు దళితబంధు అక్కడ రాలేదు. నెం.3- ఇప్పటివరకు ఆ పది లక్షలల్లో మొదటి వాయిదా కొంతమందికి ఇచ్చారు, రెండవ వాయిదా ఇంకా రాలేదు, అవి ఎప్పటిలోపు ఇస్తారు, ఎలా పెడతారో చెప్పమని కోరుతున్నాను. అధ్యక్షా, 70 లక్షల మంది మహిళలు ..

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, నేనిప్పుడే మొదలుపెట్టాను. నా సమయం అంతా వాళ్ళే గుంజుకున్నారు. మాట్లాడొద్దు అంటే కూర్చుంట అధ్యక్షా. నేను కొట్లాట పెట్టుకోవడానికి రాలేదు. నేను విషయాన్ని చెప్పడానికి వచ్చాను. 70 లక్షల మంది మహిళలు ఉండేటువంటి మహిళా సంఘాలకు 2018 సంవత్సరానికి ముందే వాళ్ళకి ఇచ్చే వడ్డీలేని రుణాన్ని పోగుచేశాము. ఇప్పటివరకు నాలుగున్నర సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలు ఒక్కపైసా కూడ రాలేదు. మరి ఈ బడ్జెట్‌లో అయినా మంత్రిగారు వారికి నిధులు కేటాయించి, వాళ్ళకి రుణాలిచ్చే ఆస్కారం ఉందా అని అడుగుతున్నాను. 70 లక్షల మంది మహిళలకు నాలుగువేల కోట్ల పైచిలుకు రావలసిన డబ్బు గురించి అడుగుతున్నాను. అధ్యక్షా, వి.ఒ.ఎలకు రూ.3,950/- జీతం ఇస్తున్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.10,000/- ఇస్తున్నారు. వాళ్ళకు పెంచుతామని మాట ఇచ్చాము, ఇంతవరకు పెంచలేదు. ఆ వి.ఒ.ఎలకు ప్రక్క రాష్ట్రం ఎపిలో ఇచ్చినట్లు రూ.10,000/-లను ఇస్తారా? లేదా. ఈ బడ్జెట్‌లో అది పెడతారా? లేదా అని అడుగుతున్నాను. అంతేకాదు, ఐ.కె.పి ఉద్యోగులు, మా గౌరవ ఆర్థిక మంత్రిగారికి వారితో బాగా సంబంధాలు ఉంటాయి, ఆ డిపార్టుమెంటు అంతా వారే చూస్తారు. ఐ.కె.పి ఉద్యోగులను పర్మినెంటు చేస్తామని, వాళ్ళకు పేస్కేళ్ళు ఇస్తామని అనేక సంవత్సరాల క్రితం హామీ ఇచ్చారు. ఇంతవరకు దాని ఊసులేదు. ఈసారైనా వాళ్ళకి ఆ వరం అమలయ్యే ఆస్కారం ఉందా అని అడుగుతున్నాను. అదేవిధంగా ఫీజు రీయింబర్సుమెంటు విషయంలో అనేక కాలేజీలలో పేదపిల్లలు ఉన్నత చదువులు అభ్యసించడానికి ఇతర దేశాలకు వెళ్దామంటే, ఫీజు రీయింబర్సుమెంటు రాకపోవడం వల్ల, సర్టిఫికెట్లు రాక వాళ్ళు పైచదువులకు పోలేకపోతున్నారు. బయట దేశాలకు వెళ్ళాలన్నా కష్టంగా ఉంది కాబట్టి కనీసం వారి కాలేజీలకైనా ఇన్‌స్ట్రక్షన్లు ఇస్తారా? ఆ పేమెంట్లు చేస్తారా? ఆ ఫీజు రీయింబర్సుమెంటు చేయమని కోరుతున్నాను. అదేవిధంగా రిటైర్మెంటు అయిన ఉద్యోగులకు ఇచ్చేటువంటి జి.పి.ఎఫ్ కూడా ఇవ్వలేకపోతున్నాము. పెళ్ళిళ్ళు చేయడానికి ఆ పైసలు ఎంతో

అవసరం ఉంటాయి. నేను ఫైనాన్స్ సెక్రటరీగారికి ఒక మెసేజ్ కూడా పెట్టాను. జి.పి.ఎఫ్ పే చేస్తారా అని మెసేజ్ కూడా పెట్టాను. ఎందుకంటే ఫోన్లు ఎత్తరు కాబట్టి. రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే జి.పి.ఎఫ్ కూడ ఇవ్వడం లేదు. ఆరోగ్య శ్రీ డబ్బులు- ఈరోజు ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ డబ్బులు రాక ఇ.హెచ్.ఎస్ కు పేమెంట్లు రాకపోవడం వల్ల పేషెంట్లకు చికిత్సలు అందడం లేదు. పేదలు కదా అధ్యక్షా వాళ్ళు. ఇందాక బట్టి గారు చెప్పారు, తొమ్మిది లక్షల రూపాయలు కేన్సర్ కోసం ఖర్చు చేసినా చివరకి ఆ మనిషి శవమై వస్తున్నాడని. అది అక్షరసత్యం అధ్యక్షా. రెసిడెన్షియల్ స్కూళ్ళలో కేర్ టేకర్లు, సాయంత్రం పూట ట్యూటర్లు ఉంటారు. ట్యూటర్లు లేరు.

మిస్టర్ స్పీకర్ :- రాజేందర్ గారు మీకు సఫీషియంట్ టైం ఇచ్చాము. తమరు అర్థం చేసుకోవాలి. తమరు అనుభవజ్ఞులు, ఇప్పటికే 30 నిమిషాలు అయిపోయింది. అంతరాయం లేకుండా 25 నిమిషాలు బ్రహ్మాండంగా మాట్లాడారు. ఇంకా మీరు ఎక్కువ సమయం తీసుకుంటా అంటే, సభ్యుల సంఖ్యను బట్టి సభలో మాట్లాడటానికి అవకాశం వస్తుంది. మీకు ఇచ్చిన సమయాన్ని కుదింపు చేసుకుని మాట్లాడి ముగించండి. ప్లీజ్ కంక్లూడ్.,

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, మధ్యాహ్న భోజనం వండే వాళ్ళకు రూ.3000/-లను పెంచుతామని చెప్పారు. మధ్యాహ్న భోజనం వండేవాళ్ళకు సరుకులకు అయ్యే ఖర్చును ఏనెలకు ఆ నెల ఇవ్వమని చెప్పండి. వారి జీతభత్యాలు కూడ ఏనెలకు ఆనెల ఇవ్వమని చెప్పండి. మూడువేలు ఇస్తారో, ఐదువేలు ఇస్తారో అవి ఏ నెలకు ఆనెల ఇవ్వమని చెప్పండి. అధ్యక్షా, పంట రుణాల విషయంలో రైతాంగానికి 2018 ఎన్నికలలో లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పాము. నాలుగున్నరేళ్ళు అయిపోయింది, ఇప్పటిదాకా అవి రాలేదు. ఆ రైతులంతా కూడా ఎగవేతగాళ్ళుగా ముద్రపడి బ్యాంకులల్లో రుణాలు రాక ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి రూ.20వేలు లోపుల రుణం ఉన్నవారికి ఇచ్చినట్టుగా వుంది, మిగతా వాళ్లకు కూడా మిగతా 30-35 లక్షల రైతాంగానికి ఆ రుణమాఫీ తక్షణమే అమలు చేస్తారా? లేదా., బడ్జెట్‌లో పెడతారా? ఎలా పెడతారో చెప్పమని కోరుతున్నాను. వి.ఆర్.ఎలు, తమరికి తెలుసు వాళ్ళు కావలికార్లు. . .

మిస్టర్ స్పీకర్ :- రాజేందర్ గారూ, మిమ్మల్ని ఇన్ని సార్లు రిక్వెస్టు చేశాను. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్ :- పార్ట్ టైం ఉద్యోగస్తులు రూ.1683/-లకే పనిచేస్తారు. కాంటింజెన్సీ వర్కర్స్ అంటారు. కొన్ని డిపార్టుమెంట్లలో రూ.4500/-లకు పెంచాము. వాళ్ళు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారికి కనీసం ఒక రూ.8,000/- రూ.9,000/- ఇస్తే బాగుంటుంది. వారికి పెన్షను విధానం లేదు. రిటైర్‌మెంట్ తరువాత వారికి ఒక రూపాయి వచ్చే ఆస్కారం లేదు. వారినైనా కనీసం కనికరించమని కోరుతున్నాను.

అధ్యక్షా, తమరికి తెలుసు గల్ఫ్ బాధితుల గురించి. అక్కడ వున్న మనవాళ్ళు బ్రోకర్ల బారిన పడకుండా వుండటం కొరకు ఐదారు కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టాము. కానీ ఒక 500 కోట్లో, 1000 కోట్లో బడ్జెట్‌లో పెట్టి, ఇప్పటికీ కూడా ఇంత గొప్పగా ఎదిగినాము అని చెప్పుకున్నప్పటికీ కూడా గల్ఫ్ దేశాల్లో ఉన్నటువంటి వాళ్ళు జైళ్ళల్లో మగ్గుతున్నారు, చచ్చిపోతున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి కాబట్టి దయచేసి ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను, వాళ్ళు పంపించే దాంట్లో మధ్యవర్తులు, బ్రోకర్లు లేకుండ ప్రభుత్వమే ఒక సంస్థను ఏర్పాటు చేసి వాళ్ళు జైళ్ళలో మగ్గకుండా ఉండటం కోసం చర్యలు చేపట్టమని కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట):- అధ్యక్షా, బడ్జెట్ పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ఆర్థిక మంత్రిగారికి, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, వాస్తవానికి నేను చివరలో మాట్లాడదామని కొంచెం ప్రిపేర్డ్ గా వచ్చాను. కానీ చివరగా చేసే కామెంట్లను మొదటలోనే చేసే ప్రయత్నం చేస్తా అధ్యక్షా. కాసే చెట్టుపైనే రాళ్ళు పడతాయి అనేది నగ్న సత్యమని వీళ్ళ మాటల ద్వారా తేలిపోతోంది. ఎందుకంటే కళ్యాణలక్ష్మి పథకాన్ని మేము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే, మా ఎన్నికల మానిఫెస్టోలో కళ్యాణలక్ష్మి ప్రకటన

లేకపోయినా గానీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.51,000లతో ఈ పథకాన్ని మొదలు పెట్టాము. ఆ తరువాత రూ.75,000, ఇప్పుడు రూ.1,00,116/– ప్రతి చెల్లి పెళ్ళికి ఇస్తున్నాము. అదేవిధంగా అక్కడక్కడ మిగిలిపోయిన చిన్న చిన్న సమస్యలు ఉంటే బాధ్యత కలిగినటువంటి ప్రభుత్వం, ఉదారత కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కాబట్టి ఆ సమస్యలన్నిటినీ పరిష్కరించే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందనే విశ్వాసం నాకు ఉంది. అయితే, మొదటగా చాలా విషయాలను మాట్లాడుతూ, ఎట్టిపరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో అమలవుతున్నటువంటి ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు ఏమైతే ఉన్నాయో వాటిలో ప్రధానంగా దళితబంధుపైన దాడి జరుగుతున్నట్టుగా నాకు అర్థమవుతోంది. ఎఫ్.ఆర్.బి.ఎంకు లోబడి ప్రభుత్వం లోన్లు తీసుకుని పథకాలను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తే, కార్పోరేషన్లు తీసుకున్నటువంటి లోన్లను ప్రభుత్వ లోన్లుగా వక్రీకరించి మేము లోన్లు తీసుకోవద్దు ప్రజా ఉద్ధరణ జరగొద్దు, పేద వర్గాలకు న్యాయం జరగొద్దు అనే పద్ధతిలో ఈరోజు మమ్ములని కట్టడి చేసే ప్రయత్నం పేద వర్గాల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారనేది సుస్పష్టంగా మనకు అర్థమవుతోంది అధ్యక్షా. ఇటువంటి పార్టీలు, ఇటువంటి ఆలోచనలు కలిగినటువంటి నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ సభలో ఉండటం, ఈ రాష్ట్రంలో అటువంటి పార్టీలు ఉండటం, ఈ దేశంలో ఉండటం అనేది శోచనీయం, దుర్మార్గం.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ బడ్జెట్ విషయంలో ప్రజల ఆమోదం వచ్చింది. ప్రజలందరూ కూడా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఎక్కడ లక్షకోట్ల రూపాయలు, ఎక్కడ రెండులక్షల తొంభై వేల కోట్ల రూపాయల బడ్జెట్ అని ఒక కంపారిజన్ నడుస్తా వుంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ల గురించైతే మర్చిపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఒక లక్ష కోట్ల రూపాయలు కూడా బడ్జెట్ లేనటువంటి పరిస్థితి నుంచి అంధకారం అవుతది ఈ తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పాటైతే అని శాపనార్థాలు పెట్టిన రోజునుంచీ ఇప్పుడు మీరు చూసినట్లయితే, ఈ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పేదలపెన్నిదిగా ఓ సంక్షేమాన్ని, అదే విధంగా అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకువెళుతున్నారు కాబట్టి అధ్యక్షా, దేశ నలుమూలల నుండీ జైకేసీఆర్ అనే నినాదం పైకి వస్తావుంది.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడినటువంటి టిఆర్ఎస్ పార్టీ, భారతదేశ పున:నిర్మాణం కోసం బిఆర్ఎస్ పార్టీగా అవతరించడం జరిగింది. ఇది మనందరికీ కూడా తెలుసు. ఈ మధ్య కాలంలో ఖమ్మంలో మా పార్టీ మీటింగు పెడితే ప్రభుత్వం చేపట్టినటువంటి కంటివెలుగు కార్యక్రమాన్ని ఖమ్మంలో ప్రారంభించిన రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగారి ఆహ్వానం మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ప్రశంసించినటువంటి పరిస్థితి వీళ్ళకు అర్థం అవడంలేదు. అందుకే పత్రికల్లో, టివిలలో చూస్తావున్నారు, మొన్న నాందేడ్‌లో ప్రజాగర్జన కూడా చూశారు అధ్యక్షా. చూసినా కానీ కనిపియ్యలేదంటే, ఏదో కంటిచూపులో లోపమున్నట్టుగా చాలా స్పష్టంగా అర్థమవుతా వుంది. కాబట్టి మీరు, మండలి ఛైర్మన్‌గారు ఉదయం ఇక్కడ కంటివెలుగు కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఏర్పాటు చేస్తే అక్కడకి వెళ్ళి, మీరు పెద్ద వయస్సు ఉన్నటువంటి నాయకుడైనా కానీ ప్రజలకు ఒక సంకేతం ఇవ్వాలి, వాళ్లకు సౌకర్యాలను – మనకున్నటువంటి సౌకర్యాలను, మనకున్నంత పరిజ్ఞానం వారికి లేదు కాబట్టి మేము కంటి పరీక్షలు నిర్వహించుకుంటాము, సమస్యలు ఉంటే మీరు కూడా పరిష్కరించుకోండని ఒక గొప్ప సంకేతాన్ని మీరు ఇచ్చినా కానీ ఆ సౌకర్యాలను వీళ్లు సద్వినియోగం చేసుకోరు అధ్యక్షా. ఎప్పుడూ రాజకీయ దురుద్దేశంతో, ఎప్పుడూ లాభాపేక్షతో వ్యాపారాలు చేసినట్టుగా రాజకీయాల్లో మా ప్రభుత్వాలే ఉండాలి, మేమే ఉండాలని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఎన్నికైనటువంటి ప్రభుత్వాలను కూలదోస్తున్నటువంటి

దుర్మార్గపు పరిస్థితి ఈ దేశంలో ఉందంటే దానికి కారకులెవరో మీకు బాగా తెలుసు.

1.00 మ. అధ్యక్షా, అటువంటి పార్టీలలో ఉంటున్నటువంటి కొంతమంది నాయకులు ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే అడగరు కాని, ఏదో స్కూల్లో, ఏదో ఒక ఆయాకో చిన్న సమస్య పరిష్కారం విషయంలో హడావుడి చేస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వం చాలామటుకు సమస్యలు పరిష్కరిస్తూ, జటిలమైన సమస్యలను సైతం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, ఈరోజు ప్రజామోదం పొంది, ప్రజాదరణ పొందుతూ ముందుకు పోతున్నది కాబట్టి, వారు దిక్కు తోచని స్థితిలో ఈ ప్రభుత్వం పైన అభాండాలు వేయాలి, ఈ ప్రభుత్వాన్ని నిందించాలి, ఈ ప్రభుత్వం గురించి, ఈ ముఖ్యమంత్రి గారి గురించి వ్యతిరేకంగా మాట్లాడినట్లయితేనే మా ఉనికి ఉంటుంది అనే పద్ధతిలో వారు గొంతు చించుకుని మాట్లాడతా ఉన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న పాలన గురించి అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. భారతదేశంలో ఈ రోజు అదే జరుగుతున్నది. భారతదేశంలో ఉన్నటువంటి మేథావులు, అన్ని యూనివర్శిటీలలో ఉండే విద్యార్థులు ముఖ్యమంత్రిగారి గురించి ఆర్టికల్స్ రాస్తున్నారు. ఈరోజు పత్రిల్లో చూసినట్లయితే రోజుకొక అద్భుతమైన ఆర్టికల్స్‌ని మేము చదివే అవకాశం మాకు దొరుకుతున్నది.

కాని ఈ రోజు కొందరు చదవడానికి నోచుకోక, వినడానికి నోచుకోక, సంక్షేమ పథకాలను ప్రశంసించడానికి నోరు రాక ఇష్టం వచ్చినట్లుగా కొన్ని వ్యక్తిగత సమస్యలను ప్రస్తావించడం జరుగుతున్నది. లేదంటే, అర్హత లేకున్నా, మాకు చాంబర్లు కావాలి, రూములు కావాలి, తెలంగాణ రాష్ట్రంలో సౌకర్యాలు ఏవీ లేవు అన్నట్లుగా నిందించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది దానికి వేదిక కాదు అధ్యక్షా. ఈ రోజు బడ్జెట్ పైన ప్రసంగించేటప్పుడు వారు మాట్లాడే విషయాలను మేము గమనిస్తున్నాము. మా సభ్యులు 105 మంది ఉంటే మాకిచ్చేటటువంటి సమయం తక్కువగా ఉంటుంది. ఇద్దరు, ముగ్గురు ఉన్నవారికి సమయం ఎక్కువగా ఇచ్చి, జరగవలసిన చర్చలు సమగ్రంగా జరగకుండా మాకు ఇబ్బంది కలిగిస్తున్నారు. కాబట్టి మీరు సహకరించాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఏవిధమైన పాలన ఉన్నది, ప్రత్యేక రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో పథకాలు ఏ రకంగా అమలు జరుగుతున్నాయి అనే దానిగురించి మీరు చర్చకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

ఈరోజు ఆర్థిక మంత్రిగారు అద్భుతంగా ప్రిపేర్ అవుతున్నారు. ఒక పక్క మా ప్రభుత్వాన్ని, మా ముఖ్యమంత్రిగారిని నిందించే ప్రయత్నం చేస్తా ఉంటే, సభ్యులుగా మేము మాట్లాడి, నివారించే ప్రయత్నం చేస్తాం. కాని ఆర్థిక మంత్రిగారు మాత్రం వారు చేసే కామెంట్స్ నిర్మాణాత్మకంగా ఉన్నాయా, లేక రాజకీయ కోణంలో ఉందా అనేది గమనిస్తున్నారు. నాకు తెలిసి వారు రెండు గంటలపాటు జవాబు ఇస్తారని నేను అనుకుంటున్నా. ఇవ్వవలసిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. మా అన్న హరీష్‌రావు గారు ఎవరికి ఏ రకంగా చెప్పాలో, ఏ రకమైన క్యాలిక్యులేషన్లతో రావాలో ఆ విధంగా పూర్తి స్థాయిలో ప్రిపరేషన్‌తో వచ్చారు. వారి నాయకత్వం మనకు ఉండడమనేది ఈ రాష్ట్ర ప్రజల అదృష్టం.

ప్రతిపక్షాలు అంటున్నారు 70 శాతానికి మించి బడ్జెట్ ఖర్చు పెట్టడం లేదు అని. మేము కూడా ఖచ్చితమైన సమాచారంతో సభలోకి రావడం జరిగింది. 90 శాతం కంటే ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ని ఖర్చుపెడుతున్నది. ఎక్కడ 70 పర్సెంటు, ఎక్కడ 90 పర్సెంటు అధ్యక్షా? ఎందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. వారికి కేంద్ర ప్రభుత్వాన్ని సమర్థించడమే సరిపోతున్నది. కాని ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన చట్టాలను అమలు చేయకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులలో వారు తమ అధినాయకుల దగ్గరకు ఢిల్లీ వెళ్లి, మాట్లాడుతున్నారు. రాజకీయాలు చర్చిస్తున్నారు. కాని పుష్కలంగా అవకాశాలు మనకు ఉన్నాయి. కాని వారు రాజకీయ స్వలాభం కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వెళ్లినప్పుడు దయచేసి, ఈ

రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా చర్చించవలసిన అవసరం ఉంది.

ఈరోజు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వమంటే దాని గురించి ఏ రోజు కూడా బీజేపి ప్రజాప్రతినిధులుగాని, ఈ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రిగారు గానీ ప్రస్తావించినట్లు మాకు కనబడడం లేదు. పై పైచ్చు ఈ ప్రాజెక్టులను ఆపాలని గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసే కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతూ, ఈ రకమైన కుట్రలు చేయడం మాకు భయాన్ని కలిగిస్తున్నది అధ్యక్షా. దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా ఈరోజు ప్రజల సమస్యల గురించి చర్చించకుండా రాజకీయాల గురించి, రాబోయే ఎన్నికల గురించి చర్చించడం ఎంత మేరకు సమంజసమో మీరు ఆలోచించాలని కోరుతున్నాను. మా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకి ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా ముఖ్యమంత్రిగారికి ఉన్నటువంటి దార్శనికత వలన, వారు మా పాలమూరు జిల్లానుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కాబడి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కాబట్టి ఎన్నికైన తొలినాళ్లలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఆ పనులను వేగంగా ముందుకు తీసుకుపోతున్నారు. ఆ ప్రాజెక్టుని ఆపే కుట్ర చేయడం, దానికి జాతీయ హోదా ఇవ్వమంటే ఇవ్వకుండా, ఈ రోజు వెనుకబడిన నియోజక వర్గమైన నా అచ్చంపేట నియోజక వర్గానికి కూడా సాగు నీరు రాకుండా కుట్ర చేస్తున్నారు.

కాని మా ముఖ్యమంత్రిగారు వ్యవసాయ రంగం పైన, ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన ఒక ఇంజనీర్ కంటే ఎక్కువ అవగాహన కలిగిన నాయకుడు కాబట్టి, పాలమూరు-రంగారెడ్డి ద్వారా అచ్చంపేట నియోజకవర్గానికి కూడా ఉమా మహేశ్వరం, చెన్నకేశవ రిజర్వాయర్ల ద్వారా రూ.2500 కోట్లు ఖర్చుపెట్టి దాదాపుగా లక్ష ఎకరాలకు సాగు నీరు ఇచ్చే విధంగా ముందుకు పోతా ఉంటే, ఎప్పటికప్పుడు కుట్రదారులు కోర్టులలో కేసులు వేసి, పాలమూరు-రంగారెడ్డి పనులు వేగంగా జరగనివ్వకుండా ఆటంకాలు కలిగిస్తున్నారు. ఒకాయనేమో మాది ఖమ్మం జిల్లా అని మాట్లాడుతూనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గురించి ప్రస్తావిస్తూ, దళితుల గురించి మాట్లాడకుండా ఒక వర్గం గురించి మాట్లాడుతూ, మాకేదో పొలిటికల్ మైలేజి వస్తుందనే ఆలోచనతో మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఈ రాష్ట్రప్రభుత్వం వాల్మీకి బోయలకు రిజర్వేషన్ ఇవ్వాలని, వారిని ఎస్సీల్లో చేర్చాలని ఈ సభ తీర్మానం చేసి, పంపించింది.

మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలను ప్రశంసించకుండా కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా, ఈ సభావేదికగా ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా ప్రయత్నిస్తున్నారు. బీజేపి పార్టీ మైండ్‌సెట్‌గాని, కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌గాని రాజకీయ కోణం మాత్రమే కనిపిస్తున్నది. ఒక కాంగ్రెస్ నాయకుడు ప్రజల్లోకి వెళ్లి నేను మిమ్మల్ని ఉద్ధరిస్తానని చెప్పి, ఎటువంటి మాటలు మాట్లాడుతున్నాడో సభ దయచేసి అర్థం చేసుకోవాలి. ఈ విషయాన్ని దయచేసి మీరు కూడా పరిశీలించాలని కోరుతున్నాను. ఈరోజు పాదయాత్రల పేరిట కొందరు తిరుగుతున్నారు. కొందరు నేను ఉన్నాను అనేటటువంటి సంకేతాన్ని ప్రజలకు ఇచ్చేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు. కాని ఒక విషయం స్పష్టం చేయదలచుకున్నాను అధ్యక్షా. కేసీఆర్‌గారు ఉన్నంత వరకు, ఇంతమంది విజనరీ లీడర్లు, మంత్రులు మాకున్నంతవరకు ఈ రాష్ట్రప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం ఇంకెవరూ కూడా మాకు అవసరం లేదు అనే పద్ధతిలో ప్రజలు ప్రతిపక్షాలను తిరస్కరించిన సందర్భాలు మొన్ననే మునుగోడు ఉప ఎన్నికలో మనం చూసాము అధ్యక్షా.

1.10 మ. మునుగోడులో ఏమైంది అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ కొల్యాడైనా కానీ మా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిని గెలిపించడం జరిగింది. ఈ ఎన్నికల విషయాలన్నింటిని ప్రస్తావించడానికి ఒక కారణముంది. కొలమానం ఏంది అధ్యక్షా, ఈ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సరైనవా, కావా అని చెప్పడానికి ఎన్నిక లొచ్చినప్పుడు ప్రజలు ఇచ్చే తీర్పే కొలమానంగా ఉంటుంది రాజకీయ వ్యవస్థలో. కాబట్టి ఈ సందర్భంగా నేను

తెలియజేస్తున్నాను. ఈరోజు ప్రజాస్వామ్యబద్ధంగా ఎటువంటి కార్యాచరణ తీసుకుంటారో, రాజకీయంగా మీరు గెలవడం కోసం, డిపాజిట్లు దక్కించుకోవడం కోసం ఏ ప్రయత్నాలు చేస్తారో చేయండి. కాని ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి కూల్చేయండని మాట్లాడే విధానమేదైతే ఉందో, ఇది అరాచక శక్తులు మాట్లాడే విషయాలు. దయచేసి ఇటువంటి ఆనవాయితీ మంచిది కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు రాజకీయ కోణంలో వెళుతున్నటువంటి వారు, ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయాలని ఒకరు, పార్టీ లోపల నేనే ఎదగాలని మరొకరు, వాళ్ల ఎదుగుదల కోసం మా ప్రభుత్వాన్ని, మా ముఖ్యమంత్రి గారిని, మా మంత్రులను, మమ్ములను కూడా ఇష్టా రీతిలో సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతున్నారు. నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక యంగ్ ఎమ్మెల్యేగా, ఒక దళిత్ క్యాటగిరి నుంచి, కమ్యూనిటి నుంచి వచ్చిన శాసన సభ్యుడిగా నేను ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏది పడితే అది సోషల్ మీడియాలో మాట్లాడుతున్నారు. మాట్లాడమనేది వేరు. డైరెక్ట్‌గా మా మొబైల్స్‌కి ఫోన్‌లు చేసి మమ్మల్ని ఇష్టం వచ్చినట్లు ఒక baseless allegations చేస్తే, మా పార్టీ తరఫున మేము ప్రజాస్వామ్యబద్ధంగా, మీడియా ద్వారా మాట్లాడితే దాన్ని పర్సనల్‌గా తీసుకొని, వాళ్లు పోషిస్తున్న రౌడీలు, గూండాల నుంచి, చెంచాగాళ్ల ద్వారా మాకు ఫోన్లు చేయిస్తూ, మమ్మల్ని threaten చేస్తున్నారు. ఈరోజు మా మంత్రి కేటీఆర్ గారి దగ్గర నేను ప్రస్తావించినప్పుడు ఎవడైనా ఏదైనా మాట్లాడుకోనీ, కొంచెం సహనంతో ఉందాం, వాళ్ల ఆలోచనంతా కూడా మన అటెన్షన్ డైవర్ట్ చేయాలి, వాళ్ల పార్టీల గ్రాఫ్ పెంచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.

మా నాయకులు, ప్రజలు, మేధావులు మరియు విద్యార్థులపైన ఒక గౌరవముంది కాబట్టి చాలామంది నా దృష్టికి తీసుకువస్తున్నారు. కుక్కలు చాలా మొరుగుతూ ఉంటాయి. వాటి గురించి పట్టించుకోవదన్ని చెప్పడం జరిగింది. ఈ సభ ద్వారా నేను ఈరోజు తెలియజేస్తున్నాను. నాకు వచ్చే ఫోన్ కాల్స్, నా నియోజకవర్గం నుంచి వచ్చే పేదలు మాట్లాడే ప్రతి సందర్భంలో... మీరు కూడా కావాలంటే నేను చేస్తున్న పని విధానాన్ని పరిశీలించండి అధ్యక్షా. అర్ధరాత్రి ఒకటి, రెండు గంటలకైనా మీరు ఎవరైన అనామకుడి ద్వారా ఫోన్ చేయించండి. నేను ఫోన్ లిఫ్ట్ చేస్తానో, చేయనో మీరు గమనించండి. నా నియోజకవర్గంలో ఉన్న పేదల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని యాక్సిడెంట్స్ అయినా, ఆపద అయినా వాళ్లని ఆదుకోవలసిన బాధ్యత నా మీద ఉంది. ప్రతి ఫోన్ కాల్ అటెండ్ చేస్తున్న నన్ను ఇబ్బంది పెట్టే విధంగా ఫోన్‌లు చేసి threaten చేస్తున్న వాళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోండి. ఇక నుంచి వాళ్ల ఫోన్‌లను ఇగ్నోర్ చేస్తాను. ఎవరు ఎన్ని మాట్లాడినా గాని వింటున్న మేధావి వర్గానికైనా రాజకీయ భవిష్యత్తు అనుకోండి, లేదంటే ప్రభుత్వ సహకారం తీసుకొని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నేను పని చేస్తాననే విశ్వాసంతో నాకు సలహాలిస్తున్న వారందరికీ కూడా ఈ సభా వేదిక ద్వారా నేను తెలియజేస్తున్నాను. మీరందరు నా సలహాదారులు, మీరందరు నన్ను నడిపిస్తున్న నాయకులు కాబట్టి మీరు చెప్పినట్లు నేను నడుచుకుంటాను. కాని ఒకటి అధ్యక్షా, మాకు ఉండేటటువంటి హక్కులను కాలరాసే విధంగా, మమ్మల్ని ఇబ్బంది పెట్టే విధంగా... నన్నే కాదు అధ్యక్షా, చాలా మంది ఎమ్మెల్యేలను కొన్ని పార్టీలు భయపెడుతూ మాట్లాడుతున్నారు. నేను ఎవరికి భయపడే వాడిని కాదు. కాని నేను మాట్లాడుతున్న మాటలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ, వాళ్లకు ప్రజల్లో ఆదరణ లేదు కాబట్టి మమ్మల్ని డీఫేమ్ చేసే విధంగా, stature ను తగ్గించే విధంగా మాట్లాడుతున్నారు. దయచేసి కఠినమైన చట్టాలు మీ నాయకత్వంలో రావలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈరోజు దళితబంధు మీద విమర్శలు చేస్తున్నారు. అక్కడ హుజూరాబాద్ ఎన్నికలలో మేము ఉన్నప్పుడు ప్రతి దళిత కుటుంబం మమ్మల్ని, ముఖ్యమంత్రి గారిని అయ్యా! మీరు చల్లంగా ఉండాలి, ఈ దళితబంధు మాకు వచ్చిందని సంతోషం కాదు, భారతదేశ వ్యాప్తంగా ఈ సాంప్రదాయం

రావాలని ఆ వర్గాల ప్రజలు చెబుతున్నప్పుడు అదే విషయాన్ని మా ముఖ్యమంత్రి గారి దగ్గరికి తీసుకెళ్లడం జరిగింది. ఇదేదో కంటితుడుపు చర్య కాదు బాలరాజ్, ఈ పథకాన్ని భారతదేశ వ్యాప్తంగా అమలు చేసే వరకు నిద్రపోనుగాక పోను అని ముఖ్యమంత్రి గారు మా మనో ధైర్యాన్ని పెంచే విధంగా, మా ఆత్మస్థైర్యాన్ని పెంచే విధంగా వాళ్లు మాట్లాడటం జరిగింది. అందుకే ఈరోజు దళిత వర్గాలు, పేద, అట్టడుగు వర్గాలు, అగ్రవర్ణాల్లో ఉన్న పేదలు సైతం కేసీఆర్ గారికి జై కొడుతున్నారు.

ఈరోజు రైతుబంధు, రైతుబీమా పైన కూడా మాట్లాడారు. చనిపోయిన తర్వాత ఎందుకని, రైతుబీమా ఏమి ఉద్ధరిస్తుందని మాట్లాడారు. ఈరోజు నేను అనకూడదు అధ్యక్షా, కాని తప్పడం లేదు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినట్లుగా, దేశంలో ఓడిపోయినట్లుగా, ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టుకున్నట్లుగా... అంతటా కూలిపోరు, అంతటా ప్రజలు ఓడిపోరు, అందరు చనిపోరు. ఒక కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడొద్దనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఒక అద్భుతమైన పద్ధతిలో ఆలోచన చేసి రైతుబీమా పథకాన్ని తెచ్చారు. అదొక్కటే కాదు అధ్యక్షా, ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా మిషన్ భగీరథ వంటి పథకాలను అమలు చేస్తున్నారు. ఇది దేశవ్యాప్తం కావలసిన అవసరముంది. ఇక్కడ ఈ హౌజ్‌లో కూర్చొని, తెలంగాణ పథకాల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు ప్రశంసిస్తూ ఉంటుంది. ప్రశంసించడమే కాదు కేంద్ర ప్రభుత్వమైనా, ఇతర రాష్ట్రాలైనా ఇక్కడ అమలవుతున్న పథకాలను అడాప్ట్ చేసుకోవలసిన అవసరముంది. వాళ్లు ఈ పథకాలను వారి వారి రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా అమలయ్యే విధంగా చర్య తీసుకోవాలి. ఆ రకంగా తీసుకోకుండా ఈరోజు అమలవుతున్న పథకాలను ముందుకు పోనిస్తే ఇక్కడ మా పార్టీలకు డిపాజిట్లే రావు, మా ఉనికికే ప్రమాదముంటుందనే ఆలోచనతో ముందుకు పోతున్నారు. ఇదే ఆనవాయితీ దేశవ్యాప్తంగా వస్తే, దేశంలో బిజెపి పార్టీ అనుకుంటున్నట్లుగా వాళ్ల దృష్టిలో ఈరోజు అమలు కావలసింది భారత రాజ్యాంగం కాదు, వాళ్లనుకుంటునటువంటి మోదీ గారి రాజ్యాంగం రావాలి, అమిత్ షా గారి రాజ్యాంగం రావాలనే ధోరణిలో వాళ్ల పోకడ ఉంది. కాబట్టి వాళ్ల పోకడలకు అడ్డుకట్ట వేసే విధంగా ఈ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన చూపిస్తోంది కాబట్టి ఈ ఆనవాయితీ దేశవ్యాప్తంగా రాకూడదనే వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాల చేసినా, ఎలాగైతే నాందేడ్ ప్రజలు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రసంగానికి, వారు ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై మమ్మల్ని తెలంగాణలో కలపండి, లేదంటే బిఆర్ఎస్ నుంచి B-Formలు ఇవ్వండి, మేము ఇక్కడ బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని నాందేడ్‌లో ప్రజల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. అంతటితో ఆగలేదు,

کے سی آر جی! سنگھرش کرو (جدوجہد کرو)، ہم آپ کے ساتھ ہیں۔

అని ఎప్పటి నుండో నినాదమిస్తూ వస్తోంది. ఆ సమయం రానే వచ్చింది. ఖచ్చితంగా భారతదేశ వ్యాప్తంగా గులాబి జెండా రెపరెపలాడటం ఖాయం.

ఈరోజు బడ్జెట్‌పైన మాట్లాడుతున్న సందర్భంలో ఇవేమి కూడా బడ్జెట్‌తో సంబంధం లేని అంశాలు కావు అధ్యక్షా. ఈనాడు డబుల్ బెడ్రూమ్‌ల నుంచి పెద్దగా కపట ప్రేమలు ఒలకబోస్తున్నారు భట్టి విక్రమార్క గారు. ఇవి మంత్రి గారు మాట్లాడే మాటలు, ప్రభుత్వం మాట్లాడే మాటలు మీరెందుకు మాట్లాడుతున్నారని మీరు అనుకోవచ్చు. నా అభిప్రాయాన్ని నేను వెల్లబుచ్చుతున్నాను. జవాబు ఖచ్చితంగా ప్రభుత్వమిస్తుంది. ఆర్థికశాఖ మంత్రిగారు ఇస్తారు. ప్రధానంగా నా నియోజకవర్గంలో కాంగ్రెస్ వాళ్లు 40 వేల ఇందిరమ్మ ఇళ్లిచ్చామని జబ్బలు చరుచుకున్నారు. అన్ని ఇళ్లు ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారు మా పార్టీ ఎన్నికల్లో ముందుకెళ్లినప్పుడు మేము అనుకున్నదేమంటే, ఒక్కొక్క నియోజకవర్గంలో 40 వేల ఇళ్లు ఇచ్చారంటే, ఇవ్వాల్సింది తక్కువ సంఖ్యలోనే ఉండొచ్చు. ఎందుకంటే ఉద్యమకారులం కాబట్టి అడ్మినిస్ట్రేషన్ గురించి దృష్టి కేంద్రీకరించలేదు. మా

అంతిమ లక్ష్యం తెలంగాణ రాష్ట్రం అనుకున్నాం. తెలంగాణ తెచ్చిన పార్టీనే అధికారంలోకి తెచ్చిన ప్రజలు మా పైన విశ్వాసం పెట్టి, మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి ఒక్కొక్క అంశం పైన, ఒక్కొక్క రంగంపైన దృష్టిసారించి ముందుకు పోతుంటే, మాకు తెలిసొచ్చిందేమిటంటే, రికార్డులకే పరిమితమైనాయి ఆ 40 వేల ఇళ్లు. కంప్యూటర్‌లకే పరిమితమైనాయి. కానీ అమలులో ఏం జరిగింది అధ్యక్షా, అందరినీ బేస్‌మెంట్‌ల దగ్గర, గోడల దగ్గర ఫొటోలు దించుకొని మీకు ఇళ్లిస్తామని చెప్పి రూ.80 వేలు కాజేయడం, రూ.20 వేలో, రూ.10 వేలో లబ్ధిదారులకు ఇవ్వడం. ఆ రకమైన స్థితి ఉన్నది కాబట్టే దీనిపైన పూర్తి స్థాయిలో కసరత్తు చేసిన ఈ రాష్ట్రప్రభుత్వం ఇళ్లస్థలాలు ఉన్నటువంటి వాళ్లకు రూ.3.00 లక్షలు ఇస్తామని ఈ ప్రభుత్వం ప్రకటించడం వల్ల మా ఆత్మస్థైర్యాన్ని పెంచింది. దానికిగాను ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ మధ్యకాలంలో సంక్షేమం ఆగిపోయిందని ఎవరో మాట్లాడుతున్నారు. 6 నెలల క్రితం10 లక్షల మందికి అదనంగా పెన్షన్‌లు ఇచ్చి ఈరోజు పేద ప్రజల ఆరాధ్య దైవంగా ముఖ్యమంత్రి గారు నిలబడినందుకు ప్రభుత్వానికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా రుణమాఫీ విషయంలో గొంతు చించుకొని మాట్లాడారు. ప్రభుత్వమిచ్చిన హామీ మేరకు రూ.25 వేలు, రూ.50 వేలు, రూ.90 వేలు రుణమున్న వాళ్ల రుణాన్ని మాఫీ చేస్తామని ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా CMRF, ఆరోగ్యశ్రీ మరియు కళ్యాణలక్ష్మీ ద్వారా పేదలకు ప్రభుత్వమిస్తున్న చేయూతకు ప్రత్యేకమైన వందనాలు తెలియజేస్తున్నాను. అర్బన్, రూరల్ అనే తేడా లేకుండా తనదైన శైలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని పాలన కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంపైన దృష్టికేంద్రీకరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని డెవలప్ చేస్తూ రోడ్లు గాని లేదా ఇతర ప్రభుత్వ భవనాలను నిర్మిస్తూ రకరకాల పద్ధతిలో ఈరోజు హైదరాబాద్ నగరానికి ధీటుగా జిల్లా కేంద్రాలు ఆవిర్భవించాయి. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను అభివృద్ధి చేయడం జరిగింది.

1.20 మ. రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రమంత్రి గారికి ధన్యవాదాలు, రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు. కేటీఆర్ గారు ఒక విజనరీ లీడర్ కాబట్టి, బాగా చదువుకున్న వ్యక్తికాబట్టి అమెరికాలో చదువుకొని స్థిరపడ్డపుడు తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితులై, తెలంగాణ పోరాటంలో నేను సైతం భాగస్వామిని అవుతానని వచ్చిన తరువాత తనకున్న మేధాశక్తితో, తనకున్న ఎక్స్‌పోజర్‌ని బయటకు తీస్తూ మొన్న దావోస్‌కు వెళ్లడం జరిగింది. అక్కడ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో మాట్లాడుతూ అందరిని ఆకర్షించి మన తెలంగాణ రాష్ట్రానికి రూ.21వేల కోట్ల పెట్టుబడులను తరలించారు. That is K.T.R.

కొంతమంది గతంలో ఆరోగ్య శాఖామంత్రులుగా పని చేశారు కాని మా జిల్లాకు మాత్రం ఎప్పుడూ రాలేదు. మా ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేసి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన చేసి పనులు చేస్తున్నపుడు వచ్చి పరిశీలించండంటే ఏ అధికారి రాలేదు, మంత్రిగారు కూడా రాలేదు. ఈ మధ్యకాలంలో ఆర్థికశాఖామంత్రి గారు విస్తృతంగా పర్యటనలు చేస్తూ , చెంచు పెంటలను సైతం, గిరిజన తండాలను సైతం, పేద, బడుగు, బలహీన, వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలను సందర్శించి వారి ఆరోగ్యాలను కాపాడే బాధ్యతనాది అని ప్రతి నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్లు ఇచ్చి ఆదుకుంటున్నారు. డయాలసిస్ పేషేంట్స్‌కి పెన్షన్స్ ఇస్తున్నారు. సభ్యులు అడిగిన విషయాలపై సభ్యులందరికీ క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి మంత్రి గారికి సమయం తక్కువ ఉందని నాకు అర్థం అవుతోంది, కాని మేం ఈ రకంగా మొత్తంగా మీద వేసుకొని మాట్లాడే అవసరం లేదని మాకు తెలుసు. ఇపుడు ఎఫిషియంట్ గవర్నమెంట్ ఉంది. ప్రజల అవసరాలు ఏమిటో వాళ్లకు తెలుసు, ఏం చేయాలో వారికి తెలుసు, దాని ప్రకారం పథకాల రూపకల్పన చేస్తున్నారు.

కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఇంత గొప్ప వేదికను తమ రాజకీయాల కోసం వాడుకుంటున్నప్పుడు, మేము ప్రజా ప్రతినిధులమైనా, ఎంత బాధ్యత ఉన్నా, మాపార్టీ విషయాలను, మాపార్టీ నాయకులను ఇష్టా రీతిలో మాట్లాడుతూ, ఈ వేదికను రాజకీయాల కోసం వాడుకునే వాళ్లకు చెంప చెల్లుమనే విధంగా ఉండాలని నేను మాట్లాడుతున్నాను, మాట్లాడాలంటే గంట సమయం కూడా సరిపోదు, మాతెలివి తేటలు ప్రదర్శించడానికి నేను మాట్లాడడం లేదు. మాప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఈ వేదిక ద్వారా తెలియజేయటానికి మాట్లాడుతున్నాను. ఈ పథకాలన్నీ కూడా ప్రజలకు మాకు ఎంతో ఊరట కల్గిస్తున్నాయి. ఈసందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రిగారికి, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను చిన్నవాడిని, శాసనసభకు రెండుసారి ఎన్నికైన సభ్యున్ని కావొచ్చు. కానీ నాకు అర్థమైనంత మేరకు ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో అద్భుతమైన బడ్జెట్. దీనికి వేరే ఆలోచనలు చేయకుండా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని కోరుకుంటూ, ఈ రాష్ట్రప్రభుత్వం తరుపున ఆర్థిక శాఖామంత్రి హరీష్‌రావు గారు ప్రవేశపెట్టిన ఈబడ్జెట్‌ను స్వాగతిస్తూ, ఎటువంటి చర్చ లేకుండా ఏకపక్షంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) :- అధ్యక్షా, 2023-24 వార్షిక బడ్జెటుపైన గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు, గౌరవనీయులు శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారు, గౌరవ సభ్యులు ఈటల రాజేందర్‌గారు, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు మాట్లాడి వారి విలువైన సూచనలు ఇచ్చారు. కొంతమందైతే కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేశారు. ఎవరు ఏమి చెప్పినా చాలా ఓపికగా సావధానంగా మేము వినడం జరిగింది. అక్బరుద్దీన్ ఓవైసీ గారు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వివక్షలు, కేంద్రం ఈ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాల గురించి వివరంగా చెపుతూనే వారు కొన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి విషయాలు చెప్పడం జరిగింది. గౌరవనీయులు పద్మాదేవేందర్ రెడ్డి గారు, యువ శాసన సభ్యులు గువ్వల బాలరాజు గారు ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి చాలా స్పష్టంగా మాట్లాడం జరిగింది.

ఇకపోతే ప్రతిపక్ష నేతలు భట్టి విక్రమార్క గారు, ఈటల రాజేందర్ గారు చెప్పినటువంటి మాటలు అక్షరం, అక్షరం సావధానంగా ఓపికగా వినడం జరిగింది. వారి మాటలు వింటుంటే నాకు...జనరల్‌గా నేను కూడా ఈసభలో 2004 నుండి ఉన్నాను. అవే నిస్సారమైనటువంటి విమర్శలు, యాంత్రికమైనటువంటి మాటలు మాట్లాడారు తప్ప ఒక విలువైనటువంటి సూచన గాని, లేదా ప్రభుత్వం ఇంకా ఈ విధంగా చేస్తే బాగుండు అనే మాట కాని వారి నుండి వినలేదు. మాప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తోంది. కంటి వెలుగు గాని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ కార్యక్రమం గాని ఇలా ఎన్నో ఉన్నాయి. వీటిల్లో ఏదైనా బాగా చేశారు అని ఒప్పుకుంటే మీ నోటిలో ఏమైనా ముత్యాలు రాలిపోతాయా? నేను ప్రతి మాట రాసుకున్నాను, వారి మాటలు ఎలా ఉన్నాయంటే నిండు పున్నమిలో చందమామ వెలుగులు చూసేది పోయి చందమామ మీద ఉండే మచ్చలు వెతికే ప్రయత్నం చేసినట్టు ఉంది వారి ఉపన్యాసం. వెనుకటికి ఒక సామెత ఉండేది. ఏమి వంక అంటే నేలు వంక అన్న చందంగా ఉంది ఈ రెండు ప్రతిపక్ష పార్టీల తీరు. ఏముంది మా బడ్జెట్ లో? మీరు చూడలేదా అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో సింహభాగం పేద ప్రజల సంక్షేమం కోసం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, దళితుల కోసం, గిరిజనుల కోసం, మైనారిటీల కోసం, అగ్రవర్ణాల పేదల కోసం నిధులు కేటాయించడం జరిగింది. ఇవికాక ఇంకేమైనా ఉందా? కాంగ్రెస్, బిజెపి పార్టీల ధోరణి చూస్తుంటే బడుగు,బలహీన, గిరిజన, మైనారిటి, అగ్రవర్ణాల వారికి ఏమీ చేయకుంటే బాగుండు అని అన్నట్లుగా వారి సభ్యుల మాటల్లో నాకు కనపడింది. మా బడ్జెట్‌లో క్లుప్తంగా ఒక పేజీలో చెప్పాలంటే ..... గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వారి సూచనల

మేరకు మేము ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏముందంటే .. ముసలవ్వలకు రక్షణ ఉంది, పసి పిల్లలకు పోషణ ఉంది, బడి పిల్లలకు శిక్షణ ఉంది, ఉన్నత విద్యకు ఉపకారం ఉంది, యువతకు ఉద్యోగ కల్పన ఉంది, పారిపోని కరెంటు వెలుగులు ఉన్నాయి, నదీ జలాలను ఎత్తి పోసే విజయాలున్నాయి, మత్తళ్లు దుంకుతున్న చెరువుల కళకళలున్నాయి, చెరువులో చేప పిల్లల మిల మిలలున్నాయి, జలరాశుల గలగలలున్నాయి, ధాన్యరాశుల కళ కళలున్నాయి, రైతుల ముఖం మీద విరబూస్తున్న నవ్వులున్నాయి, గొర్రెమందల అరుపులున్నాయి, గొల్ల కురుమల కళ్లలో మెరుపులున్నాయి నేతన్నకు భరోసా ఉన్నది, గీతన్నకు కులాసా ఉన్నది, దళితబంధు ఇచ్చే దిలాసా ఉన్నది, ఆకుపచ్చని అడవులున్నాయి, మళ్లీ ఊపిరి పోసుకున్న పక్షి జాతులున్నాయి, కాలుష్యం మీద కథనం ఉన్నది, పేదింటి ఆడపిల్లల పెళ్లి పందిరిలో తల్లిదండ్రుల కళ్లలో సంతోషం ఉన్నది, కంటి వెలుగు కాంతి ఉంది, ప్రతి హృదయంలో శాంతి ఉంది, కొత్త హాస్పిటల్‌లు ఉన్నాయి, మెరుగైన వైద్యం ఉంది, జిల్లాకొక మెడికల్ కాలేజీ ఉంది, పెరిగిన బెడ్‌లున్నాయి, చికిత్స మార్గం ఉంది, ఆరోగ్య భాగ్యం ఉంది, సబ్బండ వర్ణాల సౌభాగ్యం ఉంది, సకల జనుల సౌభాగ్యం ఉంది, సమీకృత, సమ్మిళిత, సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉంది. ఇదే కదా అధ్యక్షా మా బడ్జెట్‌లో ఉన్నది ఇంకేమైనా ఉన్నదా? ఇది వాళ్లకు కనపడకపోతే ఏం చేయాలి అధ్యక్షా? ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమయం కావాలి కానీ నేను చాలా క్లుప్తంగా చెప్పే ప్రయత్నం చేస్తాను.

మీరు మాకంటే సీనియర్ అధ్యక్షా, మీరు 1985 నుండి ఈ సభలో ఉన్నారు, నేను 2004 నుండి ఉన్నాను. గతంలో మేము సభలో లేకున్నా గానీ గ్యాలరీలో, బయట కూర్చొని చూసే వాళ్లం బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయంటే ట్యాంక్‌బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం నుండి గానీ, లేదా మన అమరవీరుల స్థూపం నుండి ఖాళీ కుండలు, బిందెలతో అసెంబ్లీకి వచ్చే వారు. అసెంబ్లీ మొదటి రోజు ఏముండేదంటే ఈ రాష్ట్రంలో త్రాగునీటి ఎద్దడి మీద విపక్షాలన్నీ కలిపి వాయిదా తీర్మానం ఇచ్చేది. ఏం వాయిదా తీర్మానం భట్టి గారు? మీరు అక్కడ ఉండేది నేను ఇక్కడ ఉండేది మీరు స్పీకర్‌గా కూడా చేశారు. మొట్టమొదటి వాయిదా తీర్మానం ఏముండేదంటే కరెంటు కోతలు, త్రాగునీటి బాధలు, దీని మీద మొట్టమొదటి తీర్మానం ఉండేది. అసెంబ్లీ సమావేశాలలో మంచి నీటి కోరత కోసం మాట్లాడకుండా సభ జరిగిన సందర్భమే లేదు ఈ రాష్ట్ర చరిత్రలో. మాప్రభుత్వం తెచ్చిన "మిషన్ భగీరథ" పథకం తరువాత ఈ రాష్ట్రంలో భట్టి గారు కానీ, వేరే విపక్ష శాసనసభ్యులు మంచి నీటి ఎద్దడి గురించి వాయిదా తీర్మానం ఇచ్చారా? యుద్ధాలున్నాయా, ఖాళీ కుండల,బిందెల ప్రదర్శనలున్నాయా? ఇవన్నీ లేవంటే రాష్ట్రంలో విపక్షాలు కూడా త్రాగు నీటి ఎద్దడి లేదని ఒప్పుకున్నట్లే కదా?

1.30 మ. ఇంతమంచి పని జరిగితే ఒక్కనాడైనా, ఒక్క మాటైనా వారు (కాంగ్రెస్ సభ్యులు) చెబుతారా.. ఆ రోజు బాధలు మీకు తెలియనివి కాదు. ఆనాడు ఎమ్మెల్యేగా, శాసనసభ నియోజకవర్గంలో పర్యటించాలంటే ఇదే కాంగ్రెస్ పార్టీ మంత్రులుగానీ, ఆనాడు అధికారంలో ఉండేటువంటి పార్టీ నాయకులు గ్రామాల్లోకి రావాలంటే ముందు పోలీస్ బండి, లేదంటే బోరు బండి వచ్చాక వెనుక నాయకులు వస్తుండేవారు. ఎందుకంటే ముందుగా పోలీస్ బండి వచ్చి రోడ్లపై పెట్టిన ఖాళీ బిందెలను, మహిళలను పక్కకు జరిపిన తర్వాత మంత్రిగారు వస్తుండె. లేదంటే బోరు బండ్లు వచ్చి రాత్రి ఒకటో, రెండో బోర్లు వేస్తే ఆ తర్వాత ఎమ్మెల్యేగారు, మంత్రిగారు ఊర్లకు వచ్చిన పరిస్థితి. ఇవాళ ఆ పరిస్థితులు ఉన్నయా? ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఆ ఖాళీ కుండల ప్రదర్శన ఉందా అని అడుగుతున్నాను. ఆ రోజుల్లో బిందెడు నీళ్ల కోసం మైళ్లు, మైళ్లు నడిచిపోయినటువంటి యాతన ఉండేది. అక్కా చెల్లెల్లు బోరింగులు కొట్టీ కొట్టీ భుజాలు నొప్పి పెట్టినటువంటి పరిస్థితులు ఉండేవి.

మా నారాయణఖేడ్ సభ్యులు భూపాల్‌రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. అక్కడ మా మెదక్ జిల్లాలో ఒక సామెత ఉండేది.. "హద్దునూరకు ఎద్దు నివ్వద్దు, బోరంచకు పిల్లనియొద్దు"

హద్దునూరకు ఎద్దునిస్తే ఎద్దుకు నీళ్లు దొరకక అది బక్కచిక్కిపోతది, అగవైంపోతదని హద్దునూరకు ఎద్దునివ్వద్దందురు. నారాయణఖేడ్, బోరంచ ప్రాంతంలో బోరంచకు పిల్లనియొద్దు అనే సామెత ఉండేది. బోరంచలో నీళ్లు కావాలంటే నాలుగు కిలోమీటర్లు దూరంపోయి బిందెలళ్ల నీరు తీసుకువచ్చే పరిస్థితి ఉండేది. మోసీ మోసీ మా అక్కచెల్లెల్ల భుజాలు కాయలు కాసే పరిస్థితుండే. పత్రికల్లో వార్తలు, ఫోటోలు వచ్చేవి.. ఈనాడు పత్రికలో ఒకనాడు ఒకవార్త వచ్చింది. నూలు మంచం మీద పసిపిల్లలను నిలబెట్టి తల్లి స్నానం చేయిస్తూ.. మంచం కింద తాంబాలం పెట్టింది. ఆ స్నానం చేయించిన నీళ్లు తాంబాలంలో పడితే తిరిగి వాటిని వాడుకునేటటువంటి దుస్థితి ఆ నాడు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలది.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వనులు)

నీళ్లు (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) మాకు సుద్దులు, బుద్ధులు చెబుతున్నారు. మీళ్లా మాకు చెప్పేది? ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు ఉన్నాయి. ఇవాళ మంచి నీళ్లబాధలు రాష్ట్రంలో లేవంటే గౌరవ ముఖ్యమంత్రిగారి పట్టుదల, ఆయన విజన్. మేము ఎన్నికల కోసం చెబుతున్నామా.. ఈ రాష్ట్రంలో చాలా రాజకీయ పార్టీలు ఓట్ల కోసం మానిఫెస్టోలో పెడతారు, ఎన్నికలు గెలిచిన తర్వాత మరిచిపోతారు. ఇదే నిండు శాసనసభలో ప్రజల అవసరాలను, ప్రజల మనసు ఎరిగిన నాయకుడిగా నేను వచ్చే శాసనసభ ఎన్నికల్లోగా ఈ రాష్ట్రంలో ఇంటింటికి నీళ్లు ఇచ్చి తీరుతాను లేదంటే ఓట్లే అడగను అని చెప్పిన దమ్మున్న నాయకుడు మా నాయకుడు కెసిఆర్.

(అధికార పక్ష సభ్యుల హర్షధ్వనులు)

మేము మీలా ఓట్ల కోసం చెప్పలేదు. 70 ఏళ్లు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పరిపాలించినా.. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా.. ప్రజలకు కనీస అవసరమైన తాగునీరు ఇవ్వనటువంటి దుస్థితి మీది (కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి). మళ్ల మీరు మాకు చెప్పేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఇవాళ ఫ్లోరైడ్‌తో బొక్కలు వంకరపోయి నల్లగొండ ప్రజలు అనుభవించిన నరకయాతనకు బాధ్యులు ఎవరు? ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలది కాదా? ఇవాళ మీ (కాంగ్రెస్ సభ్యులు) వైఫల్యానికి కన్నీటి ప్రతీక అంశాల స్వామి అయితే, మా సాఫల్యానికి అతనొక విజయ ప్రతీక. ఈ సందర్భంగా అమరుడు ఫ్లోరైడ్ వ్యతిరేక పోరాటయోధుడు అంశాల స్వామి మృతికి నేను నివాళులు అర్పిస్తున్నాను. దురదృష్టవశాత్తు ఈ మధ్య ఒక యాక్సిడెంట్‌లో పాపం అంశాల స్వామి చనిపోవడం చాలా బాధాకరం. మీ పరిపాలన ప్రజల బ్రతుకులమీద ఫ్లోరైడ్ బండ అయితే, మా పరిపాలన స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చిన చల్లటికుండ. ఈ ఫ్లోరైడ్ విషయంలో బిజెపి నాయకులు తక్కువ తినలేదు. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిగారు వచ్చి ఫ్లోరైడ్ బాధితులకు ఆసుపత్రి కడతానని ఫౌండేషన్ వేసి వెళ్లారు. కానీ ఆయనగారు కూడా మరిచిపోయారు. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా దొందుదొందే. వాళ్లు ఎంతసేపూ ప్రజలను ఓటు వేసే యంత్రాలుగా చూశారే తప్ప ప్రజల కష్టాలను మనసు పెట్టి ఏనాడూ చూడలేదు. మనసున్న నాయకుడు మనసు పెట్టి శాశ్వతంగా ఫ్లోరైడ్ సమస్యను పరిష్కారం చేసిన నాయకుడు కెసిఆర్‌గారు. దేశ పాలకులకు ఇది "అమృత్ కాల్" కానీ దేశ ప్రజలకు మాత్రం కనీసం తాగునీరు దొరకని ఆపద కాలం. బిజెపి నేతలను ఒక ప్రశ్న అడుగుతున్నాను. దేశంలో అనేక రాష్ట్రాలలో అనేక ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో దేశం ముందు ఒక మోడల్‌ను పెట్టింది. ఇది చూసిన తర్వాత కూడా మిగతా రాష్ట్రాలు ఎందుకు చేయలేకపోతున్నాయి. నిధులు లేకనా, నీళ్లు లేకనా.. కాదు అసలు విషయం ఏందంటే ప్రజలపట్ల ప్రేమ లేక, ప్రజల పట్ల మమకారం లేకపోవడంవల్ల ఇవాళ ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణ తరహాలో మిషన్ భగీరథ యుద్ధప్రాతిపదికన జరగడంలేదు. ఇవాళ ఆయా రాజకీయ పార్టీలకు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలకు పాలిటిక్స్ అంటే ఒక గేమ్, కానీ మా నాయకుడు కెసిఆర్‌గారికి, బిఆర్ఎస్ పార్టీకి పాలిటిక్స్ అంటే ఒక టాస్క్, మేము ఏ లక్ష్యాన్ని అయినా సరే

ఒక పట్టుదలతో దాన్ని పూర్తి చేసే విధంగా, ప్రజల కోణంలో, మానవీయం కోణంలో పని చేసే ప్రభుత్వం మా బిఆర్ఎస్ ప్రభుత్వం.

మిషన్ భగీరథలో ఒక లక్షా ముప్పైవేల కిలోమీటర్ల పైప్ లెన్తు, ఏడు వేల వాటర్ ట్యాంకులు, 13,901 రైల్వే, నేషనల్ హైవే, ఆర్ & బీ, పంచాయతీ రాజ్ ఇరిగేషన్ కెనాల్ క్రాసింగులు, 1,804 సర్వీసు రిజర్వాయర్లు, 123 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, 77 ఇన్టేక్ వెల్స్.. వీటన్నింటిని మూడు, నాలుగేళ్లలో పూర్తి చేయడమంటే నిజంగా భగీరథ యత్నం. ఒక టాస్క్‌గా ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు గనుకనే ఇది సాధ్యమయింది. ఇదే మాకు మిగతా పార్టీలకు ఉన్న తేడా. రాష్ట్రంలో టిఆర్ఎస్ పరిపాలన, దేశంలో మోడీగారి నాయకత్వంలో బిజెపి పరిపాలన ఒకేసారి ప్రారంభమయింది. కానీ అధికారంలోకి వచ్చిన ఆరు, ఏడేండ్ల లోపలే మేము 2020 నాటికే మిషన్ భగీరథ పనులు పూర్తి చేశాము. కేంద్ర "జల్ జీవన్ మిషన్" 2022లో మన రాష్ట్రానికి మొదటి బహుమతి "మిషన్ భగీరథ" ద్వారా ఇంటింటికి తాగునీరు ఇచ్చిన రాష్ట్రంగా అవార్డుకూడా ఇచ్చారు. కాపీ కొడితే కొట్టారు కానీ ఆ పని కూడా ఆ స్పీడ్‌లో చేస్తలేరు. మన "మిషన్ భగీరథ" పథకాన్ని "హర్ ఘర్ జల్"గా దేశమంతా నీరందిస్తామని చెప్పి ప్రారంభించారు. మన ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు ఇంత అద్భుతమైన పథకాన్ని ఈ రాష్ట్రంలో తెస్తే కేంద్రప్రభుత్వం దీన్ని దేశమంతా అమలు చేయడం అనేది మనకు గర్వకారణం. కేంద్రప్రభుత్వం "హర్ ఘర్ జల్" పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఈ దేశంలో ఈ దేశ ప్రజలకు సురక్షితమైన తాగు నీరు ఎంతమందికి అందుతుందంటే 49 శాతం మంది ప్రజలకు మాత్రమే, ఇంకా 51 శాతం ప్రజలకు అందాల్సి ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు.. అమృత్ కాల్ అని గొప్పగా చెబుతున్నారు. 75 ఏళ్లు నిండిన తర్వాత కూడా ఇంకా 51 శాతం ప్రజలు కనీస సౌకర్యమైన తాగునీటికి ఇంకా దూరంగా ఉన్నారు. అయితే ఈ 49 శాతం కూడా తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సక్సెస్‌ను కూడా కలుపుకొని, దేశం మొత్తంమీద కేవలం 49 శాతం మంది ప్రజలకు ఈ దేశంలో స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నారు.

మా ప్రభుత్వం వేగంగా చేయడమే కాదు, పారదర్శకంగా, ఉన్నతమైన ప్రమాణాలు పాటించి చేయడం. ఇవాళ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చూస్తే ఆనాడు అంచనాలు రూ. 44,933 కోట్లతో అంచనా వేస్తే.. వేగవంతంగా, పారదర్శకంగా మిషన్ భగీరథను పూర్తి చేయడం వలన కేవలం రూ. 36,900 కోట్లలో దానిని పూర్తి చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి మార్గనిర్దేశంలో ఖచ్చితమైన ప్రణాళిక అత్యంత పారదర్శకంగా ఆధునిక పద్ధతులను వినియోగించి నిర్ణీత సమయంలో మిషన్ భగీరథను పూర్తి చేయడం వలన రూ.8,033 కోట్ల ఆదా చేయగలిగాము. త్వరితగతిన ప్రజలకు ఫలాలు అందడమే కాదు, నిధులు కూడా ఆదా చేయగలిగాము.

ఇకపోతే సాగునీటి రంగంలో.. మనందరికీ తెలుసు, గౌరవ సభ్యులు తమ తమ నియోజకవర్గాలల్లో పోతే ఎక్కడ కూడా నిండిన చెరువులు కనపడతున్నాయి. వేసవికాలంలో, యాసంగి పంట సమయంలో నిండిన చెరువులు కనపడుతున్నాయి. నేను ఒక మాట అడుగుతున్నాను. 2014కు ముందు ఎందుకు ఎండిన చెరువులు ఉన్నాయి, ఇవాళ ఎక్కడ చూసినా నిండిన చెరువులు ఎందుకు ఉన్నాయి? మీ పాలనకు, మా పాలనకు తేడా ఏమిటో ఈ ఒక్క ప్రశ్నలోనే సమాధానం కనపడుతావుంది. మనకు వారసత్వ సంపదగా వచ్చిన చెరువులు, ఆనాటి పాలకుల పుణ్యామా అని మొత్తం చెరువులన్నీ కూడా శిథిలమైపోయి ఉన్న పరిస్థితి. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ చెరువులను పునరుద్ధరించేటటువంటి "మిషన్ కాకతీయ" అనే ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు.

1.40 మ. దీని గురించి మంచి రచయిత అనిల్ అగర్వాల్ గారు ఒక మాట అన్నారు. ప్రజలు సృష్టించిన సాగునీటి వ్యవస్థను పాలకులు నాశనం చేస్తున్న తీరును అనిల్ అగర్వాల్ అనే రచయిత డయింగ్ విజ్‌డమ్ అనే పేరుతో ఒక పుస్తకాన్ని

రాశారు. దురదృష్టం వారు ఈ మధ్యనే చనిపోయారు గాని ఒకవేళ ఆయన బ్రతికి ఉంటే తప్పనిసరిగా వారు మళ్లీ పుస్తకం రాయాలి, తెలంగాణలోని చెరువులు పునరుద్ధరించిన తీరును, ఈ పునరుజ్జీవ యజ్ఞాన్ని వారు చూసి ఉంటే "రిజువునేటింగ్ విజ్‌డమ్ ఆఫ్ తెలంగాణ" అనే పుస్తకాన్ని వారు రాసేవారు. ఎంతలో ఎంత మార్పు వచ్చిందనేది అర్థమవుతున్నది. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పాలనలో మా గోరేటి వెంకన్న గారు ఒక పాట రాశారు. ఆనాడు మేం తెలంగాణ ఉద్యమం కోసం పోరాడుతున్నప్పుడు ఆనాటి కాంగ్రెస్ పాలనలో రైతులు పడుతున్న కష్టాల గురించి, ఎండిపోతున్న చెరువుల గురించి వారు రాసి, పాడినటువంటి పాట "మడుగులన్నీ అడుగంటిపోయినాయి, బావులు చావుకు దగ్గరైనాయి, వాగులు, వంకలు ఎండిపోయినాయి, చాకలి పొయ్యిలు కూలిపోయినాయి, పొద్దంతా నడిచే పెద్దబోరు కూడా గుక్కెడు నీళ్లకు నోచుకోకపాయె" అని ఆనాడు గోరేటి వెంకన్న పాడినటువంటి పాటలు. కానీ ఈరోజు ఆ పరిస్థితి ఉన్నదా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఎక్కడికైనా పోదాం, బోర్లన్నీ నిండుగా పోసే పరిస్థితి వచ్చింది, భూగర్భ జలమట్టాలు మిషన్ కాకతీయ ఫలితంగా, పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడం వల్ల కొత్తగా రిజర్వాయర్లు ఏర్పాటు చేయడం వల్ల పెద్దఎత్తున చెక్‌డ్యాంలు నిర్మించడం వల్ల ఎక్కడికి వెళ్లినా భూగర్భ జలాలు పెరిగి నిండుగా నీళ్లు పోస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది.

(ఈ దశలో సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాత బావుల్లో కూడా నీళ్లు వస్తున్నాయని అన్నారు)

పాత బావులే కాదు ముత్తన్న, మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నాకు మర్రిగూడ మండలాన్ని ఇంఛార్జిగా ఇస్తే ఆ మర్రిగూడ బస్టాండు దగ్గర మోటరు ఆన్ చెయ్యకుండానే బోరు నీళ్లను ఎల్లబోస్తున్నది. తెలంగాణలో బోర్ల నుంచి నీళ్లు ఉబికి వస్తున్నాయి, బావులన్నీ ఎల్లబోస్తున్నాయి. ఎండా కాలంలో మత్తళ్లు దుంకే చెరువులు, మండుటెండల్లో చెంగు చెంగున అలుగుబారుతున్న చెక్‌డ్యాంలు, నిండు కుండలవలె బావులు, పండు వెన్నెల వలె పల్లెలు, ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం.

వాస్తవానికి ఈ మధ్య పడిన వర్షాలు గడచిన 500 ఏండ్లలో అంటే గత చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కుంభ వృష్టిమాదిరిగా ఒకే దగ్గర పెద్దఎత్తున వర్షాలు పడినా మునుపు తెగినట్లుగా చెరువులు ఇప్పుడు తెగడం లేదు. గతంలో ఒక పెద్ద వాన పడితే వరుసబెట్టి 40, 50 చెరువులు తెగేవి. కానీ మునుపటి మాదిరిగా చెరువులు తెగడం లేదంటే అది "మిషన్ కాకతీయ" విజయంగా చెప్పుకోవచ్చు. గతంలో మనం టివీలలోనో, వార్తా పత్రికలలోనో లేదంటే సినిమాలలోనో చూసిందేమంటే ఒక అమెరికాలోనో, చైనాలోనో, కెనడాలోనో, జపాన్‌లోనో వేగంగా అంటే ప్రాజెక్టులు కేవలం మూడు, నాలుగు సంవత్సరాలలోనే పూర్తి చేశారట అని చూసిన సందర్భాలున్నాయి. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం మూడున్నర సంవత్సరాలలో పూర్తిచేస్తే దునియా మొత్తం ఆశ్చర్యంగా చెప్పుకుంటున్నది. దేశ, విదేశాల నుంచి మన కాళేశ్వరం ప్రాజెక్టును చూడటానికి ఇంజనీర్లు వచ్చి అధ్యయనం చేసి నేర్చుకొని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని కొనియాడిపోతున్నారు. సముద్ర మట్టానికి 618 మీటర్ల ఎత్తుకు గోదావరి జలాలను ఎత్తిపోసిన గొప్పతనం ఎవరిదని అడుగుతున్నాను. 60 ఏండ్లలో కాని పనిని కేవలం మూడున్నర, నాలుగు సంవత్సరాలలో ఎవరు చేశారో ఒక్కసారి గుండెమీద చెయ్యి వేసుకొని ఆలోచించాలని నేను విపక్ష సభ్యులను కోరుతున్నాను. ఇది జరిగిందంటే ఆషామాషీగా జరగలేదు. మాటలు చెబితే ఈ పని జరిగేది కాదు. ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును మొదలు పెట్టినప్పుడు ఇదే విపక్ష సభ్యులు ప్రజలను రెచ్చగొట్టడంతోబాటు ఇది అయితదంటవా, వీళ్లు దీనిని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు, మేం బ్రతికుండగా చూస్తామా, నీళ్లు వస్తాయా అని మాట్లాడటమే కాకుండా వందల కొద్ది కేసులు వేశారు, ఎన్నో అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేశారు. కానీ మా ముఖ్యమంత్రి గారి పట్టుదలవల్ల వారు ఏం చేసినా మనుసు

బెట్టి చేస్తరు, ప్రాణం బెట్టి చేస్తరు, చేసే పనిలో తాను పూర్తిగా జీవిస్తరు, నిమగ్నతతో, నిబద్ధతతో పరిశ్రమిస్తరు, ఆశించిన లక్ష్యాన్నే ధ్యానిస్తరు, ప్రజల ప్రయోజనాన్నే శ్వాసిస్తరు, అందుకనే విజయాన్ని సాధిస్తరు..

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఒక స్వాప్నికుడు, ఒక సాధకుడు, ఒక శ్రామికుడు, ఒక పరిశోధకుడు, ఒక అధ్యయనశీలి, ఒక సృజనశీలి, ఒక కార్యశీలి, అన్నింటికంటే మించి ప్రజలే కేంద్రంగా వారి జీవితాలే ఇతివృత్తంగా భావించే మానవీయ పరిపాలకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఈ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టులు కడుతున్న ప్రభుత్వాలను తొందరగా పూర్తి చేయమని అడగాలి కానీ దురదృష్టమేమంటే చనిపోయిన వారి పేరు మీద దొంగ సంతకాలు పెట్టి కోర్టులలో కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇదే సభలో ఆ చనిపోయిన వ్యక్తి పేరు, అతను ఎప్పుడు చనిపోయాడు, అతని పేరు మీద ఏ రోజు హైకోర్టులో కేసులు వేశారనే వివరాలతో సహా నేను చెప్పాను, అది రికార్డులలో కూడా ఉంది. ఇప్పుడు కూడా కొన్ని ప్రతిఘాతక శక్తులు ఇంకా అడ్డుపడుతూనే ఉన్నారు. మా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు కోర్టులలో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ మేం చేసే పనిలో న్యాయముంది, మా ప్రయత్నంలో ధర్మముంది, మాకు భగవంతుడి ఆశీస్సులున్నాయి, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతులు సాధిస్తాం, పాలమూరు-రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని మనవి చేస్తున్నాను. ఇప్పటికే దాదాపు 60శాతం పనులు పూర్తయ్యాయి. కొన్ని ప్రతిఘాతక శక్తులు కోర్టులలో, పర్యావరణ ట్రైబ్యునల్స్‌లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా మా లక్ష్యంలో నిజాయితీ ఉంది, మా పనిలో చిత్తశుద్ధి ఉంది గనుక తప్పకుండా విజయాన్ని సాధిస్తాం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తాం.

తెలంగాణ ప్రభుత్వం నీటి రంగంలో ప్రతి వాగుమీద, వంతెన మీద చెక్‌డ్యాంలు కట్టే ప్రయత్నం చేయడమే కాకుండా పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేశాం, కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, భూసేకరణ చేసి, పర్యావరణ అనుమతులు సాధించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తిచేసే ప్రయత్నం చేశాం. గోదావరి నదిలో ప్రతి చుక్క నీటిని రాష్ట్రం సద్వినియోగం చేసుకుంటున్నది. కృష్ణా నది విషయంలో సభ్యులు భట్టి గారు చెప్పింది నిజం, మాకు కూడా కన్‌సర్న్ ఉంది. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానది నీటి వాటా గురించి మా ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసిందో భట్టి గారికి తెలియంది కాదు. అవసరమైతే ఇరిగేషన్ పద్దులో కూడా నేను మళ్లీ మాట్లాడినప్పుడు వివరంగా సమాధానం చెబుతాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది, పదిహేను రోజుల్లోనే కృష్ణా నదిలో మా వాటా తేల్చాలని స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి గారికి అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి ఉమాభారతి గారికి వారే స్వయంగా, దరఖాస్తు ఇచ్చారు. సంవత్సరంలోగా దానిని తేల్చాలి, అది చట్టం, భారత రాజ్యాంగం అయినప్పటికీ ఏడాదిలోగా తేల్చకపోతే పర్స్యూ చేసి, చేసి పధ్నాలుగు నెలల తరువాత సుప్రీం కోర్టులో కేసు వేయడం జరిగింది. సుప్రీం కోర్టులో కేసు వేసి కోర్టు ద్వారా ఉత్తర్వులు సాధించడానికి ప్రయత్నం చేశాం. మీరు సుప్రీం కోర్టులో ఉన్న కేసును విత్‌డ్రా చేయండి, నేను దానిని పరిష్కరిస్తాను, నా మీద నమ్మకం, విశ్వాసం ఉంచండి అని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రిగారు చెప్పారు. కేసు విత్‌డ్రా చేసుకోవాలని కేంద్రంలోని ఒక బాధ్యతాయుతమైన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారికి చెబితే వారి మీద నమ్మకం ఉంచి సుప్రీం కోర్టులో కేసు విత్‌డ్రా చేసి తిరిగి మళ్లీ కేంద్ర ప్రభుత్వం ముందు పిటిషన్ ఫైల్ చేశాము. అయ్యా, కృష్ణా నదిలో మా వాటా తేల్చండి అని ఆయన ముందు పిటిషన్ ఫైల్ చేస్తే ఇప్పటికి పది నెలలు దాటినా ఇంకా నాన్చుడు ధోరణిని అవలంబిస్తున్నారు. ఈ రాష్ట్రబిజెపి నాయకులకు నిజంగా ఈ రాష్ట్రం మీద ప్రేమ ఉంటే, చిత్తశుద్ధి

ఉంటే కేంద్ర మంత్రి దగ్గర పెండింగులో ఉన్న కృష్ణానది వాటాను తేల్చకుండా ఎందుకు పెండింగు పెడుతున్నారు? అంటే బిజెపి నాయకులకు ఓట్ల మీద, సీట్ల మీద ప్రేమ ఉన్నది తప్ప ఈ రాష్ట్రప్రజల ప్రయోజనాల మీద ప్రేమ లేదు. భట్టిగారు మాట్లాడుతూ ఏం చేస్తున్నారని అడిగారు కాబట్టి ఒక నమ్మకంతో, ఒక విశ్వాసంతో చెబుతున్నది కేంద్రమంత్రి, చెబుతున్నది ముఖ్యమంత్రి గారికి అనే ఒక నమ్మకంతో సుప్రీం కోర్టులో కేసు విత్‌డ్రా చేసి వేశాం, ఇంకొద్ది రోజులు చూసి సమస్య పరిష్కరించకపోతే తప్పనిసరిగా మళ్లీ సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేసి కృష్ణా నదిలో న్యాయమైన వాటాను తప్పకుండా తెలంగాణకు దక్కేదాక ఈ రాష్ట్ర ప్రభుత్వం విశ్రమించదని నేను మనవిచేస్తున్నాను.

1.50 ప. అధ్యక్షా, వాస్తవానికి గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రభుత్వం ఎన్ని విజయాలు సాధించిందో చెప్పాలంటే అది చాలా పెద్దసబ్జెక్ట్. నీరు పల్లమెరుగు అంటాం. మంజీరా ప్రాంతంలో వర్షాలు పడితే మంజీరా నది పోయి గోదావరి నదిలో కలుస్తుంది, అది ప్రకృతి ధర్మం. కానీ, గోదావరి నీళ్లు తెచ్చి తిరిగి మంజీర నదిలో కలిపిన ఘనత కెసిఆర్ గారిది. లక్షల ఎకరాల్లో పంటలు పండటం వల్ల రైతులకు లాభం జరుగుతుంది అంటే శ్రీ కె.ప్రభాకర్ రెడ్డి, ఎంపి గారు, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి గారు వెళ్లి గోదావరి నీళ్లను మంజీరాకు వదిలారు. దీన్ని చరిత్ర తిరగ రాయడం అనరా అధ్యక్షా? చరిత్ర తిరగ రాయడం కాకపోతే ఏమిటి? ఎప్పుడైనా కలలో కూడా అనుకున్నామా? మంజీర నీళ్లు గోదావరిలోకి అని తెలుసు గానీ, గోదావరి నీళ్లను మంజీరాకు మళ్లించి చరిత్ర తిరగ రాసింది ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. దీనిని ఎవరైనా కాదనగలరా? ఎవరినైనా అనమనండి. కళ్లు ఉండి కూడా కనబడనట్లు చేస్తే మనం చేయగలిగింది ఏముంటుంది?

విద్యుత్ రంగం :

అధ్యక్షా, ఇదే సభలో గౌరవ మంత్రివర్యులు మల్లారెడ్డి గారు ఇప్పుడు కూర్చున్న స్థానంలోనే అప్పుడు నేను కూర్చున్నాను. అక్కడ ప్రతిపక్షనాయకులుగా గౌరవనీయులు శ్రీ జానారెడ్డి గారు ఉండేది. ముఖ్యమంత్రి గారు ఈ సభలో లేచి ఒక యాడాది లోపల కరెంటు కోతలు లేకుండా ఈ రాష్ట్రాన్ని మారుస్తామని మాట్లాడుతుంటే, జానారెడ్డి గారు లేచి అట్లెట్ల చేస్తావు, నిజంగా నీవు గిట్ల 24గంటల కరెంట్ ఇస్తే, అది చిత్రమే అని అన్నారు. నిజంగా 24గంటల కరెంట్ ఇస్తే నేను మీ గులాబి కండువా కప్పుకొని మీకు ప్రచారకుడిగా నిలబడతాను అని మాట్లాడారు. మరి ఇప్పుడు చిత్రమైందా? విచిత్రమైందా మా భట్టి అన్నా, కాంగ్రెస్ పార్టీ విపక్షనాయకులు చెప్పాలి. తెలంగాణ తెచ్చాం గనుక 2014లో మేము అధికారంలోకి వచ్చాం. కావాల్సినంత విద్యుత్ ఇచ్చాం గనుక 2018లో మళ్లీ పవర్‌లోకి వచ్చాం. అధ్యక్షా, ప్రజలు ఆలోచిస్తున్నారు. అందుకే పవర్ ఇచ్చిన కెసిఆర్‌కు 2018లో మళ్లీ పవర్ ఇచ్చారు. మేం ఆగకుండా పవర్ ఇస్తూనే ఉంటాం, ప్రజలు మాకు పవర్ ఇస్తూనే ఉంటారు. అధ్యక్షా, ప్రతిపక్షాల వారు ఆనాడు పవర్ హాలీడేలు ఇచ్చారు గనుక, ప్రజలు వారికి కూడా పవర్‌లో హాలీడే ప్రకటించారు. పేద ఆడపిల్లల పెళ్లిళ్లు చేస్తున్నాను ఒకసారి రా అన్న అని మొన్న మా మర్రి జనార్ధన్ రెడ్డి గారు నన్ను వారి నియోజకవర్గానికి పిలిచారు. అప్పుడు ఆ నియోజకవర్గానికి వెళ్తున్నప్పుడు మార్గమధ్యలో ఒకకెనాల్‌లో నీరు పారుతుంది. ఆ కెనాల్ ప్రక్కన రైతు నిలబడి ఉన్నాడు. అప్పుడు నేను ఆగి ఆ రైతును ఎలా ఉన్నారని పలకరిస్తే, కరెంట్ ఫుల్, నీళ్లు ఫుల్, చేపలు ఫుల్ సార్, మాకేముంది కెసిఆర్ సార్ ఉండంగా అని ఆ రైతు సింపుల్‌గా ఒకటే మాట అన్నాడు. అదీ మార్పు. ఆనాడేమో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా దొరకని నాగర్‌కర్నూల్ ప్రాంతంలో ఇవాళ నీళ్లు ఫుల్, చేపలు ఫుల్, కరెంట్ ఫుల్. ఇది ఎవరి మాట, నామాట కాదు, రైతుల మాట. అలా ఆరోజు ఆ రైతు మాట్లాడిన మాటలు అన్ని పత్రికల్లో, టీవీల్లో వచ్చాయి. ఇగో ఇదీ తెలంగాణ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి.

ఇంత నాణ్యమైన కరెంట్ ఇచ్చిన తరువాత కూడా ఒక ఇద్దరు మాత్రం బాధపడుతున్నారు. ఈ నాణ్యమైన, కోతలు లేనటువంటి విద్యుత్‌ను అందించిన తరువాత ఈ

రాష్ట్రంలో ఇద్దరు మాత్రం చాలా బాధపడుతున్నారు. ఒకరేమో మోటర్ వైండింగ్ దుకాణం వారు. ఇంతకుముందు ఎలా ఉంటుండేది అంటే, గ్రామాల్లో ఏదైనా మోటార్ కాలిపోతే ఆ గ్రామ సర్పంచ్‌లు రాత్రంతా ఆ మోటార్‌వైండింగ్ దుకాణం దగ్గర కూర్చోని వైండింగ్ చేసుకొని పొద్దున్నే ఆ మోటార్‌ను బిగించేది. బిగించకపోతే ఊళ్లో నీళ్లు రావు. మోటార్‌వైండింగ్ దుకాణం వారికి అడ్వాన్స్ పైసలు కట్టి, రాత్రి నిద్ర పోకుండా సర్పంచ్‌లు రిపేర్ చేసుకొచ్చుకునే వారు. కాలిపోయిన మోటార్లను రైతులు తీసుకొని వెళ్లి మోటార్ వైండింగ్ దుకాణాల దగ్గర కూర్చోని రిపేర్ చేసుకొని వచ్చేవారు. దానిని ఎంత తొందర తీసుకువచ్చినా వెనుక ఒకటి, రెండు మళ్లు ఎండిపోతుండేవి. ఆ రోజుల్లో అలా మోటార్ వైండింగ్ దుకాణాలకు ఫుల్ గిరాకీ. ఎందుకు కాలుతుండేవి అంటే, ఆరోజు నాణ్యమైన విద్యుత్ లేదు. లో ఓల్టేజీ పవర్ ఇవ్వడం వల్ల మాటిమాటికీ మోటార్లు కాలిపోయే పరిస్థితి ఉండేది.

అలాగే ఒకరోజు హుస్నాబాద్ ప్రాంతంలోని కోహెడ మండలానికి వెళ్లాను. అప్పుడు సతీష్ గారు ఎమ్మెల్యేగా ఉండేవారు. అక్కడ కూడా ఇలాగే ఒకరిని పలకరించాను. నేనేదో కథగా చెబుతున్న మాటలు కాదు. ప్రత్యక్షంగా నాకు జరిగిన అనుభవాలు చెబుతున్నాను. ఆరోజు కోహెడలో ఒక వైండింగ్ దుకాణం అతన్ని పలకరిస్తూ ఏమి తమ్మీ బాగున్నావా అని అడిగితే, మేమైతే బాగాలేము అన్నా అని అన్నాడు. ఏం తమ్మీ అలా మాట్లాడుతావు అంటే, ఎండకాలం వచ్చిందంటే ఆరోజు యాసంగి పంటలప్పుడు రాత్రి బారా బజే దాకా పని చేసినా మాకు చేతినిండా పని ఉంటుండేది, పొద్దాకి ఇంటికి వెళ్లేటప్పుడు కీసనిండా పైసలు పెట్టుకొని వెళ్లేవారిమి అని అన్నాడు. కానీ, ఈరోజు కెసిఆర్ గారి ప్రభుత్వం వచ్చాకా మోటార్లు కాలుతలేవు, కనీసం దుకాణం కిరాయి కూడా ఎల్తలేదు సార్ అని నాతో అంటే, బాధపడకు తమ్మీ నీకేదైనా పథకం ద్వారా సహాయం చేస్తా, ఇంకో పనిచేసుకొని బ్రతుకు అని అతనికి చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఒకరేమో ఆ మోటార్ వైండింగ్ దుకాణాల వారు, ఇంకొకరేమో ఈ రాష్ట్రంలో ఉండే ప్రతిపక్ష నాయకులు. కెసిఆర్ గారు గీతీరుగా పవర్ ఇస్తే, మాకు ఇప్పట్లో పవర్ రానే రాదేమో అనే బాధ పట్టుకున్నది వాళ్లకు. ఇదెక్కడి పవర్, గిట్ల ఎట్ల తేవట్టే మా జీవిత కాలంలో మాకు పవర్ వస్తుందో, రాదో అనే రంధి మాత్రం మన రాష్ట్రంలో ఉండే విపక్షాలకు పట్టుకున్నది. పాపం వారికి తింటె పెయిన పడతలేదు, పంటె నిద్ర పట్టని పరిస్థితి.

అధ్యక్షా, అలాగే ఆమధ్య ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి గారు ఆసుపత్రి నిర్మాణానికి పౌండేషన్ వేసి శివాజి విగ్రహావిష్కరణ చేయాలని బాసరకు రమ్మని పిలిచారు. అప్పుడు మేమిద్దరం మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రయాణిస్తుంటే రోడ్డుకు ఇటువైపు తెలంగాణ, అటువైపు మహారాష్ట్ర, రోడ్డు మొత్తం దాటుకుంటూ పైపులైన్లు అటు పోతున్నాయి. ఏంది విఠలన్న పైపులన్నీ అటు పోతున్నాయి, రోడ్డు అంతా త్రవ్వారు అని అడిగాను. అన్న మన దగ్గర కరెంట్ ఫుల్ ఉన్నది. మహారాష్ట్రలో కరెంట్ ఉండది, అక్కడ డబుల్ ఇంజన్ గవర్నమెంట్ కదా అని చెబుతూ.... వచ్చీ, రాని కరెంట్‌తో, దొంగరాత్రి కరెంట్‌తో రైతులు బాధలుపడుతూ లాభం లేదని అక్కడి రైతులు మన తెలంగాణలో ఐదు గుంటలో, మూడు గుంటలో భూమి కొంటున్నారు. అందులో ఒక బోరు వేసి మహారాష్ట్రలోని భూముల్లోకి ఇక్కడినుండి అక్కడికి నీరు పారించుకొని అక్కడ పంటలు పండించుకుంటున్నారు అని విఠల్ రెడ్డి గారు నాతో చెప్పడం జరిగింది. అవుట్ ఆఫ్ అకడమిక్ ఇంట్రెస్ట్ ఆ రైతుల పేర్లు, వారి వివరాలు కావాలని విఠల్ అన్నను నేను అడిగాను. దాంతో విఠల్ అన్న వారి వివరాలన్ని నాకు పంపించడం జరిగింది. కావాలంటే మీద్వారా సభ్యులకు అందజేస్తాను. తెలంగాణలో కరెంట్ మంచిగా ఉంది గనుక మహారాష్ట్ర రైతులు మూడు గుంటలు, ఐదు గుంటలు కొనుక్కుంటే రైతు బంధు వస్తుంది, రైతు బీమా వస్తుంది, ఉచిత విద్యుత్ అందుతుంది. అంటే, ఎవరి పరిపాలన ఎట్లా ఉందో అర్థం కావడం లేదా? డబుల్ ఇంజన్ గవర్నమెంట్ బాగుందా, డబుల్ ఇంప్యాక్ట్ గవర్నమెంట్ బాగుందా అనేది ఇంతకంటే ఇంకేమి సాక్ష్యం కావాలి అధ్యక్షా! ఇది మా ప్రభుత్వ పనితీరు. ఇతర రాష్ట్రాలకంటే తెలంగాణ పరిపాలనా అద్భుతంగా ఉందనడానికి ఇంతకంటే సజీవమైన సాక్ష్యం ఇంతకంటే మరోటి ఉండదు.

వ్యవసాయ రంగం :

వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించింది. నేను బడ్జెట్ ప్రసంగంలో కూడా చెప్పాను. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వృద్ధిరేటు, దేశ వ్యవసాయ వృద్ధిరేటు కంటే రెండు రెట్లు అధికంగా ఉంది. ఇది నేను చెబుతున్న మాట కాదు, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రిపోర్ట్. ఇది ఎట్ల వచ్చింది? వ్యవసాయ వృద్ధిరేటు వట్టిగానే డబుల్ అవుతుందా? మాటలు చెబితే అవుతుందా? మంత్రాలు వేస్తే అయితదా? కష్టపడి మనసుపెట్టి ఈ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది గనుక దేశ వృద్ధి రేటుతో రెండు రెట్ల అభివృద్ధిని రైతుల విషయంలో, సాగు విషయంలో, పంట ఉత్పత్తి విషయంలో ఈ రాష్ట్రం సాధించింది. మా నాయకుడు కెసిఆర్ గారు రైతు కండ్లతో చూసి, రైతు హృదయంతో స్పందించి, రైతు మనస్సుతో ఆలోచించి ఒక రైతు బిడ్డ నెలకొల్పిన రైతు రాజ్యం ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఉంది. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తే, ఇవ్వాళ మేము రైతులు ఆత్మ గౌరవంతో జీవించే పరిస్థితికి తీసుకువచ్చాం. ఇవ్వాళ తెలంగాణ రైతులు గుండె నిబ్బరంతో ఉన్నారు.

2.00 మ. అధ్యక్షా, ఈరోజు బిజెపి వాళ్ళు ఆత్మనిర్భర్, ఆత్మనిర్భర్ అని ఒకటే చెపుతున్నారు. కానీ ఆత్మనిర్భర్ అని డప్పులు కొట్టడం కాదు,రైతుల గుండెల్లో ధైర్యం నింపాలి. రైతులకు మేలు చేసే ప్రయత్నం చేయాలి. ఈరోజు రైతులను దుర్భరమైన స్థితి నుంచి, వారు ఆత్మనిబ్బరంతో బ్రతికే స్థితికి తెచ్చింది టి.ఆర్.ఎస్ పార్టీ, మా కేసిఆర్ నాయకత్వం అధ్యక్షా. ఈరోజు తెలంగాణలో సాగుకు స్వర్ణయుగం వచ్చింది. Compound growth of agriculture sector లో ఈరోజు భారతదేశంలోనే తెలంగాణ మూడవ స్థానంలో ఉంది. రాష్ట్రజి.ఎస్.డి.పిలో 18.02 శాతం ఆదాయం వ్యవసాయం నుంచే వస్తుంది. ఈరాష్ట్రంలో రైతులు ఎంత సంతోషంగా ఉన్నారంటే- కాలమైతదా? కాదా అనే ఫికరు లేదు. కరెంటు ఉంటదా, ఉండదా అనే ఆందోళన లేదు. నేను ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నపుడు మా ఆంధోల్ శాసనసభ్యులు క్రాంతికుమార్‌గారి నియోజకవర్గానికి వెళ్ళాను. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు కె.సి.ఆర్ నాయకత్వంలో సింగూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభమై, ఆ సింగూరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బంగారం లాంటి పంటలు పండుతున్నాయి. ఆరోజు అక్కడ ఉన్న రైతులు మొదటి పంట వచ్చింది సార్, నువ్వే వచ్చి పొలంలో కొయ్యాలి, మొదటి పంట కోతకు రమ్మని నన్ను పిలిచారు. ఈరోజు కెసిఆర్ ప్రభుత్వం, సింగూరుకు లిఫ్ట్ పెట్టి నీళ్ళు ఇచ్చింది, బంగారం లాంటి పంట పండింది, ఆ వరికోత మీచేతనే ప్రారంభం కావాలని పిలిస్తే నేను ఆరోజు ఆంధోల్ నియోజకవర్గంలోని జోగిపేటకు వెళ్ళాను. సరే వాళ్ళు కొడవలి ఇచ్చారు ఏదో ఒక కోత కోసిన తరువాత అంతా బాగున్నారా అని నేను రైతులతోని మాట్లాడాను. మాట్లాడుతూ, మాట్లాడుతూ వానాకాలం పంట అయింది, యాసంగి పంటకి రెడీనా మరి ఏమి సంగతి అంటే, ఇంకా ఏమున్నది సార్, యాసంగి పంటకు భయమెందుకున్నది, మేమిక ముఖాన్ని మొగలుకు పెట్టుకుని చూడాల్సిన అవసరం లేదు. మేము కెసిఆర్ దిక్కు చూస్తాం, కట్టొత్తుతారు, నీళ్ళు వస్తానే ఉంటాయి., ఇగ ఆ బాధలు పోయినాయి. రైతులు వానాకాలం పంటనో, యాసంగి పంటనో వేయాలంటే మొఖాన్ని మొగలుకు పెట్టి కాలమైతదా, కాదా అనే అనుమానం. పంచాంగం వినుడు, మొఖాన్ని మొగులుకు పెట్టి చూసుడు, పంట వేయాలా?వద్దా. విత్తనం వేయాల్నా వద్దా, అని ఎదురు చూసే పరిస్థితులు ఉండేవి. వర్షాలు రాకపోతే కప్పతల్లి ఆటలు, శివాలయాల్లో నీటి పూజలు- ఈరోజు ఇవన్నీ ఉన్నాయా ఈ తెలంగాణలో?. ఎక్కడన్నా ఆ బాధలున్నాయా? వింటున్నావా? ఇంత గుణాత్మకమైనటువంటి మార్పు ఇవాళ సాధించింది. ఇక మా మొఖాన్ని మొగలుకు పెట్టి చూడాల్సిన బాధలు లేవు, కెసిఆర్ దిక్కు చూస్తే చాలు కట్టొత్తుతారు, నీళ్ళు వస్తాయని ఆ రైతులు అన్నారు.. ఇగో ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం. ఇది ఒక సామాన్య రైతు నోటిలోంచి వచ్చిన మాట. ఒక తెలంగాణలోని పల్లెటూర్లో ఉండే ఒక

సామాన్య రైతు మాట్లాడిన మాట. కేసీఆర్ సార్ ఉండంగ మొఖాన్ని మొగలుకు పెట్టి చూడాల్సిన అవసరం లేదు ఈ తెలంగాణాలో అన్నటువంటి మాట - ఇది తెలంగాణలోని ఒక సామాన్య రైతు మాట. ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం అధ్యక్షా. ఇవాళ తెలంగాణలో కాలమైతదా, కాదా అనే ఫికరు లేదు, అప్పు పుడతదా, పుట్టదా అనే అనుమానం లేదు., పంటను కొంటారా? కొనరా అనే బాధ లేదు. రైతుకు అన్ని దశల్లో కొండంత అండగా కేసీఆర్ ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నది. దుక్కి దున్నగానే రైతుబంధు వచ్చి కీసల పడుతున్నది. సమయానికి ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. కోతలేకుండా కరెంటు-కొరత లేకుండా నీళ్ళు, బంగారమోలె పంట - ఉన్న ఊర్లనే కాంటా. పంటనమ్మిన పైసలు మూడొద్దుల్లోనే జేబులల్లో వచ్చి పడుతున్నాయి. ఇగో ఇది తెలంగాణ. ఇది నిజం కాదా భట్టిగారూ? చెప్పండి, మూడొద్దుల్లోనే పైసలు పడతలేవా? ఊరూరా కాంటా పెట్టలేదా? భూమికి బరువయ్యేంత పంట పండుతలేదా? దీన్ని ఎవరైనా కాదనగలుగుతారా? ఇది మేము చెప్పలేదు కదా, కేంద్ర ప్రభుత్వమే చెపుతుంది. కేంద్రప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయి.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎంత గొప్ప మానవతావాదంటే, ఆయన ఒక్క రైతుగురించే కాదు, రైతు కుటుంబం గురించి కూడా ఆలోచించిన నాయకుడు. దురదృష్టవశాత్తూ ఎవరైనా ఒక రైతు చనిపోతే, ఆ రైతు కుటుంబాన్ని కూడా కాపాడాలని ఒక పిల్లల కోడిలాగా ఆలోచించినటువంటి ఒక మానవతావాది ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. అధ్యక్షా, ఆ తాపత్రయం నుంచి, ఆ ఆరాటం నుంచి, ఆ చల్లని మనసులో నుంచి పుట్టిందే రైతుబీమా పథకం. ఈరోజు రైతుబీమా ద్వారా ఈ రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష రైతు కుటుంబాలకు ఐదులక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం అందిస్తుంది. ఈ రాష్ట్రంలో రైతుబీమాకు ఇప్పటివరకు రూ.5,300 కోట్లు ఖర్చు పెట్టాము. ఇంతగొప్ప పథకం ఈ దేశంలో ఏ ప్రభుత్వమైనా ఆలోచించిందా? ప్రపంచంలో ఎక్కడైనా ఇటువంటి పథకం ఉందా? ఒక రైతునే కాదు రైతుకుటుంబాన్ని కూడా నిలబెట్టినటువంటి నిజమైన రైతుబిడ్డ మన రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

ఈరోజు రాష్ట్రంలో ఎంత గుణాత్మకమైన మార్పు వచ్చింది. ఒకనాడు తిండిగింజల కోసం మన పక్క రాష్ట్రాలమీద ఆధారపడినటువంటి తెలంగాణ, ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా మారింది. ఈరోజు తెలంగాణలో ఎంత మార్పు వచ్చిందంటే, పండిన ధాన్యాన్ని నింపడానికి సంచులు దొరకడం లేదు. మా సివిల్ సప్లైస్ మంత్రి గంగుల కమలాకర్ గారు సంచుల కొరకు బెంగాల్‌కు వెళ్ళి గట్టిగా పైరవీ చేయాల్సిన పరిస్థితి. సంచులకోసం ముందుగా సుదరాయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఎందుకంటే అంత పంట పండుతుంది. సంచులు కూడా దొరకనంత స్థితిలో తెలంగాణలో పంట పండుతున్నది. ఇది నిజం కాదా? పండిన ధాన్యాన్ని నింపేందుకు సంచులు సరిపోతలేవు. మోయడానికి హమాలీలు దొరకడం లేదు. ఎత్తిపోసేందుకు కూలీలు దొరకడం లేదు. ధాన్యం లారీలు రయ్, రయ్‌న తిరుగుతున్నాయి. ఊరూరా ట్రాక్టర్లు, హార్వెస్టర్ల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది. ఉన్న రైసుమిల్లులు సరిపోవడం లేదు. కొత్త రైసు మిల్లులు వెలుస్తున్నాయి. ఇది నిజం కాదా అధ్యక్షా, చెప్పమనండి. ఇవాళ ఎక్కడన్నా వనపర్తి ప్రాంతంలో కానీ, మా సిద్దిపేట ప్రాంతంలో కానీ, వరంగల్‌లో కానీ, మన దయాకర్‌గారు మొన్న చెప్పారు - నాట్లు పడాలంటే ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ నుంచి మగ కూలీలు ఎకరం రూ.5,500 లకు గుత్తకి పట్టుకొని ఇక్కడ నాట్లువేసి పోయే పరిస్థితి వచ్చింది. మొన్న సంక్రాంతికి సత్తుపల్లి వెళ్ళాము. అక్కడ నాట్లు వేయడమే కాదు, చివరకు కూలీలు కూడా దొరకడం లేదు. పత్తి ఏరడానికి కూడా పక్క రాష్ట్రం నుంచి వస్తున్నారు. ఒకనాడు పాలమూరు జిల్లా అంటే వలసల జిల్లా. దేశంలోనే అతిఎక్కువ వలసలు పోయేది పాలమూరు జిల్లా. కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో, మా ఎం.ఎల్.ఏ కృష్ణమోహన్ రెడ్డి గారు చెప్తుండె. ఈరోజు పత్తి ఏరే సీజన్ వస్తే అటు కర్నూలు నుంచి ఇటు కర్ణాటక నుంచి గద్వాలకు పత్తి ఏరడానికి రైతులొస్తున్నారు, కూలీలు

వస్తున్నారు. అంటే ఇది తెలంగాణ సాధించిన విజయం కాదా? ఇది మార్పు కాదా? ఒకనాడు పొట్టచేత పట్టుకుని బొంబాయి, దుబాయి బస్సులెక్కి, విమానాలెక్కిన పాలమూరు బిడ్డలు తమ పొలాల్లో తాము పనిచేసుకుంటూ, ప్రక్క రాష్ట్రాలనుంచి కూలీలను తెచ్చి పనిచేపించుకునే స్థితికి ఈరోజు ఈ తెలంగాణ ప్రభుత్వం వచ్చింది. ఇది కాదా విజయం? బొంబాయి బస్సులు బందయ్యాయనే వార్తలు పత్రికల్లో చూశాము. నేనే ఒకరోజు ఆంధ్రజ్యోతి దినపత్రికలో చూశాను. ఇదిగో ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయం. దీన్ని ఎవరైనా కాదనగలుగుతారా? ఈరోజు గౌరవ భట్టి గారు రైతులు, రుణమాఫీ గురించి కొన్ని విషయాలు మాట్లాడారు. అధ్యక్షా, ఈరోజు వ్యవసాయం - గత ఉమ్మడి రాష్ట్రంలో భట్టిగారు కూడా ఎం.ఎల్.ఏగా ఉన్నారు., నేను కూడా ఎం.ఎల్.ఏగా ఉన్నాను. పది సంవత్సరాలల్లో వాళ్ళు వ్యవసాయ రంగాలమీద పెట్టిన ఖర్చు రూ.8,000 కోట్లు అయితే, తెలంగాణ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.1,92,000 కోట్లు. అంటే మీ కంటే 20 రెట్లు ఈ రైతు మీద రైతు సంక్షేమం మీద ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. ఇక కేంద్రంలో ఉన్న బిజెపి గురించి చెప్పాలంటే, వాళ్లకేందో ఏమో గానీ రైతులంటేనే వాళ్ళకు కోపం బాగా. అది ఏం కోపమో నాకైతే ఏమీ అర్థం కాలేదు. ఈరోజు కేంద్రం ఏమి చేస్తుందంటే - మొన్న కేంద్రప్రభుత్వం బడ్జెటు పెడితే మన రాష్ట్రానికి ఏమైన వస్తాయేమో అని నేను, మా జిఆర్ రెడ్డిగారు, మా రామకృష్ణారావు గారు కూర్చుని బడ్జెట్ ప్రసంగాన్ని చూస్తున్నాము. ఏమన్నా మేలు జరుగుతదా అని మేము చూస్తావుంటిమి. కానీ అందులో ఏమర్థమైందంటే అధ్యక్షా, రైతు అంటే చాలు, రైతు అనే పదం కనిపిస్తే చాలు, నిధుల్లో కోత పెట్టారు. ఎరువుల సబ్సిడీమీద కోత, ఫసల్‌బీమా యోజనకు కోత, పి.ఎం.కిసాన్ సమ్మాన్ నిధికి కోత, రాష్ట్రీయ కృషివికాస్ యోజన నిధులలో కోత, కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే నిధుల్లో కోత, ఫుడ్ సబ్సిడీలో కోత, మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండులో కోత, అన్నీ కోతలే. బడ్జెట్‌లో పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం కోతలే కోతలు అధ్యక్షా. ఎరువుల సబ్సిడి రూ.2,25,000 కోట్ల నుంచి రూ.1,75,000 కోట్లకు తగ్గించారు. అంటే రూ.50,000 కోట్లు ఎరువుల సబ్సిడీలో కోత పెట్టారు. ఫసల్ బీమా యోజన రూ.15,500 కోట్ల నుంచి రూ.13,625 కోట్లకు తగ్గించారు. పి.ఎం.కిసాన్ సమ్మాన్ నిధికి రూ.68,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్లకు తగ్గించారు. ఆర్.కె.వి.వై రూ.10,433 కోట్ల నుంచి రూ. 7,150 కోట్లకు తగ్గించారు. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకు రైతుల నుంచి పత్తి కొనడానికి గత సంవత్సరం రూ.9,243 కోట్లు పెడితే ఈసారి ఒకలక్ష రూపాయలు మాత్రమే పెట్టారు. అంటే పత్తి కొనుగోలు నుంచి కేంద్రం తప్పుకుంటుందా అనే అనుమానం కలుగుతుంది.

2.10 మ. రైతు నుండి మద్దతు ధరకు పత్తి కొనడానికి పోయిన బడ్జెట్‌లో రూ.9243 కోట్లు పెడితే, ఈ సారి ఒకే ఒక్క లక్ష రూపాయల బడ్జెట్ పెట్టారు అధ్యక్షా. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్, పప్పు దినుసులుగాని, ఇతర పంటలకు మద్దతు ధర రాకపోతే ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ద్వారా కేంద్రం రాష్ట్రాలకు సపోర్ట్ చేస్తుంటుంది. పోయిన బడ్జెట్‌లో రూ.1500 కోట్లు పెడితే, ఈ బడ్జెట్‌లో రూ.1 లక్ష రూపాయలు మాత్రమే పెట్టారు. ఒకటే లక్ష. One Lakh. Food subsidyకి గత సంవత్సరంతో పోలిస్తే, రూ.90 వేల కోట్లు కోతపెట్టారు. అంటే దీనిని బట్టి ఏమనిపిస్తుందంటే ఆరోజు ఇదే బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువస్తే మొత్తం దేశంలోని రైతులంతా తిరగబడ్డారు. ప్రధాని చేత క్షమాపణలు చెప్పించారు. అదేమన్నా కడుపులో పెట్టుకున్నారేమో అనిపిస్తుంది. మీరు మా నిర్ణయాలను, మా నల్ల చట్టాలను వ్యతిరేకిస్తారా అని ఇవ్వాళ రైతుల మీద కక్ష పెంచుకున్నారేమోగాని ఆ కక్ష తీర్చుకున్నట్లు కిసాన్ అనే పేరు కనబడితే చాలు, నిధుల్లో కోత కోసిపారేశారు అధ్యక్షా. ఇది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కనబడిన తీరు.

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు, కాని తుంగలో తొక్కారు. రైతులు ఆరోజు నల్ల చట్టాలు రద్దు చేయమంటే రోడ్లమీదకు

వచ్చిన రైతుల మీద బీజేపి నాయకులు కార్లెక్కించి చంపారు అధ్యక్షా. రైతులను ఖలిస్థాన్ ఉగ్రవాదులని ముద్రలు వేసినటువంటి వాళ్లు అధ్యక్షా. రైతులు దేశ రాజధానికి రాకుండా ముళ్ల కంచెలు నాటినటువంటి వాళ్లు, రైతులను వాటర్ క్యాన్లతో కొట్టినటువంటి వాళ్లు, రైతుల మీద భాష్పవాయువు గోళాలు ప్రయోగించినటువంటివాళ్లు, 750 మంది రైతులను పొట్టనపెట్టుకున్నటువంటి ఈ బీజేపి నాయకులు రైతు గురించో, రైతు సంక్షేమం గురించో మాకు సుద్దులు చెప్తారా? మీకు అర్హత ఉందా అని అడుగుతా ఉన్న. ఎంత బాధాకరం అంటే అధ్యక్షా, రైతులకు చేయమంటే చేతులు రావు కాని, కార్పొరేట్ కంపెనీలకు వీళ్లు మాఫీ చేసిన అప్పు ఎంతనో తెలుసా అధ్యక్షా? గత ఆరు సంవత్సరాలలో 19 లక్షల, 34 వేల, 304 కోట్ల రూపాయలు కార్పొరేట్లకు మాఫీ చేసినారు. రైతులకేమో కోతలు, బలహీన వర్గాలు, దళిత, మైనారిటి, గిరిజన వర్గాలకు , కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు కోతలు, కార్పొరేట్ కంపెనీలకు మాత్రం మూటలు, మూటలు కట్టిపెడుతున్నారు.

అధ్యక్షా, ఇది నేను చెబుతున్నది కాదు. ఈ రూ.19 లక్షల, 34 వేల, 304 కోట్లు కార్పొరేట్లకు ఇచ్చినామనేటటువంటి మాట పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం చెప్పిన సమాధానం. డిసెంబర్ 20,2022వ తేదీనాడు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి శ్రీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలగారు పార్లమెంట్‌లో సమాధానం చెప్పారు. వారు ఏం చెప్పారంటే అధ్యక్షా, మీరు కార్పొరేట్‌లకు ఎంత మాఫీ చేశారు అని గౌరవ సభ్యులు ప్రశ్న వేయగా, దానికి వారు చెప్పిన సమాధానం ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రూ. 8 లక్షల, 16 వేల, 421 కోట్లు మాఫీ చేశామని, అదే విధంగా other scheduled commercial banks ద్వారా ఈ కార్పొరేట్ కంపెనీలకు రూ.11 లక్షల, 17 వేల, 783 కోట్ల రూపాయలు మాఫీ చేసినారు. గత ఆరు సంవత్సరాలలో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా కార్పొరేట్ కంపెనీలకు రూ.19 లక్షల 34 వేల 304 కోట్ల రూపాయలను మాఫీ చేశారు. అంటే మీరు ఎవరి పక్షపాతి? రైతు పక్షపాతులా, రైతు కూలీల పక్షపాతులా, కార్పొరేట్ కంపెనీల పక్షపాతులా? అని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం ఏముంటుందని అడుగుతా ఉన్నాను.

సరే, మా భట్టిగారు అనుకుంటుండొచ్చు, బీజేపిని అంటున్నడు, మమ్మల్ని అనడం లేదని. వీళ్ల పరిస్థితి మొన్న పంజాబ్‌లో అర్థం కాలేదా? పంజాబ్‌లో బీజేపి మీద ప్రజలకు కోపం వచ్చింది. కాని కాంగ్రెస్ దిక్కు చూడలేదు. ఆప్ దిక్కు చూశారు. ఆప్ పార్టీకి ఓట్లు వేశారు తప్ప, మీ మీద నమ్మకం కుదరలేదు. ఎందుకంటే మీరు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. అందుకే పంజాబ్‌లో ఆప్ దిక్కు చూశారు తప్ప, మీ దిక్కు చూడలేదు భట్టిగారు. ఇకపోతే చాలా బాధాకరమైన విషయమేమిటంటే బీజేపి పార్టీ రైతుల పట్ల ఎంత కక్ష పెంచుకున్నది, వారి పట్ల ఎంత వ్యతిరేకంగా ఉన్నది అనడానికి ఒక చిన్న ఉదాహరణ చెప్పాలి. ఈ దేశంలో చేపలు ఆరబెట్టుకోవడానికి కల్లాలు కడితే ఒప్పట, ఆరుగాలం కష్టపడి, పంట పండించిన మా రైతన్న ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లం కడితే తప్పట. ఇదిగో ఇది బీజేపి నీతి. రైతులు రోడ్ల మీద ధాన్యం ఆరబోస్తే ప్రమాదాలు జరుగుతుంటాయి. కొన్ని సందర్భాల్లో రైతులు చనిపోతుంటారు. కొన్ని సందర్భాల్లో ఆ రోడ్లమీద ప్రయాణిస్తున్న ప్రయాణీకుల మోటర్ సైకిల్ జారిపడి కాళ్లుచేతులు విరుగుడు, ప్రాణాలు పోవడం చూస్తా ఉన్నాం. ఈ రైతులు ఇబ్బంది పడొద్దని, ప్రమాదాలు జరగొద్దని, రైతు తన పొలంలోనే కల్లాలు నిర్మించుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు అవకాశం ఇచ్చారు. కాని కేంద్రం దానిని తప్పు పట్టింది. మీరు కల్లాలు కడతారా? కట్టిన పైసలు రూ.150 కోట్లు వాపసు ఇవ్వండి. మీరు ఆ డబ్బు వాపసు కట్టేదాకా మీ రాష్ట్రానికి ఇచ్చే నిధులు ఆపేస్తాం, మీకు నిధులు ఇవ్వము అని ఆపేస్తే ఏం చేస్తాం అధ్యక్షా? ఇప్పుడు వాపస్ కడుతున్నాం. ఆ రూ.150 కోట్లు వాపస్ కడుతున్నాం. రాష్ట్రమే భరిస్తూ, మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం, రైతు ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంటే చేపలు ఎండబెట్టుకోవడానికి కల్లాలు కడితే కరెక్ట్ అయితదట, రైతు పంట ఎండబెట్టుకోవడానికి కల్లాలు కడితే తప్పయితదట. ఇది బిజేపి నీతి అధ్యక్షా!

బీజేపి వాళ్ల పరిస్థితి ఎలా ఉందంటే.. రైతుకు చింతాకంత మేలు చేస్తే వీళ్లకు గిట్టదు. కోపం వస్తుంది. ఎందుకంటే మేము కల్లాలు కట్టామంటే పైసలు వాపసు కట్టవంటున్నారు. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టమంటున్నారు. పెట్టకపోతే నిధులు ఇవ్వమంటున్నారు. ఇదిగో ఇది బీజేపి నీతి! మహా అయితే మీరు ఏం చేస్తారు? మొన్న మేము బోరు బావులకాడ మీటర్లు పెట్టలేదని పైసలు ఆపారు. ఉపాధి హామీ కల్లాలు కట్టామని రూ.150 కోట్లు ఈ రాష్ట్రానికి పెనాల్టి వేశారు. గదే కదా మీరు చేసేది. కాని రైతులు మాత్రం మిమ్మల్ని వదిలిపెట్టరు. మా రాష్ట్ర రైతాంగం ఈ రాష్ట్రంలో మీ పార్టీకి, మీకు పుట్టగతులు లేకుండా చేస్తారు జాగ్రత్త అని నేను చెబుతా ఉన్నాను అధ్యక్షా.

రైతుల గుండెల్లో మంటలు రేపే సర్కారు మీదైతే, రైతుల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే సర్కార్ ఇవ్వాళ మా కేసీఆర్ సర్కార్. అందుకే ఈ దేశంలో ఇప్పుడొక కొత్త నినాదం పుట్టింది. పూరా పశ్చిమ్, ఉత్తర్, దక్షిణ్ ఏకీ ఆవాజ్, అబ్ కీ బార్ కిసాన్ సర్కార్...అని దేశమంతా ఇవ్వాళ నినదిస్తున్నది. దేశం మొత్తం తెలంగాణ తరహా మాకు రైతు రాజ్యం కావాలి, రైతు నాయకుడు కావాలని ఈరోజు చూస్తా ఉన్నారు. ఇది ఇవ్వాల్టి మాట కాదు, గత రెండు,మూడు సంవత్సరాలుగా మనం పత్రికల్లో చూస్తున్నాము. తమిళ్‌నాడులో, కర్నాటక, మహారాష్ట్రలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను రైతు సంఘాలు పోయి కలుస్తున్నాయి. తెలంగాణ తరహా రైతు బంధు ఇవ్వండి, తెలంగాణ తరహా కరెంటు ఇవ్వండి, తెలంగాణ తరహా రైతు బీమా ఇవ్వండి, తెలంగాణ తరహాలో పంటలు కొనండి, తెలంగాణ తరహాలో బడ్జెట్‌లో నిధులు పెట్టండి అని చెప్పి, దేశం మొత్తం నినాదం వస్తున్నది. Telangana has become a role model to the Country. రైతు సంక్షేమం విషయంలో దేశానికే ఆదర్శంగా ఇవ్వాళ తెలంగాణ నిలిచింది. కాని బీజేపి వాళ్లకు ప్రేమ ఎవరి మీద? ఇందాక నేను చెప్పిన కార్పొరేట్ల మీద ఎంత ప్రేమ ఉందో, ఎన్ని లక్షల కోట్లు మాఫీ చేశారో చెప్పాను.

ఇంకొక చిన్న ఉదాహరణ కూడా చెప్పాలి. మొన్న బడ్జెట్‌లో చూస్తే సూపర్ రిచ్ వర్గానికి టాక్స్ తగ్గించారు. Super rich అంటే ఏంటో తెలుసా అధ్యక్షా? సంవత్సరానికి ఐదు కోట్ల రూపాయలకు పైగా ఎవరికైతే ఆదాయం ఉంటదో, వారికి ఉండే టాక్స్, ఆ టాక్స్‌లో సర్‌చార్జ్ వేస్తారు. సూపర్ రిచ్ మీద ఉండే సర్‌చార్జ్‌ని 37 శాతం నుండి 25 శాతానికి తగ్గించారు. సూపర్ రిచ్‌కేమో టాక్స్ తగ్గిసారు, మా పేద అక్కాచెల్లెల్లకు గ్యాస్ సిలెండర్ బండ ధరలు మాత్రం తగ్గించరు. సిలెండర్ ధర రూ.1200 చేస్తారు, పెట్రోల్, డీజిల్ ధర వంద రూపాయలు దాటిస్తరు. కాని కార్పొరేట్లకు మాత్రం టాక్స్ తగ్గిస్తారు. ఇదిగో ఇది. మీకు ఎవళ్ల మీద ప్రేమ ఉన్నది?

2.20 మ. రైతు కూలీలకు ఇచ్చే EGS బడ్జెట్ తగ్గిస్తారు, రైతులకిచ్చే బడ్జెట్‌లు తగ్గిస్తారు, పేదలకు ఇచ్చే బడ్జెట్‌ను కోసేస్తారు. ఇకపోతే ఆర్థిక రంగం. ఇవ్వాళ గౌరవ సభ్యులందరూ మాట్లాడారు. నేను చాలా బాధ్యతో చెప్పాల్సిన అవసరముంది. గౌరవ సభ్యులు భట్టిగారు, రాజేందర్ గారు, అక్బరుద్దీన్ గార్లు చెప్పారు. వీళ్లు ఏమని చెబుతున్నారు, అప్పులు అప్పులని దుంకి దూలం అందుకున్నట్టు చేస్తున్నారని అంటున్నారు. కాని అసలు వాస్తవాలు గమనించాల్సిన అవసరమున్నది. అధ్యక్షా, ఎవరిది అప్పు? బడ్జెట్‌లో చూస్తే outstanding liabilities గనుక పరిశీలిస్తే గత ఆర్థిక సంవత్సరం మన రాష్ట్ర జిఎస్‌డిపిలో అప్పుల శాతం 24.3 శాతముంటే, ఈ ఆర్థిక సంవత్సరంలో దాన్ని 23.8 శాతానికి తగ్గిస్తామని చెప్పారు. అధ్యక్షా, ఇక్కడ ఇంకొక చాలా ప్రధానమైన సూత్రం ఉంది. ప్రపంచంలో గాని, మన దేశంలో గాని అప్పులను చూడడానికి ఒక కొలమానముంటుంది. అప్పు పరిణామం చూడరు. Debt to GSDP ratio.. అది అప్పులను చూసే కొలమానం. మీ రాష్ట్రం యొక్క జిఎస్‌డిపి ఎంత, దానిలో ఎంత శాతం ఈ రాష్ట్రం అప్పులను కలిగియున్నదనేది అప్పులను చూసే పద్ధతి. మీరు ఇన్ని లక్షల కోట్లు పెంచారని వీళ్లు మాట్లాడుతున్నారు. మరి జిఎస్‌డిపి ఎన్ని లక్షల కోట్లు పెరిగిందో చెప్పాలి కదా. రాష్ట్రం వచ్చిన

నాడు నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలు ఉంటే ఈరోజు దాదాపు పదమూన్నర లక్షల కోట్లకు మన జిఎస్‌డిపి పెరుగుతూ ఉంది. పెరిగిన ఆస్తి గురించి కూడా ఆలోచించాలి. పెరిగిన జిఎస్‌డిపి గురించి కూడా ఆలోచించాలి. Debt to GSDPలో చూస్తే ఈరోజు మనం 24.3 శాతం నుంచి 23.8 శాతానికి మనం తగ్గించబోతున్నాం. మన ఆర్థిక పరిపుష్టికి, మన నియంత్రణకు ఇది ఒక నిదర్శనం. అదే కేంద్ర ప్రభుత్వం చూసినట్లయితే, కేంద్ర ప్రభుత్వంలో వాళ్ల జిడిపిలో కంటే వాళ్ల అప్పులు వేగంగా పెరుగుతున్నాయి. మనదేమో జిఎస్‌డిపి పెరుగుతోంది. మొన్న కేంద్ర ప్రభుత్వంలో పెట్టిన బడ్జెట్‌లో చూస్తే, గత ఆర్థిక సంవత్సరంలో debt to GSDP ratio 55.9 శాతముంటే, మొన్న పెట్టిన బడ్జెట్‌లో 56.2 శాతంగా చూపించారు. అంటే, కేంద్రంలో debt to GDP ratio పెరుగుతోంది, రాష్ట్రానికి వచ్చే సరికి debt to GSDP ratio తగ్గుతుంది. మన రాష్ట్రంలో 24.3 శాతం నుంచి 23.8 శాతానికి తగ్గిస్తున్నాం, కేంద్రంలోనేమో 55.9 శాతం నుంచి 56.2 శాతానికి పెంచుతూ ఉంది. మన పరిపాలనకు, ఎవరు ఎట్లా చేస్తున్నారనేదానికి ఇంతకంటే నిదర్శనమేమి కావాలి. అప్పులు తగ్గుముఖం పడుతున్నది మన రాష్ట్రంలో, పెరుగుతున్నది ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇంకా కొన్ని విషయాల గురించి చెప్పారు. మీరు మీ రెవెన్యూ ఎక్కువ చేసి చూపారు, అంత రెవెన్యూ వస్తుందా అని అన్నారు. అది రాదు అనేది గౌరవ సభ్యులు చెప్పే ప్రయత్నం, మీ లెక్కలు సరిగా లేవని చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి కూడా తేవాలి. మనకు రెండు రకాల ఆదాయాలుంటాయి. రాష్ట్రం సొంతంగా సమకూర్చుకున్న ఆదాయం ఒకటైతే, మనకు డెవల్యూషన్ రూపంలో, ఫైనాన్స్ కమిషన్ రూపంలో, ఎఫ్‌ఆర్‌బిఎం రూపంలో ఇంకా కొంత డబ్బులు మనం సమకూర్చుకోవాలి. అయితే ఇక్కడ ఒక విషయమేమిటంటే అధ్యక్షా, 2017-2018 నుంచి చూస్తే రాష్ట్ర సొంత వనరుల ఆదాయం విషయంలో మన లెక్కలు 90.3శాతం మ్యాచింగ్ ఉంది. అంటే, వంద రూపాయలు మనం కౌంట్ చేస్తే 90 రూపాయల వరకు మనకు మ్యాచింగ్ వచ్చింది. 2017-2018లో 90 శాతం, 2018-2019లో 87 శాతం, 2019-20లో 97.5 శాతం. మన అంచనా 97.5 శాతం మనం మీట్ అయినాం. 2020-2021లో కరోన వల్ల 78.12 శాతం ఉంటే, 2021-2022లో 98.2 శాతం, ఈ ఆర్థిక సంవత్సరంలో బహుశా వంద శాతం. నిన్న మావాళ్లు 99 శాతమన్నారు గాని ఈసారి రాష్ట్ర సొంత ఆదాయ వనరుల విషయంలో వందకు వంద శాతం మన బడ్జెట్ ఎస్టిమేట్‌లో మనం మ్యాచ్ కాబోతున్నాం. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సెంట్రల్ గ్రాంట్స్ విషయంలోనే గ్యాప్ వస్తోంది. రాజేందర్‌గారు సభలో లేరు, ఉంటే బాగుండేది. ఇందాక వారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. వారికి సమాధానం నేను చెప్పే దానికంటే వారు ఇక్కడ కూర్చున్నప్పుడు ఏమి మాట్లాడారో, నేను మీ పర్మిషన్ కూడా తీసుకున్నాను, నేను మీ లెటర్ కూడా నిన్ననే ఇచ్చి అనుమతి కూడా తీసుకున్నాను. నా గొంతు కరాబ్ చేసుకొని ఆయాస పడే దానికంటే వారి సమాధానం వారి మాటల్లోనే మీ అనుమతితో వినిపిస్తాను.

(గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈటల రాజేందర్ గారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వారు సభలో మాట్లాడిన విషయాన్ని ఐప్యాడ్ ద్వారా వీడియో ప్లే చేసి సభలో వినిపించారు.)

(**శ్రీ ఈటల రాజేందర్ గారి ప్రసంగం**:- త్రాగే నీళ్ల కోసం రూ.40,000కోట్లు ఖర్చు పెట్టి తాపత్రయ పడితే, కనీసం రూ.19,000 కోట్లైన ఇవ్వాలని కోరితే ఒక్క రూపాయి ఇవ్వలేదు. వారు ఎట్లా ఆలోచిస్తారు అధ్యక్షా. రాష్ట్రాల అభి వృద్ధిలోనే దేశాభివృద్ధి ముడిపడి ఉన్నదని ప్రధానమంత్రి గారు చెప్పారు. మొన్న ఢిల్లీకి వెళ్లాను. అరుణ్‌జైట్లీ గారికి యాభై సార్లు దరఖాస్తులు ఇచ్చినా. అరుణ్‌జైట్లీ గారిని వేడుకున్నాను. అయ్యా! వెనుబడిన రాష్ట్రాలకు మీరు సపోర్ట్ చేస్తున్నారు, ఇవ్వండి సంతోషం. బీహార్‌కు సపోర్ట్ చేయండి, సంతోషం. మీరు యుపికి సపోర్ట్ చేయండి సంతోషం. కాని చిన్న రాష్ట్రం, కొత్తగా ఏర్పడిన రాష్ట్రం, గొప్ప రాష్ట్రం, గొప్పగా అభివృద్ధి

చెందడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నప్పుడు కొంత ప్రోత్సాహకాలు ఇవ్వమని చెబితే, ఒక్క రూపాయి ఇచ్చారా అధ్యక్షా? బడ్జెట్ సందర్భంగా ఎంత బాధ అనిపిస్తుందో ఒకసారి అర్థం చేసుకోవాలి లక్ష్మణ్ గారు. కేంద్రంలో బడ్జెట్ పుస్తకాలు ప్రింట్ అయిపోయిన తర్వాత రాష్ట్రాల ఆర్థిక మంత్రులను పిలిచారు. ఏంటో అని మేము వెళితే, సూచనలు, సలహాలివ్వమని చెప్పారు. బడ్జెట్ పుస్తకాలు ప్రింట్ అయిపోయిన తర్వాత సూచనలు, సలహాలు ఇస్తే పైసలిస్తారా అధ్యక్షా? కనీసం అది కూడా చేయలేదు. కనీసం అబద్ధమేందో, నువ్వు ఏమి నిర్ణయించుకున్నవో, ఏమి చేయాలనుకున్నావో అది చేయడానికి కూడా కనీసం పద్ధతి పాటించ లేని ప్రభుత్వం ఉంటే మంచిది కాదని ఈ సందర్భంగా లక్ష్మణ్ గారికి నేను మనవి చేస్తున్నాను. మమ్మల్ని విమర్శించే కంటే, మా వెంట పడటం కంటే పదే పదే ఈ రాష్ట్రాన్ని వేరే వాళ్ల ముందు చిన్నగా చూపించే ప్రయత్నం చేసే కంటే మీ సూచనలు, మీ సలహాలు ఏమైనా ఉంటే ఆ కేంద్రానికి ఇవ్వండి, ఆ కేంద్ర ప్రభుత్వానికి చెప్పండి, అక్కడ సరి చేసుకోండి, మళ్లీ ఎట్లా రావాలో ఆ ప్రయత్నాలు చేసుకోండి తప్ప, మమ్మల్ని ఒట్టిగా విమర్శించే ప్రయత్నం చేయకండి అని నేను కోరుతున్నాను.)

అప్పుడేమి చెప్పారు అధ్యక్షా, ఈ రాష్ట్రం యొక్క పరువు తీయడం కాదు, ఆ సూచనలేవో కేంద్ర ప్రభుత్వానికి చెప్పండని వారే ఇక్కడ కూర్చున్నప్పుడు చెప్పారు. గదే మాటను నేను ఆయనకు యాది చేస్తున్నాను. ఇంకో మాట కూడా అన్నారు, అది కూడా వినండి అధ్యక్షా.

(శ్రీ ఈటల రాజేందర్ గారి ప్రసంగం : తెలంగాణ గడ్డ మీద ఏ పార్టీకి పుట్టగతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర సమితి, మా జెండా గులాబి జెండా అనే పద్ధతిలో, మా పార్టీ టిఆర్ఎస్ పార్టీ అనే పద్ధతిలో, మా ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం అనే పద్ధతిలో తప్పకుండా ప్రజల హృదయాన్ని దోచుకున్నది. రాబోయే కాలంలో మాదే ఉంటుంది తప్ప, మీరు పగటి కలలు కనొద్దు. దానిని దృష్టిలో పెట్టుకొని అనవసరమైన విమర్శ చేయొద్దని మనవి చేస్తూ ఈ బడ్జెట్‌ని ఆమోదించవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.)

ఇంకా చాలా ఉన్నాయి అధ్యక్షా. అయితే నేను ఏమి చెప్పే ప్రయత్నం చేస్తున్నానంటే, నేను బయట ఎక్కడివి తేలేదు, సభలో వారు మాట్లాడినవి వినిపించాను. Because this House has lot of sanctity. ఏది మాట్లాడిన ఈ సభలో బాధ్యతాయుతంగా మాట్లాడుతాం. ఎంతో రెస్పాన్సిబిలిటీతో మాట్లాడుతాం. ఈ సభలో మాట్లాడిన మాటలను నేను గుర్తు చేసే ప్రయత్నం చేశాను. నేనెందుకు పర్టిక్యులర్‌గా వారు మాట్లాడిన ఆ కంటెంట్‌నే తీసుకున్నానంటే... వారు ఏమన్నారంటే, ఈ రాష్ట్రాన్ని మీరు తక్కువ చేసి చూపకండి, ఈ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాల ముందు రాష్ట్రం యొక్క గౌరవం దెబ్బతినే విధంగా చేయకండి అని అన్నారు. అప్పుడు బిజెపి పక్ష నాయకుడిగా లక్ష్మణ్ గారు ఉండేవారు. వారికి చెప్పారు. మీరు చెప్పే మాటలేదో కేంద్రానికి చెప్పి రాష్ట్రానికి ఇచ్చే నిధులివ్వండి, నేను అప్పుడు 50 సార్లు కీర్తిశేషులు అరుణ్‌జైట్లీ గారికి దండం పెట్టినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, ఇదేమి నీతి అని ఇక్కడ ఉండి వారు మాట్లాడారు. మరి గదే విషయాన్ని నేను యాది చేస్తున్నాను. మీరు కూడా ఈ రాష్ట్ర గౌరవం తీయకుండా.. మీరు పెద్ద నాయకులుగా ఉన్నారు, చాలా సంతోషం. ఇవ్వాళ ఈ రాష్ట్రానికి రావలసిన డబ్బులు రూ.1,27,109 కోట్లు ఉన్నాయి. మీ అనుమతితో చదివి వినిపిస్తాను. ఈ కాగితం కూడా మీకు పంపిస్తాను. వీలైతే వాళ్లు ఢిల్లీలో కూడా పర్స్యూ చేయడానికి పనికి వస్తుంది. మన రాష్ట్రానికి ఒక హక్కుగా రావలసిన డబ్బు. ఇవేమి గొంతెమ్మ కోరికలు కావు, మనం దరఖాస్తులు ఇచ్చినవి కావు. రైట్‌ఫుల్‌గా ఈ రాష్ట్రానికి రావలసిన డబ్బు. నిజంగా ఈ రూ.1,27,109 కోట్లు వస్తే ఇంకా అద్భుతంగా చేస్తాం. మీరు అడిగిన రుణమాఫీ గాని, ఇంకోటి గాని ఫుల్ వేగంగా చేసి ఉండేవాళ్లం కదా. ఒక వైపు కరోన, ఇంకొక వైపు మీ విపక్షలు.

గత ఆర్థిక సంవత్సరం ఇదే శాసనసభలో మన రాష్ట్రానికి debt to GSDPలో భాగంగా మూడున్నర శాతం

మనం లెక్కపెట్టుకొని రూ.53,970 కోట్లు ఎఫ్ఆర్బిఎం క్రింద ఈ సభలో ఆమోదించుకున్నాం. కాని కేంద్రం ఏకపక్షంగా కోతపెట్టి రూ.38,937 కోట్లకు కుదిస్తే, మన బడ్జెట్‌లో పెట్టుకున్న నిధుల్లో రూ.15,033కోట్లు ఏకపక్షంగా కోత పెట్టారు. ఏదైన నిర్ణయం తీసుకుంటే prospectiveగా ఉంటుంది. పోయిన రెండు సంవత్సరాల్లో out of budget మీరు డబ్బులు తెచ్చారు గనుక దాన్ని ఇప్పుడు మేము కోత పెడతామని retrospectiveగా అమలు చేసి ఇవ్వాళ ఏకపక్షంగా మన రాష్ట్రానికి రావలసిన రూ.15,033 కోట్లు ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలో కోత పెట్టారు.

2.30 ము. రెండవది విద్యుత్తు సంస్కరణలు – బోరు బావుల దగ్గర మీటర్లు పెడితే మీకు 0.5 ఎఫ్ఆర్బిమ్ ఎక్కువ ఇస్తాం అన్నారు ఇది ఎక్కడి నీతండీ? మీరా రూపాయి ఇచ్చేది లేదు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఖర్చు పెట్టి మా జెన్‌కో ద్వారా, మా ట్రాన్స్‌కో ద్వారా మేము నడుపుకుంటున్నాము. మేము జెన్‌కోకు, ట్రాన్స్‌కో కు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టి రూ.10500 కోట్లు ఉచిత కరెంటుకు ఏడాదికి జెన్‌కోకు, ట్రాన్స్‌కోకు కడుతున్నాము.మేము కరెంటు ఫ్రీగా ఇచ్చుకుంటాం అంటే మీరు బోరు బావుల దగ్గర కరెంటు మీటర్లు పెట్టండి, పెడితేనే పైసలు ఇస్తాం అంటున్నారు. బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టడం లేదన్న ఒకే ఒక నెపంతో మూడు సంవత్సరాల నుంచి 16,653 కోట్ల రూపాయలు ఆపారు. ఈ 16,653 వేల కోట్ల రూపాయలు వచ్చి ఉంటే ఇంకా మన రాష్ట్రంలో ఎన్నో పనులు చేసుకునే వాళ్లం. మూడవది -15వ ఆర్థిక సంఘం మన రాష్ట్రానికి రూ.723కోట్లు డెవల్యూషన్‌లో, రూ.171కోట్లు న్యూట్రిషియన్ ప్రోగ్రాం కింద, మొత్తం రూ.894 కోట్లు ఇవ్వమని చెప్పింది. జనరల్‌గా ఫైనాన్స్ కమిషన్ చెప్పింది అంటే భగవద్గీతతో సమానం. ఏ ప్రభుత్వమైనా ఫైనాన్స్ కమిషన్ చెపితే ఆ పైసలు రాష్ట్రాలకు ఇచ్చేది, ఇది ఏమైనా గొంతెమ్మ కోరిక కాదు కదా? ఫైనాన్స్ కమిషన్ రూ.894 కోట్లు ఇవ్వమని చెబితే ఇవ్వకుండా ఆపారు. అదే ఫైనాన్స్ కమిషన్ సెక్టార్ స్పెసిఫిక్ గ్రాంట్, స్టేట్ స్పెసిఫిక్ గ్రాంటు క్రింద రూ.5374 కోట్లు తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వమని చెప్పింది. బహుశా దేశ చరిత్రలో ఫైనాన్స్ కమిషన్ చెప్పినా కూడా దానిని ఆమోదించకుండా రాష్ట్రాలకు అన్యాయం చేసిన సందర్భం, ఆ పార్టీ ఏదైనా ఉందంటే అది కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ మాత్రమే. ఈ రూ.5374కోట్లు సెక్టార్ స్పెసిఫిక్, స్టేట్ స్పెసిఫిక్ గ్రాంటు క్రింద మన రాష్ట్రానికి ఇవ్వకుండా పోయారు. అదేవిధంగా 14 వ ఆర్థిక సంఘంలో లోకల్‌బాడీస్‌కు ఇచ్చే డ్యూస్ రూ. 817కోట్లు ఇవ్వకుండా ఆపారు. రాష్ట్రాలకు డెవల్యూషన్ పెంచాము అని చెప్పారు, 41శాతం పన్నులలో మీకు వాటా ఇస్తున్నాము అంటున్నారు కానీ నిజంగా ఇస్తున్నది 30శాతం మాత్రమే. ఎందుకంటే కేంద్రం సెస్సుల రూపంలో నీళ్ల డబ్బులు వసూలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఖజానాకు వచ్చే డబ్బుల్లో 21 శాతం సెస్సుల రూపంలో సమకూర్చుకొని రాష్ట్రాలకు పన్నుల వాటా తగ్గిస్తున్నారు. ఇవ్వాల్సింది 41శాతం అయితే, ఈరోజుఇచ్చింది 30శాతం మాత్రమే . నిజంగా డెవల్యూషన్ 41శాతం రాష్ట్రాలకు ఇచ్చి ఉంటే రూ. 44052కోట్లు ఈ రాష్ట్రానికి వచ్చి ఉండేవి.

విద్యుత్తు బకాయిల క్రింద ఆంధ్రప్రదేశ్ మనకు రూ.17828 కోట్లు ఇవ్వాలి, తెలంగాణ కూడా వాళ్లకు రూ.3000 కోట్లు ఇచ్చేది ఉండె. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చే విషయంలో కేంద్రప్రభుత్వం మూడున్నర ప్లస్ మూడున్నర దాదాపు ఆరున్నర వేల కోట్లకు వాళ్లకు FRBM అనుమతించి, ఆంధ్రప్రదేశ్‌కి కేంద్రప్రభుత్వం ఆరున్నర వేల కోట్లు అందించింది. దేశం అంతా ఒకే పాలసీ, ఒకే విధానం ఉంటుందని గౌరవ సభ్యులు రాజేందర్ గారు అన్నారు. ఏవిధంగానైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి FRBM క్రింద ఆరున్నర వేల కోట్లు ఇచ్చారో, మాకు కూడా 17,828కోట్లు ఆంధ్రప్రదేశ్ నుంచి మాకు వచ్చేది ఉంది, అదే పద్ధతిలో ఇవ్వమని అడిగాము ఇందులో ఏం తప్పుంది ? ఆంధ్రప్రదేశ్‌కి ఒక న్యాయం, తెలంగాణకి ఒక న్యాయమా? అదే పద్ధతిలో తెలంగాణకు ఇస్తే రాష్ట్రానికి ఎంతో వెసులుబాటు దొరుకుతుంది, అవి ఇప్పించమని వారిని అడుగుతున్నాను. రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన ప్రాంతాలకు ఏటా

రూ.450 కోట్లు ఇవ్వాలని చెప్పారు, కొన్ని సంవత్సరాలు ఇచ్చారు. గత మూడు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.1350కోట్లు ఇవ్వకుండా ఆపారు, ఆ నిధులు తీసుకురమ్మని చెబుతున్నాను.

అదే విధంగా జాయింట్ క్యాపిటల్ పెట్టినపుడు ఏమన్నారంటే రాజ్‌భవన్, హైకోర్టుగాని ఇలాంటి కామన్‌గా ఏవైతే ఉన్నాయో అక్కడ ఖర్చు తెలంగాణ పెట్టాలి, ఆ ఖర్చులో వాళ్ల వాటా భాగంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు ఇవ్వాలి. ఆ భాగం కింద రూ.408కోట్లు మనకు ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సి ఉంది. ఈ లెక్కలు మనం చెబుతున్నవి కావు, Certified by Comptroller and Auditor General of India, అకౌంట్స్ తేల్చి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రూ.408 కోట్లు రావాలని కేంద్రప్రభుత్వ అధీనంలో ఉండే కాగ్ చెప్పింది. ఈ పైసలు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది? ఆ రూ.408 కోట్లు తీసుకురండని అంటున్నాం. మన రాష్ట్రానికి రావాల్సిన సెస్ డబ్బులు ఉద్దేశపూర్వకంగానో, పొరపాటుననో ఆంధ్రప్రదేశ్‌కు పోయినవి అవి ఇవ్వమని 100 దరఖాస్తులు పెట్టాము ,100 సార్లు ఉత్తరాలు రాశాము. రూ.495 కోట్లు మావి మాకు ఇప్పించమని అడుగుతున్నాము. These are all rightful funds, మన రాష్ట్రానికి రావాల్సిన రైట్‌గా అడుగుతున్నాం తప్ప గొంతెమ్మ కోరికనో కొత్తగా అడిగేవో కావు. ఇవన్నీ లెక్క తీస్తే, రూ. 1,02,904 కోట్లు ఇవ్వాలి. విద్యుత్తు సంస్కరణలలో ఆపిన రూ.16 వేల కోట్లు , ఫైనాన్స్ కమిషన్ చెప్పినరూ. 894కోట్లు, FRBM లో ఏకపక్ష కోతలు, సెక్టార్ స్పెసిఫిక్, స్టేట్ స్పెసిఫిక్ గ్రాంటు కింద రూ. 5374కోట్లు, డెవల్యూషన్‌లో భాగంగా రావల్సిన రూ.44వేల కోట్లు, విద్యుత్తు బకాయిలలో ఇవ్వాల్సిన 17,800కోట్లు, సెస్ కింద రూ.495కోట్లు, బ్యాక్‌వార్డ్ రీజియన్ కింద రావాల్సిన రూ.1350 కోట్లు, ఉమ్మడి రాజధానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాల్సిన రూ. 408కోట్లు, మొత్తం రూ.1,02,904 కోట్లు రావాలి . ఇవి కాకుండా దేశంలో ప్లానింగ్ బోర్డు ఉండేది, Planning Board is the highest Constitutional body in our Country, దానికంటే గొప్ప సంస్థ తెస్తామని "నీతి ఆయోగ్" తీసుకువచ్చారు. అది వాళ్లు పెట్టిన సంస్థే. ఆ నీతి ఆయోగ్ మిషన్ భగీరథకు రూ.19,200 కోట్లు ఇవ్వమని, మిషన్ కాకతీయ పథకానికి రూ.5000 కోట్లు ఇవ్వమని చెప్పారు. అది మీరు పెట్టుకున్న బాడీ, మీకే రికమండేషన్ చేసింది. తెలంగాణ మంచి పని చేస్తోంది ఇవ్వమన్నారు. అన్నీ కలిపితే ఒకలక్షా ఇరవై ఏడువేల ఒక వంద తొమ్మిది కోట్లు ఈ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాలి. ఆ మొత్తాన్ని తీసుకొని రండి. ఇక్కడ కూర్చొని అది మాట్లాడారు, అక్కడికి వెళ్లి అది మాట్లాడుతున్నారు. ఏమైందో ఏమో కానీ రాజేందర్ అన్న ఇక్కడ ఉన్నప్పుడు మంచిగానే ఉండే.. కాషాయ పార్టీలో చేరాక ఏమి కషాయం తాగించారో ఏందో తెలియదుకానీ అంతా ఆగమాగం అయిపోయిండు. ఇక్కడ ఉన్నప్పుడు జన్ కీ బాత్ వింటుండె.. జన్ కీ బాత్ వింటున్నప్పుడు బాగానే మాట్లాడుతుండె. బిజెపిలో చేరాక మన్‌కీ బాత్ వింటుండు, మన్‌కీ బాత్ వింటున్నప్పటినుంచి జనం సంగతి మర్చిపోయిండు, రాష్ట్రం సంగతి మర్చిపోయిండు. కాబట్టి దయచేసి ఆలోచించండి, ఆ రోజు లక్ష్మణ్‌గారు ఇక్కడ చెప్పారు. ఈ సభలో రాష్ట్రం పరువు తీయకండి, రాష్ట్రం గౌరవాన్ని కాపాడండి. ఊరికే ఇక్కడే మాట్లాడే బదులు ఢిల్లీలో నుంచి మనకు రావాల్సిన నిధులు తీసుకురండి. ఈ విషయాన్ని నమస్కరించి గౌరవ సభ్యులకు చెబుతున్నాను. మన రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకొని వచ్చి అప్పుడు మాట్లాడమని గౌరవ సభ్యులకు సవినయంగా మీ ద్వారా కోరుతున్నాను.

ఇదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నీతులు చెబుతున్నారు, వాళ్లు ఏం చేశారు, పార్లమెంటులో చట్టం చేశారు. అదేమిటంటే 2021 మార్చి 31 నాటికి ఫిస్కల్ డెఫిసిట్‌ను మూడు శాతానికి తగ్గిస్తామని 2018లో పార్లమెంటులో అన్నారు, చట్టం కూడా చేశారు. కానీ ఈ ఏడాది పెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం యొక్క ఫిస్కల్ డెఫిసిట్ ఎంత చూపించారంటే 6.3 శాతంగా చూపించారు. మూడు శాతానికి తగ్గిస్తామని వాళ్లే (కేంద్రప్రభుత్వం) పార్లమెంటులో చట్టం చేశారు. మూడు శాతానికి తగ్గించలేదు కానీ, 6.3

శాతానికి పెరిగింది. అంటే మీ ఆర్థిక క్రమశిక్షణ ఏపాటిది? మీరు మాత్రం అమలు చేయరు, మీరు మీకు ఇష్టం వచ్చినట్లు దానిని సవరించుకుంటారు. కానీ రాష్ట్రాలకు మాత్రం మెడ మీద కత్తి పెట్టి, రాష్ట్రాలకు నిధుల్లో కోత పెట్టి బలహీనమైన రాష్ట్రాలు, బలమైన కేంద్రం అనే నీతిని మీరు ప్రదర్శిస్తున్నారు. మీరు పెట్టుకున్న చట్టాన్ని మీరే తుంగలో తొక్కారు. 2021 మార్చి 31 నాటికి ఫిస్కల్ డెఫిసిట్‌ను మూడు శాతానికి తగ్గిస్తామని.. దాన్ని రెట్టింపు చేశారు, 6.3 శాతానికి పెంచిన ఘనత మీది. రెండవది ఏమిటంటే డెట్ టు జిడిపి రేషియో.. దాని విషయంలో కూడా చట్టం చేశారు. అది ఏమిటంటే 2024-25 నాటికి డెట్ టు జిడిపి రేషియోని 40 శాతానికి తగ్గిస్తామని చట్టం చేశారు. బడ్జెట్‌లో డెట్ టు జిడిపి రేషియో 56.2 శాతం పెట్టారు.

2.40 మ. 40 శాతానికి డెట్ టు జిడిపిని తగ్గిస్తామని చట్టం చేసి చెప్పింది మీరే (బిజెపి సభ్యులను ఉద్దేశించి) దాన్ని ఉల్లంఘించి యథేచ్ఛగా 56.2 శాతం అప్పులు తీసుకున్నది మీరే. మనది ఏమున్నది.. మన రాష్ట్రంలో మనం దానిని 23.8 శాతానికి తగ్గించబోతున్నాము. Even డబుల్ కన్నా ఎక్కువ కదా కేంద్రం చేసిన అప్పులు. మనది 23.8 శాతం మనకంటే డబుల్. మళ్లీ రాష్ట్రాల మీద అప్పులు, అప్పులు అని ఎద్దేవా చేస్తున్నారు. నేను కేంద్రాన్ని కోరేది ఒకటే. ఇవాళ రాష్ట్రం ఆర్థిక క్రమశిక్షణతో ఉన్నది. రాష్ట్రం చేసిన ప్రతి పైసా అప్పు Capital Expenditure మీద చేశాము. కేంద్రప్రభుత్వ బడ్జెట్ చూశాము. బడ్జెట్‌లో 48.6 శాతం తీసుకున్న అప్పులు రోజువారీ ఖర్చులకు వాడుతున్నారు. అంటే తీసుకున్న అప్పులతో తిరిగి అప్పులు కట్టడం, మిత్తీలు కట్టడం, జీతాలివ్వడం, కరెంట్ బిల్లులు కట్టడం అంటే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అప్పులు Revenue Expenditureకు వాడితే, మన రాష్ట్రమేమో Capital Expenditure మీద పెట్టింది. కేంద్రప్రభుత్వం నెలకు లక్ష కోట్ల అప్పు చేస్తోంది. ఈ దేశ ప్రజలమీద నెలకు లక్ష కోట్ల అప్పు మోపుతున్నారు. ఒక రోజుకు రూ.4,618 కోట్లు, ఒక గంటకు రూ. 192 కోట్లు అప్పుగా తీసుకొని, ఈ దేశ ప్రజల మీద భారం మోపుతున్న పార్టీ బిజెపి పార్టీ. తీసుకున్న అప్పుకు నెలకు కేంద్ర కట్టే మిత్తీ రూ.2,959 కోట్లు, అంటే ఒక గంటకు కేంద్రం కట్టే మిత్తీ రూ.123 కోట్లు కడుతున్నారు. వీళ్లు (కేంద్రప్రభుత్వం) అప్పులని మాకు సుద్దులు చెబుతున్నారు. ఇదా వీళ్ల నీతి (బిజెపి సభ్యులను ఉద్దేశించి). కేంద్రప్రభుత్వం తీసుకున్న అప్పులు దాదాపు రూ. 160 లక్షల కోట్లు దాటింది. కేంద్రం ఈ దేశ పౌరుల మీద ఒక్కొక్కరి మీద వేసిన అప్పు (పర్ క్యాపిటా అప్పు) రూ. 1,39,956. మనది రైతు ప్రభుత్వం గనుక, మా నాయకుడు రైతు నాయకుడు గనుక.. బోరు బాయిల కాడ మీటర్లు పెట్టండి, రైతుల ఇళ్ల కాడికి బిల్లు పంపండి అంటే మా నాయకుడు ఒప్పుకోలేదు. ఇదే సభలో కెసిఆర్‌గారు చెప్పారు.. నా గొంతులో ప్రాణముండగా, నేను బ్రతికుండగా తెలంగాణ రైతు బోరు బాయికాడ మీటరు పెట్టనుగాక పెట్టనని తేల్చి చెప్పిండు. ఒకవేళ మేము అందుకుగానీ ఒప్పుకొని ఉంటే ముప్పై వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి వస్తుండే. సంవత్సరానికి ఆరు వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో ముప్పై వేల కోట్ల అదనపు నిధులు ఈ రాష్ట్రానికి వచ్చి ఉండేవి. నిజంగానే ముప్పైవేల కోట్లు వస్తుండేవి.. కానీ నష్టపడేదీ, కష్టపడేది మా రైతన్న. ఈ రాష్ట్రంలో అరవై ఐదు లక్షల మంది రైతుల ప్రయోజనాలు ముఖ్యం నాకు ఈ ముప్పై వేల కోట్లు కానేకాదు. ముప్పై వేల కోట్లు రాకపోయినా పరావాలేదు.. కానీ నా అరవై ఐదు లక్షలమంది రైతులు తింటే పెయిన పడుతుంది, వంటే కంటినిండా నిద్ర పడుతుంది. నేను రైతుల శ్రేయోభిలాషిని, రైతుల శ్రేయస్సే నాకు ముఖ్యమని కెసిఆర్‌గారు చెప్పారు. కానీ ఇవాళ అనేక రాష్ట్రాలు పవర్ రీఫామ్స్‌ను అమలు చేసి డబ్బులు తెచ్చుకుంటున్నాయి. ఇప్పుడు ఆలోచించండి రైతుల గురించి నిజంగా ఆలోచించిన నాయకుడు ఎవరు, రైతు పక్షపాతి ఎవరు, ఇవాళ రైతులకు బడ్జెట్‌లో నిధులు ఎట్లా కోసారో చెప్పాను, రైతుల మెడ మీద కత్తి ఎట్లా పెడుతున్నారో చెబుతున్నా, మళ్లీ మీరు ఇంకా రైతులకు ఏదో చేశామని మాట్లాడడం ఎంతవరకు సబబు అని నేను అడుగుతున్నాను. ఇట్లా చెబుతూ పోతే ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.

మిత్రులు భట్టి గారు, మరికొంత మంది సభ్యులు ఏమంటున్నారంటే.. ఇవి రానేరావు కదా అంటున్నారు. They are our right, Constitutional Right వదులుకుందామా, అడగకుండా వదిలేస్తే రాష్ట్రం హక్కు కోల్పోదా, తప్పకుండా మేము పర్స్యూ చేస్తాము, వదిలి పెట్టే ప్రసక్తిలేదు. మనమే రైటాఫ్ చేసుకొని, మనమే దానిమీద ఆశలు వదులుకుంటే వాళ్లు ఇస్తారా.. అవసరమైతే చట్ట సభల్లో పోరాడతాము, కోర్టు మెట్లు ఎక్కుతాము. కేంద్రం నుంచి మన రాష్ట్రానికి రావాల్సిన డబ్బులు వచ్చేదాక కేంద్ర ప్రభుత్వాన్ని వదిలిపెట్టము, ప్రతి పైసాతో సహా సాధించడానికి మా సర్వశక్తులు పెట్టి కృషిచేస్తాము.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)

జనరల్‌గా పాలిటిక్స్ అంటే ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఏం చేసింది, ఏరకంగా మేలు చేశాము, ఒకవేళ మేము అధికారంలోకి వస్తే ఏ రకంగా ప్రజలకు మేలు చేస్తామో అని చెప్పే సంస్కృతి ప్రజాస్వామ్యంలో ఉంటుంది. కానీ ఈ మధ్య కాలంలో బట్టకాల్చి మీదవేయడం, బురద జల్లడం, సెంటిమెంట్లు రెచ్చగొట్టడం, నోటికి వచ్చినట్లు మాట్లాడడం కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్నాయి. ఎంత అవివేకమైన, ఎంత అన్యాయమైన దాడికి పాల్పడుతున్నారు వీళ్లు!

మా నాయకుడి పరిపాలన గురించి, మా ప్రభుత్వ పాలన గురించి ఏం మాట్లాడుతారంటే తాంత్రిక పాలన అని నడ్డాగారు వచ్చినా అవే మాట్లాడతారు. అమిత్‌షా గారు వచ్చినా అదే రోత, ఎవరు వచ్చినా అదే మాట్లాడేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల కోణంలో విమర్శించడానికి వాళ్లకు ఏం దొరకడం లేదు. ఏమన్నా మాట్లాడదామంటే ఒక వేళ మమ్మల్ని చూపిస్తే, రెండు వేళ్లు వాళ్ల వైపు చూపిస్తున్నాయి. రైతుల గురించి విమర్శిద్దామంటే కోతలు పెట్టింది మీరు (కేంద్రప్రభుత్వం), బడ్జెట్‌లో నిధులు పెంచింది మేము. ఇంటింటికి త్రాగునీరు ఇద్దామంటే మీ కన్నాముందే మిషన్ భగీరథ ద్వారా కెసిఆర్‌గారు ఇచ్చారు. కరెంట్ గురించి మాట్లాడదామంటే గుజరాత్‌లో కరెంట్ కోతలు, ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారు. తెలంగాణలో బ్రహ్మాండంగా కరెంట్ ఇస్తున్నారు. ప్రజల కోణంలో ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అవకాశం లేక ఈ పిచ్చి ప్రేలాపనలు, తాంత్రిక పాలన అని నిరాధారమైన ఆరోపణలు, నీలాపనిందలు చేసేటటువంటి ప్రక్రియ ఈ మధ్య రాష్ట్రంలో జరుగుతోంది.

ప్రజలు విజ్ఞులైన వాళ్లు, గొప్పవాళ్లు, తప్పకుండా అన్నీ ఆలోచిస్తారు. ప్రజలకోసం పనిచేసే వాళ్లు ఎవరు, ప్రజల పక్షాన నిలబడేవాళ్లు ఎవరు, సెంటిమెంట్లతో రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని దొడ్డిదారిలో ప్రయత్నం చేసేవారు ఎవరనేది రాష్ట్ర ప్రజలు తప్పకుండా గమనించగలుగుతారు. వీళ్లు (బిజెపి నేతలు) పుకార్లతో షికార్లు, సోషల్ మీడియాలో, బయట నోటికి వచ్చినట్లు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించేటటువంటి సంస్కృతి ఉంది.

మా నాయకుడు ఏం చేసినా భగవంతుడిని ధ్యానిస్తారు, భగవంతుడిని పూజిస్తారు. ఆ భగవంతుడిని నమ్మే కార్యక్రమాలు చేస్తుంటారు. కొత్త జిల్లాలు చేశాము, వాటికి ఏం పేర్లు పెట్టాము. వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా, జోగులాంబ గద్వాల జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా అని దివ్యక్షేత్రాల పేర్లు జిల్లాలకు పెట్టిన దైవభక్తి తత్పరుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు. శ్రామిక కులాలు ఆరాధించేటటువంటి కొమరెల్లి మల్లన్న పేరున మల్లన్న సాగర్ కట్టారు, కొండపోచమ్మ తల్లి పేరున కొండపోచమ్మ సాగర్ అనే పేర్లు పెట్టి తెలంగాణ ప్రజలకు కొండంత భక్తిని చాటిచెప్పిన నాయకుడు మన కెసిఆర్‌గారు. తెలంగాణ సంస్కృతి పరిరక్షకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు. బ్యారేజీలు కట్టినా, పంపుహౌసులు కట్టినా ఏం పేర్లు పెట్టినాము. సమ్మక్క–సారక్క బ్యారేజు, సీతారామ ప్రాజెక్టు, అన్నపూర్ణ బ్యారేజు, లక్ష్మీ బ్యారేజు, సరస్వతీ పంపు హౌసు, పార్వతీ బ్యారేజు అని దేవీ దేవతల పేర్లు పెట్టిన ఆధ్యాత్మిక గుణ సంపన్నుడు మన రాష్ట్రముఖ్యమంత్రిగారు.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)

ఎన్ని చేసినా దైవంపట్ల భక్తితో, ప్రజల విశ్వాసం పట్ల గౌరవంతో చేసిండు కానీ ఓట్ల కోసమో, ఓట్ల రాజకీయాల కోసమో ఏం

చేయలేదు. పూజలు చేసిండు, యజ్ఞాలు చేసిండు తప్ప మతం పేరుతో ఓట్ల రాజకీయాలు చేయలేదు. హింసను ప్రేరేపించలేదు. ఫాంహౌస్‌లో తాంత్రిక పూజలు చేసిండు అని కొంతమంది మాట్లాడుతున్నారు. నాతో రండి చూపిస్తాను, కెసిఆర్‌గారు ఫాంహౌస్‌లో తాంత్రిక పూజలు చేయరు. కపిల గోవుకు రోజు పూజలు చేస్తాడు. అక్కడ కపిల గోవుకు పూజలు జరుగుతాయి తప్ప తాంత్రిక పూజలు జరగవు. విపక్షాలు ఊరికే అంటూ ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో అన్నారు. బరాబర్ నేను దేవుణ్ణి నమ్ముతా, యాగాలు చేస్తా, మీకేం కష్టము అన్నాడు. కావాలంటే మీరు కూడా రండి తీర్థ ప్రసాదాలు పెడతాను తీసుకొని వెళ్లండి అని అన్నాడు. అంతే తప్ప మిమ్మల్ని ఎవర్ని అక్కడికి రావద్దని అనలేదు. పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తూ తాత్కాలిక ఉద్రేకాలు రెచ్చగొడతారేమో తప్ప తెలంగాణ ప్రజల మనసు గెలవలేరు అనేటటువంటి విషయాన్ని గుర్తుపెట్టుకోండి. అందరి దేవుళ్లను గౌరవించారు తప్ప ఏ దేవుణ్ణి కూడా ముఖ్యమంత్రిగారు ద్వేషించలేదు.

2.50 మ. యాదగిరిగుట్ట దేవాలయాన్ని భూలోకవైకుంఠం వలె కట్టిచ్చారు తప్ప దానిని ఎన్నికల ముందు ప్రారంభిస్తే ఏమైనా లాభం జరుగుతుందేమో అనే ఆలోచనలు చేయలేదు. ఎన్నికలొచ్చే దాక గుడులు కట్టి ఎన్నికల ముందు ఆ గుడులను ప్రారంభించే ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి కాదు. బిజెపి పాలన తీరుగా యూనివర్సిటీలలో చేతబడి కోర్సులను ప్రారంభించలేదు. కొన్ని బిజెపి పాలిత రాష్ట్రాలలో అనగా బనారస్ యూనివర్సిటీలో చేతబడి కోర్సును, తాంత్రిక కోర్సును ప్రవేశపెట్టారు. తంత్రాలైనా, కుతంత్రాలైనా అది బిజెపి పార్టీకే అలవాటు గాని మాకు అలాంటి అలవాట్లు లేవు.

విభజన హామీలకు సంబంధించి మొన్న కూడా మా వరంగల్ ప్రజలు ఎంతో ఆశగా వారికి రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వస్తుందేమో, బయ్యారం ఉక్కు గురించి చెబుతారేమో లేదంటే గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయిస్తారేమోనని ఎదురుచూశారు కానీ కేంద్రం మాత్రం మొండి చెయ్యి చూపించి నిరాశపరిచింది తప్ప ఈ రాష్ట్రానికి రాజ్యాంగబద్ధంగా రావలసిన హామీలను కూడా అమలు చేయలేకపోయారు.

వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించి మా భట్టి గారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు తగ్గిస్తున్నారని, అసలు ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసింది మా నాయకుడు కేసీఆర్ గారు. కేసీఆర్ గారు ఆరోగ్యశ్రీ గురించి గతంలోనే ఈ సభలో చెప్పిందేమంటే వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు అమలుచేసిన పథకాలలో ఒక మంచి పథకం అది ఆరోగ్యశ్రీ పథకం, దానిని కొనసాగిస్తామని ఈ సభలో చెప్పడమే కాకుండా ఆనాడు ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరానికి 2లక్షల రూపాయల లిమిట్ ఉంటే దానిని మన గౌరవ ముఖ్యమంత్రి గారు 5 లక్షల రూపాయలకు పెంచారు. అంతే కాకుండా కొన్ని తీవ్రమైన జబ్బులొస్తే అంటే ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్స్ లాంటివి వస్తే ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల వరకు ఇస్తున్న ప్రభుత్వం మా కేసీఆర్ గారి ప్రభుత్వం. ఆరోగ్యశ్రీ కింద చూస్తే 2015-16లో 444 కోట్ల రూపాయలు, 2016-17లో 606 కోట్ల రూపాయలు, 2017-18లో 524 కోట్ల రూపాయలు, 2018- 19లో 596 కోట్ల రూపాయలు, 2019-20లో 681 కోట్ల రూపాయలు, 2020-21 కరోనా సమయంలో 557 కోట్ల రూపాయలు, 2021-22లో 783 కోట్ల రూపాయలు, ప్రస్తుత సంవత్సరం కూడా దాదాపు 700 కోట్ల రూపాయలు దాటుతాయి. అంటే ఒక్క ఆరోగ్యశ్రీ మీద ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 5వేల కోట్ల రూపాయలకు పైగా ఆరోగ్యశ్రీ కింద పేదలకు సహాయం చేయడం జరిగింది. దాదాపు మన రాష్ట్రంలో 21 లక్ష 50వేల మంది ప్రజలు ఆరోగ్యశ్రీ కింద సేవలు పొందారు. అందువల్ల భట్టి గారు ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైందనో, ఆరోగ్యశ్రీ సేవలు అందడం లేదని అభాండాలు వేయకుండా దయచేసి వారు సవరించుకోవాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వైద్య రంగంలో ఇప్పుడు అద్భుతమైన విజయాలు సాధిస్తున్నాం. మన ఐక్యరాజ్య సమితి నిర్ణయించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఆరోగ్య రంగానికి సంబంధించి మాతృ మరణాల రేటు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంటారు. ప్రతి లక్ష ప్రసవాలకు మాతృ మరణాలు 70కంటే తక్కువ ఉండాలని సుస్థిర అభివృద్ధి సూచిక చెబుతుంది. కానీ మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యల వల్ల పట్టుబట్టి, జట్టుకట్టి చేసిన కృషితో మాతృ మరణాలను 43కి తగ్గించి అతి తక్కువ మాతృ మరణాలు జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో దేశంలోనే మూడవ స్థానంలో తెలంగాణను మన నాయకుడు కేసీఆర్ గారు నిలిపారు.

ఈ మధ్య కాలంనోనే కేంద్ర ప్రభుత్వమే ఒక ఎకనామిక్ సర్వే చేసి చెప్పిందేమంటే పేద ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రభుత్వ రంగంలోవైద్య సేవలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మూడవ స్థానంలో ఉన్నదని చెప్పింది. అదే డబుల్ ఇంజన్ గవర్నమెంటు, దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం, ప్రధానమంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం చిట్ట చివరి స్థానంలో ఉన్నదని కూడా అవే కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెప్పాయి. మన ముఖ్యమంత్రి గారి గురించి మీకు తెలియనిది కాదు, నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మానవతకు మారు పేరు మన కేసీఆర్ గారు. మొన్నటివరకు బిడ్డకు కాన్పు అయిన తరువాత 16వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ ఇచ్చాం, మాతా, శిశు ఆసుపత్రులను బలోపేతం చేశాం, డాక్టర్ల నియామకాలు చేపట్టాం, ఎక్విప్‌మెంటు కొనిచ్చాం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రులలో 30.5శాతం డెలివరీలైతే ఇవ్వాళ కేసీఆర్ కిట్ వల్ల, ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడం వల్ల ప్రభుత్వాసుపత్రులలో డెలివరీలు ఇప్పుడు 61శాతానికి పెరిగాయి. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 99.9శాతానికి చేరుకొని దేశంలోనే అగ్రగామిగా నిలిచాము. బిడ్డ పుట్టిన తరువాత న్యూట్రీషన్ కిట్ ఇస్తున్నాం, కానీ ముఖ్యమంత్రి గారు ఏం గమనించారంటే చాలా మంది మహిళలు ఎనీమియా సమస్యతో ఈ రాష్ట్రంలో బాధ పడుతున్నారు, దాంతో సిజేరియన్‌లు కూడా పెరుగుతున్నాయి, పుట్టబోయే బిడ్డలు బలహీనంగా పుడుతున్నారు, పుట్టబోయే బిడ్డలు ఈ దేశానికి భావి, భారత పౌరులు. ఆ తల్లి బలంగా ఉంటేనే బిడ్డ కూడా బలంగా ఉంటుందని చెప్పి కేసీఆర్ న్యూట్రీషన్ అనే కార్యక్రమాన్ని ఈ సంవత్సరం రాష్ట్రమంతటా అమలు చేయబోతున్నాము. గత సంవత్సరం తొమ్మిది జిల్లాలలో అమలు చేశాం, ఈ సంవత్సరం దానిని రాష్ట్రమంతటా విస్తరిస్తున్నాం, అంటే దాదాపు ప్రతి సంవత్సరం 4 లక్షల మంది గర్భిణీ స్త్రీలు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ ద్వారా, కేసీఆర్ కిట్ ద్వారా ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం కూడా లబ్ధి పొందబోతున్నారు. బిడ్డ కడుపులో పడగానే కేసీఆర్ న్యూట్రీషన్ కిట్, బిడ్డ కడుపులో నుంచి బయటకు రాగానే కేసీఆర్ కిట్. ఈ విధానం దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఉన్నదా అని అడుగుతున్నాను. గతంలో ఏ నాయకుడికైనా కలలోనైనా ఇటువంటి ఆలోచన వచ్చిందా? గత పాలకులు ఏనాడైనా వారిని పట్టించుకున్నారా అంటే వారికి అటువంటి మంచి పనులు రావు. ఒకవేళ అటువంటి మంచి పనులు యాదికొస్తే వారు ప్రతిపక్షంలో ఎందుకు కూర్చునేవారు?

రాష్ట్రంలో కేసీఆర్ గారి నాయకత్వంలో ఇన్ని మంచి కార్యక్రమాలు జరుగుతుంటే ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈ మధ్య కవులు అయ్యారు. కవులు అంటే కవితలు చెబుతున్నారని అనుకోకండి. క అంటే కనబడదు, వి అంటే వినబడదు, వీళ్లంతా కవులైపోయారు. ఎందుకంటే తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడదు, వినబడదు కానీ తెలంగాణ ప్రజలు మాత్రం చాలా అద్భుతంగా చూస్తున్నారు. అందువల్లనే మేం ఎక్కడికి వెళ్లినా మమ్మల్ని ఆదరిస్తున్నారు, ప్రేమిస్తున్నారు, మళ్లీ, మళ్లీ గెలిపిస్తున్నారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో తెలంగాణ దేశంలోనే మూడవ స్థానంలో ఉన్నదని సాక్ష్యాత్తూ

నీతి ఆయోగ్ ప్రశంసించింది. ఆ ప్రశంస మన రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు కనబడదు, వినబడదు. ఈరోజు రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్య విద్యలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబడింది, ఈ గొప్ప అభివృద్ధి వీరికి కనబడదు, వినబడదు. "మిషన్ భగీరథ" ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించడం వల్ల కాలుష్య జలాలతో సంక్రమించే డయేరియా వంటి వ్యాధులను అరికట్టాము. ఇది కూడా వీరికి కనబడదు, వినబడదు. ప్రజారోగ్య సేవలను పటిష్టపర్చి దోమల వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ తగ్గు ముఖం పట్టేటట్లు చేశాము. మంచం పట్టిన మన్యం, ఏజెన్సీ ఏరియాలలో విష జ్వరాలు, ఆహుతైపోతున్న ఆదివాసీలు వంటి వార్తలే లేకుండా మా ప్రభుత్వం చేసింది, ఇది కూడా వీళ్లకు కనబడదు, వినబడదు. కొమరంభీం ఆసిఫాబాద్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల వంటి, ఎవ్వరు కలలో కూడా అనుకోని మారుమూల ప్రాంతాలను జిల్లాలుగా చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిది, కేవలం జిల్లాలు చేయడమే కాకుండా అక్కడ మెడికల్ కళాశాలలను కూడా ఏర్పాటు చేశాం, నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేయబోతున్నాం, ఇది కూడా వీళ్లకు కనబడదు, వినబడదు.

సమైక్య రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉండేదంటే అదే ఉస్మానియా, గాంధీ లేదంటే నిమ్స్ ఆసుపత్రులు మాత్రమే మనకు అందుబాటులో ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఆ మూడు దవాఖానాలు తప్ప ఇంకొకటి గత పాలకులు కొత్తగా కట్టలేకపోయారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన గొప్ప, గొప్ప నాయకులు పరిపాలించారు. ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాదు నగరానికి నలువైపులా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను కట్టించడమే కాకుండా నిమ్స్‌కు మరో నిమ్స్‌ను యాడ్ చేస్తూ 2వేల పడకలను నిమ్స్‌లో అందుబాటులో ఉంచబోతున్నాం.

3.00 ము. అంటే దాదాపు 6,200 పడకలు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే సూపర్ స్పెషాలిటీ సేవలు, కార్పొరేట్ వైద్య సేవలు పేద ప్రజలకు ఉచితంగా అందించే కార్యక్రమం చేశాం. పాపం ఇది కూడా వారికి కనపడదు, వినపడదు. ఈ రాష్ట్రంలో పేదల కోసం అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ కార్పొరేట్ ఆసుపత్రి రూ.1100కోట్లతో 2,000 పడకల ఆసుపత్రి వరంగల్‌లో అత్యంత వేగంగా దసరా పండగ నాటికి తయారు కాబోతుంటే పాపం ఈ ప్రతిపక్షాలకు కనబడదు, వినబడదు. రోగాలు రాకుండా గస్తీ కాస్తున్న పల్లె దవాఖానాలు వారికి కనపడవు. బస్తీ ప్రజలకు సుస్తీ రాకుండా చూస్తున్న బస్తీ దవాఖానాలు వారికి కనపడవు. పదివేల మంది కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నాం. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు డయాలసిస్ సెంటర్లు ఉంటే, ఆ సంఖ్యను 104కు పెంచాం. ఎక్కడ మూడు, ఎక్కడ 104? 104 డయాలసిస్ సెంటర్లు పెట్టి వారికి దగ్గరలోనే సింగిల్ యూజ్ ఫిల్టర్ పద్ధతుల్లో డయాలసిస్ సేవలు అందిస్తే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. అలాగే టి-డయాగ్నోస్టిక్ సెంటర్స్ ద్వారా 57 రకాల పరీక్షలు ఉచితంగా పేద ప్రజలకు గ్రామ, గ్రామాన అందిస్తూ ఉంటే కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. గర్భిణీ స్త్రీల కోసం ఒకే సంవత్సరం 56 TIFFA Scan(Targeted Imaging For Foetal Anomalies) machines, హై ఎండ్ అల్ట్రా సౌండ్ మిషన్లను రాష్ట్రం మొత్తం ఏర్పాటు చేసి పేద మహిళలకు ఉచితంగా స్కానింగ్ సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో 17,000 పడకలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉంటే, 11,000 పడకలను అదనంగా కలిపి ఈ రాష్ట్రంలో 28,000 పడకలకు పెంచి అన్ని పడకలకు ఆక్సీజన్ సౌకర్యం కల్పిస్తే కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. మహిళల సంరక్షణ కోసం ఎంసిహెచ్ కేంద్రాలను 400 కోట్లతో పెట్టాం. ఎస్ఎన్‌సియులను పెట్టాం. Dedicated Paediatric Child Units (DPCU) పెడితే పాపం కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. రోగులకు ఇచ్చే డైటు చార్జీ వెనుకటికి రూ.40/- ఉంటే వారు కడుపునిండా తింటలేరని డైట్ చార్జీలను రూ.40/- నుండి రూ.80/-

కి పెంచి రోజుకు మూడు కోడిగుడ్లతో, పాలతో, పెరుగుతో కడుపునిండా పెడితే పాపం కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. రోగులే కాదు, రోగుల వెంట వచ్చే సహాయకులకు కూడా హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆసుపత్రుల్లో కడుపునిండా వేడివేడిగా అన్నం పెట్టే కార్యక్రమం చేస్తే పాపం కాంగ్రెస్, బిజెపి నాయకులకు కనబడదు, వినబడదు. ఇలా ఎన్నని చెప్పాలి! ఆరోగ్యశ్రీని రెండు లక్షల నుండి ఐదు లక్షల రూపాయలకు పెంచాం. వాళ్లకు అమ్మ ఒడి వాహనాలు కనపడవు. అలనా వాహనాలు, పరమపద వాహనాలు కనపడవు. కంటివెలుగు అన్నా కనపడుతుందా అధ్యక్షా? అంత గొప్ప కార్యక్రమం ఉందా అధ్యక్షా, ఈరోజు మీరే ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అసెంబ్లీలో ప్రారంభించారు. ఏక కాలంలో 1500 టీములు ఊరూరా తిరుగుతున్నాయి. అధ్యక్షా సాధారణంగా ప్రజలు వైద్యం కోసం దవాఖానాకు వస్తారు. కానీ, గ్రామ గ్రామాన ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వెళ్లి పరీక్షలు చేసి ఉచితంగా కళ్ల జోడులు అందించి వైద్య సేవలు చేస్తున్నాం. ఢిల్లీ ముఖ్యమంత్రి, పంజాబ్ ముఖ్యమంత్రి గారు వచ్చి మెచ్చుకొని పోయారు. లోకమంతా మెచ్చుకుంటుంది గానీ, పాపం మా కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఇది కనబడదు, వినబడదు.

అధ్యక్షా, మా విపక్షాలకు కూడా మనవి చేస్తున్నాను. కొద్దిగా వారిని కూడా పరీక్ష చేసుకోమనండి. అప్పుడైనా ఏమైన కనబడుతుందో, వినబడుతుందో చూద్దాం.

విద్యా రంగం :

అధ్యక్షా, మన ఊరు-మన బడి కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరుగుతోంది. మొన్న inauguration కు పిలిస్తే నేను వెళ్లాను. అసలు కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలను నిర్మించుకుంటున్నాం. అధ్యక్షా, భట్టిగారు నారాయణ, చైతన్య కళాశాలల గురించి మాట్లాడారు. అవును అది వారి వారసత్వమే. అయినా ఈరోజు పేద ప్రజలకు SC, ST, BC, Minority పిల్లల కోసం ఈ రాష్ట్రంలో 928 Residential Junior Colleges ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది. పేదలు, దళితులు, గిరిజనులు, బిసిల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందాలని, ఒక్కొక్క విద్యార్థి మీద ఏడాదికి లక్ష రూపాయలు ఖర్చు పెట్టి నారాయణ, చైతన్య కళాశాలలతో పోటీపడే విధంగా ఈ రెసిడెన్షియల్ కళాశాలల్లో పిల్లల్ని చదివిస్తున్నాం. ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లలు బ్రహ్మాండంగా ఐఐటిల్లో, ఎయిమ్స్‌లో సీట్లు సాధిస్తున్నారు. ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్‌లు అవుతున్నారు. ఇంత అద్భుతంగా మన రాష్ట్ర గురుకులాలను బలోపేతం చేసి నారాయణ, చైతన్య కళాశాలలను మరిపించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చదివిపిస్తున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది. నారాయణ,చైతన్య కళాశాలలను తెచ్చింది వారైతే వాటిని తలదన్నే విధంగా 928 రాష్ట్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలను తీసుకురావడం జరిగింది. వారు ఉన్నప్పుడు కేవలం పదవ తరగతి వరకే ఉంటుండేవి. ఇప్పుడు అన్నింటినీ ఇంటర్‌మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. మా గంగుల కమలాకర్ అన్న రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ప్రారంభించారు. ఈశ్వరన్న రెసిడెన్షియల్ డిగ్రీనే కాకుండా పిజి కళాశాలను, లా కళాశాలను కూడా ప్రారంభించారు. ఇది మాకు మీకు ఉన్న తేడా. మేమేమో ఒక ప్రేమతో చేస్తాం, కడుపులోంచి చేస్తాం. వారిదేమో పెదవుల నుండి వచ్చే ప్రేమ, మాది హృదయాల నుండి వచ్చే ప్రేమ. కొంతమంది మిత్రులు ఈ సంవత్సరం మన ఊరు-మన బడికి బడ్జెట్ లేదు కదా అని మాట్లాడారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఫేజ్-1లో 9,123 పాఠశాలలను తీసుకున్నాం. ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 1200 పాఠశాలల్లో పనులు పూర్తయి, ప్రారంభోత్సవాలు జరుగుపుకుంటున్నాయి. ఫేజ్-2 కొరకు కూడా నాబార్డ్‌లో నిధులు పొందుపరిచాం. ఎమ్మెల్యే/ఎమ్మెల్సీల ఫండ్స్ నుండి రెండు కోట్లు ఇస్తున్నాము, ఆ నిధులున్నాయి. ఫేజ్-2 కింద కూడా రూ.480కోట్లు ఈ ఆర్థిక సంవత్సరం కింద మన ఊరు-మన బడి కార్యక్రమానికి కేటాయించుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతంగా ఆంగ్ల మాధ్యమాల్లో కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా పేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువు చెప్పి తీరుతాం. దీని విషయంలో ఎవరికీ

అనుమానాలు, అపోహలు ఉండాల్సిన అవసరం లేదని చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీల్లో చదివే పిల్లలకు ఫెలోషిప్‌లను పూర్తిగా తగ్గించారు. యూనివర్సిటీల్లో ఎస్సీ/ఎస్టీ, బలహీన వర్గాల విద్యార్థులకు Rajiv Gandhi International Fellowship ఉండేది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి దానిని సగానికి సగం కోసేశారు. ఫెలోషిప్‌లు బంద్ చేసి దళిత,గిరిజన విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న పరిస్థితికి బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చింది.

బిజెపి పాలన ఎంత సక్కగా ఉంటుందంటే, ప్రతి బడ్జెట్‌కు ఒక అందమైన పేరు పెడుతుంటారు. దాని పేరు మాత్రం అందంగా ఉంటుంది గానీ, పని మాత్రం అందంగా ఉండదు. గతంలో కూడా అనేక ప్రభుత్వాలున్నాయి. బడ్జెట్‌కు ఒక దశ, దిశ ఉంటుంది. ఆర్థిక సర్వేలకు దగ్గరగా బడ్జెట్ ఉంటుంది. కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానిది థీమ్ ఒకటుంటుంది, జరిగేది ఒకటుంటుంది. మొదటిసారి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సబ్‌కా సాత్-సబ్‌కా వికాస్ అని పేరు పెట్టారు. కానీ, జరిగింది ఏమిటంటే ఆ సంవత్సరం అంతా కూడా మాబ్ లించింగ్‌లు జరిగాయి. రెండవ బడ్జెట్‌లో నల్లధనాన్ని అరికడతాం, ease of doing business అన్నారు. కానీ, జరిగింది ఏమిటంటే మరుసటి సంవత్సరం పెద్దనోట్ల రద్దు జరిగింది. ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. సామాన్య, మధ్యతరగతి బ్రతుకులు రోడ్లమీద పడ్డాయి. Center for Monitoring Indian Economy(CMIE) ఒక అంచనా వేసింది. పెద్దనోట్ల రద్దువల్ల ఈదేశంలో మొదటి నెలలోనే రూ.1,50,000కోట్లు small scale industries నష్టపోయాయి, ఉపాధి, ఉద్యోగాలు పోయాయని చెప్పి CMIE వారు అంచనా వేయడం జరిగింది. నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామంటే పాపం ప్రజలందరూ బారులు కట్టి, బ్యాంకుల ముందు లైన్లో నిలబడి జన్‌ధన్ ఖాతాలు ఓపెన్ చేసి జనం ఏండ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. కానీ, ఒక్కరికీ కూడా ఒక్క పైసా వారి ఖాతాల్లో పడ్డది లేదు. మూడవ బడ్జెట్‌లో రైతులకు ప్రాధాన్యత అన్నారు. 2016-17 బడ్జెట్‌ను మాది పేద రైతు బడ్జెట్ అన్నారు.

3.10 మ. నల్ల చట్టాలు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చి 750 మంది రైతులను ఉసురు పోసుకున్నారు. ఏది చూసినా 'ధోకా'. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు 'ధోకా'. అర్హులైన వారందరికీ ఇండ్లు 'ధోకా'. రైతులకు ఆదాయం రెట్టింపు 'ధోకా'. పటిష్టమైన లోక్‌పాల్ బిల్లు 'ధోకా', నదుల అనుసంధానం 'ధోకా'. ఇవన్నీ ధోకాలే తప్ప ఇంకేమైనా ఉన్నాయా అధ్యక్షా. అయితే వీళ్ళ విజయాలు కూడా కొన్ని చెప్పాలి. బిజెపి వాళ్ళవి కొన్ని విజయాలు కూడా ఉన్నాయి. ఒక్క ధోకాలే కాదు, విజయాలు కూడా చెప్పాలి. వీళ్ళ విజయాలు, సక్సెస్‌లు ఏంటంటే, జి.డి.పిని మంట కలపడంలో 'సక్సెస్'. ఫుడ్ సెక్యూరిటీని నాశనం చేయడంలో 'సక్సెస్'. రూ.160 కోట్ల అప్పు చేయడంలో 'సక్సెస్', సెస్‌ల రూపంలో అడ్డగోలు పన్నులువేయడంలో 'సక్సెస్', ఆకాశాన్ని తాకేటట్టు సిలిండరు ధర పెంచడంలో 'సక్సెస్'. పసిపిల్లలు తాగే పాలమీద కూడా జి.ఎస్.టి వేయడంలో 'సక్సెస్'. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టడంలో 'సక్సెస్', ప్రతిపక్షాలపై ఇ.డి., సి.బి.ఐ దాడులు చేయించడంలో 'సక్సెస్', రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతను కాలరాయడంలో 'సక్సెస్', ప్రభుత్వ రంగ సంస్థలని అమ్మడంలో 'సక్సెస్', అదానీ ఆస్తులు పెంచడంలో 'సక్సెస్', రొటేషన్‌గా వచ్చే జి-20 ప్రెసిడెంట్‌షిప్‌ను తమ ఘనతగా చెప్పుకోవడంలో 'సక్సెస్', మత పిచ్చి మంటలు లేపడంలో డబుల్ 'సక్సెస్', డబుల్ 'సక్సెస్'. ఇది అధ్యక్షా, ఇదీ వీళ్లు సాధించింది.

ఇంకా కొన్ని చెప్పాల్సినవి వున్నాయి తమ్మీ. వీళ్ళు సాధించిన ప్రమాణాలలో కొన్ని లోగ్రేడ్ ఉంటాయి, కొన్ని హైగ్రేడ్ ఉంటాయి. అంతర్జాతీయ స్థాయిలో చూసే ప్రమాణాలలో కొన్ని లోగ్రేడ్, కొన్ని హైగ్రేడ్ ఉంటాయి. అవి కూడా ఒకసారి చెప్పుకుందాము. రూపాయి విలువ 'లో', ఆర్థికాభివృద్ధి 'లో', మానవ అభివృద్ధి సూచిక 'లో', ఉద్యోగాల కల్పన 'లో', శాంతి సామరస్యాలు 'లో', ఇగో ఇవి వీళ్ళ 'లో'లు అధ్యక్షా. ఇగ హైగ్రేడ్ కూడా చెప్పుకుందాము. పెట్రోల్, డీజిల్ ధరలు 'హై', కరప్షన్ 'హై', ద్రవ్యోల్బణం 'హై', పేదరికం

'హై' నిత్యావసర వస్తువుల ధరలు 'హై', ఆకలి సూచి 'హై', నిరుద్యోగ సూచి 'హై', అశాంతి, అలజడులు 'హై', ఇదీ వీళ్ల గొప్పతనం అధ్యక్షా. బిజెపి అంత్యోదయ సిద్ధాంతానికి నీళ్ళు వదిలింది. అదానీ సిద్ధాంతాన్ని ఈరోజు అమలు చేస్తున్నది. అంత్యోదయ సిద్ధాంతం అంటే చిట్టచివరి వ్యక్తుల వరకు సంక్షేమ పథకాలు అందించడమే. కానీ బిజెపికి మాత్రం పేద ప్రజల సంక్షేమం వద్దు, కార్పోరేట్లకు దోచిపెట్టడమే ముద్దుగా వారి పాలన జరుగుతుంది. ఒక్క తీరుగ కాదు అధ్యక్షా, వారు ప్రజలకు చేసే అన్యాయం చివరికి పారాసెట్‌మాల్ గోళి మీద కూడా అన్యాయమే. కరోనా వచ్చినపుడు ఏమైంది, పారాసెట్‌మాల్ గోళీ వేసుకుంటే తక్కువైంది. ఆ పారాసెట్‌మాల్ గోళీని కూడా విడిచిపెట్టలేదు. పారాసెట్‌మాల్ ధరలను 10 శాతం పెంచారు. పారాసెట్‌మాల్‌తోపాటూ పేదప్రజలు రొటీన్‌గా వాడే 898 రకాల మందుల ధరలను 10.7% పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానిది. బిపినో, జ్వరమో వస్తే కామన్‌గా వాడే మందులు ఇవి. ఆ మందుల ధరలు పెంచుతారా అధ్యక్షా ఎవరైనా. వీలైతే తగ్గించాలి, లేదంటే ఉన్నకాడ ఉంచాలి. దాన్ని కూడా పెంచి కార్పోరేట్ల కొమ్ముకాచారు. బిజెపి సర్కారు చర్యలు చెపితే గుండెలవిసిపోతాయి. నేనింక ఆ సబ్జెక్టులోకి పోతలేను. భట్టిగారు టైం అయింది అంటున్నారు. అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలు, అవార్డులు రాస్తే రామాయణం అంత- చెబితే చాంతాడంత ఉంటాయి. ఎన్ని అవార్డులు ఈ రాష్ట్రానికి వచ్చాయి అధ్యక్షా. అసలు ఈ దేశంలో అవార్డులు అంటూ ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా, తెలంగాణ పట్టణాల పేర్లు లేకుండా, తెలంగాణ రాష్ట్రం పేరు లేకుండా ఈ దేశంలో అవార్డులే లేవంటే అందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. అవార్డు అంటేనే తెలంగాణ ప్రభుత్వం. వైద్య రంగమూ, సాగునీటి రంగమూ, మునిసిపల్ రంగమూ, విద్యుత్ రంగమూ, పల్లెలా, పట్టణాలా, ఇలా అవార్డు అంటే తెలంగాణ పేరు ఉంటుండే. ఎందుకుంటున్నాయి అధ్యక్షా, అవి ఎవరిస్తున్నారు. మీ ప్రభుత్వం ఇస్తోంది, మీ నీతిఆయోగ్ ఇస్తోంది, ఇది ఆర్.బి.ఐ చెపుతున్నది. అది మా పనితీరుకు నిదర్శనం. మా పనితీరుకు మేము పొందుతున్న అవార్డులే గీటురాయి. ఢిల్లీలో అవార్డులు ఇస్తారు, గల్లీల్లో వచ్చేమో తిట్టిపోతారు. ఇది మీ నీతి.

అధ్యక్షా, ఇంకో విషయం - రాజకీయాలు ఎంత దిగజారిపోతున్నాయంటే అప్పుడప్పుడు బాధ కలుగుతా వుంటుంది. మొన్న ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రకటన చేశారు. గతంలో మేము 1,42,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చావము. కొత్తగా మరో 81,000 ఉద్యోగాలు ఒక సంవత్సరంలోగా నియామకాలు చేస్తాము, త్వరితగతిన నోటిఫికేషన్లు ఇవ్వండి, ఉద్యోగాలను ఇవ్వండి అని ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రకటన చేసి మా అందరికీ ఆదేశాలు ఇచ్చారు. మొన్న నోటిఫికేషన్లను విడుదల చేశారు. డిసెంబరు నెలాఖరులో చాలా నోటిఫికేషన్లు వచ్చాయి. ఈ రాష్ట్రంలో ఒక బిజెపి నాయకుడు ఏం మాట్లాడుతున్నాడంటే - అరే గింతగనం నోటిఫికేషన్లు ఇస్తారా? ఒక్కటేసారి గిన్ని నోటిఫికేషన్లు ఇస్తే ఎట్లా., మా బిజెపి పార్టీకి కార్యకర్తలు ఉండొద్దా, మీరు గిన్నిగనం నోటిఫికేషన్లు ఇస్తే దీనివెనుక కుట్ర ఉన్నది, మా జిజెపి పార్టీకి కార్యకర్తలు లేకుండా అయిపోతారు. ఇది కుట్ర అంటాడు. ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తే కుట్ర అంటారా? ఇంకేమన్నా మిగిలిపోతే అరే ఇంకో రెండు నోటిఫికేషన్లు మిగిలిపోయాయి, తొందరగా ప్రకటించండి అని అడగాలి. ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తే, మా బిజెపి పార్టీకి కార్యకర్తలను లేకుండా చేస్తున్నారు, దీనివెనుక పెద్ద కుట్ర దాగుంది అంటాడు. ఇదా రాజకీయం? ఇంత దివాళాకోరు, దిక్కుమాలిన రాజకీయాలా. ఛీ., ఇదా, ఇదేనా మనం రేపటి తరానికి నేర్పుతున్నది. రేపటి యువతకు ఏం మార్గదర్శకం ఇస్తున్నాము. ఇది చాలా బాధాకరం. నియామకాలు జరిగితే అభినందించండి. లేదా మీ కేంద్రంలో చాలా ఖాళీలు ఉన్నాయి, 16 లక్షల ఖాళీలు ఈ దేశంలో, మీ కేంద్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలు ఉన్నాయి, అవి నింపండి. ఆ 16 లక్షలు వస్తే మన పిల్లలకు కూడా ఒక లక్ష ఉద్యోగాలు వస్తాయి. ఆ పనిచేయండి. కానీ మేము నింపుతుంటే ఇది కుట్ర అంటారు. ఇదెక్కడి న్యాయం. అధ్యక్షా ఈ బిజెపి

నాయకుల తొండి మాటలు ప్రజలకు అర్థం అయ్యాయి. కేసీఆర్‌గారు సెక్రటేరియట్ కడితే తప్పు అన్నారు. కేసీఆర్‌గారు ఇప్పుడు అదే సెక్రటేరియట్ ప్రారంభం చేస్తాము అంటే వీళ్ళే ప్రారంభం ఎప్పుడు చేయాలో ఆ తేదీ చెపుతామంటారు. మీ ఇష్టమొచ్చిన తేదిన చేస్తావా., మేము చెప్పిన తేదీకి చేయాలి, ఇలా.., అరే కడతాము అంటే తప్పు అనేది వీళ్ళే., ఫలానా తారీఖున ప్రారంభిస్తాము అంటే అరే అట్లెట్లాచేస్తావు తేదీని మార్చాలి అనేదీ వీళ్ళే. ఇది ఏమి నీతి, ఏమి రాజకీయము? ఇదెక్కడి కథ? ఈ రాష్ట్ర ప్రతిపక్షాలు ఏంటో ఇట్లా అయిపోయాయి. అధ్యక్షా, కేసీఆర్ గారేమో సెక్రటేరియట్ కడితే తప్పు, కానీ ఢిల్లీలో కేంద్రప్రభుత్వం పార్లమెంటు కడితే ఒప్పైతదామరి. మేము సెక్రటేరియట్ కడితే తప్పు, మీరు పార్లమెంటు కడితే ఒప్పా. కేసీఆర్‌గారు ప్రగతి భవన్ కడితే తప్పు, కానీ ప్రధానమంత్రిగారి నివాసం 460 కోట్ల రూపాయలతో కడితే ఒప్పు. ఇదేం నీతండీ? ఇదెక్కడి న్యాయం నాకర్థంకాదు. ఇది బిజెపి నాయకుల ద్వంద్వ వైఖరి అధ్యక్షా. ఈరోజు ట్యాంక్‌బండ్ ఎంత సుందరంగా తయారైందంటే, అటు చూస్తే తెలంగాణ ఔన్నత్యం ఉట్టిపడే విధంగా సెక్రటేరియట్, ఇటుచూస్తే తెలంగాణా అమరుల త్యాగానికి హారతి పడుతున్నట్లు దీప భవనం- అమరవీరుల స్మారక కేంద్రం. మరోవైపు చూస్తే దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తులో సామాజిక న్యాయానికి విశ్వరూపంగా కనిపించే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం. ఇవన్నీ తెలంగాణా ప్రజాస్వామ్య ప్రతిపత్తిని చాటే మహోన్నత ప్రతీకలు, కేసీఆర్ కృషిని ఎత్తుపట్టిన సమున్నత పథకాలు అధ్యక్షా! ఇంత గొప్పగా ఈ ప్రభుత్వం పనిచేస్తా వుంటే, ప్రతిపక్షాలు ఈ బడ్జెట్‌లో ఏమీ లేదు, ఈ బడ్జెట్‌లో పేదల గురించి చెప్పలేదు, ఈ బడ్జెట్‌లో బలహీన వర్గాల గురించి చెప్పలేదు అని మాట్లాడే ప్రయత్నం చేస్తావుంటారు.

గౌరవనీయులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఒకమాట అన్నారు. రెవెన్యూ సర్‌ప్లస్ అని మీరు చెపుతున్నారు, ప్రతి సంవత్సరం డెఫిసిట్ ఉందని ఆయన అన్నారు. I want to correct. 2014-15 సం.లోరూ.369 కోట్లు సర్‌ప్లస్, 2015-16 సం.లోరూ.238కోట్లు సర్‌ప్లస్, 2016-17 సం.లోరూ.1386 కోట్లు సర్‌ప్లస్, 2017-18 సం.లోరూ.3459 కోట్లు సర్‌ప్లస్, 2018-19 సం.లోరూ.4337 కోట్లు సర్‌ప్లస్. మనకి తగ్గింది మూడే సంవత్సరాలు, 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాలలో కరోనా ఇంప్యాక్టు రావడం వల్ల ఆ రెండు, మూడు సంవత్సరాలలో మనకు రెవెన్యూ డెఫిసిట్ అయిన విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

3.20 ను. అధ్యక్షా, డివల్యూషన్ విషయంలో రాష్ట్రానికి తక్కువ నిధులు వస్తున్నాయని గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారు చెప్పారు. ఏదైతే 58: 42 రేషియోలో రావాలో అది రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే డివల్యూషన్ తక్కువగా వస్తుందని అన్నారు. వాస్తవానికి ఈ డెవల్యూషన్ అనేది ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుంది. మనం బాగా పనిచేస్తున్న రాష్ట్రం కావడం వలన, రెవెన్యూ సర్‌ప్లస్ ఉండడం, పర్ క్యాపిటా ఇన్‌కం ఎక్కువగా ఉండడం, ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం, బాగా పనిచేయడం వలన మనకు డెవల్యూషన్ తక్కువగా వస్తున్నది. వాస్తవానికి అక్బరుద్దీన్‌గారు చెప్పింది కరెక్టు. ఇవ్వాళ bad performing Statesకేమో డెవల్యూషన్ ఎక్కువగా పోతున్నది, better performing States కేమో డెవల్యూషన్ చాలా తక్కువగా వస్తుంది.

గౌరవ సభ్యులు అక్బర్‌గారు షాదీ ముబారక్ పథకం క్రింద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అది కూడా కరెక్టు. ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. అందుకే మొన్ననే రూ.150 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అడిషనల్ బడ్జెట్ షాదీ ముబారక్‌కి ఇచ్చాము. అంతే కాకుండా వచ్చే సంవత్సరం రూ.150 కోట్లు అదనంగా ప్రతిపాదించాము. Last year the budget for Shadi Mubark is Rs.300 crores, and this year what we have proposed is Rs.450 crores. అంటే ముఖ్యంగా దరఖాస్తులు ఏవైతే పెండింగ్‌లో ఉన్నాయో, ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో పెండింగ్‌లో లేవుకాని, మైనారిటీలకు షాదీ ముబారక్ క్రింద

బడ్జెట్ సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చి, ఈ సంవత్సరం రూ.150 కోట్లు పెంచి, రూ.450 కోట్లను షాదీ ముబారక్ కొరకు పెంపుదల చేయడం జరిగింది. అదే విధంగా fourth quarter budget రిలీజ్ చేయాలని చెప్పి అడిగినారు. ఈరోజే మేము ఆదేశాలిచ్చినాము. మైనారిటీ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి BRO ఈరోజే రిలీజ్ చేస్తాము. అదే విధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, ఎంటిఎఫ్, ఆర్‌టిఎఫ్ విషయంలో పెండెన్సీ ఉందన్నారు. తప్పకుండా పరిశీలించి, ఇంకా రెండు నెలలు మనకు ఉంది కనుక వాటిని వీలైనంతవరకు త్వరితగతిన రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం అధ్యక్షా.

మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు భవనాల నిర్మాణం గురించి కూడా కొన్ని ఇష్యూస్ పెండింగ్‌లో ఉన్నాయి. వాటికి సంబంధించిన నిధుల విషయం గురించి కూడా వారు చెప్పారు. తప్పకుండా వాటిని కూడా వీలైనంత త్వరగా రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం అధ్యక్షా.

గౌరవ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్కగారు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్ని నీళ్లు ఎత్తిపోశారు అనే విషయం కూడా అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ఇప్పటివరకు 145 టిఎంసీల నీళ్లను మనం ఎత్తి పోసి, పంటలను కాపాడడం జరిగింది. ఒకటి స్టెబిలైజేషన్. రెండు కొత్త ఆయకట్టుకు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద మన నీళ్లు అందించుకున్నాము. వాస్తవానికి మనం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.73,235 కోట్లను ఖర్చుపెట్టడం జరిగింది. గౌరవ సభ్యులందరూ కూడా ఒక విషయాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. గతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులంటే దశాబ్దాల పాటు కట్టారు. అలా దశాబ్దాల పాటు కట్టడం వలన ఏమవుతుందంటే ప్రాజెక్టు కాస్ట్ పదింతలు, ఇరవై ఇంతలు పెరిగేది. ఇవ్వాళ మనం వేగవంతంగా కాళేశ్వరం పూర్తిచేసినం కనుక రూ.73,235 కోట్లు ఇప్పటిదాకా మనం ఖర్చు పెట్టాం. ఈరోజు అదే ప్రాజెక్టుని నిర్మించాలంటే దాదాపు రూ. 1 లక్షా, 17 వేల కోట్లు ఖర్చవుతుంది. పెరిగిన సిమెంటు, స్టీల్ ధరలు, పెరిగిన భూ సేకరణ, పెరిగిన జీఎస్టీ, అన్నీ కలిపితే ఇంకొక 35 వేల కోట్లు ఎక్కువ ఖర్చవుతుంది. మీరు చేసిన అప్పు గురించి మాట్లాడుతున్నారు కాని, కల్పించిన ఆస్తి గురించి మాట్లాడాలి. Today Kaleswaram is the asset to the Telangana State. ఈ రోజు ఆ కాళేశ్వరం ప్రాజెక్టు రూ.1 లక్షా, 17 వేల కోట్లతో కూడినటువంటి ఒక ఆస్తి, asset ఈ రాష్ట్రానికి క్రియేట్ అయింది. కేంద్ర ప్రభుత్వం లాగా మేము అప్పులు చేసి, రోజువారీ ఖర్చులకి ఉపయోగించలేదు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, సీతారామా, పాలమూరు, చెక్ డ్యాంలు ఇవన్నీ భవిష్యత్ తరాలకు ఆస్తిని తయారు చేసినం. నాణానికి ఒక వైపే మీరు మాట్లాడుతున్నారు. మరో వైపు క్రియేట్ చేసిన ఆస్తుల గురించి కూడ చూడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం త్వరితగతిన చేయడం ద్వారా వేగవంతంగా ఫలితాలు అందినయి, డబ్బు ఆదా అయింది, ఆస్తి కూడా మనకు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా కాళేశ్వరమైనా, సీతరామా అయినా, మిషన్ భగీరథ అయినా, రేపటి తెలంగాణ భావి తరాల సంపద అది. ఒక ఆస్తిగా మనం చూడవలసిన అవసరం ఉంది.

గౌరవ సభ్యులు ఈటల రాజేందర్‌గారు చెప్పారు- కేంద్ర బడ్జెట్‌లో చూపించక పోయినా, రాష్ట్ర బడ్జెట్‌లో చూపించారని వారు చెప్పారు. Special assistance క్రింద కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1 లక్షా, 30 వేల కోట్ల రూపాయలు చూపించింది. ఆ 1 లక్షా, 30 వేల కోట్లలో మనకు కేంద్రం నుండి డబ్బులు వస్తాయని, మన అంచనా ప్రకారం పెట్టుకోవడం జరిగింది. అందులో ఉంది. వారు చూసుకోనట్లున్నారు. Short loan క్రింద గత సంవత్సరం లక్ష కోట్లు పెడితే, ఈ సంవత్సరం 1 లక్షా, 30 వేల కోట్లు పెట్టింది. అందులో రూ.12 వేల కోట్లు గ్రాంట్ క్రింద ఉంది. జీఎస్టి కాంపెన్సేషన్ విషయంలో, వారు ఆ కమిటీలో సభ్యులుగా కూడా ఉన్నారు. వారికి చాలా అవగాహన ఉండాలి కాని, దురదృష్టవశాత్తు సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడినారు.

As per eligibility మన రాష్ట్రానికి ఇప్పటికే తేలిన లెక్కల ప్రకారంగా జీఎస్టీ డబ్బులు రావలసి ఉంది. రూ.2,437 కోట్లు మన రాష్ట్రానికి రావలసి ఉంది. అయితే అందులో

రూ.1200 కోట్లు ఈ ఫిబ్రవరి, మార్చి నెలల్లో వస్తాయని అంచనా వేస్తున్నాము. మిగతావి ఎప్పుడిస్తారని జీఎస్టీ కౌన్సిల్‌ని మేము అడిగితే, ఈ మార్చి లోపు ఒక పన్నెండు వందల కోట్లిస్తాం, వచ్చే మార్చి తరువాత మిగతా 1237 కోట్లు, ఇస్తామని కేంద్ర జీఎస్టీ కౌన్సిల్ మాకు చెప్పింది. దానినే బడ్జెట్‌లో పెట్టాము. అదేదో రాంగ్ అన్నట్లుగా పాపం రాజేందర్‌గారు మాట్లాడినారు. I request him to correct.

ఇంకో విషయం. బీసీలకు బడ్జెట్ తక్కువగా పెట్టారని గౌరవ సభ్యులు రాజేందర్‌గారు, గౌరవ సభ్యులు పెద్దలు విక్రమార్కగారు కూడా అన్నారు. వాస్తవానికి బీసీలకు ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ వస్తున్నదంటే కేసీఆర్‌గారి ప్రభుత్వం వచ్చినంకనే వస్తున్నది. మీరు ఒకసారి చూస్తే ఇప్పటిదాకా బీసీల్లో ఆయా కులాల మీద ప్రభుత్వం పెట్టిన ఖర్చు చూస్తే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ నిమిత్తం రూ.11 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. చేప పిల్లల పెంపకం మీద రూ.785 కోట్లు ఖర్చు పెడుతున్నాము. నేతన్నలకు వివిధ రకాల కార్యక్రమల మీద రూ.1637 కోట్లు, మరియు పవర్‌లూమ్ రంగం మీద రూ. 317 కోట్లు, గీత కార్మికులకు బీమా, చెట్టు పన్ను రద్దు, నీరా కేఫ్‌ల క్రింద కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నాము. బీసీ గురుకులాల మీద రూ.2118 కోట్లు, ఆత్మ గౌరవ భవనాల నిమిత్తం రూ.95 కోట్లు, కళ్యాణ లక్ష్మి క్రింద రూ.5,332 కోట్లు, స్కాలర్‌షిప్స్ క్రింద రూ.9234 కోట్లు, మొత్తంగా ఇప్పటివరకు 30,443 కోట్ల రూపాయలు ఈ రంగాల మీద ఖర్చు పెట్టడం జరిగింది. కాని దురదృష్టం ఏమిటంటే స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారు అధ్యక్షా. అది కరెక్ట్ కాదు. కొన్ని కార్పొరేషన్ల ద్వారా కూడా ఖర్చు పెడుతున్నాం. ఇప్పటివరకు రూ.460 కోట్లు మా బీసీ కార్పొరేషన్ ద్వారా డబ్బులు ఖర్చుపెట్టడం జరిగింది.

నేను ఫైనల్‌గా అందరినీ కోరేది ఒక్కటే అధ్యక్షా. ఈ బడ్జెట్ పేదల బడ్జెట్. ఈ బడ్జెట్ పేదల సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు రూపొందించిన బడ్జెట్ అధ్యక్షా. మన బడ్జెట్ ఇతర రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి ఎన్నో పథకాలు రూపొందించడానికి ఆదర్శంగా నిలిచింది. మన రాష్ట్రంలో ప్రారంభించిన మిషన్ కాకతీయ పథకం అమృత్ సరోవర్ పథకంగా దేశానికి ఆదర్శంగా నిలిచి, దేశమంతా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం జరుగుతా ఉంది. మన రాష్ట్రంలో స్టార్ట్ చేసిన మిషన్ భగీరథ దేశానికే ఆదర్శంగా ఉండి హర్ ఘర్‌కో జల్ అనే పథకానికి నాందీ మన మిషన్ భగీరథ. దేశానికే మార్గదర్శకంగా నిలిచింది మన మిషన్ భగీరథ. మన మిషన్ కాకతీయానేమో మిషన్ అమృత్ సరోవర్‌గా దేశానికి మార్గదర్శకంగా ఉంటే, మన మిషన్ భగీరథ హర్ ఘర్‌కో జల్ కి నాందీగా నిలిచింది. మనం ప్రారంభించిన రైతుబంధు గురించి దేశంలో ఏ నాయకుడు ఆలోచించలేదు. ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. రైతుకు పెట్టుబడి సాయం గురించి ఆలోచించిన మొట్టమొదటి నాయకుడు మన కేసీఆర్‌గారు.

3.30 మ. ఇవ్వాళ పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి మార్గదర్శకమైంది, దారి చూపింది మన రైతుబంధు పథకం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్, ప్రతి జిల్లాకు నర్సింగ్ కాలేజ్ మన రాష్ట్రంలో అనౌన్స్ చేసిన తర్వాత ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం కూడా జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్, జిల్లాకు ఒక నర్సింగ్ కాలేజ్ పెట్టడం జరుగుతుందంటే, అది కూడా ఇవ్వాళ మనమే మార్గదర్శకంగా నిలిచాం. మా మంత్రి శ్రీనివాస్ యాదవన్న నాయకత్వంలో మూగ జీవాల కోసం 1962 అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర మంత్రి ఇక్కడికి వచ్చి ఈ 1962 చాలా అద్భుతంగా ఉన్నది, దీనిని మేము దేశమంతా అమలు చేస్తామని చెప్పడం జరిగింది. మన 1962ని కాపీ కొట్టి ఇవ్వాళ దేశం మొత్తంగా అమలు చేస్తున్నది. కంటి వెలుగు కార్యక్రమానికి పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు వచ్చి ఆ కార్యక్రమాన్ని చూసి, అర్థం చేసుకొని, అడిగి తెలుసుకొని అభినందించి వారి రాష్ట్రాల్లో అమలు చేస్తామని అంటున్నారంటే ఇది మన రాష్ట్ర ప్రజలకు గర్వకారణం కాదా? ఇంత అద్భుతమైన కార్యక్రమాలు తెచ్చి మన రాష్ట్రం యొక్క గౌరవాన్ని, మన రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలబెట్టిన నాయకుడు కేసీఆర్ అయితే, మీరు రాష్ట్ర గౌరవాన్ని మంటగలిపే విధంగా, రాష్ట్రాన్ని తక్కువ చేసి చూపే

విధంగా, రాష్ట్రాన్ని చిన్నగా చేసి చూపే విధంగా ఈ రాష్ట్రంలో ఉండే ప్రతిపక్షాలు చేయడం దురదృష్టకరం అధ్యక్షా. ఎవరమైనా మన బిడ్డ మనకి గొప్పది. మన ప్రభుత్వం చేసే గొప్పతనాన్ని అన్ని రాష్ట్రాలు గుర్తిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుంది. దేశంలోని రాజకీయ పార్టీలు గుర్తిస్తున్నాయి. అందరికంటే ముఖ్యంగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు. మీరు కూడా ఆ ప్రజలతో పాటు ఉంటే నిలబడతరు, లేకపోతే అది కూడా పోతుంది. చూసుకోండి, ఒకసారి ఆలోచించుకోండి. నేను ఒక్కటే మళ్లీ మళ్లీ కోరేది. మంచిని మంచి అనండి. లేదు మేము ఏదైన తప్పు చేస్తే మాకేమి భేషజాలు లేవు, మేము ఏమి వినము అనే విధంగా తలుపులు పెట్టుకొనో, చెవులు మూసుకొనో లేము మీలాగా. మేము తప్పకుండా మంచి సూచన వస్తే స్వీకరిస్తాం. We are ready for correction. ఈ రాష్ట్ర ప్రజలకు ఏదైన మేలు జరుగుతుందంటే, మంచి జరుగుతుందంటే తప్పకుండా స్వీకరిస్తాం.

పోయినసారి సభలో ప్రతిపక్ష సభ్యులు జగ్గారెడ్డి గారు వచ్చి ఒక సూచన చేశారు. వెంటనే ముఖ్యమంత్రి గారు లేచి దాన్ని ప్రకటించారు. జగ్గారెడ్డి గారు, మీరు ప్రతిపక్ష సభ్యులని మీ దగ్గర ఉన్న మెడికల్ కాలేజీని మేము ఏమైన ఆపినమా? సీతక్క దగ్గర ఏమైన ఆపుతమా ఆమె కాంగ్రెస్ పార్టీ అని. గౌరవ సభ్యులు ఈటల రాజేందర్ గారు సభకు వచ్చారు కాబట్టి నేను ఒక చిన్న విషయాన్ని చెబుతాను. గౌరవ సభ్యులు రాజేందరన్న గారు ఒకటి మాట్లాడారు. మా నియోజకవర్గంలో దళిత బంధు కొంత మందికి ఇవ్వ లేదని అన్నారు. మీ జిల్లా కలెక్టర్ గారికి ఇవ్వండి, ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. ఒక్క మనిషి లేకుండా ఇస్తామని చెప్పాం, తప్పకుండా ఇచ్చి తీరుతామని ఈ సందర్భంగా వారికి నేను మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఆరోజు హుజూరాబాద్ ఎన్నికలు జరిగేటప్పుడు ఏమి చెప్పారు, ఈ దళితబంధు ఎన్నికల కోసం వచ్చింది, ఎన్నికలైన తర్వాత పైసలు వాపసు పోతాయి, ఇయ్యనే ఇయ్యరు, ఆ వ్యక్తులకు బ్యాంకులో వేశారు, మళ్లా వాపసు పోతాయి, వాపసు పోతాయని చెప్పలేదా అధ్యక్షా వీళ్లు. ఇవి రావు, ఈ పథకం గ్రౌండ్ కాదు, రానే రాదని చెప్పారు. పైసలు వాపసు పోతాయని చెప్పారు. ఆ పథకం ఎన్నికల కోసం పుట్టింది కాదు ముఖ్యమంత్రి గారి హృదయంలో నుంచి వచ్చింది. ఒక రోజు ఆలస్యం కావచ్చు తప్పకుండా ఈ రాష్ట్రంలోని దళిత బిడ్డలందరికీ అందించే దాకా కేసీఆర్ నాయకత్వంలో మేము ముందుకే సాగుతాం. ఒకవేళ 10 మందికో, 20 మందికో, 100 మందికో మిగిలి ఉంటే చెప్పండి, వారి వివరాలు జిల్లా కలెక్టర్ గారికి ఇవ్వండి, ప్రభుత్వం దృష్టికి, మన మంత్రివర్యులు ఈశ్వరన్న గారి దృష్టికి తీసుకురండి. తప్పకుండా ప్రతి మనిషికి ఇప్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం. మాటంటే మాట మీద ఉంటాం తప్ప ఏదో ఎన్నికల ముందు వేసినం, మేము ఓడిపోయినం గనుక ఇయ్యం, వాపసు తీసుకొనిపోతామనే సంకుచిత ధోరణి మాకు లేదు. ఆ సంకుచిత మనస్తత్వం ఈ ప్రభుత్వానికి లేదు. మా అన్నకు కూడా తెలుసు. గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి. వారు ఇక్కడ ఉన్నప్పుడు మాట్లాడిన వీడియోలన్నీ చూపించమంటే చాలా చూపిస్తాను. ఒక్కటే చూపించాను. నేను ఏమంటున్నానంటే, దయచేసి సీటు మారినంత మాత్రాన మనసులు మారొద్దు. సీటు మారినంత మాత్రాన వ్యక్తిత్వాలు మారొద్దు. అన్నా, జన్‌కి బాత్ వినే, మన్‌కి బాత్ కాదు. జన్‌కి బాత్ విన్నంత సేపు నువ్వు మంచిగానే ఉంటివి, ఈ మన్‌కి బాత్ విన్నంకనే పరేషాన్ అయిపోయింది. జర జన్‌కి బాత్‌లో ఉంటే, వాస్తవానికి దగ్గరగా ఉంటే మనం సరిగ్గా చెప్పగలిగే అవకాశముంటుంది.

(గౌరవ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ మాట్లాడటానికి ప్రయత్నించారు.)

అన్నా, బయటికెళ్లి ప్రిపేరైవచ్చావు నాకు తెలుసు, రాయించుకొని వచ్చినవు. ఎక్కడున్నా మా మిత్రుడే. ఏదైనా ఉంటే, సిద్ధాంతపరంగా వైరుధ్యాలుండొచ్చు, రాజకీయంగా వైరుధ్యాలుండొచ్చు గాని వ్యక్తిగతంగా మాకు ఉండాల్సిన అవసరం లేదు. నేను గౌరవ సభ్యులందరిని కోరేది. I think

I have clarified almost all the issues which were raised by the Hon'ble Members. మా గౌరవ సభ్యులు దానం నాగేందరన్న కూడా ఒక చిన్న డౌట్ రెయిజ్ చేశారు. మీద్వారా గౌరవ సభ్యులకు, ప్రజలకు కూడా చెప్పాలి. హౌజింగ్ డిపార్ట్‌మెంట్ అనేది ఆర్ అండ్ బి శాఖలో విలీనం కావడం వల్ల దాంట్లో కలిపి బడ్జెట్‌లో నిధులు పెట్టడం జరిగింది. రూ.12,000కోట్లు ఈ సంవత్సరం సొంత జాగాలో ఇళ్లు కట్టుకోవడానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు పొందుపరిచాము. త్వరలోనే ఆ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుంది. భట్టన్న కూడా ఒక మహిళ బాధ పడిందని చెప్పారు. అన్న గారూ, ఆ వివరాలు కూడా పంపిస్తే తప్పకుండా ఈ స్కీమ్ స్టార్ట్ అవుతుంది. ఆ చెల్లికి ఇస్తాం. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలైన ప్రతి చెల్లికి, ప్రతి అక్కకు ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని దశల వారీగా ముందుకు తీసుకొని పోతాం. ఇవ్వాళ భట్టన్న గారు ఇళ్ల గురించి చెప్పారు గాని, ఆరోజు ఇందిరమ్మ ఇళ్లు అని ఒక్కరూ కూడా లేరు, అన్ని ఇళ్లను కట్టి పారేశాం, అసలు ఇళ్లన్ని కట్టడం పూర్తయ్యాయని గొప్పగా మీరు చెప్పారు. నిజంగా ఆ రోజు కట్టి ఉండుంటే ఇంత బాధ ఉండేది కాదు. సరే, నేను ఆ లోతులోకి పోను. ఆనాడు ఏమి జరిగిందో రాష్ట్ర ప్రజలకు తెలుసు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలుసు. కాని మనం ఆ అవినీతి లేకుండా నాలుగు ఇళ్లు తక్కువగా కట్టినా గాని పక్కాగా కడదాం, పూర్తి స్థాయిలో కట్టే కార్యక్రమాన్ని చేస్తాం. మీ సొంత జాగాలో ఇళ్లు కట్టే కార్యక్రమం, ఇంటి స్థలాలు ఇచ్చే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపడుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, ఈ బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించాలని మీద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

SRI AKBARUDDIN OWAISI :- Hon'ble Speaker Sir, on behalf of MIM Party and myself I thank the Hon'ble Finance Minister for accepting few requests which we have made regarding the Minorities Welfare. Sir, there are few clarifications which I want to seek. Earlier also I have spoken about last year's PRC dues. Through you I request the Government to kindly clear the PRC dues of last year. Sir, the Government employees are eligible for three D.A's. 2.73% has been sanctioned and the balance is 6.48%. Through you I request the Government that the remaining D.As may also be released. I would like to request the Government for a new PRC Committee for speedy implementation of revised salary from July 2023. Sir, there is also a G.O., bearing No. 314. I would request the Government to kindly look into this. One more issue which I want to bring to the notice of the Government is about the Old Pension Scheme. Sir, through you, I humbly request the Government to kindly consider reviving the Old Pension Scheme. This will really benefit the Government employees. Sir, I know lot of welfare programs are being taken up for all the Sections of the community. This is a demand which will really make the Government employees very happy. Once again I request that the Old Pension Scheme may be considered. Hon'ble Speaker Sir, I had also mentioned about the earlier promise made by the Hon'ble Chief Minister Mr. KCR Saheb in this august House about regularization of notarized documents. It is a long pending demand. The same was accepted by the Government. Kindly clear this so that a big relief can be given to the notarized document holders. They are not able to sell their land nor any body is able to buy the land and get it registered because it is a notarized document. They are not even able to avail any bank loans through this notarized document. I hope that the Government would take note of this issue. Sir, I have also requested for issuance of new ration cards. They have stopped issuing new Ration cards. Kindly issue new ration cards, so that people can apply for the new ration cards. Sir, I appreciate the Government for taking up treatment of poorest of the poor patients under Aarogyasri. Through you I request you Sir, at least for few days open up counters for issuing Aarogyasri cards so that the people who do not have the Aarogyasri cards can apply and get new Aarogyasri cards. If you are not inclined to open counters, at least a direction may be issued stating that any white ration card holder will be treated as an Aarogyasri cardholder.

3.40 మ. The people who do not have the Aarogyasree card can apply and get new Aarogyasree card. It would be very helpful for the

people. For few days at least, we can just open it up or if not a direction can be issued stating that any white ration card holder will be treated as an Aarogyasree card holder at least, if you are not opening that. This will really help. Sir, anyhow, the treatment is happening, but they have to wait for the approval to come. For that it will help the poorest of the poor patients. This is one request. Sir, earlier also I had made a request about Osmania Hospital. I request the Hon'ble Minister for Finance and Health to kindly rethink about the Osmania Hospital and make an announcement that the Government will take up the renovation and construction of the Osmania Hospital.

Sir I have also mentioned about the unani medicine. It is in Urdu Medium. Charminar Unani Hospital is there. It is in a very dilapidated condition. The Hon'ble Minister saheb had also made a visit to that hospital. Sir, kindly sanction some amount for the maintenance purpose because it needs the attention of the Government. That mode of medical education requires some assistance. I hope that the Government would take a serious note of it.

Sir, in the last budget and this budget also Rs. 500 crore has been allocated for the old city metro rail.

صاحب! پچھلے سال بھی میٹرو ریل کا کام شروع نہیں کیا گیا اور اس سال بھی نہیں کیا گیا۔ میں گزارش کروں گا کہ اس سال میٹرو ریل کے 500 کروڑ روپے میں سے اگر آپ کم از کم 100 کروڑ روپے جاری کریں گے تو پرانے شہر میں جہاں میٹرو ریل آ رہی ہے، وہاں پر سڑکوں کی توسیع کا کام شروع کیا جا سکتا ہے۔ اس کے لئے میں آپ کے ذریعہ حکومت سے گزارش کروں گا۔

One more important issue. This is about the G.O.No.317

شوہر اور بیوی جو الگ الگ اضلاع میں کام کر رہے ہیں، وہ کافی پریشان ہیں۔ وہ نمائندگی کر رہے ہیں۔ شوہر ایک ضلع میں کام کر رہا ہے اور بیوی کسی اور ضلع میں کام کر رہی ہے۔ اس سے انہیں بہت تکلیف ہو رہی ہے۔ بہت اضلاع میں وہ کام ابھی نہیں ہوا ہے۔

Sir, through you, I request the Government to kindly consider and see that the spouses are transferred, so that husband and wife will have an opportunity to work in the same district

کیونکہ بہت سارے اضلاع میں یہ کام ابھی تک نہیں ہوا ہے۔ اس سے انہیں بہت تکلیف ہو رہی ہے۔ آپ سب کا خیال کر رہے ہیں۔ یہ چھوٹی چھوٹی چیزیں ہیں۔ اگر آپ ان کا بھی خیال کر لیں تو یہ لوگ بھی خوش ہو جائیں گے۔

Earlier it was promised in this august House that a separate DSC would be conducted for Urdu Medium.

اردو میڈیم کا الگ ڈی ایس سی بھی منعقد کرنے کے لئے میں آپ سے اپیل کروں گا۔ اردو میڈیم کے جو پوسٹس ایس سیز اور ایس ٹیز کے لئے مختص ہوتے ہیں، ان کو dereserve اور open کرنے کا بھی وعدہ کیا گیا تھا۔ وہ کام بھی ابھی تک نہیں ہوا ہے۔ اس تعلق سے بھی میں آپ سے گزارش کروں گا۔ میں نے جو مسائل اٹھائے ہیں، امید کرتا ہوں کہ آپ ان پر سنجیدگی سے غور کریں گے اور اپنی طرف سے کچھ نہ کچھ جواب دیں گے۔

Hon'ble Speaker Sir, lastly, through you I would like to state that the Government was kind enough to accept our demand and allowed for a fruit market to function in a waqf property where the fruit market vendors are paying the rent.

وہاں پر محکمہ زراعت سے جو بھی درکار permissions ہیں، عارضی طور پر اگر آپ وہ دے دیتے ہیں تو محکمہ زراعت کو آمدنی حاصل ہوگی۔ فی الحال وہ وہاں پر اپنے طور پر کام کر رہے ہیں۔ تو میں اس ہاؤز میں آپ کو یہ تیقن دلاتا ہوں کہ۔۔۔

whenever the permanent market will be constructed, I will make sure that this fruit market is shifted back to where the Government is making the permanent market.

وہ temporary basis پر ہے۔ تو عارضی طور پر۔۔۔

why should the Government lose the revenue? So, I request the Government to kindly consider all the issues which I have raised and think about it and give some positive reply because these are very small issues. The Government has done much more bigger work and attained bigger achievement by pleasing one and all. Sir, these issues also may be considered and a positive reply may also be given for this. Thank you Sir.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి (సంగారెడ్డి):- అధ్యక్షా, ఫైనాన్స్ మినిష్టరు హరీష్ రావు గారు అపోజిషన్ పార్టీ వారు ఏది అడిగినా ఇచ్చాము అని అన్నారు. నిజంగానే ఇచ్చారు, నాకైతే ఇచ్చారు. మెడికల్ కాలేజీ ఇచ్చారు. ఇది బడ్జెట్ కాబట్టి ఇపుడే కావాలని, అవుతది అని అడగడం లేదు. మెట్రో ట్రైన్ సంగారెడ్డికి, సదాశివపేటకు తీసుకురావాలని కోరుతున్నాను. ఎందుకంటే ఫైనాన్స్ మినిస్టర్ మా జిల్లా మినిస్టర్, మన మంత్రి గారే కాబట్టి ఫ్యూచర్‌లో తీసుకువచ్చే ఆలోచన చేయాలనే ఉద్దేశంతో కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, హరీష్‌రావు గారు ఎంత పెద్ద బడ్జెట్ ప్రవేశపెట్టారో దానిలో ఆదాయం గురించి చెప్పాను. మంత్రి గారు చెప్పిన అంత పెద్ద ఆదాయంలో ఈరాష్ట్రం కోసం తపనపడే ప్రజలందరికీ దాని ఫలాలు ప్రజలకు అందాలని చెప్పాను. చెప్పే క్రమంలో ఆదాయం గురించి మీ దృష్టికి తీసుకు వచ్చాను. ట్యాక్సెస్‌లో స్టేట్ ఓన్డ్ రెవెన్యూస్‌లో ఆ డిఫరెన్స్ ఎంత ఉందో కూడా చెప్పాను, డిఫరెన్స్ మీద ఈ సంవత్సరం ఇంత రాబడి వస్తుందని చెబుతున్నారు. అది ఏరకంగా వస్తుంది? కొత్తగా పన్నులు వేస్తారా? అని అడుగుతున్నాను. ఇంకొక రకంగా ఆదాయం సమకూరుస్తారా అని అడుగుతున్నాను, దానికి వారి నుండి ఏవిధమైన సమాధానం లేదు. దానితోబాటు ఇంకొక విషయం స్పష్టంగా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు చెప్పే ఆదాయం అంతా కూడానైతికతతో కూడుకుని ఉండాలి, వారు చూపించే ఆదాయం స్టేట్ టాక్స్ అంటే ఎక్సైజ్ మీద ఆదాయాన్ని పెద్దగా చేసి చూపిస్తున్నారు. స్టేట్ టాక్స్ ఆదాయం రూ. 19884 కోట్లు, దాదాపు ఇరవై వేల కోట్లు చూపించారు. నాన్ టాక్స్ రెవిన్యూ కూడా దాదాపు రూ.22808 కోట్లు, స్టేట్ ఓన్డ్ కార్పోరేషన్ ద్వారా సింగరేణి, ఫారెస్ట్ కార్పోరేషన్ ద్వారా అరకొరగా వచ్చే వెయ్యి కోట్లో, రెండు వేల కోట్లో కాకుండా చూస్తే మిగతా అంతా భూములు అమ్మకం ద్వారా వచ్చిందే, ఇది అంత మంచిది కాదు అని చెబుతున్నాను. హైదరాబాద్‌లో ఉండే భూములు అమ్మి ఇరవై వేల కోట్లు తేవడం, మద్యం అమ్మడం ద్వారా నిధులు సమకూర్చుకోవడం.. ఇవన్నీ పేద ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయి కాబట్టికేసీఆర్ గారిని ఆలోచించవల్సిందిగా కోరుతున్నాను.

మా ప్రభుత్వం అధికారంలో ఉండగా హైదరాబాద్‌లో కుండలు, బిందెల ప్రదర్శనతో ఉన్న ప్రదేశాలు ఉన్నాయని మంత్రి గారు అన్నారు. హైదరాబాద్ నగరానికి వచ్చే త్రాగు నీళ్లు, మంజీరా నీళ్లు, గోదావరి నది, కృష్ణా నది నుండి వచ్చే ఫేజ్ -1, 2 నీళ్లు, అంతకు ముందు నిజాం టైమ్‌లో కట్టిన గండిపేట ప్రాజెక్టు నీళ్లు తప్ప అదనంగా వేరే ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకు వచ్చారా? నేను చెప్పే ఈ ప్రాజెక్టులన్నీ కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన ప్రాజెక్టులే, ఆ నీళ్లే. మీరు వచ్చిన తరువాత చుక్కనీళ్లు కూడా తేలేదు, కుండలు, బిందెలు లేకుండా చేసింది మా కాంగ్రెస్ ప్రభుత్వం. మేం చేసిన దానిని మాప్రభుత్వం చేసింది అనడం పద్ధతి కాదు. మీరు సరిచేశారు అని చెబితే బాగుంటుంది.

దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో కాళేశ్వరం ప్రాజెక్టు చూడటానికి వచ్చి అభినందిస్తున్నారన్నారు. కేటిఆర్ గారు కూడా అన్నారు, ఇంజనీర్స్ అసోసియేషన్ వారు కూడా అభినందించారు అన్నారు మాకు కూడా చాలా సంతోషమే. కాని దేశ విదేశాల నుండి వచ్చి చూడవచ్చు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు చూడడానికి వెళితే మీకు అభ్యంతరం ఏంటి? అరెస్టు చేసి జైలుకి పంపుతున్నారు. ఈ స్టేట్‌లో ఉన్న శాసనసభ్యులు చూడడానికి మీకు అభ్యంతరం ఎందుకు? మేము చూస్తే తప్పా? మేము చూస్తే ఏదో బయటపడుతుందనే భయమై ఉంటుంది, వేరేఏం ఉంటుంది. మమ్మల్ని ఎందుకు అరెస్టు చేసినట్టు?

3.50 మ. అధ్యక్షా, అట్లాగే ఇండ్ల స్థలాల గురించి మీరు మూడున్నర గంటలు చెప్పారు. తొందర తొందరగా ముగిస్తాను. సుప్రీంకోర్టు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల గురించి జడ్జిమెంటు ఇచ్చింది. కాబట్టి జర్నలిస్టులకు ఇచ్చే స్థలాలను కూడా మీరు టేకప్ చేయాలని కోరుతున్నాను.

(బిఆర్ఎస్ సభ్యుల అభ్యంతరం)

పేదలకు ఇళ్ల స్థలాలు కూడా మీరు తప్పనిసరిగా చేస్తామని చెప్పారు, దానిని కూడా త్వరితగతిన చేపడితే చాలా

సంతోషిస్తాము. మరొక చిన్న విషయం మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. కానిస్టేబుల్, ఎస్సై రిక్రూట్మెంట్‌లో ఫిజికల్ ఫిట్‌నెస్‌కు సంబంధించి గతంలో ఐదు అంశాలు ఉండేవి. ఈసారి మూడే పెట్టారు, ఐదు ఉన్నప్పుడు best of three తీసుకొని సెలెక్ట్ చేసి పంపించేవారు. ఈసారి మూడు పెట్టారు కాబట్టి best of two తీసుకొని ఎలిజిబిలిటీ క్రైటీరియాలో తీసుకోవాలని సూచిస్తున్నాను. మూడు పరీక్షలు పెట్టి మూడు పరీక్షల్లో ఉతీర్ణులైతేనే తీసుకోవడం సరికాదు. లాంగ్ జంప్‌లో నాలుగు మీటర్లు, ఇది ఇప్పటి వరకు దేశంలో ఎక్కడ కూడా లేనట్టుగా పెట్టారు, దీని వల్ల అభ్యర్థులు ఎలిజిబిలిటీ రాకుండా పోతున్నారు.

MR.SPEAKER :- Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ఎలక్ట్రిసిటీకి సంబంధించి కూడా చెప్పారు. ముగిస్తాను, ఎందుకు కంగారు పడుతున్నారు. మీరు మూడున్నర గంటలు, చెప్పాల్సింది చెప్పారు. మేము నాలుగు అంశాలను మీ దృష్టికి తీసుకు వస్తే ఆపేయండి అని టైమ్ చూపిస్తే ఎలా. మొత్తం మేము వచ్చిన తర్వాతనే వెలుగులు నిండతా ఉన్నాయని అంటున్నారు. నేను ఇప్పటికీ చెబుతున్నాను.. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత మొదలు పెట్టిన ప్రాజెక్టులు రెండే రెండు, ఒకటి యాదాద్రి, రెండవది భద్రాద్రి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- తమరి ద్వారా భట్టిగారికి ఒక విజ్ఞప్తి. వారికి అన్ని విషయాలు తెలుసు. ఎన్ని క్లారిఫికేషన్స్ ఇస్తారు? డిప్యూటీ ఛైర్మన్‌గా వారు (భట్టివిక్రమార్క) కూడా ఆ ఛైర్‌లో కూర్చున్నారు. మినిస్టర్‌గారి రిప్లై ఉంటుంది. అందరు సభ్యులు అడిగిన దానికి మినిస్టర్‌గారు చెప్పారు. గవర్నమెంట్ చేసింది చెప్పారు. క్లారిఫికేషన్స్ ఎన్ని ఉంటాయి. ఇప్పటికే ఆరో, ఏడో, ఎనిమిదో ఇచ్చారు. దయచేసి ఆలోచన చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- Thank you Legislative Affairs Minister garu. Current మేము వచ్చిన తర్వాతనే వెలుగు నింపాము అని అంటున్నారు. ఈ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు మొదలు పెట్టింది రెండే రెండు ప్రాజెక్టులు యాదాద్రి, భద్రాద్రి. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రొడక్షన్ అంతా ఆనాటి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ద్వారానే వచ్చింది. ఈ రెండింటిలో యాదాద్రి ఇంకా ప్రొడక్షన్‌కే రాలేదు. భద్రాద్రి 1100 మెగావాట్లో, 1,500 మెగావాట్లో ఒకటే వచ్చింది. మీరు వచ్చిన తర్వాత తీసుకువచ్చింది 1,500 మెగావాట్లు తప్ప ఏమీ లేదు. వెలుగులన్నీ కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కెటిపిఎస్, వీటిపిఎస్ అన్నీ మేము తెచ్చినవే. అయినా ఇప్పుడు 24 గంటల కరెంట్ ఇస్తామని అంటున్నారు. ఎనర్జీ మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాలకు మీరు ఫోన్ చేసి కనుక్కోండి నాలుగున్నర, ఐదు గంటలకంటే ఎక్కువ III ఫేజ్ కరెంట్ రావట్లేదు, ఇది వాస్తవం.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు, మీరు ఇంత అనుభవజ్ఞులు తమరికి చెప్పాలా నేను. Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నేను elaborate speech ఇవ్వడంలేదు, ముగించేస్తున్నాను. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. Many people want the Government to protect the consumer. Consumerను రక్షించాలని ప్రభుత్వాలను కోరుతున్నారు, కానీ a much more urgent problem is to protect the consumer from the Government. ఈ రోజు గవర్నమెంట్ నుంచే కన్స్యూమర్‌ను రక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. విపరీతమైన ట్యాక్సులు వేసి జనం భరించలేనటువంటి పరిస్థితి తీసుకువచ్చారు.

ఆరోగ్యశ్రీకి డబ్బులు పెంచామని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం. ఆరోగ్య మంత్రిగారిని కోరుతున్నాను. నేను మీతో వస్తాను, కార్పొరేట్ ఆస్పత్రులకు పోదాము, ఎన్నో కార్పొరేట్ ఆస్పత్రులు డెస్క్‌ను బయట పెట్టేశాయి. మేము చూడడం లేదని చెబుతున్నారు. నేనే ప్రత్యక్ష సాక్షిని చాలా ఆసుపత్రులకు వెళ్లి చూశాను. మీరు వస్తానంటే చెప్పండి, నేను తీసుకెళ్తాను. ఇంకో విషయం

ముగిస్తూ చెప్పదలచుకున్నాను, చాలా బాధతో చెబుతున్నాను. హరీష్‌రావు గారు ఉండండి, ముగిస్తూ చెబుతున్నాను.

(గౌరవ ఆర్థిక శాఖామంత్రి శ్రీ టి.హరీష్ రావు గారి నుంచి అభ్యంతరం)

75 సంవత్సరాల స్వతంత్ర్య భారత దేశం, దేశంలో ఉత్సవాలు చేసుకుంటున్నాము, రాష్ట్రంలో కూడా ఉత్సవాలు చేసుకుంటున్నాము."ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతిచరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం".. హరీష్‌రావు ఒక వీడియో తీసి చూపించారు. నేను కూడా ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఒక సంఘటన మీకు చూపించదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు, you have to take the permission of the Chair.

(శ్రీ భట్టి విక్రమార్క గారు పర్మిషన్ ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు.)

MR.SPEAKER :- No, I have not permitted. (Referring to Hon'ble Minister Sri Harish Rao) He has taken permission from me. I have permitted.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- బావిలో స్నానం చేసిందని, నీళ్లు తాగిందని ఒక పశువును కొట్టినట్టు, పశువు కూడా కాదు, ఒక భయంకరమైన విషజంతువును కొట్టినట్టు జనమంతా కలిసి కొట్టడానికి ఎట్లా ప్రయత్నం చేశారో, అట్లా మహిళలను కొట్టి చంపుతున్న దృశ్యం చూస్తూ ఉంటే హృదయవిదారకంగా ఉంది. ఇది ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సంఘటన. ఇది చూసినటువంటి మానవత్వం ఉన్న ఏ మనిషి అయినా కూడా దీన్ని ఒప్పుకోడు.

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు, have you given the representation in writing? You must give a representation in writing, then only I will allow.

శ్రీ భట్టివిక్రమార్క మల్లు :- నేను సెక్రటరీ గారికి పంపించాను.

MR.SPEAKER :- I have not received.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మీరు చూడడానికి ఇష్టపడడంలేకపోతే తర్వాత మీకు, సభ్యులందరికీ వాట్సాప్‌లో పంపిస్తాను. ఇది ఉత్తరప్రదేశ్‌లోనే కాదు, 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో నిజంగా బతకడానికి పుట్టామా.. చావడానికే పుట్టామా హృదయవిదారకమైన సంఘటన.

(బిజెపి సభ్యులు శ్రీ ఎం. రఘునందన్ రావు గారు అభ్యంతరం వ్యక్తం చేశారు)

మిస్టర్ స్పీకర్:- రఘునందన్ గారూ, మీరు కూర్చోండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అట్లాగే గుజరాత్‌లో ఒక దళిత మహిళ, ఇది చూస్తే అనిపిస్తుంది. ఇది ఏమి ఖర్మ దేశంలో ఇట్లా జరుగుతోంది. అర్థం చేసుకోండి మేము రాజకీయాల కోసమో, ఎవరినో నిందించడం కోసమో చెప్పడం లేదు. ఈ దేశంలో బ్రతకాలనుకుంటున్నాము, బ్రతకనీయండి. ఉత్తరప్రదేశ్‌లో గానీ, గుజరాత్‌లో గానీ, నాగర్‌కర్నూల్‌లో ఒక నాయక్‌ని మెడ మీద కత్తి పెట్టి చంపుతాను అని బెదిరిస్తే చర్యలు తీసుకోకపోతే ఎట్లా? ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నాను. హరీష్‌రావుగారు మూడున్నర గంటలు మాట్లాడితే నేను కూర్చొని విన్నాను. వారిని నేను కోరుతున్నాను. వారు అందరికీ అడిగినవన్నీ ఇస్తున్నానని అన్నారట.. నేను కూడా వారిని అడిగాను. మధిర నియోజకవర్గంలో JNTU ఇంజినీరింగ్ కాలేజీ ఒకటి కేటాయించమని అడిగాను.

MR.SPEAKER :- Raghunandan garu...

SRI M.RAGHUNANDAN RAO :- Sir, I don't take more than three minutes.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- బడ్జెట్ మీద ఈటల రాజేందర్‌గారు మాట్లాడారు, రఘునందన్ గారు కూడా క్లారిఫికేషన్ అడుగుతున్నారు. మళ్లీ రఘునందన్‌గారు మాట్లాడిన తర్వాత ఈటల రాజేందర్‌గారికి అవకాశం ఇస్తే కష్టం అవుతుంది. ఒకటి, రెండు క్లారిఫికేషన్స్. అంతకంటే

ఎక్కువ లేదు, చాలా సేపు మాట్లాడారు కదా ఇంకా ఏంటి. భట్టిగారూ మీరే మాకంటే ఎక్కువ స్పీచ్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :- రఘునందన్ మాట్లాడండి, భట్టిగారూ క్లోజ్ చేయండి. So many times I have given the opportunity. (Referring to Sri Bhatti Vikramarka).

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- హరీష్‌రావు గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అది తప్పనిసరిగా కన్సిడర్ చేస్తారని, హరీష్‌రావుగారు ముగిస్తూ ఒక మాట చెప్పారు. రాజేందర్‌గారు ఇక్కడ ఉన్నప్పుడు కూడా అన్ని ఇవే మాట్లాడారని చూపించారు. హరీష్‌రావుగారి బడాయి మాటలు తప్ప దీంట్లో ఏమీ లేదు, ఇదే ఈ రాష్ట్ర బడ్జెట్.

4.00 సా. MR. SPEAKER:- You ask only few clarifications Raghunandan Rao garu.

శ్రీ ఎం.రఘునందన్ రావు (దుబ్బాక) :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సుమారు రెండు గంటలసేపు మాట్లాడుతూ ఇంకా మేం చెప్పని విషయాలేమైనా ఉంటే మా దృష్టికి తీసుకురండని చెప్పారు. సుమారు 3లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో 3016 రూపాయల నిరుద్యోగ భృతి కనబడలేదనేది మీద్వారా వారి దృష్టికి తీసుకొద్దామని అనుకుంటున్నాను. రెండవది ఒక నిఖత్ జరీన్, ఒక పి.వి.సింధు, ఒక సైనా నెహ్వాల్ వంటి అనేక మంది క్రీడాకారులు ఈ రాష్ట్ర ప్రతిష్టలను అంతర్జాతీయ వేదికల మీదకు తీసుకొస్తున్నారు. స్పోర్ట్స్ పాలసీ గాని స్పోర్ట్స్‌కు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు గాని ఒక్క స్టేడియంలో ఒక్క కోచ్‌ల ఏర్పాటుకు సంబంధించిన ఒక్క విషయం కూడా ఈ బడ్జెట్లో లేదు, ఇది చేరిస్తే ఇంకొంచెం బాగుండేది. డబుల్ బెడ్రూం ఇళ్ల పథకాన్ని కంటిన్యూ చేస్తారా లేదా అనేది మంత్రిగారు చెప్పాలి లేదంటే సొంత జాగలో ఇళ్లు ఇవ్వడానికి 5లక్షల రూపాయలు లేదంటే 3లక్షల రూపాయల స్కీం గురించి కూడా ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనబడలేదు. దాని గురించి కూడా మంత్రిగారు క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

ఇంకొక విషయం తెలంగాణ ఉద్యమం సాగినంత కాలం బొంబాయి, దుబాయి, బొగ్గు బావులు, అని మాట్లాడుతూ వారు అధికారంలోకి వచ్చిన తరువాత 500 కోట్ల రూపాయలు గల్ఫ్ సంక్షేమ నిధుల కోసం పెడతామని చెప్పారు. ఆ విషయం కూడా గౌరవ మంత్రిగారి దృష్టికి మీద్వారా తీసుకొస్తున్నాను. ఇది కూడా ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనబడలేదు. కేంద్ర ప్రభుత్వం రైతు అనే పదానికి అన్యాయం చేసిందని పదే పదే మంత్రిగారు చెప్పారు. "పి.ఎం.కిసాన్ సమ్మాన్ నిధిని" గతంలో ఇచ్చిన 6వేల రూపాయల నుంచి 8వేల రూపాయలకు పెంచిన విషయం తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. 2014కంటే ముందు యూరియా కోసం రైతులు చెప్పులు లైన్‌లో పెట్టుకున్న స్థితిని మొదలుకుంటే ఈరోజు దేశంలో ఎక్కడా కూడా రైతన్నలు యూరియా కోసం లైన్‌లో నిలబడని పరిస్థితులు కనబడుతున్నాయి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు భారతదేశ ఆర్థిక శాఖ మంత్రిగారు ఏం మాట్లాడాలో అవి మాట్లాడుతున్నారు. ఇది క్లారిఫికేషన్ టైం సార్. It is for clarification.

శ్రీ ఎం.రఘునందన్ రావు :- అధ్యక్షా,బడ్జెట్‌లో ఏమైనా లేనివి ఉంటే మంత్రిగారు చెప్పమన్నారు కాబట్టి తమరి ద్వారా వారి దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను తప్ప I am not giving any political lecture. దయచేసి అర్థం చేసుకోవాల్సిందిగా తమరిని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతు అనే పదంతోనే ఏదో చెడు భారత ప్రభుత్వంలో జరిగిపోతున్నదని అన్నారు. మంత్రిగారు రెండు గంటలు ప్రసంగిస్తే అందులో గంటసేపు మా ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమయాన్ని వాడారు తప్ప ఒక్క నిమిషం కూడా మమ్మల్ని మాట్లాడనిస్తే గౌరవ శాసనసభా వ్యవహారాల మంత్రిగారికి అంత ఇబ్బంది అనిపిస్తున్నది.

ఇక నీతి ఆయోగ్ గురించి కూడా మంత్రిగారు పదే, పదే చెప్పారు. Niti Ayog is only a recommending institution, నీతి ఆయోగ్ చెబితే కేబినెట్ వినదు, It is

only a recommending institution. వాళ్లు రికమెండ్ చేశారు, దాని మీద కేంద్ర కేబినెట్ ఒక నిర్ణయం తీసుకుంటుంది. దానికి పదే, పదే "మిషన్ భగీరథ" "మిషన్ కాకతీయ" పథకాలకు నీతి ఆయోగ్ చెప్పినప్పటికీ నిధులు ఇవ్వలేదనే మాటలు మంత్రిగారి ప్రసంగంలో పదే, పదే వచ్చాయి. ఇక రాజేందర్ గారి గురించి వారు ఒక మాట చెప్పారు. అప్పుడు వారు లేనందున నేను సహచర శాసనసభ్యునిగా రాసుకున్నాను. అప్పుడైనా, ఇప్పుడైనా కేంద్రం ఇచ్చే నిధులే ఇస్తారు, ఇచ్చిన నిధులలోనే అడ్జస్ట్‌మెంటు చేసుకోవాలని చెప్పారు తప్ప మాటలెక్కడ మారలేదు, డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్ 32 శాతం నుంచి ....

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, పెద్దలు అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ కొన్ని విషయాల గురించి క్లారిఫికేషన్ అడిగారు. ఒకటి పిఆర్‌సి బకాయిల గురించి అడిగారు.

ہم phased manner میں پے ریویژن کمیشن کے dues دے رہے ہیں۔ جتنا جلدی ہو سکے، ہم dues دے دیں گے۔

డిఏల గురించి కూడా అక్బరుద్దీన్ గారు అడిగారు. బకాయిగా ఉన్న మూడు డిఏలలో మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక డిఏను ప్రకటించారు. మిగతా రెండు డిఏలకు కూడా బడ్జెట్‌లో నిధులు పొందుపర్చాము. అది విధానపరమైన నిర్ణయం కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు కేబినెట్‌లో పెట్టి మిగతా రెండు డిఏల విషయంలో కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. But funds have been proposed in the Budget. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ విషయం గురించి కూడా అక్బరుద్దీన్ గారు అడిగారు. It is a policy decision to be taken by CM and the Cabinet. I will bring it to the notice of Hon'ble CM Sir. నోటరీ డాక్యుమెంట్ల గురించి గతంలో కూడా రెండు, మూడు సార్లు....

اکبر صاحب نے اس سے پہلے بھی اس کے بارے میں دو تین مرتبہ ہاؤز میں پوچھا ہے۔ ہم ضرور سی ایم صاحب اور ریونیو ڈپارٹمنٹ سے بات کر کے جتنا جلدی ہو سکا اس کو حل کرنے کے لئے پورے طریقہ سے کوشش کریں گے۔

అదే విధంగా ఉస్మానియా ఆసుపత్రి గురించి కూడా మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. Government wants to construct a new Osmania Hospital. In fact, మొట్టమొదలు ముఖ్యమంత్రిగారు ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని కట్టించడానికే నిర్ణయం తీసుకున్నారు, దురదృష్టవశాత్తూ కొంతమంది కోర్టుకు వెళ్లడం వల్ల అది ఆగిపోయింది. అందువల్లనే కొత్తగా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను హైదరాబాదు నలుమూలల్లో నిర్మాణం చేస్తున్నాము. But, recently, last week itself we have filed a affidavit on behalf of the Government. I think కోర్టు కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటుండొచ్చు. But, as and when the Court gives a direction/takes a decision, the Government is ready to construct a new Osmania Building.

ఇకపోతే యునాని ఆసుపత్రి గురించి కూడా

آپ یونانی دواخانہ کے بارے میں ہمیشہ بولتے رہتے ہیں۔

యునాని ఆసుపత్రులను నేను గతంలో కూడా విజిట్ చేయడం జరిగింది. దాంట్లో రిపేర్లు గాని, మెయింటెనెన్స్ గాని whatever the support is required

آپ تھوڑا الگ کر ہمیں بھیج دیجئے۔ یونانی دواخانہ کے لئے جو بھی فنڈس اور مدد چاہئے، ہم ضرور دیں گے۔ اس دواخانہ کو بچانے اور آگے لے جانے کے لئے حکومت تیار ہے۔

Government is prepared. గౌరవ సభ్యులు ఇంకా కొన్ని విషయాల గురించి చెప్పారు.

జి.ఓ.నెం.317కు సంబంధించి భార్యా, భర్తల పోస్టింగుల విషయంలో ఇప్పటికే గౌరవ విద్యాశాఖ మంత్రి గారు కొన్ని జిల్లాలకు అనుమతిస్తూ వారు నిర్ణయం తీసుకున్నారు. దీని గురించి ఫర్దర్‌గా కూడా నేను విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళతానని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. Some other issues also he raised which are some policy decisions. I will bring them to the notice of Hon'ble CM and the concerned Ministers.

గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు మళ్లీ కొన్ని విషయాలను మా దృష్టికి తీసుకొచ్చారు. భట్టి గారికంటే ముందు జగ్గారెడ్డి గారు కూడా అడిగారు. సంగారెడ్డి - సదాశివపేట వరకు మెట్రో రైలును ఎక్స్‌టెండ్ చేయాలని చెప్పారు. Again this is a policy decision. తప్పకుండా సభ్యులు చెప్పిన విషయాన్ని మునిసిపల్ శాఖ మంత్రిగారి దృష్టికి మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళతానని గౌరవ సభ్యులు జగ్గారెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు భట్టిగారు మాట్లాడుతూ కొత్తగా ఏమైనా పన్నులు వేస్తారా లేదంటే ఆదాయాన్ని ఎలా సాధిస్తారని అడిగారు. పన్నులు వేసే ఆలోచన ప్రభుత్వానికి లేనేలేదు. Revenue Resource Mobilisation అనే ఒక Cabinet Sub-Committeeని ముఖ్యమంత్రిగారు ఫామ్ చేశారు. మేం various other sources అంటే భూములు అమ్మడమే కాకుండా efficiency ఇంప్రూవ్ చేసుకోవడం, ఎక్కడైనా నిరర్థకమైనటువంటి ఆస్తులు గాని లేదా ప్రజలకు అవసరం లేని విషయాలను, ప్రజలకు ఇబ్బంది కలుగనటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని పెంచుకోవడానికి Cabinet Sub-Committee పనిచేస్తున్నది. దాంట్లో కొంత రెవెన్యూ శాఖ నుంచి, కొంత మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ నుంచి కొంత హౌసింగ్ బోర్డు శాఖ నుంచి various Departments, Revenue Resources mobilize చేయడానికి ప్రభుత్వం ఎక్సర్‌సైజ్ చేసింది. దీంట్లో ఇప్పటికే ఆదాయం రావడం కూడా ప్రారంభమైంది. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కొంత ఆదాయాన్ని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. వచ్చే జూన్ నెలలోపు 20వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం రావడానికి ప్రభుత్వం ప్లాన్ చేసుకున్నది. మాకు సంపూర్ణమైన విశ్వాసమున్నది. మేం ఎలాంటి కొత్త పన్నులు వేయకుండా సొంత ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవడానికి కేబినెట్ సబ్ కమిటీ నేతృత్వంలో weekly basis లో మేము monitor చేయడం జరుగుతున్నది.

ఇకపోతే గౌరవ సభ్యులు భట్టిగారు మాట్లాడుతూ, మేమే కృష్ణా నది నీళ్లు తెచ్చాం, మేమే హైదరాబాదు నగరానికి నీళ్లని తెచ్చాం, కరెంటు మొత్తం మేమే తెచ్చామని అన్నారు. అంతా మీరే తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎందుకు కరెంటు కోతలున్నాయని అడుగుతున్నాను. ఎందుకు పవర్ హాలిడేలున్నాయి,ఎందుకు క్రాప్ హాలిడేలున్నాయనేది చెప్పాలి. మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వమే తెస్తే ఎందుకు విద్యుత్తు సరఫరా ఇవ్వలేకపోయారు అంటే అక్కడనే సమాధానం ఉన్నది. దాంట్లో పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. అదే విధంగా హైదరాబాదుకు అవసరమైన నీళ్లను మొత్తాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తెస్తే పాపం పెద్దలు పీజేఆర్ గారు చనిపోయారు, పీజేఆర్ అన్న ఈ సభలో ఇక్కడే కూర్చునేవారు. పీజేఆర్ అన్న సభలో లేచారంటే నీళ్ల గురించే మాట్లాడేవారు. సొంత కాంగ్రెస్ పార్టీ సభ్యుడై ఉండి కూడా పీజేఆర్ అన్న ఈ సభలో లేచి మాట్లాడితే ఖైరతాబాదులో ఖాళీ కుండల ప్రదర్శనల గురించి, నీళ్లగురించి మాట్లాతుండేవారు. అన్ని నీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చి ఉంటే, అన్ని నిర్మాణాలు కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టి ఉంటే ఇప్పుడు సమస్య ఎందుకు వచ్చేది? అప్పట్లో మూడు, నాలుగు రోజులకొకసారి నీటిని ఎందుకు సరఫరా చేసేవారు. హైదరాబాదు పట్టణంలో పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్కు దగ్గర ఆరోజు ఎందుకు ధర్నాలు చేశారు? అందువల్ల మేం చేసిన దానిని ప్రతిపక్షం గుర్తించాలి, కాంగ్రెస్ పాలనలో సోలార్ పవర్ 70 మెగావాట్లు ఉండేది. ఇప్పుడు అది 5వేల మెగావాట్లు దాటింది. ఆ వివరాలన్నింటిని పద్దులపైన చర్చ జరిగినప్పుడు మేం ఎంత ఉత్పత్తి చేశాం, అప్పుడు ఎన్ని మెగావాట్లు ఉండేది, ఇప్పుడు ఎన్ని మెగావాట్లు ఉన్నదనే వివరాలన్నింటిని మా విద్యుత్తు శాఖ మంత్రిగారు చెబుతారు.

4.10 సా. మంచినీళ్ల గురించి కూడా మున్సిపల్ మంత్రి గారు మంచినీళ్లపద్దు వచ్చినప్పుడు వివరంగా వివరిస్తారు. వారు చేసి ఉంటే కరెంట్ కోతలు ఎందుకు ఉంటాయి? ఎందుకు మూడొద్దులకోసారి హైదరాబాద్‌లో నీళ్లు ఇచ్చారు? ఖాళీ కుండల ప్రదర్శన ఎందుకు జరిగింది? అందులోనే

సమాధానం ఉంది. ఇంకా కొన్ని విషయాలు వారు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. అందులో కొన్ని విధానపరమైన నిర్ణయాలు తీసుకునేటివి ఉన్నాయి. వాటిని తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది.

గౌరవనీయులు రఘునందన్ రావు గారు sports policy and coaches గురించి మాట్లాడారు. స్పోర్ట్స్ పాలసీపై మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారి నాయకత్వంలో ఒక క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయబడింది. త్వరలోనే మంత్రివర్యులు ఆ స్పోర్ట్స్ పాలసీని అనౌన్స్ చేస్తారు. ప్రభుత్వం కూడా కోచ్‌ల విషయంలో, కొత్త అకాడమీ విషయంలో, మైదానాల విషయంలో ఈమధ్య చాలా పెద్దఎత్తున, చాలా క్రియాశీలకంగా సంబంధిత మంత్రివర్యుల నాయకత్వంలో ఆ శాఖ పని చేస్తుంది. స్పోర్ట్స్ పద్దుమీద చర్చ వచ్చినప్పుడు వారిని అడగమనండి, వివరాలన్ని సంబంధిత మంత్రివర్యులు సభకి తెలియజేస్తారు.

రెండు పడకల గదుల ఇళ్ల అంశాన్ని కూడా కంటిన్యూ చేస్తారా? లేదా అని అడిగారు. రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం యథావిధిగా కొనసాగుతోంది. స్వంత స్థలాల్లో రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం గురించి బడ్జెట్‌లో రూ.12,000కోట్లు కేటాయించుకున్నాం. Ongoing/ existing 2BHK programme ఏదైతే ఉందో దానికి ఆఫ్ బడ్జెట్‌లో హడ్కో నుండి నిధులను తెచ్చుకున్నాం. అది యథావిధిగా కొనసాగుతోంది. ఇకపోతే వారు ఎరువుల సరఫరా మా ఘనత, గొప్పతనం అని చెప్పుకునే ప్రయత్నం చేశారు. దేశం గురించి కూడా చెప్పారు. బహుశా వారి నోటీస్‌లో లేదేమో, ఈమధ్య డబుల్ ఇంజన్ గవర్నమెంట్ ఉన్నటువంటి మధ్యప్రదేశ్‌లో ఎరువులు దొరకక, ఎరువుల కొరకు లైన్‌లో నిలబడి తొక్కిసలాట జరిగి మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులు గత రెండు, మూడు నెలల క్రితం చనిపోయారు. రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా సరఫరా జరుగుతోందంటే, అది మా వ్యవసాయ శాఖ మంత్రివర్యులది మరియు ముఖ్యమంత్రి గారి గొప్పతనం. ఎందుకంటే, దానికి ఒక ప్రణాళికాబద్ధంగా పని చేశాం. అన్ని మండలాల్లో గోడౌన్లు నిర్మించి, దేశంలో ఎవరూ ఎరువులు అడగనప్పుడు ఏప్రిల్, మే నెలల్లోనే ఎరువులు తెచ్చి బఫర్ స్టాక్‌ను పెంచి, రాష్ట్ర ప్రజలకు ఎరువులు అందుబాటులో పెట్టడం వల్ల ఈ రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు.

అందులో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముందు చూపు, గౌరవ ముఖ్యమంత్రి గారి దార్శనికత వల్ల, రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా కృషి చేయడం వల్ల జరిగింది. సాయంత్రం నాలుగు గంటలు అయిపోయినప్పటికీ గౌరవ సభ్యులందరూ ఇంత ఓపికతో చర్చలో పాల్గొని సూచనలిచ్చి, ఎన్నో క్లారిఫికేషన్స్ అడిగి చర్చలో పాల్గొన్నందుకు వారందరికీ ధన్యవాదాలు.

MR. SPEAKER :- General discussion on Annual Financial Statement (Budget) for the Financial Year 2023-24 is over. Now, the House is adjourned to meet again on Thursday, 9th February, 2023 at 10.00 A.M.

(The House then adjourned at 04.14 P. to meet again at 10.00 A.M on Thursday, 9th February, 2023.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."